ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

**గురువారము, ఫిబ్రవరి 28, 2008**

**12 వ శా. స. XIII స. వాల్యూం -- III నంబరు -- 2**

**శక సంవత్సరము - 1929, ఫాల్గుణం - 9**

**THURSDAY, THE 28TH FEBRUARY, 2008**

**12 L.A. XIII S. VOL-- III No. - 2**

9 - Phalgun, 1929 - S.E.

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి |
| ఉప సభాపతి | : | డా. (శ్రీమతి) జి. కుతూహలమ్మ |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ గురునాథ రెడ్డి<br>శ్రీ బి. వేదవ్యాస్<br>శ్రీ నాదెండ్ల మనోహర్<br>శ్రీమతి వి. సునీతా లక్ష్మారెడ్డి<br>శ్రీ డి.నరేంద్రకుమార్<br>శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| ప్రత్యేక కార్యదర్శి | : | శ్రీ కె. గోపాలకృష్ణయ్య |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ ఎస్. అంజయ్య<br>శ్రీ డి.శివరావు |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఎం. పాండురంగాచార్య<br>శ్రీ పి. సీతారాములు<br>శ్రీ కె.ఎ.నర్సింహరాజు<br>శ్రీ డి. నర్సింహులు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ పి. సత్యనారాయణ<br>శ్రీ కె. సుభాష్ చంద్రబోసు<br>శ్రీ డి. సత్యనారాయణ<br>శ్రీ ఎ. రామిరెడ్డి<br>శ్రీ ఎస్. జయరాం<br>శ్రీ కె. జగన్నాథరావు<br>శ్రీ మహ్మద్ జహీరుద్దీన్<br>శ్రీమతి ఎ.సాయిలక్ష్మి<br>శ్రీమతి ఎస్.ఎ.జ్యోతి<br>శ్రీ కె. సత్యనారాయణరావు |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీమతి టి. సుశీల |

-------------

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
# అధికార నివేదిక

## ( పన్నెండవ శాసనసభ)
## (పదమూడవ సమావేశము : పదునాల్గవ రోజు)
## గురువారము, ఫిబ్రవరి 28, 2008
## సభ ఉ. గం. 8.30 లకు ప్రారంభమైనది
## ( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )

----------

## విషయ సూచిక

**1.** సభా కార్యక్రమము

వాయిదా తీర్మానముల గురించి

**2.** నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

**3.** ప్రకటన

ఢిల్లీలో శ్రీ ఎస్. చంద్రబాబు నాయుడు అరెస్టు మరియు విడుదల గురించి

**4.** సభా సమక్షమునందు ఉంచబడిన పత్రము

**5.** ప్రభుత్వ తీర్మానము

శ్రీ ఇ. దయాకరరావు సస్పెన్షన్ ఎత్తివేయుట గురించి

**6.** **2008-2009** సంవత్సరానికి వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్)పై సాధారణ చర్చ (ఆరవ (ఆఖరి) రోజు)

**7.** **2008-09** సం.పు ఆదాయ, వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థన

| | | | |
|---|---|---|---|
| అభ్యర్థన నెం. **XVIII** | **(18)** | – | గృహనిర్మాణము |
| అభ్యర్థన నెం. **XXI** | **(21)** | – | సాంఘిక సంక్షేమశాఖ |
| అభ్యర్థన నెం. **XXII** | **(22)** | – | గిరిజన సంక్షేమశాఖ |
| అభ్యర్థన నెం. **XXIII** | **(23)** | – | వెనకబడిన తరగతుల సంక్షేమం |
| అభ్యర్థన నెం. **XXIV** | **(25)** | – | మహిళా, శిశు, వికలాంగ సంక్షేమం |

(ప్రతిపాదించబడినవి)


---

## సభా కార్యక్రమము
## వాయిదా తీర్మానముల గురించి

MR SPEAKER: Adjournment motions have been received today. The first adjournment motion given notice of by Sri T.Devender Goud Garu and others regarding non-inclusion of sufficient budget to the State in Railway Budget for the last five years in the interests of the State, is disallowed.

The second adjournment motion given notice of by Sri Nomula Narsimhaiah Garu, and others regarding the need to make an assurance to solve the demands of Anganwadi Workers and Helpers, is disallowed.

The third adjournment motion given notice of by Sri Chada Venkat Reddy Garu and others regarding the problems of Women for acute shortage of cooking gas in the State, is disallowed.

The fourth adjournment motion given notice of by Sri G.Kishan Reddy Garu, regarding the attitude of the Government for Non-controlling the raising prices of Petrol, Diesel and Essential Commodities causing inconvenience to the people, is disallowed.

The fifth and last adjournment motion given notice of by Sri Komireddi Ramulu Garu regarding the utilization of services of R.M.P. and P.M.P by conducting trainings for Rural Medical Services, is disallowed.

ఈరోజు రిప్లై ఉంది కాబట్టి I am confident that most of the questions గత పది రోజుల నుండి మీరు ఏవైతే ఇష్యూస్ రెయిజ్ చేశారో, వాటి పై ఫైనాన్స్ మినిస్టర్ గారు రిప్లై ఇస్తారు. మీరందరూ ఆశాభావంతో ఉండండి. Definitely Govt. will respond to your questions.

(అంతరాయం)

ఈరోజు చాలా ఇంపార్టెంట్ డే. ప్రతి సారీ మీరు, సభలో లక్ష కోట్ల బడ్జెట్ అంటున్నారు. మీరు అడిగినటువంటి వాటిపై ఆర్థికశాఖామాత్యులు రిప్లై ఇస్తారు. మీరు అనేక అంశాలు లేవనెత్తారు. అన్ని అంశాలకు వారు రిప్లై చెబుతారు. By 10.00 A.M we will try to close the Question Hour and then it will be followed by the Hon'ble Finance Minister's reply to the budget.

(అంతరాయం)

మీరు ఈరోజు ఆర్థిక శాఖామాత్యుల రిప్లై వింటారు. Definitely, reply will be given by the Minister for Finance. అంగన్‌వాడీ వర్కర్స్ గురించి నిన్న మినిస్టర్ గారు స్టేట్‌మెంట్ ఇచ్చారు. On Railway Budget what is that we can do here మొదట మన బడ్జెట్ గురించి చర్చించుకుందాము. మన బడ్జెట్ పై సమాధానం రానివ్వండి. రంగనాయకులు గారు! ఈరోజు మినిస్టర్ గారి రిప్లై ఉంది.

(అంతరాయం)

మీకు రైల్వే బడ్జెట్ పై చర్చ కావాలంటున్నారు. Can that be allowed here? ముందు మన బడ్జెట్ రిప్లై అవ్వనివ్వండి. రైల్వే బడ్జెట్ గురించి that cannot be allowed. Ranganayakulu garu, that

cannot be allowed. నర్సింహయ్య గారు! అంగన్‌వాడీ వర్కర్స్ ఇష్యూ గురించి నిన్న చెప్పారు. ఈరోజు ఫైనాన్స్ మినిస్టర్ రిప్లై ఉంది. రిప్లై అయిన తరువాత క్లారిఫికేషన్స్ అడిగితే వారు స్పందిస్తారు. రిప్లై రాకముందే ఎందుకు ఈ విధంగా agitate చేస్తారు? Because, Minister's reply is there. రిప్లై వచ్చిన తరువాత you have scope for seeking any clarification.

(అంతరాయం)

That is enough. Now, Question No.8811.

(ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీకి చెందిన శాసనసభ్యులు "రైల్వే బడ్జెట్టా, బీహార్ బడ్జెట్టా"? అన్న ప్లాకార్డులు ప్రదర్శించారు)

శ్రీ చాడా వెంకటరెడ్డి: సార్, మమ్మల్ని కాపాడండి.

మిస్టర్ స్పీకర్: మిమ్మల్ని కాపాడే బాధ్యత నా పైన ఉంది. అదే విధంగా నాకు సహకరించవలసిన బాధ్యత మీ పైన ఉంది. మీకు మార్గాలు చూపించాను. మీరు అడ్జర్న్‌మెంట్ మోషన్స్ ఇచ్చారు. Today it is a very critical and important day. బడ్జెట్ పైన మాట్లాడుతూ మీరు అనేక విషయాలు సభ దృష్టికి తీసుకొచ్చారు. అంగన్‌వాడీ టీచర్స్ సమస్య, ధరల పెరుగుదల ఈ విధంగా so many issues which directly reflect on the Budget may be brought to the notice of the Government. After the reply if you still feel there is a need to any enquiry వాటిపై మినిస్టర్ గారు సమాధానం చెబుతారు. ఇన్‌ఫ్లేషన్ గురించి, ప్రైస్ రైస్ పైన ఏ విధంగా చెక్ పెడతారో, అవన్నీ రిప్లైలో మినిస్టర్ గారు చెబుతారు. మనకు బడ్జెట్ పైన రిప్లై ఇంపార్టెంట్. ఈరోజు మన బడ్జెట్ పైన రిప్లై ఉంది. మీరు రైల్వే బడ్జెట్ తీసుకొస్తే, Rules don't permit. దాని గురించి పార్లమెంట్‌లో చర్చించాలి. I am sorry not here.

శ్రీ కె. సుబ్బారాయుడు: సార్, మీరు మా రెస్క్యూకి రావాలి.

మిస్టర్ స్పీకర్: మినిస్టర్ గారు అన్నింటికీ సమాధానం చెబుతారు. బడ్జెట్ పైన రిప్లై తరువాత మీరు ఏమైనా అడగండి. Not now.

(INTERRUPTIONS)

ఈరోజు యంగ్ టీం అంతా ఉంది. తొందరగా రిప్లై అయితే, మీకు అవకాశం వస్తుంది. That is enough. We will take up after the reply.

ఉ. 8.40

రంగనాయకులు గారూ... మీరు మాట్లాడిన బడ్జెట్‌పైన ఆర్థిక శాఖామాత్యులు గారి రిప్లై వుంటుంది. రిప్లై తరువాత ఏమైనా అవసరమనుకుంటే అప్పుడు అడగండి. వారి రిప్లై రాకుండా ఊహించడం బాగుండదు. రిప్లై తరువాత మీకు ఏది కావాలన్నా అడగండి, not now. రిప్లై తరువాత క్లారిఫికేషన్‌లో మీరు అడగండి. మినిస్టరు గారు బడ్జెట్ పైన రిప్లై ఇస్తారు. అప్పుడు if you feel need for clarification, దాంట్లో ఈ తీర్మానం కావాలనో, లేకపోతే ఇంకేదైనా కావాలో అడగండి, ఇప్పుడు కాదు. Please cooperate now. Already we have lost ten minutes.

శ్రీ కె. సుబ్బారాయుడు (నర్సపూర్): సార్ మాకు అన్యాయం జరిగింది సార్, ఈ సంవత్సరం కూడా అన్యాయం జరిగింది సార్.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ : సుబ్బారాయుడు గారూ.. కేంద్ర. బడ్జెట్ ప్రజెంట్ అయ్యి మూడు రోజులయ్యింది, ఈ విషయం రాష్ట్ర శాసనసభకు సంబంధం లేదు. మీరు ఈ రోజు వచ్చి, ఇప్పుడు కావాలంటే మినిస్టరు గారి రిప్లై వుంది. Let the Hon'ble Minister give reply. ఆ తరువాత మీరు ఏమైనా కావాలంటే అడగండి, not like this. మీరు ప్రతి నిమిషం కోల్పోతున్నారు. ఇది అంతా మళ్లా క్వశ్చన్ అవర్‌లో ఎఫెక్ట్ అవుతుంది. మళ్లా తరువాత అవకాశాలు కోల్పోతారు. దయచేసి సహకరించండి. అనేక ప్రశ్నలు వున్నాయి. బడ్జెట్ రిప్లై వుంది. We have a scope. ఇప్పుడు మీకు అవకాశం వున్నప్పుడు ఆవేదన ఎందుకు? మీరు మాట్లాడటానికి అవకాశం వుంది, దాన్ని మీరు ఉపయోగించుకోండి అని చెబుతున్నాను. One minute... Yes, Minister for Legislative Affairs.

డా. కె. రోశయ్య : అధ్యక్షా, గౌరవనీయులైనటువంటి సభ్యులందరికీ నేను మనవి చేసేదేమంటే, రైల్వే బడ్జెట్‌కు సంబంధించి చర్చ ఇక్కడ మనం చేయడమనేది ఏ రకమైన సాంప్రదాయమో తెలియాలి.

(ఈ సందర్భంలో "సార్, శాసనసభ తీర్మానం చేసి పంపించవచ్చు" అంటూ తెలుగుదేశం పార్టీకి చెందిన గౌరవ సభ్యులు అన్నారు)

సార్, ఒక్క నిమిషం ఓపిక పట్టే అవకాశం కూడా లేకపోతే ఎట్లా ? సార్, రైల్వే బడ్జెట్ ప్రజెంట్ చేయబోయేముందు well in advance మనం దానిపైన చర్చించి, మన ప్రాధాన్యతలు కొన్ని వారికి పంపితే వాటిని పరిశీలన చేస్తారో లేదో వేరే విషయం. ఒత్తిడి తేవడానికి కొంత మటుకు అవకాశంవుంటుంది. బడ్జెట్ ప్రజెంటేషన్ అయిపోయింది, మన రాష్ట్రానికి తగిన న్యాయం జరుగలేదు, మన మాటలను విస్మరించారనే బాధ అందరిలోనూ వుంది, దాన్ని తెలియపరచవలసిన పద్ధతిలో తెలియపరుస్తూ వుంటారు. అంతేగానీ, కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌ను గురించి ప్రత్యేకంగా రైల్వే బడ్జెట్‌ను గురించి కానివ్వండి, మరొక బడ్జెట్‌ను గురించి కానివ్వండి, రాష్ట్ర శాసనసభ తీర్మానం చేస్తుందా? ఇది ఫెడరల్ సిస్టంలో సాంప్రదాయమేనా? కాబట్టి దయచేసి గౌరవసభ్యులను నేను కోరేదేమంటే సభా కార్యక్రమాలను హుందాతనంగా జరుపుకుందాము, జరిగిన చర్చకు జవాబు చెప్పవలసిన అవసరం వుంది.

రెండవది, గౌరవనీయ సుబ్బారాయుడు గారు మాట్లాడుతూ ముందుకు వచ్చి గట్టిగా అరుస్తున్నాడు, నాకు బహుశా వినికిడి లోపం అయితే క్షమించాలి. మిమ్మల్ని ఛైర్‌ను, సార్ అని గౌరవప్రదంగా అనడానికి బదులుగా ఏదో అంటున్నాడు. అది తమరికే వినపడాలి. తమరికి చట్ట నిబంధనల ప్రకారంగా సముచితమైతే నాకు అభ్యంతరం లేదు. కానీ మాకు మాత్రం కొంచెం అగౌరవంగా వినపడుతోంది.

(అంతరాయం )

MR. SPEAKER : See, as far as మీరు వినండి. నేనూ, మీరు మాట్లాడుతూ పోతే, నేను చెప్పేది మీకు వినపడదు, మీరు చెప్పేది నాకు వినపడదు. Please sit down now. Yes, Subbarayudu garu... only clarification మళ్లా సబ్జెక్టులోకి పోతే there is no scope.

శ్రీ కె. సుబ్బారాయుడు : అధ్యక్షా, మీరు గట్టిగా మా రెస్క్యూకి రావాలని చెప్పడమే తప్పు , ఎక్కడా కూడా అన్‌పార్లమెంటరీ గాని, మిమ్మల్ని ఎక్కడా కూడా అగౌరవపరిచేటువంటి పరిస్థితి గానీ లేదు. మీకు

ఏదైనా వినపడితే మీరు కూడా చెప్పవచ్చు. నేను ఖచ్చితంగా చెబుతున్నాను. ఏమంటే మీరు మా రెస్క్యూకి రావాలి. ఎందుకంటే మన రాష్ట్రానికి తీవ్రమైన అన్యాయం జరిగింది రైల్వే బడ్జెట్‌లో. గత నాలుగు సంవత్సరాలుగా జరుగుతోంది, ఈ సంవత్సరం చాలా దారుణంగా జరిగింది. మా ఉద్దేశం ఏమంటే మన ఆంధ్రప్రదేశ్ శాసనసభ తీర్మానం చేసి కనీసం పంపితే బాగుంటుందనేది మా ఉద్దేశం. మేము అడిగేదేమంటే ....

మిస్టర్ స్పీకర్ : ఇప్పుడు మీ ఉద్దేశం మీరు చెప్పారు. Well taken Subbarayudu garu. Now, we will leave it there. You have no intention of passing aspersions the chair. After Question Hour, ఇప్పుడే మినిస్టరు గారు చెప్పారు, బడ్జెట్‌పై వారి రిప్లై వుంటుంది.

(అంతరాయం)

After the reply, let be optimistic. మీరు అడిగిన అన్ని విషయాలు కూడా వారి రిప్లైలో వస్తాయని ఆశించండి. ఒకవేళ రాకపోతే, మీరు క్లారిఫికేషన్‌లో అడగండి.

శ్రీ నోముల నర్సింహయ్య : సార్ ఒక్క నిమిషం ....

మిస్టర్ స్పీకర్ : మీరు సబ్జెక్టులోకి పోను అని మళ్లా అంగన్‌వాడీ పై అడుగుతారు? నర్సింహయ్య గారు మాట్లాడండి.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, రోశయ్య గారు చాలా పెద్ద మనిషి. వారికి అంత అనుభవం వుంది. ఇక్కడ దీని మీద మనం ఎప్పటి నుంచో రెసల్యూషన్ పెట్టి వుంటే బాగుంటుంది అన్నారు. పోయినసారే పెట్టారు, ముఖ్యమంత్రి గారు కూడా పోయారు. అందరూ పోయి అన్ని విషయాలు చర్చించిన తరువాత అన్యాయం జరిగితే, మాకన్నా ఎక్కువ రియాక్షన్ మీలో రావాలి. 35 మంది ఎం.పి.లు వుండి కూడా కేంద్రం నుంచి రావలసిన ఒక్కటీ రాకపోతే ఆ అవమానం మీ ఒక్కరికే కాదండి, రాష్ట్రానికి కూడా ... ఒక్క నిమిషం.....

మిస్టర్ స్పీకర్ : ఈ రోజు we are only limited to our Budget, నర్సింహయ్య గారూ.. పూర్తి చేయండి.

శ్రీ నోముల నర్సింహయ్య : సార్ నేను అనేదేమంటే, ఇప్పుడు వున్నా, అప్పుడు వున్నా నేనేదో ప్రభుత్వానికి వ్యతిరేకం కాదు. నిన్న మా మంత్రి గారు వచ్చి చెప్పినారు గాని, డేట్ ఒక్కటే చెప్పమన్నాము. డేట్ ఒక్కటి చెప్పేసి, ఎప్పటి నుంచి పెంచుతున్నారనేది చెప్పమనండి. అంగన్‌వాడి వర్కర్లు నడివీధిలో పడుకున్నారు, అది మీకూ, మాకు అగౌరవం సార్. శాసన సభ నడుస్తున్న సమయంలో సభకు కూడా అగౌరవం.

(అంతరాయం)

MR. SPEAKER : Thank you, now Minister for Tourism.... చెప్పాను కదా, after the reply.

(ఏం చెప్పారు సార్ అంటూ తెలుగుదేశం పార్టీకి చెందిన గౌరవ సభ్యులు అన్నారు )

You see, after the reply, then you can put forward your demands and let us see how the Government reacts ఇప్పుడు కంటిన్యూయస్‌గా పట్టింపులకు పోతే then you know gradually you are diluting the issue. Repeatedly మేము చెప్పిందే చెబుతాము అంటే that does not make any sense in repeating my appeal over and over again. ఒక్కసారి వారి రిప్లై చెప్పిన తరువాత you have a scope. Kindly avail it , kindly be seated. ప్రతిఒక్కరూ అప్పీల్

అయిపోయారు. ఈసారి సూచనలప్పుడు వెంకటరెడ్డిగారు, న ర్సింహయ్య గారు మీకందరికీ అవకాశం ఇస్తాను, one at a time.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు

## రాష్ట్రంలో బడ్జెటు హోటళ్ల ఏర్పాటు

ప్రశ్న నెం. 121 (8811)

సర్వశ్రీ ఇ. ప్రతాప్‌రెడ్డి(ఆత్మకూరు), డి. శ్రీధర్‌బాబు(మంథని), ద్రోణం రాజు శ్రీనివాసరావు(చెన్నూరు), బి. సారయ్య(వరంగల్), కె. రాంభూపాల్ రెడ్డి (పాణ్యం) ఆర్.సూర్యప్రకాశరావు (రాజమండ్రి) – గౌరవనీయులైన పర్యాటక, సాంస్కృక శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

(అ) రాష్ట్రంలో 35 బడ్జెటు హోటళ్లను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఉద్దేశిస్తున్న విషయం వాస్తవమేనా?

(ఆ) అయితే, అట్టి హోటళ్లను ఏర్పాటు చేయడానికి గుర్తించిన ప్రదేశాలేమిటి?

(ఇ) ఆ హోటళ్లను ఏర్పాటు చేయడానికి ఎంత మొత్తంలో నిధులు అవసరమవుతాయి?

(ఈ) వాటిని ఎప్పటికి ఏర్పాటు చేయడమవుతుంది?

**గౌరవనీయ పర్యాటక, సాంస్కృతిక శాఖామాత్యులు (శ్రీ ఆనం రామనారాయణరెడ్డి )**

(అ) అవునండీ. రోడ్లు, భవనాల శాఖ అతిథి గృహాలలో, రోడ్లు, భవనాల శాఖ అతిథి గృహ సముదాయాలలో లభ్యంగా వున్న ఖాళీ స్థలంలో మొదటి దశలో ముప్పయి బడ్జెటు హోటళ్లను అభివృద్ధి పరచాలని ప్రతిపాధించడమయింది.

(ఆ) గుర్తించిన ప్రదేశాలు ఈ క్రింది విధంగా వున్నాయి.

కర్నూలు, అనంతపురం, చిత్తూరు, మహబూబ్‌నగర్, ఒంగోలు, నెల్లూరు, తిరుపతి, చీరాల, ఓడరేవు, ఖమ్మం, విజయవాడ, గుంటూరు, మచిలీపట్నం, జగ్గయ్యపేట, రాజమండ్రి, కాకినాడ, ఏలూరు, నూజివీడు, విశాఖపట్టణం, విజయనగరం, శ్రీకాకుళం, వరంగల్లు, నిజామాబాదు, కరీంనగర్, మంచిర్యాల, నల్గొండ, సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట, కీసరగుట్ట.

(ఇ) ఈ ప్రాజెక్టులను ప్రభుత్వ, ప్రయివేటు భాగస్వామ్యం పద్ధతి క్రింద బిల్డ్, ఆపరేట్ అండ్ ట్రాన్స్‌ఫర్ ప్రాతిపదిక క్రింద చేపట్టడమవుతున్నందున, రాష్ట్రానికి ఎటువంటి ఖర్చు వుండదు.

(ఈ ) ఈ ప్రాజెక్టులు ప్రారంభ దశలో వున్నాయి. ప్రాజెక్టు డెవలెపర్‌ను ఎంపిక చేసిన మీదట, ఒక్కొక్క ప్రాజెక్టును పూర్తి చేయడానికి 18 నెలల గడువు కాలాన్ని అతనికి ఇవ్వడమవుతుంది.

శ్రీ ఇ. ప్రతాపరెడ్డి : అధ్యక్షా, ఏ రాష్ట్రం గాని, ఏ దేశం గాని, ఈ రోజు ఎంప్లాయిమెంట్ రావాలన్నా, ఆదాయం రావాలన్నా Tourism is the best way to earn money. ఈ రోజు చిన్న దేశాలైన సింగపూర్ గాని, దుబాయ్ గాని, బ్యాంకాక్ గాని, ఈ దేశాలన్నీ చూసుకుంటే అక్కడ వున్నటువంటి పాపులేషన్‌కు ప్రత్యేకంగా సింగపూర్ తీసుకుంటే వాటికి వున్నటువంటి పాపులేషన్‌కు పన్నెండింతలు, పదమూడింతలు పర్యాటకులు విజిట్ చేస్తున్నారు. ఏమీ లేనటువంటి దుబాయ్‌లో కూడా , ఈ రోజు ఆ ఇసుకలో వారు ఎంటర్‌టెయిన్‌మెంట్ క్రియేట్ చేసి ఈ రోజు వారు టూరిస్ట్‌లను ఆకర్షిస్తున్నారు. అదేరకంగా బ్యాంకాక్ కూడా.

నేను చెప్పేదేమంటే, ఈ రోజు టూరిజం డెవలప్ కావాలంటే మన దగ్గర వున్నటువంటి ముఖ్యమైన ప్రదేశాలు, మన రాష్ట్రంలో అన్నింటికంటే ఎక్కువగా దేవాలయాలు గాని, ఫోర్టులు గాని లేకపోతే జలపాతాలు గాని చాలా వున్నాయి.
ఉ. 8.50

ఇక్కడ ప్రాబ్లెమ్ ఏమిటంటే మనకు సరైన రోడ్డు మార్గాలు లేవు. సరైన సదుపాయాలు గానీ సరైన హోటల్స్ లేకపోవడం వల్ల మనం యాత్రీకులను, విదేశీయులను ఆకర్షించలేకపోతున్నాం. ఈ రోజు మంత్రిగారు మాట్లాడుతూ రాష్ట్రంలో 35 బడ్జెట్ హోటల్స్‌ను ఏర్పాటు చేయాలనే ప్రభుత్వ ఉద్దేశ్యం వాస్తవమే అని చెప్పారు. ఈ బడ్జెట్ హోటల్స్ ఏ విధంగా ఉంటాయి? వాటికేదైనా నమూనా తయారు చేశారా? ఎన్ని రూములు ఉంటాయి? ఏ.సి రూములా లేక నాన్ ఏ.సి రూములా? ఇవి సాధారణ ప్రజానీకానికి అందుబాటులో ఉంటాయి లేదా అనేది ముఖ్యము. ప్రైవేటు మరియు గవర్నమెంటు పార్టిసిపేషన్ పెడుతున్నామన్నారు, దానికేమైనా గైడ్‌లైన్స్ తయారు చేశారా? ఇంకొకటి ఏమంటే ప్రాజెక్టు పూర్తి చెయ్యడానికి 18 నెలలు గడువు అడుగుతున్నారు అసలు ఎంపిక ఎప్పుడు చేస్తారు? పూర్తెప్పుడు చేస్తారు? కర్నూలు జిల్లా లో మంత్రాలయం చూడడానికి కర్నాటక, మహారాష్ట్ర నుండి చాలామంది వస్తారు. అక్కడ నుండి మహానంది, శ్రీశైలం, యాగంటి స్వామి, బొర్రా కేవ్స్ చూడడానికి వస్తారు. ఈ ప్రాంతాలు పర్యాటకులను ఎంతగానో ఆకర్షిస్తాయి. 10 సంవత్సరాల క్రితం వేసిన ప్రశ్నకు ఈ రోజు అదే జవాబు వస్తోంది. ఆ రోజు కూడా తప్పకుండా చేస్తాం చూస్తాం అన్నారు ఈ రోజు కూడా అదే చెబుతున్నారు. ఎష్యూరెన్సు కమిటి మెంబరుగా ఉండి కూడా నేనేమీ చేసుకోలేక పోయాను.

మిస్టర్ స్పీకర్ : మీరు ఎష్యూరెన్సు కమిటీ మెంబరే కాదు ఛైర్మన్ కూడా.

శ్రీ ఇ.ప్రతాపరెడ్డిః గాజులదిన్నె వద్ద కూడా ఒక బడ్జెట్ హోటల్ పెట్టవచ్చు.

MR. SPEAKER: Your suggestion is well taken by the Minister, he will respond to it.

ఆర్. సూర్యప్రకాశరావుః అధ్యక్షా, ఇవాళ లాభసాటిగా ఉన్నటువంటి వ్యాపారాలలో హోటల్ ఒకటి. మంత్రిగారు చెప్పిన బడ్జెట్ హోటళ్లలో ప్రధానంగా రూము రెంట్లు రు.1500 నుండి రు.5000 వరకు ఉంటున్నాయి. ఇంతంత రేట్లు ఉంటే మధ్యతరగతి ప్రజలకు చాలా ఇబ్బందవుతుంది. ఈ రేట్ల విషయంలో మరొకసారి మంత్రిగారిని పరిశీలించవలసిందిగా కోరుతున్నాను. ఇక స్థలాల విషయానికి వస్తే రాజమండ్రిలో స్థలాలు ఇచ్చి మూడు సంవత్సరాలవుతోంది వాటి ఖరీదు రు.15 కోట్లు ఉంటుంది. ఇప్పటివరకు అక్కడ కన్‌స్ట్రక్షన్ మొదలవలేదు. ఈనాడు ప్రపంచవ్యాప్తంగా యాత్రీకులు పాపికొండలు చూడడానికి వస్తున్నారు. అటువంటి వారికి హోటల్ లేకపోవడం వల్ల చాలా ఇబ్బందవుతోంది. ఇక్కడ ఇంకా హోటల్ ప్రారంభించకపోవడానికి కారణాలేమిటో వివరించమని గౌరవ మంత్రిగారిని తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ ఎమ్. అబ్దుల్ గఫూర్ (కర్నూలు)ః అధ్యక్షా, చాలా మంది టూరిస్టులు వచ్చే ప్రాంతాలలో ఈ బడ్జెట్ హోటల్స్ పెట్టడమనే ఆలోచన మంచిదే. అయితే వీటిని ఊరికి దూరంగా పెడితే లాభంలేదు. చాలా చోట్ల ప్రభుత్వ రంగ శాఖల స్థలాలున్నాయి. ఉదాహరణకు ఆర్.టి.సి. రైల్వే మొదలైనవి. ఈ సంస్థలతో టై అప్

చేసుకొని, వాటి పార్టిసిపేషన్ తో అంటే ఆదాయంలో భాగం పంచుతూ చేసినట్లైతే అది టూరిజం శాఖకూ, ప్రజలకూ కూడా ఉపయోగ పడుతుంది. రెండవది మా కర్నూలు కార్పొరేషన్ లో కోట్ల రూపాయల విలువచేసే స్థలాన్ని టూరిజం వారు ఆక్రమించుకొని ఒక పెద్ద హోటల్, కమ్యూనిటీ హాల్ కట్టారు. కార్పొరేషన్ యొక్క స్థలం చాలా విలువైనది. టూరిజం వారు తీసుకున్నతరువాత వారికి వచ్చే ప్రాఫిట్ లోనైనా షేర్ ఇవ్వాలి, లీజుకైనా తీసుకోవాలి లేదా డబ్బులైనా ఇవ్వాలి. ఈ విషయమై క ర్నూలు కార్పొరేషన్ కు కాంపెన్సేషన్ ఇవ్వాలని మంత్రిగారిని తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ వి. నరేందర్ రెడ్డి(మహబూబాబాద్): సార్, బడ్జెట్ హోటల్స్ అనేవి సామాన్య ప్రజలకు అందుబాటులో ఉంటాయా లేదా అనేది మంత్రిగారిని వివరించవలసిందిగా కోరుతున్నాను. గఫూర్ గారు చెప్పిన విధంగా ఈ హోటల్స్ టూరిజం ప్రదేశానికి దగ్గరగా ఉంటే అందరికీ అందుబాటులో ఉంటుంది. ఇప్పుడు ఆల్‌రెడీ పున్నమి గెస్ట్‌హౌస్‌లు ఈ శాఖ ద్వారానే నడుస్తున్నాయి. మేనేజ్‌మెంట్ , మెయింటెనెన్స్ ఎక్కడా కూడా సరిగా లేదు. ఇంకొక విషయం ఏమంటే వరంగల్ జిల్లాలో మేడారం, లక్నవరం , రామప్ప మేజర్ టూరిస్ట్ ప్రదేశాలు. పట్టణాలలో ఆల్‌రెడీ పెద్ద పెద్ద హోటల్స్ ఉన్నాయి, కాబట్టి పట్టణ ప్రాంతాలలో బడ్జెట్ హోటల్స్ పెట్టే కంటే , లేని చోట ఈ బడ్జెట్ హోటల్స్ పెట్టి పర్యాటక రంగ అభివృద్ధికి ఎక్కడ అవకాశాలుంటాయో అక్కడ ఏర్పాటు చేస్తే బాగుంటుందని మంత్రిగారికి తమ ద్వారా తెలియజేసుకుంటున్నాను.

శ్రీ చాడ వెంకటరెడ్డి(ఇందుర్తి): అధ్యక్షా, మంత్రిగారు సమాధానంలో చాలా వివరంగా చెప్పారు. రోడ్లు భవనాల శాఖలో అతిథి గృహాలను ఏర్పాటు చేస్తామన్నారు, చాలా మంచి ఆలోచన. అలాగే రైల్వే అతిథి గృహాలతో కూడా టై అప్ చేసుకొని చెయ్యడం వల్ల అటు ప్రజలకు ఉపయోగపడుతుంది, ఇటు టూరిజం శాఖకూడా అభివృద్ధి చెందడానికి సహాయపడుతుంది అలాగే నిరుద్యోగ యువతకు కూడా ఉపాధి కల్పించగలుగుతాము. ఈ మధ్య టూరిజం శాఖ మంచి లాభాలలో నడుస్తోంది కాబట్టి ఏ విధంగా ఐతే డాబా హోటళ్లు ఉన్నాయో అంటే ప్రజలు ఎక్కడెక్కడ ప్రయాణం మధ్యలో ఆగుతారో అక్కడ కూడా టూరిజం హోటళ్లు ఏర్పాటు చేస్తే మంచిదని మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను.

మిస్టర్ స్పీకర్: మంత్రిగారు మీ సపోర్టుకు కమ్యూనిస్ట్ లీడర్లు కూడా వచ్చారు.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి: ప్రశ్నేమో బడ్జెట్ హోటల్స్‌కు సంబంధించినది కానీ సభ్యులు చాలా విషయాలపైన ప్రస్తావన చెయ్యడం జరిగింది. అసలు ఈ బడ్జెట్ హోటల్స్ అనేవి పెట్టడానికి గల కారణమేమంటే మన దేశంలో ఇతర రాష్ట్రాలనుండిగానీ, ఇతర దేశాలనుండిగానీ మన రాష్ట్రానికి వచ్చేటువంటి పర్యాటకులకి కొంత యవరేజి రేట్లతో హోటల్ రూమ్స్, అకామడేషన్ సరిగా దొరకడం లేదు. ఇక్కడకు వచ్చిన యాత్రికులకు మరియు విదేశీ యాత్రికులనగానే ఇక్కడున్న వ్యాపారవేత్తలు ఓవర్ ఎక్స్‌ప్లాయిట్ చేస్తున్నారనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రిగారి అధ్యక్షతన జరిగినటువంటి టూరిజంశాఖ సమావేశంలో ప్రతి ప్రాంతాన్ని కూడా ఎంపిక చేసి ఈ బడ్జెట్ హోటల్స్ అనేటువంటివాటిని ప్రవేశపెట్టాలి అనే నిర్ణయం తీసుకున్నాం . వీటి నిర్మాణానికి ఇతర ప్రాంతాలనుండి అలాగే చాలా మంది ప్రైవేటు వ్యాపారుస్తులు కూడా ముందుకు వస్తున్నారు కాబట్టి వాటికి సీలింగ్ రేటు అనేటువంటిది పెట్టి వ్యాపారస్తులతో, హోటలేయర్స్‌తో కూర్చొని మాట్లాడి ఈ యొక్క హోటల్స్ నిర్మాణ కార్యక్రమం చేపట్టాలనే తీర్మానం చెయ్యడం జరిగింది.

ఉ.9.00

ఈ రాష్ట్రంలో టూరిజం ప్లేసెస్ ఐడింటిఫై చేయడంలో దాదాపుగా 87 స్థలాలు గుర్తించడం జరిగింది. 87 స్థలాల్లో ఇప్పటివరకు ప్రభుత్వానికి పూర్తిగా క్లియరెన్సు వచ్చినటువంటివి 35 ఉన్నాయి. ఈ 35లో ఇవాళ ఇచ్చిన సమాధానంలో 30 ప్లేసెస్ మాత్రమే టూరిజం హోటల్సు ఫస్టు ఫేజ్‌లో తీసుకోవడానికి మొదలు పెడుతున్నామని చెప్పి తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేయడం జరిగింది. మిగిలినటువంటి 5,6 ఎందువల్ల చేయలేకపోయామంటే ఇప్పటికే అరకువ్యాలీలో టూరిజం కార్పొరేషన్ యొక్క గెస్టు హౌస్‌లు, హోటల్సు ఉన్నాయి. అదే కాకుండా ఇతర ఏజెన్సీ ప్రాంతాల్లో ఈ హోటల్సును నిర్మాణం చేయడం కష్టతరం అవుతుందనే ఉద్దేశ్యంతో 5,6 మాత్రమే డిలిట్ చేసి 30 ప్రాంతాలను ఎంపిక చేశాము. ఆ 30 ప్రాంతాలను కూడా తమ ముందు పెట్టడం జరిగింది. వీటికి సంబంధించి కొన్ని వివరాలు అడిగారు. వాటిలో ఎయిర్ కండిషన్డ్ రూమ్స్ ఉంటాయా, నాన్ ఎ.సి. రూమ్స్ ఉంటాయా అని అడిగారు. మేము ఇచ్చిన గైడ్‌లైన్సులో హోటల్సులో ఎయిర్ కండిషన్ ఉండాలని కామన్ రెస్టారెంటు ఫెసిలిటీస్ ఉండాలని, హోటల్సు పరిధిలో బేసిక్ జిమ్ ఎక్విప్‌మెంటు ఉండాలని, హెల్త్ క్లబ్ ఉండాలని, అలాగే డిపార్టుమెంటల్ స్టోర్, ఒక సావినీర్ షాప్ ఉండాలని, common restaurant facilities ఉండాలని, ఎటిఎం సెంటర్సు ఉండాలని, మీటింగ్ రూమ్, కాన్ఫరెన్సు ఫెసిలిటీస్, పార్కింగ్ ఫెసిలిటీస్‌తో, land scapingతో ఉండాలని, మినిమమ్ ఎమినిటిస్ ఫిక్స్ చేసి వాళ్లకి మనం పెట్టడం కూడా జరిగింది. ఈ 30 హోటల్సు ఇప్పటివరకు ఐడింటిఫై చేశాము. వీటిలో చాలా క్యాటగిరిస్ ఉన్నాయి. కొన్ని బాగా ఆదాయాలు వచ్చే ప్రాంతాలు ఉన్నాయి. కొన్ని ఆదాయం తక్కువ వచ్చేవి ఉన్నాయి. కొన్ని పర్యాటక ప్రాంతాలలో అంత ఆదాయంలేని ప్రాంతాలు కూడా ఈ 30లోఉన్నాయి. వీటి అన్నిటిని కలిపి 7 క్లష్టర్సు క్రింద డివైడ్ చేయడం జరిగింది. 7 క్లష్టర్సులో ఈ 30 హోటల్సును పొందుపర్చి అత్యంత లాభదాయకంగా ఉన్నా , లాభాలు రాకపోయినా అసలు మెయిన్‌టైన్ కూడా చాలాకపోయిన వాటిని ఒక గ్రూపింగ్ చేసి ఎవరు తీసుకున్నా సరే ఒక క్లష్టర్ తీసుకున్నట్లైతే అన్నిటిని కూడా వయబుల్‌గా వుంటుందనే ఉద్దేశ్యంతో దీనిని 7 క్లష్టర్సు చేసి expression of interest గా పిలవడం జరిగింది. ఇప్పటికే APTICO సంస్థ వారు మన కన్సల్‌టెన్సీగా రిపోర్టు ఇవ్వడం జరిగింది. ఈ వచ్చిన బిడ్డర్సుని రిక్వెస్టు ఫర్ ప్రపోజల్ ఇవ్వమని కూడా కోరాము. బిడ్డర్సు అయితే దీనిలో కొన్ని ఇబ్బందులు ఉన్నాయి, ఆ ఇబ్బందులను తొలగించినట్లయితే ఇంకా ఎక్కువగా పార్టిసిపేషన్‌కు అవకాశం వుంటుందని చెప్పడం జరిగింది. ఆ విధంగా చెప్పిన తరువాత ప్రిన్సిపల్ సెక్రటరీ స్థాయిలో ఒక సమావేశం ఏర్పాటు అయినది. మనకు టూరిజం ప్రమోషన్ బోర్డు కూడా వున్నది. దీనికి చీఫ్ సెక్రటరీ గారు సభ్యులుగా వుంటారు. వారి సమక్షంలో మరొక సమావేశం జరగాల్సివుంది. తప్పనిసరిగా మీటింగ్ జరిగిన తరువాత దీనిమీద ఒక నిర్ణయం చేయడం జరుగుతోంది.

శ్రీశైలంలో ఇప్పటికే 32 గదులతోటి హరితా రెస్టారెంటు హోటల్ వున్నది. ఇప్పుడు మరొక 35 గదులతో అదనపు గదులు కట్టడానికి కూడా టూరిజం డెవలప్‌మెంటు కార్పొరేషన్ నిర్ణయం తీసుకున్నది. త్వరలోనే దానికి శంఖుస్థాపన చేయబోతున్నామని చెప్పి మీ ద్వారా సభ్యులకు తెలియచేస్తున్నాను. మహానందిలో 10 గదులతో హరితా రెస్టారెంటు వుంది. 35 అదనపు గదులతో ఒక బ్లాక్ చేయబోతున్నాము. అలాగే ఆహోబిలంలో 8 గదులతో ఒక బ్లాక్ వున్నది అక్కడ బోటింగ్ కాని టెంపుల్‌కు సంబంధించిన లైటింగ్ ఫెసిలిటీస్ టూరిజం కార్పొరేషన్ ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే మంత్రాలయంలో 10 రూమ్‌లతో

రెస్టారెంటు కూడా వున్నది. ఓర్వకల్లు రాక్‌పార్క్ రెస్టారెంటు, అలాగే జగనాథ్‌గట్టు టెంపుల్‌కు కొండారెడ్డిబురుజుకి లైటింగ్ చేయడానికి కార్పొరేషన్ నిధులు మంజూరు చేసి ఇప్పటికే పనులు ప్రారంభించామని తెలియచేస్తున్నాను. కోట్ల విజయభాస్కరరెడ్డి మెమోరియల్ పార్కు వరదల సమయంలో ఆ పార్కు దెబ్బతిన్నప్పటికి కార్పొరేషన్ నుంచి నిధులు వెచ్చించి పూర్తి స్థాయిలో పునర్నిర్మాణం చేసి వాడుకలోకితేవడం జరిగింది. ఇవాళ కర్నూలు జిల్లాకు సంబంధించి వెల్లలు టెంపులు గురించి అడిగారు అక్కడ కూడా 6 గదులు, రెస్టారెంటు కన్‌స్ట్రక్షన్‌లో ఉన్నాయి. రాజమండ్రిలో మల్టీప్లెస్ హోటల్ నిర్మాణం చేయాలని చెప్పి అది కూడా పబ్లిక్, ప్రయివేటు పార్టనర్ షిపులో తీసుకోవాలని మేము సమావేశంలో నిర్ణయం తీసుకున్నాము. దానికి ఎక్స్‌ప్రెషన్ ఆఫ్ ఇంటరెస్టు ఆర్ఎస్‌పి త్వరలోనే పిలవబోతున్నాము. వరంగల్‌కు సంబంధించి హోటల్ ఇప్పుడు పబ్లిక్ ప్రయివేటు పార్టనర్ షిప్ క్రింద ఇరిగేషన్ డిపార్టుమెంటు సైట్ తీసుకోవడం జరిగింది. ఇరిగేషన్ డిపార్టుమెంటు వాళ్లు కూడా సైట్ ఇవ్వడానికి ఒప్పుకున్నారు. సైట్ ప్లాన్సు అన్ని రెడీ అవుతున్నాయి త్వరలోనే అక్కడ చేయడం జరుగుతోంది.

శ్రీ ఇ.ప్రతాపరెడ్డి: అధ్యక్షా, శ్రీశైలం వచ్చిన అందరు కూడా మహానంది పోతారు. మధ్యలో వెలుగోడు రిజర్వాయర్ వున్నది. వెలుగోడు రిజర్వాయర్ 18 టిఎంసిలో స్టోరేజి కెపాసిటి, వాటర్ స్పోర్ట్సు కాని లేకపోతే టూరిజం డెవలప్ చేయడానికి చాలా స్కోప్ వున్నది. బడ్జెట్ హోటల్ పెడతారా అంటే దానికి సమాధానం చెప్పలేదు. సున్నిపెంట నుంచి శ్రీశైలం కు రోప్ వే వేయాలని ప్రతిపాదన వున్నది. ఆ ప్రతిపాదన మీరు కన్సిడర్ చేస్తున్నారా? ఎప్పటిలోపల మొదలు పెడతారు. టూరిజంను డెవలప్ చేయడానికి రాజస్థాన్‌లో పాలెస్ ఆన్ హీల్సు ఆ రకంగా పెట్టారు. తమిళనాడు, ఒరిస్సాలో పెట్టారు, మంత్రిగారు ఒకసారి ప్రకటన చేయడం జరిగింది. పాలెస్ ఆన్ హీల్సు ఇక్కడ ఏమైనా పెడతారా? ఎప్పటి లోపల పెడతారు? లేకపోతే ఇది పత్రికలకు మాత్రమే పరిమితమా అనే మాట అడగదల్చుకున్నాను.

శ్రీ ఆనం రామనారాయణరెడ్డి: అధ్యక్షా, సభ్యులు వెలుగోడు రిజర్వాయర్ గురించి అడగడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రిగారు ఇటీవల సమీక్షలో ఒక నిర్ణయం తీసుకున్నారు. ఈ రాష్ట్రంలో జలయజ్ఞంలో అనేకమైన ప్రాజెక్టులు తయారు అవుతున్నాయి. ఆ ప్రాజెక్టులు నిర్మాణం చేసే ప్రాంతాలలో అన్నిటిలోకూడా మేజర్ రిజర్వాయర్సు అన్నిటిలో వాటర్ బాడీస్ ఏర్పాటు చేయడం జరుగుతుంది. రిజర్వాయర్సు పూర్తి అయ్యే దశలో టూరిజం డెవలప్‌మెంటు కూడా జరగాలి. టూరిజం యొక్క ఇంపార్టెన్స్ ఉన్న ప్రాంతాలలో డెవలప్‌మెంట్ జరగాలి. అనేక మంది పర్యాటకులు ఇవాళ ప్రాజెక్టులు ఉన్న ప్రాంతాలకు వెళ్లి కొంత సమయం వెచ్చించాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రిగారు తీసుకున్న నిర్ణయం . ఈ నిర్ణయంలో ఆ వెలుగోడు రిజర్వాయర్‌కు సంబంధించి బోటింగ్ యూనిట్‌కాని రెస్టారెంటు కాని ఏర్పాటు చేయడానికి 2008-09 ప్లాన్‌లోనే దానిని పెట్టుకోవడం జరిగింది. కాబట్టి వెలుగోడు రిజర్వాయర్‌కు సంబంధించి ఇప్పటివరకు ఏవి అయితే కంప్లీట్ అవుతున్నాయో ఆ ప్రాజెక్టులన్నీ ప్రాంతాలలో పర్యాటక రంగ స్థలాలుగా తీర్చిదిద్దడానికి ముఖ్యమంత్రిగారు ఆదేశించడం వాటిని వెంటనే చేయడానికి కావలసిన కార్యక్రమాలను పర్యాటకశాఖ తెప్పించింది చెప్పి తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను. ఇవాళ శ్రీశైలం ప్రాంతంలో పాతళగంగ వెళ్లడానికి ఇప్పటికే ఒక రోప్ వే ఆపరేషన్‌లో వుంది. మరొక రోప్ వే కూడా వేయాలని చెప్పి ప్రతిపాదనలు ఉన్నాయి వాటికి కన్సలెటెన్సీని కూడా అపాయింట్ చేశాము. వాళ్ల రిపోర్టు కోసం మేము వెయిట్ చేస్తున్నాము.

ఉ.9.10

దాదాపు ఆరున్నర, ఏడు కిలోమీటర్సు వస్తుందని అంచనా వుంది. 1 కిలోమీటరుకు రూ. 3 కోట్లు ఖర్చు అవుతుంది. ఇప్పటి వరకు మా దగ్గర వున్నటువంటి అంచనా ఈ Consultancy Report అన్ని వచ్చాక ఆ రోడ్డు వేయడానికి కావలసినటువంటి ప్రతిపాదనల గురించి పూర్తిగా వివరించడం జరుగుతుందని, తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. అదే విధంగా దానికి కావలసినటువంటి రోడ్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ గురించి అడిగారు. ఎక్కడైతే ఈ ప్రాజెక్టులు వున్నావో, ఆ ప్రాజెక్టుల దగ్గర టూరిజం కాంప్లెక్స్‌లు ఏర్పాటు చేయబోతున్నాము. ఆర్ అండ్ బి డిపార్టుమెంట్ నుంచి ఇన్‌ఫ్రాక్చర్ రోడ్స్ చేయాలని ముఖ్య మంత్రి గారు ఇప్పటికే ఆదేశించడము జరిగింది. పాలస్ ఆన్ వీల్స్ స్థాయిలో మన రాష్ట్రములో ఒక ట్రైన్ గురించి కూడా వారు ప్రస్తావన చేయడం జరిగింది. అయితే ప్రధాన ప్రశ్నకు సంబంధము లేదు. గాని, పర్యాటక రంగంలో అత్యంత ప్రధానమైన విషయం. కాబట్టి తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఈ సదరన్ స్పెండర్ ఎక్స్‌ప్రెస్ అనే దానిని మన రాష్ట్రములో పెట్టాలని, ఇతర ప్రక్కన్న వున్నటువంటి పాండిచ్చేరి, తమిళనాడు, ఒరిస్సా రాష్ట్రాలతో కలిపి ఈ రైలును మనం పర్యాటక రంగం తరుపున నడపాలని అనుకున్నాము. ముఖ్య మంత్రి గారు కూడా స్వయంగా రైల్వే శాఖకు ఉత్తరము వ్రాయడం, రైల్వే శాఖా మంత్రి గారితో స్వయంగా వారు మాట్లాడడం జరిగింది. ఇది బహుశ ఈ సంవత్సరములోనే మనకు మంజూరవుతుందని, కేంద్ర రైల్వే శాఖ నుంచి ఆమోదము రాగానే ఈ సదరన్ స్పెండర్ ఎక్స్‌ప్రెస్ కావలసినవి దాదాపు రూ. 50 వేల కోట్ల రూపాయలు మనం ముందు పెట్టుబడి పెట్టాలిసిన అవసరము వుంది. దానికి కూడా ముఖ్య మంత్రి గారు ఆమోదము తెలుపడం జరిగిందని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

## తెలంగాణా విశ్వ విద్యాలయానికి యు.జి.సి. గుర్తింపు

ప్రశ్న నెం.122 (9110)

Sarvasri E.Ravinder Reddy(yellareddy), T.Harish Rao(), A.Govind Naik(Khanapur), E.Rajender(Kamalapur), A.Chandra Shekar(Vikarabad), K.Nagesh(Alair), Smt. M.Padma Devender Reddy( Ramayampet) and Sri T.Padma Rao (Secunderabad)- Will the MINISTER FOR HIGHER EDUCATION be pleased to state:

a) the amount of funds allocated for the Telangana University established at Ditchpally of Nizamabad District and the amount of funds spent there in, till now;
b) the stage at which the construction works of the said University stand at present and the details thereof;
c) whether it is a fact that the said University could not get the recognition of U.G.C. due to the negligence of the Government in the current academic year and the students are put to great inconvenience due to the same; and
d) if so, the steps taken by the Government in the matter?

**MINISTER FOR HIGHER EDUCATIONS (SRI D.SRINIVAS)**

a) The Government have allocated an amount of Rs.16.00 crores to Telangana University so far out of which Rs.15.75 crores is already spent till now.

b) Work orders have been issued for construction of Administration Building with 24,780 sft (Rs.1.54 crores), Lab and class room with 37,996 sft (Rs.2.10 crores), Girls Hostels for 250 students with 53,510 sft (Rs.3.55 crores), Boys Hostel for 300 students with 63,910 sft (Rs.4.25 crores). Total sft of construction is 1,80,196 and total cost is Rs.11.44 crores. The construction activity is in progress.

c) No sir,

d) The University has applied to the University Grants Commission for a formal recognition and the same is awaited.

SRI KOMIREDDI RAMULU(Metpally): I appreciate the Hon'ble Chief Minister and this Government for establishing the Telengana University in Nizamabad. It has become a full fledged University like Osmania University, Andhra University, and Sri Venkateshwara University, which is taken a very big and bold decision to establish University in a backward region of Telengana.

MR.SPEAKER: You can work as faculty member there.

SRI KOMIREDDI RAMULU: When the University would be recognized by the U.G.C. whether a delegation would be going to State of A.P. to persuade in U.G.C. to recognize the University very soon and during the recent visits of Dr.Y.S.Rajayasekhara Reddy, to Karimnagar he assured a University in Karimnagar and in the Governors Address speech also in every District there is a university assurance. Now, when you are getting recognition to Karimnagar University and when you are establishing the Universities.

MR.SPEAKER: This is most specific on Telengana issue. Very specific on Telengana University.

శ్రీ దేవినేని ఉమామేశ్వర్ రావు (నందిగామ): అధ్యక్షా, మంత్రి గారి సమాధానంలోనే యుజిసి గుర్తింపు రాలేదని చెప్పుతున్నారు. యుజిసి గుర్తింపు కోసం ఎప్పుడు పంపించారు. ఎప్పుడు వస్తాదని ఎక్స్‌పెక్ట్ చేస్తున్నారు. రాష్ట్రములో ఈ 4 సంవత్సరాలలో ఎన్నో యూనివర్శిటీలు మీరు ఏర్పాటు చేశారు? కడప జిల్లాలో వేమన యూనివర్శిటీకి మీరు ఎంత డబ్బు కేటాయించారు? కృష్ణా జిల్లాలో మచిలిపట్నంలో కృష్ణా జిల్లాలో యూనివర్శిటీ ఏర్పాటు చేయాలని ప్రజలు అంతా కోరుతున్నారు. దానికి కావలసిన అనువైన భవనాలు గాని, బిల్డింగ్స్ గాని అవన్నియూ మచిలీపట్నంలో వున్నాయి. దయచేసి మంత్రి గారిని కృష్ణ జిల్లాలో యూనివర్శిటీ మీద ఒక ప్రకటన చేయాలని కోరుతున్నాము.

MR.SPEAKER: Of course the question is on Telengana University. If you have information you can pass on it.

It is a different issue. The question is on Telengana University if you have any information you can pass.

శ్రీ డి. శ్రీనివాస్: అధ్యక్షా, తెలంగాణా యూనివర్శిటీ గురించి పెద్ద సప్లిమెంటరీస్ రాలేదు. అంటే సభ్యులందరూ కూడా తెలంగాణా యూనివర్శిటీ బ్రహ్మాండంగా తయారవుతుంది. తొందరులో 2 ఎఫ్ క్రింద already recongization క్రింద మనము already apply చేశాము. This is only formal recognition by the U.G.C. Under the State Act University form. After that automatically recognition is there. Only a formal recognition. Again మనకు 12 బి క్రింద యుజిసి గుర్తింపు అవసరము వుంటుంది. Again దాని వల్ల యుజిసి assist గాని, campus ఇతరత్రా అంశాల పైన బాగా ఉపయోగం

వుంటుంది. దానికి క్యాంపస్ బిల్డప్ కావాలి. ఆ విషయాలు నేను గౌరవ సభకు తెలియజేస్తున్నాను. I think by next academic year another six or seven months Telengana University fulfil. Total recognition confidence. . So that the efficiency of the university should not go down. We are very very much in progress. I think in the month of July or August we will be shifting the campus. In spite of the fact that infracture. Construction work. By the end of the Julybuilding will be handed over. So most likely by 15th of August we will be shifting to the new campus.

ఉ.9.20

## మహానది – గోదావరి నదుల అనుసంధానం

ప్రశ్న నెం.123 (8948)

Sri R.Suryaprakasa Rao (Rajahmundry)- Will the MINISTER FOR MAJOR AND MEDIUM IRRIGATION be pleased to state:

a) whether the Government are aware of National Water Development Agency (N.W.D.A) conducting a survey on inter-basin water transfer between Mahanadi and Godavari Rivers and submitted a techno feasibility report to the Central Government;
b) if so, the benefit, Andhra Pradesh will derive in the event of the Central Government taking up the interlinking of the two Rivers; and
c) the time by which the project is likely to be taken up by the Centre?

**MINISTER FOR MAJOR AND MEDIUM IRRIGATION (SRI P.LAXMAIAH)**

a) Yes, Sir,
b) He proposal to Inter linking of rivers as envisaged by NWDA is not beneficial to Andhra Pradesh.
c) Until a consensus is arrived amongst the States, and the States accept the Inter linking of rivers, Union of India is not expected to take up the Project. However, the Union Government has to come up with its implementation programme on Inter linking of Peninsular Rivers.

MR.SPEAKER: Answer to the question please.

శ్రీ రౌతు సూర్య ప్రకాశరావు: దేశంలోని జల వనరులను సద్వినియోగం చేసుకొని, నదీ జలాలు వృథాగా సముద్రంలోకి పోకుండా ఉండాలంటే, నదుల అనుసంధానం ముఖ్యమని నిపుణులు సూచిస్తున్నారు. ఈ రాష్ట్ర ప్రభుత్వానికి నదుల అనుసంధానంలో భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. కొందరు నిపుణులు ప్రాజెక్టులు కట్టిన తరువాత నదుల అనుసంధానం చేయాలని, కొందరు నిపుణులు నదుల అనుసంధానం తరువాత ప్రాజెక్టులు కట్టాలని అంటున్నారు. గతంలో తెలుగుదేశం ప్రభుత్వము జలవనరులను పూర్తిగా నిర్లక్ష్యము చేయడం వలన, రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యలు, నిరుద్యోగం, నక్సలిజం పెరగడం జరిగింది. దీనిని దృష్టిలో ఉంచుకొని ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి గారు 1,450 కి.మీ పాదయాత్ర చేసి అసలు ఈ రాష్ట్రానికి ఏమి కావాలని ఆలోచించి, రాష్ట్రానికి వెన్నెముక లాంటి రైతుల పరిస్థితి విషమించడం వల్లనే ఈ రాష్ట్రానికి అధోగతి పట్టిందని తెలుసుకొని నదీజలాలకు ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది. నదీజలాల ప్రాధాన్యతలో గోదావరి మరియు మహానది యొక్క లింకేజి ముడిపడి ఉంది. గోదావరి నదీ జలాలకు, కృష్ణా నదీ జలాలకు అనుసంధానం ఉంది.

ఒకప్పుడు ఆల్‌మట్టి డామ్ కట్టడం వల్ల కృష్ణా నదిలోకి వచ్చే నీరు చాలా వరకు తగ్గిపోయింది. మంత్రివర్యులు వారిచ్చిన సమాధానంలో ఈ నదుల లింకేజి వల్ల ఆంధ్రప్రదేశ్‌కు ఎటువంటి ఉపయోగం ఉండదని చెప్పారు. కాని నా దగ్గర ఉన్న రిపోర్టు ప్రకారం ఇది చాలా ఉపయోగకరమైన ప్రాజెక్టు. ఆనాడు ఆర్థర్ కాటన్ గారు ఈ ప్రాజెక్టును నిర్మించి చరిత్రలో ఏ విధంగా ఉండిపోయారో, అదేవిధంగా జలయజ్ఞం ద్వారా మన ముఖ్యమంత్రిగారు అభినవ కాటన్‌గా ప్రజలచే కొలవబడుతున్నారు. మహానదీ జలాలు మణిభద్ర డ్యామ్ నుంచి ఆంధ్రప్రదేశ్ తూర్పు గోదావరి జిల్లాలో కాటన్ బ్యారేజీకి 15 కి.మీ దూరంలో ఉన్నటువంటి తొర్రేడు వద్ద కలుస్తాయి.

గత ప్రభుత్వం ఉన్నప్పుడు జరిగినటువంటి పొరపాట్లను సరిదిద్దడానికి ఈ ప్రాజెక్టు బాగా ఉపయోగపడుతుంది. ఈ ప్రాజెక్టు విషయమై రాష్ట్రప్రభుత్వం కేంద్రప్రభుత్వము నుంచి ఆమోదము పొందవలసిన అవసరం ఉంది. విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం నుంచి మెట్ట ప్రాతాలు, తూర్పుగోదావరి జిల్లాలోని కత్తిపూడి, ప్రత్తిపాడు, తుని లాంటి ప్రాంతాలు ఎన్నో ఏళ్లుగా నీటి వినియోగానికి నోచుకోలేదు. రాబోయే మహానది, గోదావరి నదీ జలాల లింకేజితో వినియోగించుకొనేందుకు నీరు ఇవ్వడానికి మంత్రివర్యులు చాలా ముఖ్యమైన చర్యగా పరిగణనలోకి తీసుకోవలసిందిగా మంత్రివర్యులను కోరుతున్నాను.

అధ్యక్షా, నేను ఈ సందర్భముగా రెండు ఉపప్రశ్నలను మంత్రవర్యులను అడగవలసి ఉంది.

మిస్టర్ స్పీకర్ః అడగండి.

శ్రీ రౌతు సూర్యప్రకాశరావుః మహానది, గోదావరి నదుల అనుసంధాన ప్రాజెక్టు విషయంలో, రాష్ట్రప్రభుత్వం అభిప్రాయం ఏమిటో గౌరవ మంత్రివర్యులను తెలియపరచమని అడుగుతున్నాను. ఆంధ్రప్రదేశ్‌లో ఈ ప్రాజెక్టు వల్ల నదీజలాలను పెద్ద మొత్తంలో వినియోగించే కార్యక్రమాన్ని ఏ విధంగా పరిగణనలోని తీసుకుంటున్నారు? ఈ ప్రాజెక్టు నిర్మాణానికి ఎంత వ్యయం అవుతుంది? కేంద్రప్రభుత్వము ఫిజిబిలిటీ రిపోర్టు ఇవ్వడం జరిగింది. ఈ ప్రాజెక్టు విషయమై రాష్ట్రప్రభుత్వము, కేంద్రప్రభుత్వము నుండి అనుమతి పొందిందా?

శ్రీ వి. నరేందర్ రెడ్డిః నదుల అనుసంధానం సాధ్యం కాదని ఇవ్వడం జరిగింది. మేజర్‌గా ఈ అనుసంధానమును ప్రభుత్వం వ్యతిరేకిస్తున్నప్పుడు కృష్ణా జలాలు, గోదావరి జలాల మళ్లింపు అనేది సరి అయిన నిర్ణయమేనా అనికూడా ప్రభుత్వము ఆలోచించాలి. బాబ్లీ ప్రాజెక్టు విషయం కూడా ఈ ప్రభుత్వము చెప్పాలి. బాబ్లీ తోపాటు మరొక పది ప్రాజెక్టులను చాలా వేగంగా కట్టడం జరుగుతుంది. మరో రెండు నెలల లోపల ఈ ప్రాజెక్టులను పూర్తి చేయడం జరుగుతుంది. కాని ప్రభుత్వము పట్టించుకోవడం లేదు. ఏ ప్రాజెక్టు దగ్గర ఏ విధమైన పనులు జరుగుతున్నాయి? ప్రభుత్వం వాటిపై చర్యలు ఏ విధంగా తీసుకుంటోంది అనే రిపోర్టును రెండు రోజుల లోపు మీ ముందు ఉంచుతాను. నదీ జలాల విషయంలో ఈ రాష్ట్రానికి చాలా అన్యాయం జరుగుతోందని నేను మీకు మనవి చేస్తున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, కేంద్రప్రభుత్వము నదుల అనుసంధానంతో దేశంలో కరువున్న ప్రాంతాలకు నీటి సరఫరా చేయాలనే దృక్పథంతో చేపట్టిన పథకంలో భాగంగా నేషనల్ డెవలెప్‌మెంట్ ఏజెన్సీ

ఒక ప్రతిపాదనను ఏర్పాటు చేసింది. దీనిలో రెండు కాంపొనెంట్లు ఉన్నాయి. మొదటిది హిమాలయన్ కాంపొనెంట్, రెండవది పెనిన్సులర్ కాంపొనెంట్. హిమాలయన్ కాంపొనెంట్‌లో 14 లింకులు, పెనిన్సులర్ కాంపొనెంట్‌లో 8 లింకులు ఉన్నాయి. ఇందులో మహానది నుండి గోదావరి వరకు, మణిభద్ర నుండి ధవళేశ్వరం వరకు ఒక లింకు ఉంది. అదేవిధంగా గోదావరి నుండి కృష్ణాకు ఇచ్చంపల్లి నుండి నాగార్జున సాగర్, ఇచ్చంపల్లి నుండి పులిచింతల, పోలవరం నుండి విజయవాడ, ఆల్మట్టీ నుండి పెన్నార్ లింక్, శ్రీశైలం నుండి పెన్నార్ లింక్, శ్రీశైలం నుండి సోమశిల లింక్, సోమశిల నుండి గ్రాండ్ అయినకట్‌కు తమిళనాడుకు దీనిని ప్రతిపాదనలోపల కేంద్రప్రభుత్వం ఏర్పాటు చేసిన టాస్క్‌ఫోర్స్. దీని పర్యవసానంగా రాష్ట్రప్రభుత్వంతో సంప్రదించి ఈ ప్రతిపాదనలు మన ప్రభుత్వమునకు ఏమీ లాభం లేదు అని చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది.

ఎందుకంటే మహానదిలో 395 టిఎమ్‌సీలు, గోదావరిలో 530 టిఎమ్‌సీలు మొత్తము 925 టిఎమ్‌సీల నీటిని తరలించడానికి, మన ఆంధ్రరాష్ట్రానికి కేవలం 275 టిఎమ్‌సీలు ఇచ్చే విధంగా ప్రతిపాదన పొందుపరచబడి ఉంది. గోదావరిలోని నీరు 530 టిఎమ్‌సీలు మనకు డిపెండబుల్ అస్యూర్డ్ వాటర్ కాబట్టి మన నీటి నుంచి సుమారు 255 టిఎమ్‌సీలు ఇతర ప్రాంతాలకు తరలించే విధంగా ప్రతిపాదన ఉంది. ఇది రాష్ట్ర ప్రయోజనాలకు విరుద్ధంగా ఉంది కాబట్టి, రాష్ట్రప్రభుత్వం కేంద్రప్రభుత్వానికి తెలియచేసింది. అయితే మహానదిలో 395 టిఎమ్‌సీల నీరు ఉందనేది ఒరిస్సా ప్రభుత్వం ఖండిస్తున్నది. మణిభద్ర ప్రాజెక్టును తలపెట్టి మేము కట్టడంలేదు . 395 టిఎమ్‌సీలు సర్‌ప్లస్ వాటర్ లేనే లేదని ఒరిస్సా ప్రభుత్వం చెప్పింది కాబట్టి , ఈ ప్రతిపాదనలకు ఆదిలోనే మోక్షం కలిగే విధంగా లేదని, మన రాష్ట్ర ప్రయోజనాలు కాపాడడంలో ఇది వైఫల్యం చెందుతుంది కాబట్టి, ఈ ప్రతిపాదనకు అర్థం లేదని రాష్ట్ర ప్రభుత్వం గతంలో ప్రతిపాదించింది.
ఉ.9.30

ఇకపోతే గౌరవ సభ్యులు సాధ్యం కాదనే మాట ఇక్కడ ప్రస్తావించారు. సాధ్యాసాధ్యాల గురించి పరిశీలన కాదు ఇక్కడ. రాష్ట్ర ప్రయోజనాలకు సబబుగా ఉంటుందా లేదా అనేదే పరిశీలించవలసిన అంశం. అందుకే ఇది మన రాష్ట్రానికి లబ్ది చేకూర్చేదిగా లేదని స్పష్టంగా చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా ఒకవైపు ఇది చేస్తూ, మరో వైపు గోదావరి-కృష్ణా నదుల అనుసంధానం ఎందుకు చేస్తున్నారని అడిగారు. రాష్ట్ర ప్రయోజనాలకు విరుద్ధంగా ఉంది కాబట్టి కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన ఈ లింకులు మనకు లాభం చేకూర్చవని చెప్పాను. మన రాష్ట్రంలోని సర్‌ప్లస్ వాటర్ ఉన్న దగ్గర నుండి మెట్ట ప్రాంతాలకు, కరవు ప్రాంతాలకు, దుర్భిక్ష ప్రాంతాలకు నీటిని తరలించడానికి చేసే ప్రయత్నంలో భాగంగా గోదావరి-కృష్ణా నదుల అనుసంధానం చేస్తే, తెలుగుదేశం పార్టీకి చెందిన సభ్యులు ఆ మాట మాట్లాడితే, మరీ వారు పార్టీ పరంగా దీనికి వ్యతిరేకమా అని చెప్పవలసి ఉంటుంది. అంతేకాకుండా మరో అంశాన్ని ఇక్కడ లేవనెత్తారు. మహారాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న బాబ్లీ ప్రాజక్టు గురించి చెప్పారు. చాలా సంతోషం దాన్ని లేవనెత్తినందుకు. కాని ఈ ప్రభుత్వం ఏమీ పట్టించుకోవడం లేదనేది నూటికి నూరు పాళ్లు అబద్ధం. స్వతంత్ర భారత దేశ చరిత్రలో కేంద్ర ప్రభుత్వం ఒక రాష్ట్ర ప్రభుత్వాన్ని పలానా ప్రాజక్టు తీసుకోకూడదని నిర్ద్వంద్వంగా చెప్పించిన వాస్తవాన్ని మరచి ఇక్కడ మాట్లాడుతున్నారు. అంతేకాకుండా ఈ వ్యవహారం సుప్రీంకోర్టులో పెండింగులో ఉన్న విషయాన్ని కూడా మరచిపోతున్నారు. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం మీద బురద చల్లే పద్ధతిలో కాకుండా, రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రయోజనాలను కాపాడేందుకు తీసుకుంటున్న చర్యలకు సహకరించవలసిందిగా కోరుతున్నాను.

ఆంధ్రప్రదేశ్ శాసనసభ
13వ సమావేశం-2008

ప్రశ్న నెం.124 (8890)

సర్వశ్రీ
టి. వీరభద్రం,
నోముల నర్సింహయ్య,
ఎం.ఏ. గఫూర్,
సున్నం రాజయ్య,
పాటూరు రామయ్య,
జె. రంగారెడ్డి,
కె. లక్ష్మణామూర్తి,
ఎం. నర్సింహా,
కె. వెంకట నరసయ్య,
టి. దేవేందర్ గౌడ్,
జి. సాయన్న,
కె. హరీశ్వర్ రెడ్డి,
ఇ. దయాకర్ రావు,
డి. నరేందర్ కుమార్,
వి. నరేందర్ రెడ్డి,

గౌరవనీయులైన హోం శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

ఎ) రాష్ట్రంలో మహిళా అత్యాచారాలు, వేధింపులు పెరుగుతున్న విషయం ప్రభుత్వానికి తెలుసా ;

బి) మహిళా కమీషన్‌ను పునర్వ్యవస్థీకరించడానికి, మీడియా మానిటరింగ్ అధారిటీని ఏర్పాటు చేయడానికి, ముఖ్యమైన అన్ని బస్టాపులు, కళాశాలల్లో పోలీసు పీట్లను ఏర్పాటు చేయడానికి, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రయివేటు సంస్థలలో "గ్రేవెన్స్ సెల్స్"ను నిర్వహించడానికి, ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి ; గృహహింస నుండి మహిళలను రక్షించే చట్టాలను ఖచ్చితంగా అమలు పరిచేందుకు తీసుకున్న చర్య లేమిటి ;

-2-

[illegible]) తీసుకొన్నట్లయితే, రాష్ట్రంలో మహిళలను ఎలా రక్షించాలని ప్రతిపాదిస్తున్నారు ;

[illegible]) అయితే, వాటి వివరాలేమిటి ; అందులకు గల కారణాలేమిటి ?

**సమాధానం**

మహిళలపై అత్యాచారాలు పెరుగుతున్న విషయం ప్రభుత్వానికి తెలుసు. మహిళలపై అన్ని శీర్షికల క్రింద నమోదైన మొత్తం కేసులు ఈ క్రింది విధంగా వున్నాయి.

| వరుస సంఖ్య | ఎం.ఓ.హెడ్ | సంవత్సరం 2005 | 2006 | 2007 |
|---|---|---|---|---|
| 1 | వరకట్నపు హత్యలు | 114 | 118 | 142 |
| 2 | వరకట్నపు మరణాలు | 424 | 495 | 582 |
| 3 | ఆత్మహత్యలకు ప్రేరేపించడం | 865 | 1048 | 1018 |
| 4 | వేధింపులు | 6702 | 8069 | 9660 |
| 5 | హత్యలు (మహిళలు) | 651 | 751 | 875 |
| 6 | డి.పి. చట్టం | 748 | 708 | 1083 |
| 7 | మానభంగం కేసులు | 898 | 1006 | 1026 |
| 8 | కిడ్నాపులు, అపహరణలు | 774 | 1060 | 1203 |
| 9 | శీలభంగం | 3145 | 3978 | 3775 |
| 10 | బహు భార్యత్వం | 364 | 436 | 545 |
| 11 | మహిళా వేధింపులు | 255 | 416 | 275 |
| | **మొత్తం** | **14940** | **18062** | **20184** |

- 3 -

బి) మహిళా కమీషన్‌ను పునర్వ్యవస్థీకరించడం, మీడియా మానిటరింగ్ అథారిటీని ఏర్పాటు చేయడం, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రయివేటు సంస్థలలో గ్రీవెన్స్ సెల్స్‌ను ఏర్పాటు చేయడం విషయమై చర్య తీసుకోవలసిందని సంబంధిత శాఖలకు తెలియజేయడమయింది.

**పోలీసు పికెట్లను ఏర్పాటు చేయడం గురించి**

- అన్ని ముఖ్యమైన బస్టాపులు, కళాశాలల్లో, కళాశాలల పని గంటల సమయంలో కమీషనరేట్లు, తదితర జిల్లా ప్రధాన కేంద్రాలలోని పోలీసులు వుండేటట్లు చూడడం.

- పోలీసు స్టేషను వారీగా స్పెషల్ పార్టీలను (మఫ్టీలలో) ఏర్పాటు చేయడమయింది. మహిళా వేధింపు దార్లను గమనించడం కోసం ప్రతీ అట్టి పార్టీలో 2 నుండి 3 మంది సాధారణ దుస్తులు గల పోలీసులు వుంటారు. అవసరం బట్టి కళాశాలలు ప్రారంభం నుండి మూసేవరకు గల సమయంలో బస్సులలో ప్రయాణిస్తూ మొబైల్ పార్టీలుగా కూడా వారు వ్యవహరిస్తారు.

- కళాశాల బిజీ పని గంటల సమయంలో యూనిఫారంలో పోలీసులు బ్లూకాట్స్, రక్షక వాహనాలు వంటి పెట్రోల్ వాహనాలపై తిరిగేటట్లు చూడడమవుతుంది.

**పోలీసు కార్యాలయాలలో గ్రీవెన్స్ సెల్స్ నిర్వహించడం గురించి**

- జిల్లా పోలీసు కమీషనరు / పోలీసు సూపరింటెండెంటు నియంత్రణ క్రింద నేరుగా పోలీసు ప్రధాన కేంద్రాలన్నింటిలోను "గ్రేవెన్స్ సెల్స్"ను నెలకొల్పడమయింది.

- 4 -

- 4 -

- మహిళా వేధింపులు, తదితర అన్ని నేరాలపై ఎటువంటి ఫిర్యాదు లైనా తీసుకోవడానికి, రాష్ట్రంలోని ప్రతీ పోలీసు స్టేషనులోని రిసెప్షన్ కౌంటర్లు ఆయా పోలీసు స్టేషను పరిధిలలోపల "గ్రీవెన్స్ సెల్స్"గా పని చేస్తాయి. వీటిని ఆయా పోలీసు స్టేషను ఎస్‌హెచ్‌జి నేరుగా పర్యవేక్షిస్తారు.

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఈ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

(పై సమాధానం గౌరవ హోం శాఖ మంత్రిగారి ఆమోదం పొందింది.)

యు.ఓ. నోటు నెం.3482/లీగల్.II/ఎ2/2008, తేదీ: 26-02-2008.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, మంత్రిగారు చాలా ధైర్యంగా సమాధానం చెప్పారు. మూడు సంవత్సరాల్లో నేరాలు 14 వేల నుండి 20 వేల వరకు అంటే ఆరు వేల పై లుకు నేరాలు *పెరిగిపోయాయి. నేరాలు పెరిగిపోయాయని చెప్పడంతో సరిపోదు కదా సార్. మహిళా కమీషన్‌ను పునర్వ్యవస్థీకరించడం అయిపోయిందంట. అసలు, మహిళా కమీషన్‌కు సంబంధించి వివరాలేవీ* మంత్రిగారి నోటీసులో ఉన్నట్లుగా

లేదు. ఎవరికి వాళ్ల జుట్లు పట్టుకుని పోరాటలు చేసి, పత్రికలకెక్కి, గోల గోల అయి, అసలు మహిళలకు సంబంధించిన హక్కులు రక్షించడం ఏమో గాని, ముందు వాళ్ల వాళ్ల హక్కుల కోసం తన్నుకునే కార్యక్రమాల్లో పడ్డారు. మరి అది మంత్రిగారి దృష్టిలో లేనట్లుగా ఉంది. తరువాత మీడియా మానిటరింగ్ అథారిటీ ఏర్పాటు చేశామంటున్నారు. అది ఎక్కడ ఉందో మాకైతే అగుపడటం లేదు.........

శ్రీ కె. జానారెడ్డి : మీడియా మానిటరింగ్ అథారిటీ ఏర్పాటును పరిశీలిస్తున్నాము.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, నాలుగేళ్లు అయిపోతున్నది. ఎన్నికల సంవత్సరం వచ్చేసింది. ఎన్నికలకు రెడీగా ఉన్నామని అంటున్నాము. అయితే అథారిటీ ఏర్పాటు ఇంకా పరిశీలనలోనే ఉందని మంత్రిగారు ఇప్పుడు చెపుతున్నారు. ఇంకా పరిశీలన అంటే మనల్ని ఎవరు నమ్ముతారు? ఎట్లా నమ్ముతారు సార్?

అధ్యక్షా, మహిళల మీద అత్యాచారాలకు సంబంధించి ఒక్కటే ఒక్క చిన్న ఎగ్జాంపుల్ చెపుతాను. మంత్రిగారి చర్యల వల్ల మరి పెరిగాయో, తగ్గాయో దాన్ని బట్టి అర్థమవుతుంది. ఇవి నా లెక్కలు కావు కాదు సార్. ప్రతి మూడు నిమిషాలకు ఒక మహిళ మీద దౌర్జన్యం జరుగుతున్నది. ప్రతి తొమ్మిది నిమిషాలకు ఒక మహిళ గృహ హింసకు గురవుతున్నది. ప్రతి పదిహేను నిమిషాలకు ఒక మహిళ ఈవ్ టీజింగ్‌కు గురవుతున్నది. ప్రతి ఇరవై మూడు నిమిషాలకు ఒక మహిళ కిడ్నాప్‌కు, నిర్బంధానికి గురవుతున్నది. ప్రతి 29 నిమిషాలకు ఒక మహిళ అత్యాచారానికి గురవుతున్నది. ప్రతి 35 నిమిషాలకు ఒక మహిళ లైంగిక వేధింపులకు గురవుతున్నది. ప్రతి 77 నిమిషాలకు ఒక వరకట్న మరణం ఖచ్చితంగా జరిగిపోతున్నది. అంటే మంత్రిగారూ, ఇప్పుడు మీరు చెప్పింది ఎట్లా ఉందంటే, మీకు ఈ లెక్కలు పట్టలేదు. మీరు వేసినవి కాగితాల మీద ఉన్నాయా? కార్యరూపంలో ఉన్నాయా? ఉంటే, వీటన్నింటిని ఎందుకు అరికట్టలేకపోతున్నారు? దీనికి కారణాలేమిటి? రెండవ అంశం ఏమిటంటే, అసలు మీరు వేశామని అనుకొన్నవి వేసినట్లుగానే ఉన్నాయి. గ్రీవెన్స్ సెల్స్ అన్ని పోలీసు స్టేషన్లో ఉన్నాయంటున్నారు మీ సమాధానంలో. పోలీసు పికెట్లు ఉన్నాయంటున్నారు. హైదరాబాద్ నగరం నడిబొడ్డులో ఒక అమ్మాయి మీద అఘాయిత్యం చేసి, రాయి ఎత్తేశాడు ఉన్మాదిలాంటి వాడు. ఎన్ని దుర్మార్గాలు జరిగిపోతున్నాయంటే చెప్పడానికి వీలు లేనన్ని జరిగిపోతున్నాయి. ప్రేమ పేరుతో ఉన్మాదులు తయారవుతున్నారు. ఈ ఉన్మాదుల్ని అరికట్టడానికి సర్కారు దగ్గర పాపం హోమ్ మినిస్టర్‌గారి దగ్గెర సరైన మంత్ర దండం లేదు....

మిస్టర్ స్పీకర్ : నోముల నర్సింహయ్యగారూ, మంత్రిగారి సమాధానంతో మీరు అసంతృప్తిగా ఉన్నారు. మరి దీనిపై మీ సూచనలు ఏమైనా ఉన్నాయా? లేకపోతే కేవలం విమర్శలేనా?

శ్రీ నోముల నర్సింహయ్య : సూచనల దగ్గరకే వస్తున్నాను సార్. మంత్రిగారు చెప్పిన దాంట్లో ఏ రూపంగా చూసినా, నేరాలు అరికట్టామని చెప్పే దాని కంటే, రోజు రోజుకి నేరాలు ఖచ్చితంగా పెరిగిపోతున్నాయి. మీరు ఒకసారి ఆలోచిస్తే, హైదరాబాద్‌లో మీరు చూశారు, నేను చూశాను. తలలు పగులగొట్టారు. బస్ స్టాప్‌ల్లో మేము వేశాము మారు దుస్తులతో పికెట్లు అని మంత్రిగారు చెప్పారు. మారు దుస్తులా, మఫ్టీ దుస్తులా నాకు తెలియదు కాని, మరి ఒకసారి మంత్రిగారు మారు వేషంలో వెళ్లితే ఎక్కడెక్కడ ఏమేమి జరుగుతున్నది, ఏమేమి ఇబ్బందులున్నాయో అర్థమవుతుంది. ఇది అత్యంత నమ్మడానికి వీల్లేని పరిస్థితి ఉంది. సార్, మరీ

దారుణం ఏమిటంటే, మహిళలు వాళ్లంతట వాళ్లుగా క్రైమ్‌లోకి నెట్టబడుతున్నారు. వ్యభిచార గృహాల్లోకి నెట్టబడుతున్నారు. ఎక్కడో చీకటి గృహాల్లో నిర్బంధిస్తే, మా గఫూర్‌గారు చెపుతున్నారు కర్నూలులో ఒక మహిళకు సంబంధించి అక్కడే ఒక ఇంట్లో దొరికితే, అసలు వాస్తవాలేమిటి అని బయటకు తీస్తే అమ్మాయి పేరు దివ్య. నా ఇష్టానికి వ్యతిరేకంగా నేను ఈ నరక కూపంలోకి నెట్టబడ్డాను, దానికి పోలీసులు కూడా కారణమేనని చెప్పింది. ఇంత కంటే దగా, ఇంత కంటే దారుణం తల్లి విషం పెట్టే పరిస్థితి ఇంకేముంటుంది? వ్యభిచార గృహాలకు ఉద్దేశ్యపూర్వకంగా పోవడం లేదు. కొంత మంది డబ్బు రాబట్టుకునే దుర్మార్గులు మహిళల్ని వ్యభిచార గృహాల్లోకి నెట్టేస్తున్నారు. వాటిపైన పోలీసులకు ఇంతవరకు ఆలోచన లేకుండా ఉంది. కార్యాలయాల్లో మహిళల వేధింపులకు సంబంధించి పోయినసారి చర్చ జరిగింది. సుప్రీంకోర్టు ఒక డైరక్షన్ ఇచ్చింది. ఆఫీసుల్లో వేధింపులు జరిగితే, ఖచ్చితంగా దానికి తగినటువంటి మార్గదర్శకాలను అనుసరించి, నిందితుల్ని శిక్షించాలని చెప్పితే, ఒక్కటంటే ఒక్క కేసు కూడా లేదు. సార్, మరీ దారుణం ఏమిటంటే, మంత్రిగారు తన సమాధానంలోని నాల్గువ పేజీలో చెపుతున్నారు.

ఉ. 9. 40

గ్రీవె న్స్ సెల్‌గా పనిచేస్తూ, వీటిని పోలీస్‌స్టేషన్ ఎస్ఎస్‌జి వేరుగా పర్యవేక్షిస్తున్నారుట. అసలు ఉన్నారా సార్ ? ఏ పోలీస్‌స్టేషన్‌లో నయినా, ఏ మహిళయినా పోయి, దరఖాస్తు ఇస్తే చేయి చాపకుండా, డబ్బు ఇవ్వకుండా పోలీస్‌స్టేషన్ నుండి పోతారని మీరు మీ ఆత్మసాక్షిగా చెప్పలేరు. మీరు ఆలోచించండి. మహిళల మీద జరుగుతున్న నేరాలు అరికట్టాలంటే ప్రతి పోలీస్‌స్టేషన్‌కు ఒక వన్‌ఫోర్ లాంటిది పెట్టండి. మహిళా కానిస్టేబుల్స్‌కు సంబంధించి, మహిళా ఫోర్స్‌కు సంబంధించి ఒక వన్ ఫోర్ లాంటిది పెట్టి నిర్ధారించమని చెప్పండి. ఈ ఈవ్ టీజింగ్ లకు వీటికి వాటికి ఈ మొగరాయుళ్లను పెడితే వాళ్లు ఏమి చేస్తున్నారో నాకంటే మీకు రోజూ ఫిర్యాదులు వస్తూనే ఉన్నాయి. సుప్రీంకోర్టు నుండి డైరెక్షన్, నేను ఈ స్థానం నుండి, మీరు ఆస్థానం నుండి పోయిన శాసనసభలో అడినపుడు ఇచ్చిన సవివరమైన లెక్కలు ఉన్నాయి. ఏమయింది ? అది టీజింగ్ క్రిందకు రాదా ? మహిళల వేధింపు క్రిందుకు రాదా ? మీరు చేస్తున్న చర్యలు ఏమిటి ? ఈ విషయాలను కూడా మీరు తేటతెల్లం చేయండి.

శ్రీ కె. జానా రెడ్డి : అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులకు, గృహహింస, ఈవ్ టీజింగ్‌ను మీడియా మానిటరింగ్ తదితర విషయాలను కలిపి ప్రశించారు. ఈ విషయంలో మీడియా మానెటరింగ్ అథారిటీ అనే విషయం అది ఈ శాఖ తరఫున కాదు. అయినప్పటికీ ఈ ప్రశ్న వచ్చిన తరువాత దానిపైన చర్యలు తీసుకోడానికి సంబంధిత శాఖవారికి తెలియపరచడం జరిగింది. ఇంకొక గ్రీవెన్స్ సెల్ ఏదయితే ఉందో, వర్క్‌ప్లేస్‌లో రెండు మూడు రకాలుగా అడిగారు. వర్క్‌ప్లేస్ వేరు, గ్రేలెన్స్ వేరు. ఆ తరువాత ఐపిసి కేసులు వేరు. గృహహింస కేసులు వేరు. గృహహింసకు సంబంధించి 2006 అక్టోబరులో వచ్చిన కొత్త యాక్టు ప్రకారం కేసులు నేరుగా మహిళా కమీషన్ వద్దకు వస్తాయి. డైరెక్ట్‌గా పోలీసుల దగ్గరకు కూడా కేసులు వస్తాయి. దాని కొరకు ప్రొటెక్షన్ ఆఫీసర్స్ అని మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈ కేసులను నిర్వహించడం జరుగుతుంది. గృహహింసకు సంబంధించి పోలీసులకు కోర్టు డైరెక్షన్ ఇచ్చిన తరువాత దానిని అమలుచేయకపోతే, అప్పుడు మాత్రమే పోలీసులు యాక్షన్ తీసుకుని ఇంకొకకేసు రిజిస్టర్ చేసి కోర్ట్సులో ఫైల్ చేస్తారు. ఏది ఏమైనా ఇప్పుడు చదివిన కేసులు, మహిళలపైన జరిగే అత్యాచారాలు అనేకరకాలు. ఈ

కేసులన్నింటిపైన ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందా అనే విషయానికి వస్తే, ఐపిసి సెక్షన్ ప్రకారం ఈ కేసులన్నీ రిజిస్టర్ అవుతున్నాయి కాబట్టి 14 వేలు, 18 వేలు, 20 వేలు రిజిస్టర్ అయినాయి . జనాభా పెరుగుదల, మహిళలలో వచ్చిన చైతన్యమే ఇన్ని కేసులు రిజిస్టర్ కావడానికి కారణంగా ఉంది . కేసులు పెట్టడంలేదు అనే అంశం లేదు . ఈ విధంగా పోలీసులకు సంబంధించి వర్క్‌ప్లేస్‌కు సంబంధించి 2005 లో 12 కేసులు, 2006 లో 37, 2007 లో 52, 2008 లో ఇప్పటివరకు 4 కేసులు మొత్తం 105 కేసులు వర్క్‌ప్లేస్‌లలో జరుగుతున్న హెరాస్‌మెంట్ క్రింద వచ్చినవి ఉన్నాయి . దీంట్లో డిస్‌పోజ్ చేసినవి 31, బ్యాలెన్స్ 74 ఉన్నాయి . ఇవి ఒకరకమైన కేసులు . గృహహింసకు సంబంధించి 19, 20, 21 సెక్షన్ల ప్రకారం ఈ యాక్ట్ వచ్చినప్పటి నుండి 2774 కేసులు ఇప్పటివరకు రావడం జరిగింది . ఇందులో కాంప్రమైజ్ అయినవి 375 ఫైల్ చేసినవి 1753, కోర్టు ఇంటెరం ఆర్డర్స్ ఇచ్చినవి 199 , ఫైనల్ ఆర్డర్స్ ఇచ్చినవి 281, పెండింగ్ ఉన్నవి 1273 కేసులు . ఇది గృ హహింసకు సంబంధించింది . వర్క్‌ప్లేస్‌కు సంబంధించిన ముందు ప్రశ్నలో 14940, 18000, 20000 అని ఏదయితే చెప్పామో, మొత్తం ఐపిసి 302, 304, 306 వీటన్నింటికీ సంబంధించిన కేసులు అంటే అత్యాచారం జరిగిన విషయంలో వెంటనే స్పందించి, మా దగ్గరకు సమాచారం ఇచ్చిన కేసులు గానీ, లేక పిటీషన్ ఇచ్చిన కేసులు గానీ ఏవీ వదిలిపెట్టకుండా ఉండడం మూలాన కేసుల సంఖ్య పెరిగి, ఇన్వెస్టిగేషన్ జరుగుతున్న విషయాన్ని గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను . ఈ విషయంలో గృహహింసకు సంబంధించి మాత్రం మహిళా శిశు సంక్షేమ శాఖవారు నిర్వహిస్తున్న విషయం మీకు తెలియజేస్తూ, పర్టిక్యులర్‌గా సభ్యులు ఏమి కోరుతున్నారనేది ఒక విషయం, అలాగే మొత్తం ఈ విషయాలన్నింటికీ సంబంధించి ఏదన్నా సమగ్రంగా చర్చించి సూచనలు, సలహాలు చెప్పదలచుకుంటే, ప్రతిపక్ష నాయకులు లేక వారి ప్రతినిధులుతో సమావేశం ఏర్పాటుచేసి, ఈ అత్యాచారాలకు సంబంధించిన సమస్యలు సమగ్రంగా అందజేయడంతో పాటు వారి సూచనలు కూడా తీసుకుని అవసరమైన చర్యలు తీసుకుంటామని గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను .

మిస్టర్ స్పీకర్ ః మినిస్టరుగారు మీ కన్‌సర్న్ షేర్ చేసుకున్నారు . వారు ఏమన్నారంటే, మీ సూచనలను అనుసరించి ఫ్లోర్‌లీడర్స్‌తో గానీ, మీ రిప్రజెంటేటివ్స్‌తో గానీ ఒక సమావేశం ఏర్పాటుచేసి తగినచర్య తీసుకుంటామని అన్నారు .

శ్రీ నోముల నర్సింహయ్య ః ఆ ఇంట్రడక్షన్, ఆ ఉపోద్ఘాతానికి వారికి ఖచ్చితంగా అభినందనలు, అసలు సంగతేమిటి సార్ ? నేరాల సంఖ్య రిజిస్ట్రేషన్ కాలేదని అన్నారు . స్పష్టంగా లేకపోవడం ఏమిటి ? మహిళా కమీషన్ పునర్వ్యవస్థీకరించిడానికి వీలుందా లేదా అని ఎవరు చేసినా అల్టిమేట్‌గా మీకు వస్తుంది . మానెటరింగ్ చేయాల్సింది ఎవరో కాదు వారే చేయాలి, బస్‌స్టాప్‌లలో జరుగుతున్న నేరాలు గానీ, కాలేజ్‌లలో జరుగుతున్న నేరాలు గానీ మా దగ్గర ఫలానా ఉందని చెప్పండి . మీ దగ్గర ఉన్న యంత్రాంగానికి మన పెద్దలకు కాపలా కాయడానికి, మన పోలీస్‌స్టేషన్‌లలో మొత్తానికి మొత్తం మంది వెళతారు . కందిరీగల్లాగా తిరుగుతున్నారు . అక్కడ మనుషులు ఎక్కడున్నారు ?

మిస్టర్ స్పీకర్ ః నర్సింహయ్యగారూ, ఏమైనా సూచనలు ఉంటే చెప్పండి . సమయం కావాలంటే వారు మీటింగ్‌కు పిలుస్తామని చెప్పారు . మీ ఆవేదన తీవ్రంగా మీరు వ్యక్తంచేశారు . దానిని అర్థం చేసుకుని వారు మీటింగ్ పెడతామని అన్నారు .

శ్రీ నోముల నర్సింహయ్య ః తప్పకుండా సూచనలు చెబుతాను . ఆయేషా కేసుకు సంబంధించి మొన్న చెప్పారు . కంటెంట్స్ ఉన్నాయి, ఫిర్యాదులో 376 సెక్షన్ పెట్టలేదు . మీ పోలీస్ ఆఫీసర్ బిహేవియర్‌లోనే .... . మహిళా నేరం దగ్గర వుంది .

శ్రీ కె జానా రెడ్డి ః అధ్యక్షా, కమీషన్‌కు సంబంధించి అది వేరే శాఖవారు అపాయింట్ చేయాలి . అయినా, ఈ సందర్భంగా నేను సమాచారాన్ని తెప్పించుకున్న మేరకు ఇందులో 7 మంది సభ్యులు ఉన్నారు . అందులో నలుగురు సభ్యులు వివిధ కారణాలతో రిజయిన్ చేశారు . ముగ్గురు సభ్యులు ఉన్నారు కాబట్టి కోరం పూర్తి కావడానికి నలుగురు కావాలి . అందుకని ఫంక్షనింగ్ చేయడంలేదు . వెంటనే మహిళా కమీషన్ నియామకం చేయడానికి ముగ్గురికి నోటీసులు ఇచ్చారు . అది వచ్చిన వెంటనే సంబంధిత శాఖ పునరుద్ధరించే ఏర్పాటులో ఉందని నేను ఆ శాఖ తరపున తెలియజేస్తున్నాను . మీడియా మానెటరింగ్ అథారిటీ అనేది ఇప్పటివరకు కూడా మా ప్రతిపాదనలలో లేదు . అది మీకు కలిగిన ఆలోచన . ఈ విషయంలో సంబంధిత శాఖలను కూడా అడిగాము . మానెటరింగ్ సెల్ ఇన్ఫర్మేషన్ డిపార్ట్‌మెంట్ ఆలోచిస్తుందా అని అడిగితే అటువంటి ప్రతిపాదన లేదని అన్నారు . ఇవన్నీ ఇతర శాఖలతో తెలుసుకుని మీరు అడిగిన విషయాన్ని ఈ మీడియా సెల్ ఎవరు ఏర్పాటుచేయాలనే విషయాన్ని ఆలోచిస్తున్నాను, పరిశీలిస్తున్నాను అని తెలియజేశాను . అందుకనే ఇంత విస్తృతంగా ఉన్న ఈ ప్రశ్నలో భాగాలు, మీ భావనలు పూర్తిగా తెలుసుకోడానికే సమావేశం ఏర్పాటుచేసి, తగుచర్యలు తీసుకుంటామని తెలియజేస్తున్నాను . ఆ తరువాత ఈవ్ టీజింగ్ విషయంలో గానీ, మహిళలపైన అత్యాచారాలు జరగకుండా ఉండడానికి తీసుకుంటున్న కొన్ని చర్యలు మీకు కొన్ని గుర్తు చేశాము . బస్‌స్టాప్‌లలో గానీ, ఇతర చోట్ల గానీ ఏమి చేస్తున్నాము అనేది చెప్పాము . ఈ ప్రశ్నకు సంబంధించినంతవరకు సమాధానం వచ్చిందనే అనుకుంటున్నాను . ఇంకా మీ విస్తృతమైన ఆలోచన ఉంటే డిబేట్ ద్వారా కాకుండా, సమావేశం ఏర్పాటుచేస్తే స్పష్టంగా ఉంటుంది .

ఉ.9.50

( ప్రతిపక్ష సభ్యులచే తీవ్ర అంతరాయం )

మిస్టర్ స్పీకర్ ః చాలామంది మహిళా సభ్యులు కూడా ఈ ప్రశ్నపై మాట్లాడే ప్రయత్నంలో వున్నారు. మనం 9.30 తరువాత సింగిల్ సప్లిమెంటరీస్ అనుకున్నాము కాబట్టి మినిస్టర్ గారూ మీరు వారినందరినీ పిలిచి ఒక సమావేశాన్ని ఏర్పాటు చేయండి.

( తిరిగి అంతరాయం )

శ్రీ నోముల నర్సింహయ్య ః అధ్యక్షా, గృహ హింసకు సంబంధించి భర్త భార్యను ఇబ్బంది పెట్టడమే కాదు ...

( మైకు కట్ చేయబడింది )

MR.SPEAKER: Now there is an Act, which is coming into force. Anything on that please?

శ్రీ కె. జానారెడ్డి ః అధ్యక్షా, గృహ హింసకు సంబంధించి, మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రతి జిల్లాలోనూ ప్రొటెక్షన్ ఆఫీసర్‌ను నియమించడం జరిగింది. ఈ ప్రొటెక్షన్ ఆఫీసరే దీనికి రెస్పాన్సిబుల్ ఆఫీసర్. ఎవరైనా మహిళ గృహ హింసకు గురయినట్లయితే బాధితురాలు ఆ సంఘటనను ప్రొటెక్షన్ ఆఫీసర్ దగ్గర రిపోర్టు చేయాలి. ఆ విధంగా రిజిస్టర్ కాబడిన కేసును డైరక్ట్‌గా కోర్టుకు పంపిస్తారు. అప్పుడు ఆ కోర్టు ఇచ్చిన డైరక్షన్ ప్రకారం పోలీసులు యాక్ట్ చేస్తారు, మేము ఇపుడు ఆ పనిని చేస్తూనే వున్నాము. లేకపోతే డైరక్టుగా మా దగ్గరకు వచ్చినా కూడా కోర్టుకు పంపిస్తాము. అటువంటి కేసులు మొత్తం ఎన్ని వున్నాయనే సమాచారాన్ని గౌరవ సభ్యులు చెప్పడం జరిగింది.

మిస్టర్ స్పీకర్ ః మంత్రి గారూ మీరు వారిని ఎటూ మీటింగ్‌కు పిలుస్తున్నారు కాబట్టి విషయాలన్నీ అక్కడ డిస్కస్ చేయండి.

శ్రీ కె. జానారెడ్డి ః మొత్తం ఈ గృహ హింసకు సంబంధించిన సమాచారాన్ని సేకరిస్తే, మొత్తం కంట్రీలోనే గృహ హింస తక్కువగా ఉండే విషయంలో మన రాష్ట్రం అగ్రభాగాన వున్న విషయం తెలిసిన తరువాత నేను సంతోషిస్తూ గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఇక మీటింగ్ విషయానికి వస్తే, ఈ సెషన్ లోపలే మీటింగ్ కన్వీన్ చేయడం జరుగుతుంది.

## రెండు రూపాయల కిలో బియ్యం పథకం

ప్రశ్న నెం.125(8866)

సర్వశ్రీ డి. మాణిక్య వరప్రసాదరావు(తాడికొండ), పాటూరు రామయ్య(నిడుమోలు), నోముల నర్సింహయ్య, ఎంఎ గఫూర్, సున్నం రాజయ్య, టి.వీరభద్రం, జె.రంగారెడ్డి, ఎం .నర్సింహ, కె.లక్షణ మూర్తి, కె. వెంకట నరసయ్య, పిశశిధర్ రెడ్డి (మెదక్)- గౌరవనీయులైన ఆహార, పౌరసరఫరాలు, లీగల్ మెట్రాలజీ, వినియోగదారుల వ్యవహారాల శాఖా మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

(అ) రాష్ట్రంలో కిలో రు.2/- బియ్యం పథకాన్ని అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిన విషయం వాస్తవమేనా ?

(ఆ) అయితే, రాష్ట్ర ఖజానా భరించవలసిన సబ్సిడీ మొత్తం ఎంత ?

(ఇ) సదరు పథకం వల్ల లబ్ది పొందే పేద ప్రజల సంఖ్య ఎంత ?

**ఆహార, పౌరసరఫరాలు, లీగల్ మెట్రాలజీ, వినియోగదారు వ్యవహారాల శాఖా మంత్రి ( శ్రీ కె.వి. కృష్ణారెడ్డి )ః**

(అ) అవునండీ

(ఆ) దాదాపుగా ఏడాదికి రు.1940 కోట్లు

(ఇ) దారిద్ర్య రేఖకు దిగువన వున్న 1.87 కోట్ల కుటుంబాలు లబ్ది పొందుతాయి

శ్రీ డి. మాణిక్య వరప్రసాదరావు : అధ్యక్షా, కిలో రెండు రూపాయలకే బియ్యం పథకం అనేది చాలా చారిత్రాత్మకమైన పథకం . ఈ పథకం ద్వారా పేద వర్గాలకు, సమాజంలో వుండే ఎస్‌సి, ఎస్‌టి, బిసి వర్గాలలో వున్న పేద వర్గాల వారికి చాలా మేలు జరుగుతుంది. ఇంత మంచి పథకాన్ని గౌరవ ముఖ్యమంత్రి డా. వైఎస్ రాజశేఖర రెడ్డిగారు ప్రవేశపెట్టడాన్ని మేము చాలా హ ర్షిస్తున్నాము. అయితే ఈ పథకం అమలులో కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి.

ఈ పథకాన్ని మొట్టమొదటిసారిగా ప్రవేశపెట్టింది కోట్ల విజయభాస్కర రెడ్డి గారు. ఆ తరువాత ఎన్‌టి రామారావు గారు ముఖ్యమంత్రిగా వచ్చిన తరువాత వారు కిలో రెండు రూపాయలకే బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టారు. ఆ తరువాత చంద్రబాబునాయుడు గారు 1996లో ఆ పథకాన్ని మార్చేసారు. ఆల్‌మోస్ట్ ఆ పథకాన్ని డ్రాప్ చేసారు. వారు దానిని రు.5.50 చేసి డ్రాప్ చేసారు. తాను ఇచ్చిన ఎన్నికల హామీని చంద్రబాబు నాయుడు గారు వదిలేస్తే, రాజశేఖర రెడ్డిగారు వచ్చిన తరువాత, పేదల కోసం ఆ పథకాన్ని ప్రవేశపెట్టారు.

అయితే ఈ పథకం ద్వారా 1.87 లక్షల మందికి కార్డులు ఇస్తున్నామని మంత్రి గారు చెప్పారు. మనకు బయట మార్కెట్‌లో రు.13.82 కిలో బియ్యం ధర వుంటే దానిని మనం రు.2.00 లకు ఇవ్వడం వల్ల ఒక్కొక్క కిలోకు రు.11/- సేవ్ చేసుకోగలుగుతాడు ఒక పేదవాడు. ఆ లెక్కన నెలకు రు.20 కిలోలు ఒక కుటుంబీకుడు తీసుకుంటే, నెలకు రు.220/- సేవ్ చేసుకోగలుగుతాడు. బియ్యంతోపాటు అనేకమైన సరుకులు, అంటే పప్పు ధాన్యాల వంటివి కూడా తెచ్చుకోవడానికి అవకాశం వుంది. ఆ రకంగా పరోక్షంగా ముఖ్యమంత్రి గారు ఆ పేద వర్గాల వారికి మంచి ఆహారాన్ని తినే అవకాశాన్ని కల్పిస్తున్నారు. ఈ పథకాన్ని సక్రమంగా నిర్వహించడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఏమిటో చెప్పాలని తమరి ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

ఎందుకంటే మంత్రి గారు పేదల పట్ల మంచి కన్‌సర్న్ వున్న వ్యక్తి. గతంలో చంద్రబాబునాయుడు గారు ముఖ్యమంత్రిగా వున్నపుడు ఈ స్కీమ్‌ను ఫెయిల్ చేసారు. దానిని తుంగలో తొక్కారు. దానిని విత్‌డ్రా చేసుకున్నారు.

( తెలుగుదేశం సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

శ్రీ కాసు వెంకట కృష్ణారెడ్డి : అధ్యక్షా, ఈనాడు ఈ రాష్ట్ర ప్రభుత్వం చాలా చిత్తశుద్ధితో గౌరవ ముఖ్యమంత్రి గారి నాయకత్వంలో, సమాజంలో వుండే పేద ప్రజల హృదయ ఘోషను అర్థం చేసుకుని, ముఖ్యంగా ఇందిరమ్మ రాజ్యంలో గ్రామాదులకు మన ముఖ్యమంత్రి గారే కాదు, ఈ గౌరవ శాసన సభ ఒక సామాజిక దేవాలయం లాంటిది. ఇటువంటి దేవాలయంలో మనమందరం కూడా సమాజాన్ని గురించి ఆలోచించవలసిన ఆవశ్యకత ఏఎంతైనా వుంది.

ధనిక వర్గాల వారు ధనికులుగాను, పేద వర్గాల వారు పేదలుగాను మారిపోతే, సమాజంలో అగాధం ఏర్పడితే, సమాజం ఇబ్బంది పడుతుందనే ఉద్దేశ్యంతో సమాజాన్ని అర్థం చేసుకుని, ముఖ్యంగా ఇందిరమ్మ గృహ ప్రవేశాలకు వెళ్లినపుడు అక్కడ వున్న పేద వర్గాల మహిళలను కలిసిన తరువాత వర్షాలు సకాలంలో పడుతున్నా, రైతు కూలీలు వలసలకు వెళ్లిన వారు గ్రామాలకు తిరిగి వచ్చినా, రైతులు పంటలను హాయిగా పండించుకున్నా, ఇంకా పేదరికం వుంది, కాబట్టి పేదలకు ఆహార భద్రతను కల్పించాలనే ఉద్దేశ్యంతో మా ప్రభుత్వం, గౌరవ

ప్రభుత్వం, గౌరవ ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి గారి నాయకత్వంలో కిలో రెండు రూపాయలకే బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టాలనే కృతనిశ్చయంతో వుంది.

దీనికి ముఖ్య కారణం, ఆ రోజున ముఖ్యమంత్రిగా వున్న గౌరవ కోట్ల విజయభాస్కర రెడ్డి గారు. ఆ రోజున నేను, చంద్రబాబునాయుడు గారు, రాజశేఖర రెడ్డి గారు కాంగ్రెస్ పార్టీలో శాసన సభ్యులుగా వున్నాము. ఆ రోజు విజయభాస్కర రెడ్డి గారు ఇదే శాసన సభలో పేద వర్గాల వారికి ఆహార భద్రత కల్పించాలని ప్రప్రదధమంగా కిలో బియ్యాన్ని రు.1.90 లకే ఇచ్చే ఏర్పాటు చేయడం జరిగింది. ఆ రోజున బయట మార్కెట్‌లో కిలో బియ్యం రు.2.52 వుంది. అంటే 62 పైసల తేడా ఒక కిలోకు వుంది. సుమారు 25 కిలోలను ఒక కుటుంబానికి ఇస్తే, సుమారు రు.16/- తేడా వుంది. అయినా పేద వారికి ఆ రోజున ఆహార భద్రత కల్పించారు. ఆ తరువాత చెన్నారెడ్డిగారు వచ్చారు.

( తెలుగుదేశం సభ్యులచే తీవ్ర అంతరాయం )

మీకు వినే ఓపిక లేదా ? మీకు కిలో రెండు రూపాయలకే బియ్యం పథకం వద్దా ? మీకు ఇష్టం లేదా ?

( తిరిగి అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : మీ రెండు కళ్లూ, రెండు చెవులూ ఇటు వైపు పెట్టి చెయిర్‌ను అడ్రస్ చేసి మాట్లాడితే సమస్య వుండదు.

శ్రీ కాసు వెంకట కృష్ణారెడ్డి : సారీ సర్, వారు నన్ను డైవర్ట్ చేస్తున్నారు. కిలో రెండు రూపాయలకే బియ్యం పథకాన్ని ఎన్‌టి రామారావు గారు ప్రవేశపెట్టడం జరిగింది. ఆ తరువాత వచ్చిన చంద్రబాబు నాయుడు గారు మళ్లీ రద్దు చేయడం జరిగింది. రద్దు చేసి, దీనిని 1-1-1995నాడు ఎన్.టి. రామారావు గారు మళ్లీ కిలో రెండు రూపాయలకే బియ్యం పథకాన్ని ప్రవేశపెడితే దానిని 1-8-1996 నాడు చంద్రబాబు నాయుడు గారు ముందు రు.3.50 చేసి, దానిని మళ్లీ రు.5.25 గా చేయడం జరిగింది.
ఉ.10.00

ఈ రోజు రు.5.20 పైసలు. ఈ రోజు రాష్ట్ర ప్రభుత్వం పేద వాడలలోకి వెళ్లినప్పుడు, గ్రామాలలోకి వెళ్లినప్పుడు పేద ప్రజలకు ఆహార భద్రత కల్పించాలనే సదుద్దేశ్యంతో రు.1,940 కోట్లు సబ్సిడీ ఇచ్చి ఈ రాష్ట్ర ప్రభుత్వం రెండు రూపాయలకు కిలో బియ్యం పథకం ప్రవేశపెట్టిందని చెప్పడానికి సంతోషపడుతున్నాను.

శ్రీ డి. మాణిక్యవరప్రసాద రావు : ఈ పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం షుమారు రు.1,940 కోట్లు సబ్సిడీ వ్యయాన్ని భరిస్తున్నట్లు రోశయ్యగారు ప్రజంట్ చేసిన బడ్జెట్‌లో చదివాను. అదే విధంగా, కేంద్ర ప్రభుత్వం ద్వారా కూడా రు.3,000 కోట్లు ఇందులో ఇన్‌వాల్వ్‌మెంట్ ఉంది. షుమారు రు.5,000 కోట్లు ఇన్‌వాల్వ్ అయిన ఈ పథకం సరిగ్గా అంటే 1.87 కోట్ల మంది కార్డ్ హోల్డర్స్, లబ్ధిదారులకు ప్రోత్సాహం చేకూర్చే విధంగా ఏ విధమైన జాగ్రతలు, చర్యలు తీసుకుంటున్నారు? జిల్లా స్థాయిలో మండల స్థాయిలో ఎటువంటి కమిటిలు వేస్తారు? పేదవారి కోసం, వారి పరిస్థితులు బాగుపరచడం కోసం పెద్ద మనసుతో డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డిగారు ఈ కార్యక్రమాన్ని చేపట్టినందుకుగాను ఈ సభ ద్వారా ప్రత్యేకమైన తీర్మానం చేస్తూ ధన్యవాదాలు తెలపాలని తమ ద్వారా కోరుతున్నాను. చంద్రబాబునాయుడుగారి పాలనలో ఈ పథకం సరిగ్గా

ఇంప్లిమెంట్‌కాలేదు, చాలా అవకతవకలు బయట పడ్డాయి. అందువల్ల ఆ పథకం క్లోజ్ చేయడం జరిగింది. దీనిని కొనసాగించడానికిగాను పేద వారిని ఆదుకోవడానికి ఏమి చర్యలు తీసుకోబోతున్నారు?

మిస్టర్ స్పీకర్ః ఈ ప్రోగ్రామ్ మిస్‌యూజ్ కాకుండా ఏమి చర్యలు తీసుకుంటున్నారో, దాని గురించి చెప్పండి.

శ్రీ కాసు వెంకట కృష్ణారెడ్డి ః అధ్యక్షా, టాస్క్ ఫోర్స్ క్రియేట్ చేసి రాష్ట్రం నలుమూలల ఉన్నటువంటి ఆర్.డి.ఓ., డి.ఎస్.ఓ., డి.యం, సివిల్ సప్లైస్, తహశీల్దార్ లెవెల్ అధికారులను వేసి ప్రతి జిల్లాలో అన్ని రకాలుగా డీలర్స్ స్థాయి నుండి ఎం.ఎల్.ఎస్., పాయింట్స్ దగ్గర నుండి ఎఫ్.సి.ఐ.,గోడౌన్స్ వరకూ అన్ని రాష్ట్రాల్లో తనిఖీ చేయడం జరుగుతుంది. నేను ఒక్క రోజే రాష్ట్రం నలుమూలలా అన్ని కలెక్టర్ల ద్వారా జాయింట్ కలెక్టర్ల ద్వారా, ఎస్.పిల ద్వారా ఆర్.డి.ఓల ద్వారా నిన్న ఒక్క రోజే రాష్ట్రం మొత్తం మీద తనిఖీలు చేయించడం జరిగింది. దీనికి కారణం ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంది. రెండు రూపాయలకు కిలో బియ్యం పేదవారి గూటికి తీసుకువెళ్లాలనే సదుద్దేశ్యంతో ప్రభుత్వం ఉంది. ముఖ్యంగా గౌరవ ముఖ్యమంత్రిగారికి ఎస్‌సి.,ఎస్‌టి.,బిసి., మైనారిటీవర్గాలు నిజమైన సామాజిక, రాజకీయ దేవాలయాలు. దానికి మా ముఖ్యమంత్రిగారు పూజారి. ఆ సేవ పేద వర్గాల వారికి చేస్తాము. రెండు రూపాయలకు కిలో బియ్యం ఇచ్చి తీరుతాము.

## కరీంనగర్ జిల్లా, ఎల్లంపల్లి గ్రామంలోని భూముల దురాక్రమణ

ప్రశ్న నెం.126-(8966)

Sri Komoreddi Ramlu - Will the Minister for Revenue, Relief, Rehabilitation be pleased to state:

a) Whether it has been brought to the notice of the Government that the contractors pertaining to the construction of Yellampalli Project had encroached the lands being cultivated by the ryots in Yellampalli village, Dharmaram mandal of Karimnagar district; and
b) if so, whether any action has been taken in the matter?

**MINISTER FOR REVENUE (SRI DHARMANA PRASADA RAO):**

a) No Sir.
b) Does not arise.

శ్రీ కొమిరెడ్డి రాములుః అధ్యక్షా, ఈ ప్రశ్న బేసిక్‌గా రెవెన్యూ మంత్రిగారిది కాదు. అది మేజర్ ఇరిగేషన్‌కి పోవలసి ఉంది. మొత్తానికి రెవెన్యూకి మార్క్ చేశారు. ఎల్లంపల్లి ప్రాజెక్ట్ మీద మాట్లాడేటప్పుడు ముఖ్యమైనది ల్యాండ్ అక్విజిషన్ అవుతుంది. ల్యాండ్ తీసుకొని కన్‌స్ట్రక్షన్ జరుగుతోంది. ల్యాండ్ అక్విజిషన్‌కి సంబంధించి తప్పకుండా పేమెంట్ జరగాలి. ఎస్.ఆర్..ఎస్.పి విషయంలో గత 30 సంవత్సరాలలో కరీంనగర్‌లో ఎల్లంపల్లిలో అదే విధంగా జరుగుతోంది. అది జరగకుండా మేజర్ ఇరిగేషన్, రెవెన్యూ మినిస్టర్స్ చిన్న మీటింగ్ కాల్‌ఫర్ చేయవలసి ఉంది. రెండవది, ఎల్లంపల్లి నుండి కెనాల్ సిస్టం ఉండింది. కైతలాపూర్, ఇబ్రహీంపట్టణం, మెట్‌పల్లి, కోరుట్ల మండలాలకు ప్రారంభం చేయాలి. అది ప్రారంభం చేయలేదు. దానిని వెంటనే ప్రారంభించాలని తమ ద్వారా కోరుతున్నాను. సూర్య పత్రికలో వచ్చిన వార్త గురించి చదివి వినిపిస్తాను. “ ఎల్లంపల్లి మునిగి పోతుంది. వర్షా కాలం వచ్చింది. 16 అడుగుల నీరు ఉంటుంది. బిక్కు

బిక్కుమంటున్నారు జనం. పునరావాసం నత్తనడకన చేపట్టారు అని '' వ్రాశారు. ఇది రెవెన్యూ మినిస్టర్‌కి సంబంధించింది కాదు. ఆర్.ఆర్. ప్యాకేజ్ మేజర్ ఇరిగేషన్ మినిస్టర్ పొన్నాల లక్ష్మయ్యగారు చూస్తున్నారు. ఎప్పుడు ఎస్ఆర్ఎస్పి., మీటింగ్ పెడతారంటే, మొన్ననే ఇదే అసెంబ్లీ సెషన్‌లో పెడతామని హామీ ఇచ్చారు. ఎల్లంపల్లిలో త్వరితగతిన పనులు టేకప్‌చేసి కైతలాపూర్, మెట్‌పల్లి, మల్లాపూర్, కోరుట్ల, మండలాల్లో కెనాల్ సిస్టం త్రవ్వవలసిన అవసరం ఉంది. అది ఇంతవరకూ ప్రారంభించలేదు. అది ప్రారంభించడానికిగాను చర్యలు చేపట్టాలని తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. రీ-హ్యాబిలిటేషన్ ప్యాకేజ్ త్వరితగతిన చేసి రైతులను, ఎల్లంపల్లి ప్రజలను, ఎవరైతే భూములు పోగొట్టుకున్నారో వారిని కాపాడాలని కోరుతున్నాను. అందుకుగాను రెవెన్యూ మంత్రిగారు, మేజర్ ఇరిగేషన్ మంత్రిగారు, జిల్లా కలెక్టర్‌గారితో ఈ సెషన్‌లో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసి పరిష్కరించమంటున్నాను. 30 సంవత్సరాల క్రిందట ఉన్న ఎస్ఆర్ఎస్పి ప్యాకేజ్ ఇంతవరకూ అమలు చేయలేదు. ముఖ్యమంత్రిగారు ఎంతో పెద్ద ప్రాజెక్ట్ కరీంనగర్‌లో అక్కడ తీసుకున్నారు. నిజంగా వారికి ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. ముఖ్యంగా నా నియోజకవర్గంలో 5 మండలాల్లో దీని వల్ల ఇరిగేషన్ జరుగుతుంది. త్వరితగతిన టేకప్ చేయాలని తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావుః మొన్ననే రాములుగారు అడ్మిట్ చేసిన ప్రశ్నలో ఎస్ఆర్ఎస్పి పునరావాసం పూర్తికాని సర్వే గురించి అడిగారు. ఈ రోజు తమ ఛాంబర్‌లో సంబంధిత అధికారులను పిలిపించాము. సభ్యులను కూడా హాజరు కావలసిందిగా కోరాము. వెంటనే పరిష్కరించే ప్రయత్నానికిగాను ఆదేశించడం జరుగుతుంది. ఈ సమావేశంలో మరిన్ని వివరాలు వారికి తెలియచేస్తాము. రాష్ట్రంలో పునరావాసానికి సంబంధించిన కార్యక్రమాలు పెద్ద ఎత్తున ఉన్నాయి. ఎప్పుడూ లేని విధంగా భారీ ఎత్తున ప్రచారాలు చేపట్టడం వల్ల ఈ పునరావాసం చాలా స్పీడ్‌గా చేయాలనే ఆలోచనతో ప్రభుత్వం చాలా శ్రద్ధ తీసుకుంటుంది. వారు చెప్పిన అభిప్రాయాలు ఇరిగేషన్ మినిస్టర్ సభలో చెప్పారు. అవి కూడా వారికి కమ్యూనికేట్ చేస్తాము. సంబంధిత ల్యాండ్ అక్విజిషన్ ఎప్పటికప్పుడు చేయాలని అంటూ జాయింట్ కలెక్టర్లకు ఆదేశించడం జరుగుతుంది. ఏ ఇబ్బందులూ లేకుండా చేసే ప్రయత్నంలో ప్రభుత్వం ఉందని తమ ద్వారా తెలియచేస్తున్నాను.

శ్రీ కొమిరెడ్డి రాములుః మేజర్ ఇరిగేషన్ మంత్రిగారిని కూడా ఈ రోజు సమావేశానికి రమ్మనవలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను

మిస్టర్ స్పీకర్ః వారికి కూడా కమ్యూనికేట్ చేస్తామన్నారు.

శ్రీ ధర్మాన ప్రసాదరావుః ఎస్ఆర్ఎస్పి.,కి సంబంధించి మాత్రమే రికార్డులతో అటెండ్ అవుతున్నారు. ఇప్పటికిప్పుడు ఒక పర్టికులర్ ప్రాజెక్ట్ గురించి అడిగితే అధికారులు రాలేరు. నీటిపారుదల శాఖామాత్యులు సమావేశానికి వస్తారు. అవసరమైన క్లారిఫికేషన్ ఇస్తారు.

## ఆయుష్ వైద్యశాలల ద్వారా ప్రత్యేక శిబిరాలు

ప్రశ్న నెంః 127 (8930)

శ్రీ పీడిక రాజన్న దొర – గౌ.న వైద్య విధాన పరిషత్, ఆరోగ్య సర్వీసుల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారాన్ని తెలియజేస్తారాః

అ) రాష్ట్రంలో ఆయుష్ డిస్పెన్సరీలను ఏర్పాటు చేసిన విషయం వాస్తవమేనా?

ఆ) విజయనగరజిల్లా వంటి ఏజన్సీ ప్రాంతాలలో ఆయా డిస్పెన్సరీల ద్వారా ప్రత్యేక శిబిరాలను నిర్వహించే ప్రతిపాదనను ప్రభుత్వం పపరిశపలీస్తుందా?

ఇ) అయితే, అందుకు సంబంధించిన వివరాలు ఏమిటి?

**వైద్య విధాన పరిషత్, ఆసుపత్రి సర్వీసుల శాఖా మాత్యులు (శ్రీ వనమా వెంకటేశ్వరరావు ):**

అ) అవునండి

ఆ) లేదండి. అంటు వ్యాధులు ప్రబలినప్పుడు సీజనల్ వ్యాధులు సంభవించినప్పుడు అవసరాన్నిబట్టి ప్రత్యేక శిబిరాలను నిర్వహిస్తున్నారు.

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ పీడిక రాజన్న దొరః మంత్రిగారు మాట్లాడుతూ, వ్యాధులు ప్రబలినప్పుడు మాత్రమే క్యాంపులు నిర్వహిస్తున్నారని చెప్పారు. విజయనగరం జిల్లాలో సాలూరు వంటి గిరిజన ప్రాంతాల్లో ముఖ్యంగా వర్షాకాలం, వేసవి కాలం తప్పకుండా శిబిరాలు నిర్వహించవలసిన అవసరం ఉంటుంది. అక్కడ ఉండే గిరిజనులందరూ ప్రకృతి వైద్యానికి అలవాటు పడినవారు. అనేక ఔషధాల మొక్కలు, వనమూలికలతో ప్రకృతి వైద్యంతో అలవాటుపడ్డారు. మనకు ఇచ్చే అలోపతి మందులు గిరిజనులు వినియోగించరు. తప్పకుండా గిరిజన ప్రాంతాలలో విజయనగరం జిల్లా మిగిలిన గిరిజన ప్రాంతాలలో ఆయుర్వేదానికి సంబంధించిన మందులు, హోమియోపతికి సంబంధించిన మందులు, యునానికి సంబంధించిన మందులు సీజన్‌లో కాకుండా, వర్షా కాలం, వేసవి కాలంలో తప్పకుండా ఈ శిబిరాలను నిర్వహిస్తే అవి అన్నీ గిరిజనులకు ఉపయోగపడతాయి. ప్రకృ తి వైద్యం ప్రాచీన భారతీయ వైద్యం. ఆయుర్వేదం నశిస్తోంది. ఈ మొక్కలన్నీ గిరిజనులు అందరూ బాగా అలవాటు పడిన వారు. ఈ సంపద బాగా పండించాలి. ప్రకృతి వైద్యం బాగా పండించాలంటే తప్పకుండా ఆ మొక్కలను పెంపొందించాలి.

**ఉ.10.10**

దీని కోసం ముఖ్యంగా గిరిజన ప్రాంతాలలోని ఐటిడిఎ,జిసిసి మరియు పారెస్టు డిపార్టుమెంటు వారి ప్రోత్సాహంతో గిరిజనుల చేత ఔషధ మొక్కలు పెంచేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ వనమా వెంకటేశ్వర రావుః అధ్యక్షా, ఈ రాష్ట్రంలో మొత్తం ఆయుష్ డిస్పెన్సరీలు 1039 వున్నాయి. విజయనగరం జిల్లాలో ఆయుర్వేదిక్ డిస్పెన్సరీలు 21, హోమియో డిస్పెన్సరీలు16, యునాని డిస్పెన్సరీలు2 కలిపి మొత్తం 39 డిస్పెన్సరీలున్నాయి. సీజన్‌ను బట్టి గిరిజనుల కోసం మరియు ఇతర ప్రజల కోసం విజయనగరం జిల్లాలో ఆరోగ్య శిబిరాలు నిర్వహించే కార్యక్రమాలు చేస్తున్నాము. డాక్టర్ రాజశేఖర రెడ్డి గారి ప్రభుత్వం వచ్చిన తరువాత ఆయుష్‌ను కూడా ప్రోత్సహించడానికి నిధులు కేటాయించడం జరుగుతున్నది.అలోపతితో పాటు ఆయుర్వేదం, హోమియోపతి, యునాని మరియు యోగాధ్యయన పరిషత్ విధానాలను పటిష్టపరచేందుకు ప్రయత్నం చేస్తున్నాము. అదేవిధంగా గౌరవ సభ్యులు చెప్పినట్లు గిరిజన ప్రాంతాలలో గిరిజనుల చేత ఔషధ మొక్కల పెంపకాన్ని చేపట్టే అంశాన్ని తప్పకుండా పరిశీలన చేసి అవసరమైన చర్యలు తీసుకోవటం జరుగుతుంది.

## అసైన్డు భూములు అన్యాక్రాంతమగుట

**ప్రశ్న నెం. 128 (9341)**

Sri Ch. Rajeshwar Rao(Sirisilla), K. Subbarayudu(Narsapur), G. Sayanna, B.C. Govindappa(Khalyandurg), Ch. Ayyannapatrudu(Narsipatnam), K. Jogulu(Palakonda) - Will the Hon'ble Minister for Revenue be pleased to state:

(a) whether the Government has collected details pertaining to the assignment lands that have been alienated in the state;
(b) the district-wise details of such lands;
© the details of lands that have been taken possession by the Government so far;
(d) The details of the lands whjich are in the possession of public representatives and others that can be taken over by the Government and the details there on;
(e) the steps taken by the Government in this regard?

**MINISTER FOR REVENUE, RELIEF & REHABILITATION (SRI D. PRASADA RAO):**

(a) A detailed verification of the Assigned lands has been undertaken to detect transfers which have been done in violation of AP Assigned Lands (POT) Act, 1977.
(b) District wise details to be laid down on the Table of the House.
© Out of an extent of 4,54,230.81 acres which were detected to have been transferred in violation of the Act, an extent of 1,45,570.03 acres has been resumed. An extent of 31,358.99 acres has been restored to original Assignees; an extent of 84,052.5 acres has been assigned to other landless poor. An extent of 30,158.54 acres of land has been reserved for public purposes in accordance with provisions of the A.P. Assigned Lands (POT) Act, 1977.
(d) & (e) Information about lands in the possession of the public representatives is not separately maintained and irrespective of status the persons involved Government is taking action to resume the lands and reassigning it in accordance with provisions of the Act.

**ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY**
**SESSION:13**

**LAQ NO.9341(Starred),** **Given Notice by Sarvasri** Ch.Rajeshwar Rao
K.Subbarayudu
G.Sayanna
B.C.Govindappa
Ch.Ayyannapatrudu
K.Jogulu...MLAs.

**PAPERS TO BE LAID DOWN ON THE TABLE OF THE HOUSE.:**

| Sl. No. | Name of the Dist. | Total Land Assigned Extent in Acs. | Physical verification of Assigned lands Extent in Ac. | Violation detected under POT Act 1977 Extent in Acs. | Lands restored to Original Assignees Extent in Acts | Lands resumed and re-assigned to other landless poor Extent in Acs. | Lands resumed and used or earmarked other public purpose Extent in Acts. |
|---|---|---|---|---|---|---|---|
| 1. | 2. | 3. | 4 | 5 | 6 | 7 | 8 |
| 1. | Srikakulam | 93764-44 | 93138-44 | 4557-81 | 511-57 | 2103-23 | 512-44 |
| 2. | Vizianagaram | 85252-10 | 85252-10 | 7906-74 | 4521-96 | 1511-40 | 529-75 |
| 3. | Visakhapatnam | 232659-55 | 232659-55 | 9390-41 | 1408-67 | 1041-62 | 4530-66 |
| 4. | East Godavari | 87509-04 | 87509-04 | 7746-58 | 4647-36 | 449-29 | 1323-65 |
| 5 | West Godavari | 91810-09 | 91753-09 | 16281-87 | 879-97 | 8366-19 | 147-45 |
| 6 | Krishna | 81421-25 | 81421-25 | 24885-21 | 213-20 | 7720-32 | 4383-65 |
| 7 | Guntur | 72629-57 | 70922-38 | 16325-25 | 1359-29 | 8666-62 | 1003-28 |
| 8 | Prakasam | 292323-02 | 292323-02 | 36513-34 | 4147-96 | 3367-02 | 1158-90 |
| 9 | Nellore | 315444-92 | 313934-43 | 30779-77 | 126-20 | 0.00 | 0-00 |
| 10. | Chittoor | 436958-31 | 436958-31 | 29612-77 | 1428-97 | 5965-21 | 1063-39 |
| 11 | Kadapa | 281313-00 | 272524-00 | 26896-00 | 475-00 | 2190-00 | 1307-00 |
| 12 | Anantapur | 746782-57 | 746782-57 | 12477-47 | 1136-99 | 10554-30 | 140-35 |
| 13 | Kurnool | 209560-88 | 207070-07 | 16978-00 | 245-55 | 398-27 | 273-09 |
| 14 | Mahabubnagar | 272458-79 | 272458-79 | 17102-39 | 787-05 | 628-50 | 107-66 |
| 15 | Medak | 266304-25 | 238348-29 | 11731-22 | 232-29 | 1094-90 | 1513-4 |
| 16 | Nizamabad | 231858-06 | 231858-06 | 32323-20 | 265-20 | 20454-22 | 870-19 |
| 17 | Adilabad | 459606-65 | 458587-54 | 21998-31 | 2181-79 | 3721-23 | 594-19 |
| 18 | Karimnagar | 190458-07 | 168078-37 | 15495-66 | 419-95 | 303-03 | 82-06 |
| 19 | Warangal | 195828-24 | 194796-09 | 66130-07 | 117-24 | 0-00 | 88-17 |
| 20 | Khammam | 232026-00 | 232026-00 | 23810-00 | 5503-00 | 5504-00 | 2507-00 |
| 21 | Nalgonda | 176526-24 | 176526-24 | 15245-30 | 170-48 | 13-10 | 3131-07 |
| 22 | Ranga Reddy | 148337-20 | 148337-20 | 9974-14 | 579-30 | 0-00 | 4891-35 |
| 23 | Hyderabad | 69-30 | 0 | 69-30 | 0 | 0 | 0 |
| | Total | 5200901-54 | 5133264-83 | 454230-81 | 31358-99 | 84052-5 | 30158-54 |

**DHARMANA PRASADA RAO**
**MINISTER FOR REVENUE, RELIEF & REHABILITATION**

శ్రీ సిహెచ్.రాజేశ్వర రావుః అధ్యక్షా, గౌరవ రెవిన్యూశాఖామాత్యులు గారిచ్చిన వివరమైన సమాధానం పరిశీలించిన తరువాత వారు ఇప్పుడే చెప్పినట్లు చట్ట ఉల్లంఘనకు సంబంధించి 4,54,230.81 ఎకరాల మేరకు జరిగింది. అంటే వారు అనుభవించకుండా చట్టానికి వ్యతిరేకంగా అన్యాక్రాంతం చేయటం ద్వారా ఉల్లంఘన జరిగిందన్నారు. తరువాత అదే భూమిని తిరిగి భూయజమానులకు లేక కామందులకు లేదా పేదలకు రెస్టోర్ చేయ బడిన భూమి లేదా వాస్తవ కేటాయింపుదార్లకు తిరిగి అప్పగించిన భూమి 31,358.99

ఎకరాలు. భూమిలేని పేదలకు ఇచ్చిన భూమి 84,052.5 ఎకరాలు. ప్రజా ప్రయోజనాల కొరకు 30,158.54 ఎకరాలు ఇచ్చారు. ఈ లెక్కలంతా చూస్తే ఒక లక్షా 45 వేల 569.58 ఎకరాలు తిరిగి పేదలకే ఇతర అవసరాల కొరకు వివిధ వర్గాల వారికివ్వటం జరిగింది. దానిలో మీరు మొదలు చెప్పిన చట్ట ఉల్లంఘనకు సంబంధించిన మొత్తాన్ని మినహాయిస్తే 3,08,661.23 ఎకరాలకు సంబంధించి ఎవరైనా అన్యాక్రాంతం చేశారా అంటే ఆ వివరాలు మాదగ్గర లేవన్నారు. మీరు చెప్పిన వ్యక్తులు, మీ లెక్కకు రాని వ్యక్తుల గురించి మీరు సమాధానం చెప్పలేదు. అది ఇందులో వుండివుంటుందని నేను స్పష్టంగా చెబుతున్నాను. ఒకవేళ అలా లేకపోతే మీరైనా స్పష్టం చేయండి.

మిస్టర్ స్పీకర్: దాని కోసం సెపరేట్ రిజిస్టర్ లేదని చెప్పారు.

శ్రీ ధర్మాన ప్రసాద రావు: పబ్లిక్ రెప్రజెంటేటివ్స్/పీపుల్ రెప్రజెంటేటివ్స్ తాలూకు డీటెయిల్స్ మనం ఏ రకంగానూ మెన్షన్ చేసే రిజిస్టర్ అంటూ వుండదు. పబ్లిక్‌ప్రజెంటేటివ్స్ ఈ రోజు ఒకరుంటారు రేపు మరొకరుంటారు. ఆ విధంగా వారు మారుతూ వుంటారు. అది పెద్దగా పరిగణనలోకి తీసుకోము. నేను చెప్పిన దానిలో అర్థం అది. పబ్లిక్ రెప్రజెంటేటివ్స్ ఎవరు వయొలేషన్ చేసినా వ్యక్తులు ఎవరు ఆ వయెలేషన్‌లో వున్నారనేవివరాలు జిల్లాలలో వుంటాయి. వాటిపై చట్ట ప్రకారం లీగల్ యాక్షన్స్ వుంటాయి. పబ్లిక్ రెప్రజెంటేటివ్స్‌కు సంబంధించి స్పెసిఫిక్‌గా మెయింటెయిన్ చేసే సాంప్రదాయం ప్రభుత్వంలో లేదని చెప్పాను.

శ్రీ సిహెచ్.రాజేశ్వర రావు: పబ్లిక్ రెప్రజెంటేటివ్స్ ఎవరనే ప్రత్యేక ఉద్దేశంతో నేను అడగలేదు. పబ్లిక్ రెప్రజెంటేటివ్స్ ఇవ్వాళఉంటారు, రేపు పోతారు. మరో విధంగా వస్తారు. ఫలానావారు దురాక్రమణ చేశారని కాని, అన్యాక్రాంతం జరిగిందని కాని పేదలకు చెందకుండా ఎవరికి చెందిందని స్పష్టంగా చెప్పే పరిస్థితిలో ప్రభుత్వం లేదు. అందులో ప్రజాప్రతినిధులు వుండొచ్చు. కాని వారూ వుండొచ్చు. ఎవరైనా వుండొచ్చు. ఏదియేమైనా నేను ప్రతి దాని గురించి చర్చించనవసరం లేదు. ఇది సహజంగా జరిగింది. పేదలకు ఎప్పుడైతే మనం వారిసామాజిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని పట్టాలిచ్చామో వాటిలో ఐదెకరాలో, పదెకరాలో అమ్ముకోకపోవచ్చు. ఏ రెండెకరాలో, ఒక ఎకరమో మాత్రమే అమ్ముకోవచ్చు లేక అమ్ముకోకపోవచ్చు. ఈ విధంగా వారి దగ్గరున్న అసైన్డ్ భూములు అమ్ముకున్నారనే నెపంపై ముఖ్యంగా హైదరాబాద్ మరియు దాని చుట్టుపక్కల రంగారెడ్డి జిల్లాలో అమ్ముకున్నారు. ఇతర చోట్ల కూడా అమ్ముకున్నారు కాని అక్కడ సమస్యగా లేదు కాబట్టి దాని జోలికి పోలేదు. అక్కడక్కడా పోతున్నారు కూడా. కాబట్టి పేదవారు విద్య, వైద్యం లేదా కూతురు పెళ్లి లాంటి తమ కుటుంబ అవసరాల కొరకు అమ్ముకుంటే దానిని మీరు ఇగ్నోర్ చేయడమో లేక రెగ్యులరైజ్ చేయడమో చేయకుండా తిరిగి బలవంతంగా రెస్టోర్ చేసే విధంగా చట్టానికి సవరణలు చేసి, నోటీసులిచ్చి వందల, వేల మంది రైతుల, సామాన్య ప్రజల, పేద ప్రజలను, నిరుపేదలను హెరాస్ చేస్తున్న ఘటనలు మా దృష్టికి వస్తున్నాయి. పేదలు తమ సమస్యలను పరిష్కరించుకోవటానికి అక్కడక్కడా కొంతమంది అమ్ముకుంటే దానిని ఒక గొప్ప నేరంగా పెట్టి అలాంటి భూములను రెస్టోర్ చేసుకోవటానికి మీరు చేపడుతున్న అలాంటి ప్రజావ్యతిరేకమైన చర్యలు మంచివి కావు. ఒకవైపు పేదలు భూములు అమ్ముకుంటున్నారని వాటిని తిరిగి స్వాధీనం చేసుకోవటానికి చర్యలు తీసుకుంటూనే మరొకవైపు ప్రభుత్వం తమ అధికారాన్ని ఉపయోగించి రెగ్యులరైజ్ చేయడం, రెండవ వైపు వాటిని బహిరంగంగా అమ్మేస్తున్నారు. పేదలు తమ బ్రతుకుతెరువు కోసం ఏప్పుడో ప్రభుత్వం ఇచ్చిన భూములను వారి కుటుంబ అవసరాల కోసం అమ్ముకుంటుంటే ఈ విదంగా చేయటం ప్రజా వ్యతిరేకం కాదా? ఇది వారి అవసరాలను చెడగొట్టేవిధంగా లేదా? ఏవిధంగా దీనిని

సమర్థించుకుంటారు? మీరిచ్చిన భూమి ఎక్కువేం కాదు. మొదలు 10 ఎకరాలు, ఆ తరువాత 5 ఎకరాలు, తరువాత తరువాత ఒక ఎకరం ఇప్పుడు సెంట్ల క్రింద కూడా ఇస్తున్నారు. అందుకే సవరణలు, సంస్కరణలు రద్దు చేసి తక్షణమే ఎవరైతే పేదలు న్యాయంగా తమ జీవి తావసరాలకు అమ్ముకుంటున్నారో దానిని నిర్బంధంగా స్వాధీనం చేసుకొని బడా పెత్తందార్లకు లాభాలకు ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఏదైతే అమ్ముకుంటున్నదో అది ఖండించదగ్గది. అట్లాగే దానికి సంబంధించిన విషయమే కాబట్టి పబ్లిక్ పర్పస్ అంటే ఒక పరిశ్రమకో విద్యావసరాలకోసమో, ఒక ప్రాజెక్టు కోసమో అన్న అవగాహన వున్న విషయాన్నిమంత్రి గారిని, మంత్రి గారి ద్వారా ముఖ్యమంత్రి గారిని, ఈ ప్రభుత్వాన్ని ఆలోచించమని కోరుతున్నాను.
ఉ.10.20

దాని కొరకు మాత్రమే ఇచ్చే అధికారం ప్రభుత్వానికి వుంది. పబ్లిక్ పర్పస్ పేరిటి ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం వందల, వేల ఎకరాలను ప్రైవేటుకనండి లేక జాయింట్ వెంచర్ అనండీ, వీళ్లకు ఏ అధికారంతో ఇస్తు న్నారు? నా నిర్వచనం ప్రకారం ఇది పబ్లిక్ పర్పస్ క్రిందకు రాదు. పబ్లిక్ పర్పస్ అంటే పరోక్షంగా అనేక నిర్వ చనాలు చేయవచ్చు . కేవలం ప్రజల సామూహిక అవసరాలు, విద్య, వైద్య , హాస్పిటల్స్, లేక ప్రజలకుండే అత్యవ సరమైన సర్వీసులు, గ్రామసీమలు, పట్టణాలలో వుండే ప్రజోపయోగం కోసం భూములను ఇవ్వడానికి ప్రభు త్వానికి అధికారం వుంది. ఈ విషయంపై క్రింద వుండే కలెక్టర్‌కు అధికారాన్ని తీసేసి, రెవెన్యూ వాళ్లకుండే అధికారాలను తీసేసి, కేవలం కేబినెట్‌కే అధికారం పెట్టుకున్నారు, చాలా సంతోషం, చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా వున్నపుడు ఈ కఠినమైన నిర్ణయం తీసుకున్నారు. కొన్ని సెంట్ల భూమైనా సరే కేబి నెట్ నిర్ణయం లేకుండా చేయకూడదని చెప్పారు, చాలా సంతోషం . వందల, వేల ఎకరాల ప్రభుత్వ భూమిని పెట్టుబడిదారులకు పరిశ్రమల కోసం ధారాదత్తం చేయడం జరుగుతోంది. ఆక్షన్ చేసి, లేదా ప్రైవేటైజేషన్ పేరుతో ఈవిధంగా మీరు ఏ అధికారంతో చేస్తున్నారు? స్టేట్ అంటే మీకు తెలియంది కాదు అధ్యక్షా . Legislature, Judiciary and Executive వీటన్నింటినీ కలిపితే స్టేట్ అవుతుంది. స్టేట్ ప్రాపర్టీని ఒక కేబినెట్ కూర్చుని , పబ్లిక్ పర్పస్ గానీ సందర్భాలలో ప్రైవేటుకు గానీ, మల్టీ నేషనల్ కంపెనీలకు గానీ వందల, వేల ఎకరాలు ఇచ్చి చట్టబద్ధంగా, రాజ్యాంగబద్ధంగా ఎలా సమర్థిస్తున్నారు? నా స్పష్టమైన అభిప్రాయం – ఇది రాజ్యాంగ విరుద్ధం . స్టేట్ ప్రాపర్టీ అంటే స్టేటులో లెజిస్లేషన్ పెట్టి, ఫలానా పారిశ్రామికవేత్తకు ఇస్తే, ఫలానా మల్టీ నేషనల్ కంపెనీకి ఇస్తే, లక్షల కోట్ల రూపాయల ఆదాయం వస్తుంది అని ఒక లెజిస్లేషన్ పెట్టి హౌస్ ఆమోదం తీసుకుని చేస్తే దానికి ఒక అర్థం ఉంటుంది. అలా గాకుండా స్టేట్ ప్రాపర్టీని ఒక ఎగ్జిక్యూటివ్ తమ కుండే అధికారాన్ని దుర్వినియోగం చేసి పేదవాళ్లకు ఇచ్చిన అసైన్డ్ భూములను స్వాధీనం చేసుకుని, పబ్లిక్ పర్పస్ కోసం గాకుండా ప్రైవేటువాళ్లకు ఇవ్వడాన్ని నేను ప్రశ్నిస్తున్నాను. ఇది పూర్తిగా చట్ట వ్యతిరేకం, రాజ్యాంగ వ్యతిరేకం , నైతికంగా ప్రజా వ్యతిరేకం, దయచేసి ప్రభుత్వం స్పష్టంగా చెప్పాలని మనవి చేస్తున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : అధ్యక్షా, ఒక ఎల్ఎక్యూ లో చాలా పెద్ద డిబేటబుల్ అంశాన్ని పెద్దలు రాజేశ్వర రావుగారు తీసుకొచ్చారు, అయినా నాకు అభ్యంతరం లేదు. తప్పకుండా క్లారిటీ ఇవ్వడానికి సిద్ధంగా వున్నాం . 445484.40 ఎకరాల విస్తీర్ణాన్ని ఈ ప్రభుత్వం డిటెక్ట్ చేయడమేగాకుండా 9/77 యాక్ట్ క్రింద నోటీసులు కూడా సర్వ్ చేయడం జరిగింది. ఈ రాష్ట్రంలో ఇలాంటి ఎక్స్‌టెంటు ఎవరెవరి ఆక్రమణలో వుందనే విషయాన్ని స్పష్టంగా తెలుసుకున్న తర్వాతే నోటీసులు జారీ చేయడం జరిగింది. ఇంత పెద్ద జాబితా ఇక్కడ పెట్టడం సాధ్యం కాదు గానీ ఏ జిల్లాలో, ఏ రెవెన్యూ విలేజీలో ఏ సర్వే నెంబర్ గురించి అడిగినా ప్రభుత్వం దగ్గర సమా చారం వుంది. అందులో కన్‌ఫ్యూజన్ ఏమీ లేదు. అంత అశ్రద్ధగా వుండే కార్యక్రమం కాదు. నిజానికి గడ

చిన 60 సంవత్సరాలలో ప్రభుత్వాలు ఏర్పడిన తర్వాత అసైన్ చేసిన భూములు చట్టానికి వ్యతిరేకంగా ఇతరుల చేతుల్లోకి వెళ్లాయా లేదా అనే అంశాన్ని చూడడానికి ముందున్న ప్రభుత్వాలు గతంలో భయపడ్డాయి. వారికి ఆసక్తి లేకుండానైనా వుండాలి లేదా, అనర్హులైన వారి చేతుల్లో వున్న భూములకు సంబంధించి పేదల పక్షాన నిల బడడానికైనా భయపడి వుండాలి. అయితే ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత మాత్రమే రాష్ట్రంలో ఆ భూముల న్నింటినీ సర్వే చేసి అనర్హుల చేతుల్లో వున్న భూములున్న విషయాన్ని గుర్తించామని మనవి చేస్తున్నాను. దీన్ని ఈ సభలో వున్న సభ్యులందరూ కూడా హర్షించాలని మనవి చేస్తున్నాను. రాజేశ్వరరావుగారు చెప్పిన దాంట్లో ఒక పెద్ద విషయం దాగి వుంది. ఈ రాష్ట్రంలో గడచిన కాలంలో భూములను పేదవారికి అసైన్ చేస్తే, ఆ భూమి మళ్లీ ధనవంతుల చేతుల్లోకి వెళుతోంది, అలా వెళ్లడానికి వీలు లేకుండా చేసే చట్టమే 9/77, ఆ చట్టం చాలా రిజిడ్‌గా పేదలకు రక్షణ కల్పించే చట్టం. బహుశా పెద్దలు రాజేశ్వరరావుగారు ఇలాంటి చట్టం తెచ్చిన రోజుల్లో సభలో వున్నవారే , దీని గురించి ఆయనకు పూర్తి అవగాహన వుంది . ఇప్పుడు ఆయన మాట్లాడుతూ ఇలాంటి చట్టానికి భిన్నంగా ఈ సభలో ఒక అంశాన్ని తీసుకొచ్చారు. ఈవిధంగా అసైన్ చేసిన భూములను అమ్మడానికి అవకాశం లేకుండా ఎందుకు చట్టంలో పెట్టి వుంటారంటే, బహుశా బలహీనుల దగ్గర వున్న ఈ భూములు మళ్లీ ధనవంతుల చేతుల్లోకి వెళ్లకుండా చూడాలనే ఉద్దేశ్యంతో. అయితే దానికి భిన్నంగా రాజేశ్వరరావుగారు ఒక సజెషన్ ఇచ్చారు. దాన్ని ఎలా చేద్దామంటున్నారు. దీనిపై పెద్ద ఎత్తున డిబేట్ చేయవలసిన అవసరం వుంది. ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీలు, దీనిమీద పని చేస్తున్న అనేక సంఘాల వారు వారివారి అభిప్రా యాలు చెప్పవలసిన అవసరం వుంది. వెంటనే ఒక యల్ఏక్యు లో చెప్పవలసిన అంశం కాదు ఇది. భూము లను ప్రైవేటు వారికి, మల్టీ నేషనల్ కంపెనీలకు ఇస్తున్నారన్నారు. రాజేశ్వరరావుగారు తెలుగుదేశం పార్టీ సభ్యులుగా ఒక అభిప్రాయం చెబుతున్నారా లేక ఒక ఇండివిడ్యువల్ మెంబర్‌గా తన అభిప్రాయం చెబుతు న్నారా? తెలుగుదేశం పార్టీ తరపున మెంబర్‌గా వారు మాట్లాడినట్లయితే – ఈ సాంప్రదాయం ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత మాత్రమే వచ్చింది కాదని మనవి చేస్తున్నాను. ఈ సాంప్రదాయాన్ని గడచిన ప్రభు త్వాలు కూడా అనుసరించాయి, ఈ ప్రభుత్వం కూడా అనుసరిస్తోంది. గడచిన సంవత్సరం శాసనసభలో పిఓటి చట్టానికి సవరణ తీసుకరావడం జరిగింది. ఉదాహరణకు హైదరాబాదును తీసుకుందాం . హైద రాబాదు గడచిన 60 సంవత్సరాలలో పెరిగింది, లక్షలాది మంది వేరే ప్రాంతాల నుంచి ఇక్కడకు వలస రావడం జరిగింది. 40,50 సంవత్సరాల క్రితం అసైన్ చేసిన భూములు నివాసయోగ్యమైన ప్రాంతాలుగా మారిపో యాయి. అక్కడక్కడ మిగిలిన భూములు ఇతర చేతుల్లోకి వెళ్లడం జరిగింది. అలాంటి భూములను ప్రభుత్వం రెస్యూమ్ చేసుకుంది. ఇలాంటి భూమిని మళ్లీ వ్యవసాయానికి ఇవ్వడం ప్రాక్టికల్‌గా సాధ్యమవు తుందా? చెప్పండి. అలాంటి సందర్భంలో దాన్ని పబ్లిక్ పర్పస్ కోసం ఉపయోగించుకునే విధంగా అనుమ తించడానికి ప్రభుత్వం సవరణ తీసుకొచ్చింది. అలా గాకుండా పేదలకు అసైన్ చేయబడ్డ భూమి ఎక్కడైనా ప్రభుత్వ అవసరాలకు, ప్రజా అవసరాలకు తీసుకుంటే ఆ భూమిని ఊరకే తీసుకోవడం లేదు, on par with private lands, అంటే ప్రైవేటు వ్యక్తుల దగ్గర వుండే ఆస్తులకు ఎంత డబ్బు అయితే వస్తుందో దీనికి కూడా అంతే మొత్తాన్ని చెల్లించి సమానంగా ట్రీట్ చేస్తున్నాం . దీన్ని ప్రభుత్వం అమలు చేస్తోందని మనవి చేస్తున్నాం . పబ్లిక్ పర్పస్ గురించి చట్టంలో డిఫైన్ చేశాం . పబ్లిక్ పర్పస్ కాని వాటికి ఈ ప్రభుత్వం అనుమతించదు. ఎవరూ ఆవేదన చెందనవసరం లేదు. రాష్ట్ర ప్రజల అవసరాల కోసం, రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి కోసమే ప్రభుత్వం ఇలాంటి నిర్ణయాలు తీసుకుంది. ఇతర సంఘాలు డిబేటు పెడితే ప్రభుత్వం కూడా అందులో పార్టి సిపేట్ చేస్తుంది, సవివరమైన సమాధానం చెబుతుంది. సమాజంలోని పరిస్థితులకు తగినట్లుగా ప్రభుత్వం ఆలో చన చేస్తుందని మనవి చేస్తున్నాను.

శ్రీ సిహెచ్ .రాజేశ్వరరావు ః అధ్యక్షా, మంత్రిగారినికి మనవి చేసేదేమంటే, నేను తెలుగుదేశం పార్టీ యొక్క బాధ్యత గల శాసనసభాపక్ష ఉపాధ్యక్షునిగా మాట్లాడుతున్నాను. పేదలకు వ్యవసాయం కొరకు, బతుకుదెరువు కోసం ఇచ్చిన భూములను భూస్వాములకు, లేదా కోటీశ్వరులకు, పెట్టుబడిదారులకు ఇవ్వమని చెప్పే విధంగా నేను నా అభిప్రాయం వ్యక్తం చేశానని మంత్రిగారు అంటున్నారు, అది వాస్తవ విరుద్ధం , వక్రీక రించిన పరిస్థితి వుందని మనవి చేస్తున్నాను. పేదవాడు తన కుటుంబ అవసరాల కోసం, కొద్దిగా అమ్ముకు న్నాడు లేదా పూర్తిగా అమ్ముకున్నాడు, అది కొన్న వారినుంచి స్వాధీనం చేసుకుని మీరు రెస్టోర్ చేశారు. అటు వంటి పేదవారికే పట్టాలు ఇచ్చినట్లు లెక్కలు కూడా ఇచ్చారు. పేదవారు కాకుండా ఆ భూములు మూడు, నాలుగు చేతులు మారి అవి ఇప్పుడు ఎక్కడున్నాయో తెలియదు. అలాంటి వందల కేసులు మాదృష్టికి వచ్చాయి. వాటిని మళ్లీ తిరగదోడి పేద వారి మీద భారం వేసే విధంగా చేస్తున్నారు. వాటిని ఆ మేరకు జీవకా రుణ్య దృష్టితో పేదలకు సహకరించి, ఆ భూములను వారికే వదలిపెట్టడం న్యాయం కాదా?
ఉ.10.30

ఆ విధంగా మీరు చట్టం పేరుతో దౌర్జన్యం చేస్తున్నారు. ఇది మంచిది కాదు. మీరు చెప్పినట్లు, నేను మళ్లీ దాని పై స్టాండ్ అవుతున్నాను. ఇదివరకూ ఏ ప్రభుత్వాలు ఏమి చేసినా, వారు తెలియక చెయ్యవచ్చు, తెలిసి చెయ్యవచ్చు, దాని పైన చర్చ రాకపోవచ్చు. పేదలకు సంబంధించిన సమస్యల పరిష్కారానికో లేక పబ్లిక్ పర్పస్ కు ఉపయోగించవలసిన భూములను మీరు కావాలని మల్టీ నేషనల్ కంపెనీలకు ఇచ్చారు. పెద్ద పెద్ద కోటీశ్వరులకు, పెట్టుబడిదారులకు దారాదత్తం చేస్తున్నారు, భూములను వేలం వేస్తున్నారు, అమ్ముతున్నారు. ఆ అధికారం ప్రభుత్వానికి లేదు. దీని పైన శాసనసభలో చర్చించాలి, శాసనసభలో గుర్తింపు తీసుకొచ్చి ఆమోదం పొందిన తరువాతే చెయ్యాలి తప్ప, ప్రభుత్వానికి ఏ అధికారం లేదని తెలియజేస్తున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు: అధ్యక్షా, రాజేశ్వరరావు గారు చెప్పిన దాంట్లో నేను అర్థం చెసుకుంది ఏమిటంటే, అసైన్డ్ చెయ్యబడ్డ పేదవాడి భూములను అమ్మిన్నప్పుడు, ఇంకొక పేద వాడు కొంటాడు. దానిని ప్రొటెక్ట్ చెయ్యాలనేటువంటి సారం అందులో ఉంటే, దాని గురించి రాష్ట్ర ప్రభుత్వం ఇన్ ప్రిన్సిపుల్ ఒక డెసిషన్ తీసుకుంది. ఆ ఉద్దేశ్యం ఏమిటంటే, ఎక్కడైనా ఈ రాష్ట్రంలో పేద వాడు, ఇంకొక పేదవాడికి చట్టం తెలియకో, లేక వాడి అవసరానికో అమ్మేస్తే , అట్లాంటి వారికి రెజ్యూమ్ చెయ్యకుండా, వారికే ఉంచాలి అని ప్రభుత్వం ఒక డెసిషన్ తీసుకుంది. దానికి అవసరమైన ఆర్డినెన్స్ ఇష్యూ చెయ్యాలని లా డిపార్ట్‌మెంట్‌తో కన్సల్ట్ చేస్తున్నాము. వారు చెప్పిన విధంగా నిర్ణయం తీసుకుంటాము. కొన్ని లీగల్ హర్డిల్స్ ఉన్నాయి, అవి పూర్తి చేసి చెయ్యాలనుకుంటున్నాము. ఎవరైతే బీద వాడి దగ్గర నుండి ధనవంతుడు భూమిని తీసుకుంటాడో, అటువంటి కేసులను ఈ ప్రభుత్వం విడిచిపెట్టే అవకాశం లేదని తెలుపుతున్నాను. ఆ భూమిని ఈ ప్రభుత్వం రెజ్యూమ్ చేసుకొని మళ్లీ బీదవాడికి పంచే కార్యక్రమం చేస్తుంది. పట్టణ ప్రాంతాలలో, వ్యవసాయం చెయ్యడానికి సాధ్యం కాని కొద్ది మొత్తం భూమిని, అది కేవలం ముప్పై అయిదు వేల ఎకరాలు మాత్రమే ఉంది, ఇట్లాంటి భూమిని తీసుకొచ్చి రాష్ట్రప్రభుత్వం ప్రజావసరాల కోసం ఉపయోగిస్తుంది. ఈ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే కొన్ని నిర్ణయాలు తీసుకోవలసిన అవసరం ఉంది. ఈ రాష్ట్రం సాఫ్ట్‌వేర్ రంగంలో దేశంలోనే నాల్గవ స్థానంలో ఉంది. గడచిన మూడు సంవత్సరాలుగా అత్యధికంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రంగా ఉంది. ఫారెన్ డైరెక్ట్ ఇన్వెస్ట్‌మెంట్‌లో రెండవ రాష్ట్రంగా పెద్ద ఎత్తున ఆకర్షించే రాష్ట్రంగా ఉంది. రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి అవసరం కాదని ఎవరూ చెప్పడానికి వీలు లేదని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. దీంట్లో కొన్ని ఇన్సెంటీవ్స్ ఇవ్వవలసిన అవసరం ఉంది. ఈ ప్రభుత్వం ఈ విధంగా కొనసాగుతుంది.

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే అంతరాయం)

MR. SPEAKER: We will leave it now. The Minister very categorically clarified. మీరు అడిగిన ఫస్ట్ అంశం పైన he says, 'they bring in a legislation.' బిల్లు తీసుకొస్తామని చెప్పారు. When the bill comes, there will be an ample opportunity to debate on it. On the second part of it మీరు ఏదైతే అన్నారో that can also be discussed. You have a scope for discussion. You leave it here. మీరు రెండు ఇష్యూస్ అడిగారు. ఫస్ట్ ఇష్యూ పైన the Government is coming forward with legislation.

దాంట్లో అమెండ్‌మెంట్ తీసుకొచ్చి ఒక ఆర్డినెన్స్ తీసుకొస్తారు. ఆ బిల్లు వస్తుంది. పేద వాళ్ల దగ్గర నుండి పేద వాళ్లు ఎవరైతే భూములు కొంటున్నారో , దానిని రెగ్యులరైజ్ చేసే చట్టాన్ని తీసుకొస్తామని అన్నారు. They will have to bring in certain amendments. సెకెండ్ యాస్పెక్ట్, డెవలప్డ్ ఏరియాస్ ఏవైతే నోటిఫై అయ్యాయో, దానిని వేరే అవసరాలకు ఉపయోగించుకొంటున్నారనే మాట అంటున్నారు, దాని పైన when the Bill comes, you have scope for discussion. We will leave it here.

( ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ సభ్యులు తమకు అవకాశం ఇవ్వాలని పట్టుబట్టారు)

ప్రొటెస్ట్ ఏముంది? There is a scope of discussion. బిల్లు తీసుకొస్తామనే మాట చెప్పారు. మీరు అడిగిన దానికే చెప్పారు. We will leave it here.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, అసైన్డ్ యాక్ట్ తీసుకొచ్చింది ఎందుకంటే, పేదవారిని ప్రొటెక్ట్ చెయ్యడం కోసం, వారి హక్కులను కాపాడడం కోసం. అసైన్డ్ ల్యాండ్స్ పేద వాడికి ఇస్తారు. ఆ ల్యాండ్ వాడు అమ్మేసుకుంటాడు. ల్యాండ్ వాల్యూ పెరుగుతుంది. ఆ విధంగా వాడికి అన్యాయం జరుగుతుందనే ఉద్దేశ్యంతో ఈ చట్టాలను తీసుకొచ్చారు. ఆ రోజు ఉండే నాయకులు బాగా ఆలోచించి, ఒక వేళ ఈ ల్యాండ్ ఎవరైనా కొన్నా వాళ్లకు హక్కు ఉండదు, తిరిగి ఆ ల్యాండ్ పేదవాడికే వస్తుందని చట్టంలో రూపొందించారు. ఆ ల్యాండ్ బీదవాడికే ఇప్పించాలి. ఆ ల్యాండ్‌ను కోటీశ్వరులకు అప్పజెప్పుతున్నారు. కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డ్ దగ్గర మిలీనియం ప్రాపర్టీస్‌కి ఎకరం భూమిని 22 కోట్ల రూపాయలకు అమ్మారు. మీకు 252 కోట్ల రూపాయలు వచ్చింది. యం.బి.ఎల్ సంస్థకు 19 ఎకరాలు, ర్యాంకీ సంస్థకు 19 ఎకరాలు, హిందూ సంస్థకు 65 ఎకరాలు అమ్మారు. మొత్తం 2266 వేల కోట్ల రూపాయలు చేసే ఆస్తులని ఇళ్లు కట్టుకోడానికి ఇచ్చారు. పేద వాడి దగ్గర ఆ ల్యాండ్ ఉండడానికి వీలు లేదని ఉన్న పళంగా తీసుకుంటున్నారు. మీరు ప్రజా పర్పస్‌కి ఇవ్వలేదని దీనిని బట్టి చాలా స్పష్టంగా అర్థం అవుతుంది. ఒక మసాజ్ సెంటర్‌కి, బార్స్‌కి, రియల్ ఎస్టేట్ కి, స్టార్ హోటల్స్‌కి భూములు ఇస్తున్నారు. ముప్పై వేల ఎకరాలు ఇచ్చారు. ఎవరైతే అక్రమంగా కొన్నారో వాళ్లకు డబ్బులు ఇవ్వవలసిన అవసరం లేదు, వాళ్లను ప్రాసిక్యూట్ చెయ్యండి, ఆ ల్యాండ్‌ను, ఏ పేదవాడైతే దిక్కులేకుండా, గతి లేకుండా, జీవితం గడవడం లేదని అమ్ముకున్నాడో వాళ్లకు ఇప్పించండి. అప్పుడు తప్పకుండా మిమ్మల్ని అభినందిస్తాము.

మీరు ముప్పై ఒక్క వేల ఎకరాలు వాళ్లకు ఇచ్చారు. ఇంకొక పక్క 84 వేల ఎకరాలు మీకు కావలసిన వాళ్లకు ఇచ్చారు. మరో పక్క పబ్లిక్ పర్పస్ అని 34 వేల ఎకరాల పెట్టుకున్నారు. ఇది న్యాయమా? ప్రజాప్రతినిధుల, రాజకీయ నాయకుల పేర్లు ఎందుకు చెప్పరు? ఆ పేర్లు స్పష్టంగా తెలియజేస్తే భవిష్యత్తులో మిగిలిన వారికి భయం ఉంటుంది. చాలా మంది ఎం.ఎల్.ఏలు, ఎం.పీలు ఇన్‌వాల్వ్ అయ్యారు. వారి పేర్లు బయటకి వస్తే మీ పరువు పోతుందని, వాళ్లను కాపాడుకోవడం కోసం ఇదంతా చేస్తున్నారు. ఇలాంటి

దారుణాలు జరుగుతున్నాయి. పి.ఒ.టి యాక్ట్ తీసుకొచ్చారు. వాలంటరీ డిస్పోజల్ క్రింద తీసుకొచ్చామని చెబుతున్నారు. చట్టాన్ని మార్చారు. పేద వాడి ఆస్తులను లాక్కోవడం కోసం చేస్తున్నారు. వాళ్లకు మీరు ఇవ్వలేదు. ఇంతకు ముందు రాజేశ్వర రావు గారు చెప్పారు. ప్రజా ఉపాయోగాలు మనం ఆలోచించుకోవలసిన అవసరం ఉంది. స్కూల్ బిల్డింగ్స్, హాస్పిటల్స్, రెవెన్యూ ఆఫీస్‌లు వాటికి ఇస్తే బాగుంటుంది. ప్రైవేటు వాళ్ల రియల్ ఎస్టేట్ చేసుకోడానికి మీరు భూమి ఇస్తున్నారు. ఈ ప్రభుత్వం పేద వాడి పొట్ట కొడుతుంది. వాళ్లకు ఎప్పుడో భూమి ఇచ్చారు. కోటీశ్వరులకు అయిదు వందల ఎకరాలు ఇస్తున్నారు. ఎకరం నాలుగు కోట్లు చేస్తుంది. ఎవరికో రెండు ఎకరాలు ఇచ్చారు, దాని విలువ పది లక్షల రూపాయలు అయ్యింది. మీరు ఎందుకు వాళ్ల దగ్గర నుండి లాక్కోవాలి? ఈ ముప్పై వేల ఎకరాలను ఆ పేద వాళ్లకు ఇవ్వండి, మేము అభినందిస్తాము. పేద వాడి పొట్టగొట్టి మీ ఇష్టప్రకారం చేసుకోవడం కరెక్ట్ కాదు. కాకులను చంపి గద్దలకు వేసినట్లు ఉంది. కోటీశ్వరులను మరింత కోటీశ్వరులను చేస్తున్నారు. మేము దీనిని తీవ్రంగా ఖండిస్తున్నాము. చట్టానికి అమెండ్‌మెంట్ తెచ్చారు. ఇది మంచిది కాదు. పేదవారికి అన్యాయం చేసే విధంగా చేశారు. మీ మనసు మార్చుకోండి. పేద వారికి అన్యాయం చెయ్యకండి. పేద వాడు బాగుపడకూడదా? వాళ్లు, మా ల్యాండ్ తీసుకుంటున్నారు, రేపు మాది తీసుకుంటారు, అసైన్డ్ ల్యాండ్స్ లాక్కుంటున్నారు అని ప్రతిరోజూ మా దగ్గరకి వచ్చి చెబుతున్నారు. యాభై సంవత్సరాలుగా వ్యవసాయం చేసుకుంటున్న భూములను కూడా లాక్కునే పరిస్థితి వచ్చింది. ముఖ్యమంత్రి గారు మనసు మార్చుకొని, పేద వారికి భూమి ఇస్తామంటే మాకు ఏ విధమైన అభ్యంతరం లేదు. పేద వాళ్లకు చేసిన అన్యాయాలకు మేము నిరసన తెలుపుతున్నాము. అసైన్డ్ భూములను లాక్కొని పెద్ద పెద్ద ఇండస్ట్రీస్ కి ఇస్తున్నారు. వాళ్లకు కోట్ల రూపాయలు వస్తున్నాయి.

ఉ.10.40

పేదవాళ్లు నిరుపేదలవుతున్నారు, పేదవారిపై దోపిడీ జరుగుతోంది, ఆ దోపిడీ విధానానికి మేము తెలుగుదేశం పార్టీ తరపున తీవ్ర నిరసన వ్యక్తం చేస్తూ వాకౌట్ చేస్తున్నాం .

(తెలుగుదేశం పార్టీ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు. )

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, మంత్రిగారు చెప్పింది 4.54 లక్షల ఎకరాల పైచిలుకు గురించి . స్వాధీనం చేసుకున్నది 1.45 లక్షల ఎకరాలు, మరి 3లక్షల ఎకరాల పై చిలుకు భూమి ఏమైనట్లు ? ఆ వివ రాలు కూడా కావాలి కదా సార్ . వారు చెప్పింది అస్పష్టంగా వుంది, స్పష్టంగా చెప్పే మంత్రి అస్పష్టంగా చెబితే దాచిపెడుతున్నట్లుగా వుంది. ఇది అత్యంత బాధాకరం సార్. కోనేటి రంగారావు కమిటీ లక్షల ఎకరాలు ఉందని తేల్చింది. మీరు నాలుగు విడతలుగా పంచిన భూమి కేవలం ఆరు లక్షల ఎకరాలే. లక్షల ఎకరాలు పంచకుండా మంచి పేరు వస్తుందని అనుకుంటే, మీది భూ యజ్ఞం కాదు ' మూతి మీద మీసాలు పోయి, ముంజేతి రూపాయలు పోయి, సోమయాజులు అనే పేరు వస్తుంది ' అని అనుకుంటే రాదు. అన్ని రకాలుగా మునిగిన పరిస్థితులున్నాయి. మీ భూ యజ్ఞం ఈరకంగా దాచిపెట్టే యజ్ఞంగా తయారు అయింది. అసైన్డ్ భూముల చట్టానికి సంబంధించి సుప్రీంకోర్టు క్లియర్‌కట్ డైరెక్షన్స్ ఇచ్చింది. పేదవారి నుంచి తీసుకోకుండా వారికే ఇవ్వాలని చెప్పింది. ప్రజాఅవసరం అంటే పెద్ద కోటీశ్వరులకు ఆ భూమిని ఇవ్వడం ప్రజాఅవసరం కాదు కదా ! కోట్ల కోట్ల రూపాయలకు అమ్ముకోవడం ప్రజా అవసరం కాదు కదా . తెలంగాణా ప్రాంతంలో నాలు గువేల మందిని బలిదానం చేసి పది లక్షల ఎకరాలు పంచిన చరిత్ర గల పార్టీ సార్ మాది. ముఖ్యమంత్రి రాజ శేఖర్ రెడ్డిగారు మనసు మార్చుకుని, కోనేటి రంగారావు కమిటీ తేల్చిన లక్షలాది ఎకరాలను పేదలకు పంచండి. ఎన్నికల సమయం అంటున్నారు, ఎన్నికలకు పోతున్నామని చెబుతున్నారు. భూములను పంచకుండా ఎన్నిక

లకు పోతే ప్రజలు మిమ్ములను అంగీకరించరు. కమిటీలు వేసినంత మాత్రాన మిమ్ములను నమ్మరు. హైదరా బాదులో వున్న పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వడానికి ఏమిటి ఇబ్బంది? కూకట్‌పల్లిలో కోట్ల రూపాయలకు రియల్ ఎస్టేట్ వారికి భూములనుఅమ్ముతున్నారు . ఇది అత్యంత బాధాకరం . ఈ అంశాన్ని మేము అడగకపోతే ఇంకెవరు అడుగుతారు? ఎవరు ఎంత అమ్ముకున్నారన్నది కాదు ఇక్కడ , పేదవాడికి ఇక్కడ గుడిసెకు మాత్రం చోటు లేదు. ఇళ్ల స్థలాలు ఇవ్వడం లేదు. తలలు పగలగొడుతున్నారు. పెద్దవారికి కోట్ల రూపాయ లకు అమ్ముతున్నారు. ఇది అత్యంత బాధాకరం . ముఖ్యమంత్రిగారు ఇందిరమ్మ రాజ్యమని అంటున్నారు. ఇందిరమ్మ రాజ్యమంటే పేదల దగ్గం వున్న భూమిని గుంజుకోవడం కాదు కదా . పేదల దగ్గర నుంచి భూమిని గుంజుకోవడమంటే అంతకంటె కిరాతకమైనది మరొకటి లేదు. అందుకే కోనేటి రంగారావు కమిటీ తేల్చిన భూములను పేదలకు పంచండి. పంచిపెట్టకుండా దాచిపెడుతున్నారు. కొన్ని లక్షల ఎకరాలలో కేవలం ఒక లక్ష ఎకరాలు మాత్రమే పంచి, మిగతాది దాచిపెట్టడం దారుణం . భూమి కోసం మేము వీరోచితంగా ఏడు రోజుల పోరాటం చేశాం, పోరాటం చేస్తే ఏడు ప్రాణాలు పోయాయి, వందలాది కేసులు బుక్ అయ్యాయి, అయినా సరే ఈ ప్రభుత్వం ఆ రకంగా ప్రజల గురించి, పేదలకు భూమిని ఇవ్వడానికి ఆలోచన చేయకపోవడా నికి నిరసనగా మా పార్టీ తరపున వాకౌట్ చేస్తున్నాం .

(సిపియం పార్టీ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు. )

శ్రీ పల్లా వెంకటరెడ్డి (మునుగోడు): సార్, అన్యాక్రాంతమైన అసైన్డ్ భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడం, స్వాధీనం చేసుకుని పేదవారికే మళ్లీ రెగ్యులరైజ్ చేయడం, పేదవారు కాకపోతే రెస్యూమ్ చేసుకో వడం మాపార్టీ అంగీకరించింది. అయితే ప్రజా ప్రయోజనాల పేరిట స్వాధీనం చేసుకుంటున్న భూములను మాత్రం ఆ అవసరాలకు వాడడం లేదు. ఈరోజు నగరాలలో ఇళ్ల స్థలాల కోసం సమస్య చాలా తీవ్రంగా వుంది. నగరంలో గుడిసెలు వేసుకున్న వారికి ఇప్పటి వరకూ స్థలాలకు సంబంధించి పట్టాలు ఇవ్వడం లేదు. ప్రజా అవసరాలకు గాకుండా రియల్ ఎస్టేట్ వ్యాపారులకు, కంపెనీలకు ఈ భూమిని ధారాదత్తం చేయడం మాపార్టీ తరపున నిరశిస్తూ వాకౌట్ చేస్తున్నాను.

(సిపిఐ పార్టీ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు. )

శ్రీ జి. కిషన్ రెడ్డి (హిమాయత్‌నగర్): సార్, అసైన్డ్ భూముల విషయంలో ప్రభుత్వం మొదటి నుంచీ తమకు ఏ రకంగా అనుకూలంగా ఉంటుందో ఆ రకంగా తను విధానాలు మార్చుకుంటోంది గత నాలుగు సంవత్సరాలుగా . రాష్ట్రంలో అసైన్డ్ భూములను, ప్రభుత్వ భూములను వేలం వేసి, ఈరోజు కృత్రి మంగా భూముల రేట్లు పెంచి, పేద మధ్యతరగతి ప్రజలు ఇబ్బంది పడే విధంగా ఈ ప్రభుతం ప్రయత్నం చేస్తోంది. హైదరాబాదు, రంగారెడ్డి జిల్లాలలో ఇళ్ల పట్టాలకు సంబంధించి నిషేధం పెట్టారు. ఈరోజు అంద రికీ ఇళ్లు ఇస్తున్నామని చెబుతున్న ప్రభుత్వం వాస్తవంగా పేదవారికి ఇళ్లు లేకుండా, ఈ ప్రభుత్వం అసైన్డ్ భూములను ఉన్న వారికి అమ్ముకోవడం పట్ల మేము భారతీయ జనతా పార్టీ తరపున తీవ్రంగా నిరశిస్తున్నాం .

سید احمد پاشاہ قادری: اسپیکر صاحب! حیدرآباد، رنگاریڈی اور دیگر اضلاع میں مسلمانوں کو خاطر خواہ طور پر زمینات نہیں دی گئیں جبکہ تاریخ شاہد ہے کہ آندھراپردیش میں اگر کوئی زمینات کے مستحق ہیں، تو سب سے پہلے مسلمان ہیں جن کی ہزاروں ایکڑ زمینات چھینی گئیں، Inam Abolition Act میں ان کی زمینات چھینی گئیں، Jagir Abolition Act کے نام پر ان کی زمینات چھینی گئیں، Agricultural Land Ceiling Act کے نام پر ان کی زمینات لی گئیں اور Urban Land Ceiling Act کے تحت بھی ان کی زمینات لی گئیں۔ یہ کہا گیا ہے کہ ان زمینات کو غریبوں میں تقسیم کیا جائے گا۔ مسلمانوں کا تناسب اس میں صرف ایک فیصد رہا، اور بہت سارے علاقے ایسے ہیں جہاں پر مسلمانوں کو مکمل طور پر نظر انداز کیا گیا۔ غریبوں کو زمینات دینے کا اعلان کیا گیا، یقیناً غریبوں کو زمینات دی جانی چاہیئے، لیکن غریبوں میں مسلمانوں کو بالکل نظر انداز کیا گیا، جبکہ گذشتہ پچاس برس سے مسلمانوں کی زمینات چھینی گئیں۔ آج بہت سارے مسلمان بے گھر ہیں اور بے روزگار ہیں۔ آج سب سے زیادہ اگر کوئی ان زمینات کے مستحق ہیں تو وہ مسلمان ہیں۔ مسلمانوں کے ساتھ ناانصافی ہوئی ہے۔ گنڈی پیٹ کے پاس جو GVK فارم ہاؤز بنا کر دیا گیا، اس کو کیوں نہیں لیا جاتا؟ وہ بھی تو Assigned land ہے۔ کئی ایکڑ پر اس فارم ہاؤز کی زمین ہے، اس کو کیوں نہیں لیا گیا؟ میں حکومت کے اس رویہ پر مجلس اتحادالمسلمین کی طرف سے احتجاج کرتا ہوں۔

శ్రీ కొమిరెడ్డి రాములు : అధ్యక్షా, ఈ ప్రభుత్వం ఒక స్పష్టమైన వైఖరితో, సరైన లెజిస్లేషన్ తీసుకొచ్చి , **voluntary disclosure** అనే స్కీమును తీసుకొచ్చి, అన్యాక్రాంతమైన అసైన్డ్ ల్యాండ్స్‌ను బయటకు తీసుక రావడం పై ప్రభుత్వాన్ని , మా ముఖ్యమంత్రిగారిని, రెవెన్యూ మినిష్టర్‌గారిని, ఈ అడ్మినిస్ట్రేషన్‌ను అభినందిస్తు న్నాను. తెలుగుదేశం పార్టీ వైఖరి చూస్తే, మా జిల్లా నుంచి వచ్చిన రాజేశ్వరరావుగారు ఈ అసైన్డ్ ల్యాండ్స్‌ను అమ్మవద్దని, తర్వాత మాట్లాడుతూ మాట్లాడుతూ అమ్మడాన్ని సమర్థించారు. ఇల్లీగల్‌గా సేల్ చేయవద్దని ప్రభుత్వం స్టాండ్ తీసుకున్నది. తెలుగదేశం పార్టీకి ఒక స్పష్టమైన స్టాండు లేకుండా పోయింది. యాక్ట్ ప్రకారం ప్రభుత్వం అసైన్ చేసిన భూములను ఇతరులకు **alien** చేయవద్దని వుంది. అలాంటి భూములను రెగ్యులరైజ్ చేయాలని చెబుతూ, ప్రభుత్వం వాటిని రెస్టోర్ చేసుకోవద్దని చెబుతూ, ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరే కిస్తూ తెలుగుదేశం వాళ్లు ప్రొటెస్ట్ చేసి వాకౌట్ చేసి వెళ్లారు, దాన్ని నేను నిరశిస్తున్నాను. ఈ సందర్భంగా ప్రభుత్వానికి ఒక సూచన ఏమంటే – ఈ ల్యాండ్స్ మీద ఉన్నన్ని కేసులు ఎక్కడా లేవు, అన్ని కోర్టులలో చూస్తున్నాం . కాబట్టి ప్రభుత్వం ఒక ట్రిబ్యునల్ ను ఏర్పాటు చేసి త్వరత్వరగా క్లియర్ చేయాలని చెబుతు న్నాను. ఒక కేసులో అసైన్‌మెంట్ ల్యాండ్స్‌ను అమ్ముకోవడాన్ని జస్టిఫై చేస్తూ, రెగ్యులరైజ్ చేయమని జడ్జి మెంటు వచ్చింది, ఇంకొక కేసులో అది తప్పని తీర్పు వుంది. మొత్తం మీద కన్‌ఫ్యూజన్ వుంది కాబట్టి ప్రభుత్వం దీని మీద త్వరగా ఒక నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నాను. తెలుగుదేశం పార్టీ తీసుకున్న స్టాండ్‌పై నేను ప్రొటెస్ట్ చేస్తున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : అధ్యక్షా, ఈ దేశంలో 1952 తర్వాత వచ్చిన కేంద్ర ప్రభుత్వాలను గానీ, రాష్ట్ర ప్రభుత్వాలను గానీ చూస్తే, ధనవంతుల దగ్గర వుండే భూములు , రాజులు గానీ, ఇనాందారులుగానీ, ఎస్టేట్‌దా రులుగానీ, వీరందరి దగ్గర మెజారిటీ భూమి వుంది.

ఉ. 10.50

దేశంలో మెజారిటీ భూమి వుండేది. ఈ భూమిని ప్రజల వద్దకు చేరవేసేదానికి ఎన్నడైతే ఈ దేశంలో కాంగ్రెసు ప్రభుత్వాలు అధికారంలో వున్నాయో, కేంద్రంలో గాని, రాష్ట్రంలో గాని వారికి అనుకూలమైనటువంటి చట్టాలు కాంగ్రెసు ప్రభుత్వాలు మాత్రమే రాష్ట్రంలోనూ, దేశంలోనూ తెచ్చాయి. ఎందుకు ఈ మాట చెప్పానంటే, ఇప్పుడే మాట్లాడినటువంటి గౌరవ సభ్యులు శ్రీ చంద్రబాబునాయుడు గారు బీదల పట్ల ఆసక్తి వున్నటువంటి వ్యక్తిగా నమ్మించడానికి ఒక ప్రయత్నం చేసినారు. 17 సంవత్సరాలు తెలుగుదేశం ఈ రాష్ట్రంలో అధికారంలో వుంది. అధికారంలో వున్నపుడు ఒక్క చట్టాన్ని చూపించమనండి. 17 సంవత్సరాలు అధికారంలో వున్నటువంటి ప్రభుత్వం, పేద ప్రజలకు సంబంధించి, భూమికి సంబంధించినటువంటి చట్టం ఒక్కటైనా తెచ్చుంటే, అతని మాటలను ఒక్క శాతమైనా నమ్మడానికి అవకాశం వుండేది. ఏనాడూ బీదలకు సంబంధించి, భూములకు సంబంధించి ఒక్క చట్టాన్ని కూడా తీసుకురానటువంటి వారు, నేడు బీదల గురించి మాట్లాడుతున్నారు. అంటే, కేవలం అధికారంలో లేనప్పుడు బీదల గురించి మాట్లాడేటువంటి రాజకీయ ఎత్తుగడ తప్ప, అంతకన్నా ఏమీ లేదని మనవి చేస్తున్నాను.

అన్నింటికంటే ముఖ్యంగా రియల్ ఎస్టేట్‌కు భూములు ఇచ్చారని, తెలిసీ తెలియక ఒకటి, రెండు పార్టీలకు సంబంధించిన మిత్రులు మాట్లాడారు. చూపించమనండి ఒక్క సంఘటన. రియల్ ఎస్టేట్‌కు అసైన్ చేసినటువంటి భూమిని ఇచ్చారనేటువంటిది చూపించమనండి. ఒక్క సంఘటన కూడా అటువంటిది లేదని మనవి చేస్తున్నాను. అసైన్ చేయబడినటువంటి భూమి పబ్లిక్ పర్పస్‌కు మాత్రమే ఈ రాష్ట్ర ప్రభుత్వం ఉపయోగిస్తుంది, ఇందులో ఎలాంటి సందేహాలకు తావు లేదు. ధనవంతుల దగ్గర భూమి వుంటే, ఆ భూమిని ప్రభుత్వం రెస్యూమ్ చేసుకుంటుంది. నేను ఇంకొక మాట అంటున్నాను. 9 సంవత్సరాలు అధికారంలో వున్నారే, కంటిన్యుయస్‌గా ఈయన నాయకత్వంలో అధికారంలో వున్నారే, ఈ హైదరాబాదులోనూ, హైదరాబాదు చుట్టూ వేలాది ఎకరాల భూమి ధనవంతుల దగ్గర వుంది. కనీసం నోటీసులు ఇవ్వడానికి ధైర్యం చేసావా?

(అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు )

అది మళ్లీ బీదలకు చేరవేయడానికి ప్రయత్నం చేసావా? నువ్వా ఇప్పుడు బీదవాళ్ల గురించి మాట్లాడేది? ధనవంతుల దగ్గర భూమి వుంటే హాయిగా కూర్చుని పరిపాలన చేసిన వ్యక్తి, నేడు ధనవంతుల గురించి మాట్లాడుతూ మీ విధానాలు మార్చుకోండి అంటున్నారు. మా విధానాలు ఎందుకు మార్చుకోవాలి? 80 లక్షల మందికి ఇళ్ల స్థలాలు లేకపోతే భూమిని అక్వైర్ చేయడానికి బడ్జెట్‌లో నేరుగా డబ్బు పెట్టిన ప్రభుత్వం ఇది. 6 లక్షల ఎకరాల భూమిని 9 సంవత్సరాలు మీరు అధికారంలో వుండి, సెంటు భూమికి పట్టా ఇవ్వలేనటువంటి దౌర్భాగ్య స్థితిలో మీరుంటే, ఆ 6 లక్షల మందికి తలుపు తట్టి వారింటికి పట్టా చేరవేసి, వారికి హోదా ఇచ్చిన ప్రభుత్వం ఇది. ఎందుకు విధానాలు మార్చుకోవాలి? దేనికి విధానాలు మార్చుకోవాలి? ఈ విధానం మారదు. రాజశేఖరరెడ్డి వున్నంతకాలం బీదలకు అనుకూలంగా నిర్ణయాలు జరుగుతూనే వుంటాయి, ఎవరు అడ్డువచ్చినా ఈ విధానాన్ని కొనసాగిస్తూ వుంటాము. ఇందులో ప్రభుత్వానికి ఎలాంటి మార్పు ఉండదని మీకు మనవి చేస్తున్నాను.

(అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు)

ఇకపోతే, ఇతర విషయాలలో కొంతమంది మిత్రులు చెప్పారు, వక్ఫ్ ల్యాండ్స్‌కు సంబంధించి దేవాదాయ శాఖలో వుండే భూములకు ఎలాంటి రక్షణ ఇస్తుందో, ఆలాగే వక్ఫ్ ల్యాండ్స్‌కు సంబంధించి కూడా ప్రభుత్వం అలాంటి రక్షణే ఇస్తుంది. ఏదైనా కొన్ని అంశాలు కోర్టుల పరిధిలో వున్నటువంటివి త్వరత్వరగా తేల్చడానికి ప్రయత్నం చేస్తాము. అవన్నీ ఏ సంస్థలకు చెందినవి, ఆ సంస్థలకే వుండేందుకు ప్రభుత్వం కట్టుబడి వుంటుంది. అలాగే రాములుగారు ఒక సలహా చెప్పారు, పిఓటి యాక్టు క్రింద లక్షలాది ఎకరాలు వున్నాయని. అలాగే ఒక ఎమెండ్‌మెంట్‌ను ఈ చట్ట సభలో తీసుకురావడానికి ప్రయత్నం చేస్తున్నాము. కోర్టులో కొంత క్లారిటీ రావలసి వుంది. ఆ ఎమెండ్‌మెంట్‌ను తీసుకువచ్చిన తరువాత, ఈ కేసులన్నీ త్వరగా ఫైనలైజ్ చేసే కార్యక్రమంలో జిల్లా పరిపాలనా యంత్రాంగానికి అధికారాలు ఇస్తాము. దానికి ప్రత్యేకమైన కోర్టులు అవసరం లేదని మనవి చేస్తున్నాను. ఆర్.డి.ఓ. లెవల్‌లో, జాయింట్ కలెక్టర్ లెవల్‌లో వుండే ఆథారిటీలే ఈ కోర్టులు నిర్వహించి, ఈ కేసులన్నీ పరిష్కరించే ప్రయత్నం చేస్తాయని మనవి చేస్తున్నాను.

MR.SPEAKER: Question Nos128(8987) and 139(9385) have been postponed at the request of the Members. Short Notice Questions are postponed to a later date. I have an announcement to make.

## ప్రకటన

## ఢిల్లీలో శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు అరెస్టు మరియు విడుదల గురించి

I am to announce to the House that Sri Nara Chandrababu Naidu, Leader of Opposition was detained by the Delhi Police at 1530 Hours on 26.02.2008 under Section 65 of the Delhi Police Act, 1978 from Mandir Marg Police Station, New Delhi at the barricades at Jantar Mantar, New Delhi. Later, the Hon'ble Member was released at 1630 Hours on the same day.

All the Papers are deemed to have been laid on the Table of the House.

## సభా సమక్షమునందు ఉంచబడిన పత్రము

"A Copy of the 24th Annual Report of the Andhra Pradesh State Housing Corporation Limited for the year 2002-03, in compliance with Section 618-A (3) of the Companies Act, 1956 along with reasons for delay."

Now, tea break for ten minutes.

(Then the House adjourned for ten minutes for tea break at 10.54 minutes)

**(The House re-assembled at 11.30 am with the Hon'ble Speaker in the Chair)**

## ప్రభుత్వ తీర్మానము

## శ్రీ ఇ. దయాకరరావు సస్పెన్షన్ ఎత్తివేయుట గురించి

SRI K.ROSAIAH: Speaker Sir, I beg to move :

" That under proviso to Sub Rule 2 of Rule 340 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, the suspension of Sri Errabelli Dayakar Rao, be terminated".

MR.SPEAKER: Motion moved. The question is :

" That under proviso to Sub Rule 2 of Rule 340 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, the suspension of Sri Errabelli Dayakar Rao, be terminated".

(PAUSE)

The motion was adopted and the suspension of Sri Errabelli Dayakar Rao was terminated.

శ్రీ టి.దేవేందర్‌గౌడ్ః అధ్యక్షా, రైల్వే బడ్జెట్‌లో రాష్ట్రానికి జరిగిన అన్యాయం గురించి ప్రత్యేక ప్రస్తావనకు సమయం ఇస్తామన్నారు కావున కన్సిడర్ చేయండి.

మిస్టర్ స్పీకర్ః మంత్రిగారి సమాధానం పూర్తయిన తరువాత క్లారిఫికేషన్‌కు అవకాశముంది. If you feel there is a need, may be tomorrow under different Rule, you avail that. But, now it is not possible. There is reply now. Leave it here. We will get it examined. Now reply by the Finance Minister.

శ్రీ టి.దేవేందర్ గౌడ్ః అధ్యక్షా రెండు నిమిషాలు అవకాశమివ్వండి. మాకు అభ్యంతరం లేదు. రిప్లై కావాలి. రైల్వే బడ్జెట్‌లో రాష్ట్రానికి జరిగిన అన్యాయం గురించి ప్రస్తావించడానికి అవకాశం ఇవ్వండి.

MR.SPEAKER: You kindly send somebody to my chambers, I will sort it out.

## 2008-2009 సంవత్సరానికి వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్)పై సాధారణ చర్చ
(ఆరవ (ఆఖరి) రోజు)

శ్రీ కె.రోశయ్య: అధ్యక్షా, 2008-09వ సంవత్సరపు బడ్జెట్ ప్రతిపాదనలమీద చాలా మంది పెద్దలు మాట్లాడారు. శ్రీమతి అరుణగారు మొట్టమొదటరోజు ప్రారంభించినప్పటికీ నిజంగా ప్రారంభం చేసింది దేవేందర్ గౌడ్ గారు. వారు రెండున్నర గంటలు మాట్లాడి అనేక విషయాలు ప్రస్తావించారు. తరువాత వక్త ఒక గంట పది నిమిషాలు మాట్లాడారు. మూడవ వక్త డా.రవిబాబుగారు గంట ముప్పై అయిదు నిమిషాలు మాట్లాడారు. నాల్గవ వక్త సీపీయంకు చెందిన గఫూర్‌గారు గంట పది నిమిషాలు మాట్లాడారు. చాడ వెంకటరెడ్డిగారు 50 నిమిషాలు మాట్లాడారు. అక్బరుద్దీన్ ఒవైసీగారు ఒక గంట మాట్లాడారు. కిషన్ రెడ్డిగారు ముప్పై ఐదు నిమిషాలు మాట్లాడారు. శ్రీ నరేంద్రకుమార్‌గారు ముగింపు ఉపన్యాసం గంట నలభై నిమిషాలు మాట్లాడారు.

శ్రీ టి.దేవేందర్ గౌడ్: మీరు అందరు మాట్లాడింది కలిపి అంత సేపు మాట్లాడతారా ఏమిటి?

శ్రీ కె.రోశయ్య: మీకు ఆ భయం అక్కరలేదు. గౌడ్‌గారు అనుకున్నట్లుగా మొత్తం కలిపి కావాలని నేను అనడంలేదు. అయితే చర్చను అర్థవంతంగా జరుపుకుందామని అన్ని పక్షాలకు విజ్ఞప్తి చేస్తున్నాను. మీరందరూ కూడా చూస్తున్నారు. మీరు ప్రసంగించేటపుడు నేను సావధానంగా వింటూ వచ్చాను. నేను సభలో లేని సమయంలో మీరు చేసిన ప్రసంగాల సారాంశాన్ని తెప్పించుకొని చూశాను. నేను మాట్లాడే సమయంలో మీరు కూడా సావధానంగా వినమని కోరుతున్నాను. మీకు ఏమైనా సందేహాలు గానీ వస్తే అందుకు తరువాత మాట్లాడతాము. సభను సజావుగా నడుపుకుందామని మావైపునుంచి చెబుతున్నాను, మీవైపునుంచి మిమ్మల్ని కూడా కోరుతున్నాను. బడ్జెట్‌పై మాట్లాడిన సభ్యులు చాలా విలువైన అభిప్రాయాలు ఇచ్చారు. వారందరికీ మరొకసారి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మాట్లాడడానికి అవకాశం రాకపోయినవారు కూడా ఈ చర్చలో భాగమని చెప్పాను. ఒక్కొక్కరికి మాట్లాడడానికి అవకాశం వస్తుంది. అవకాశం రాకపోయినా కూడా ఆసక్తితో వింటూ కూర్చున్నవారందరికీ కూడా ధన్యవాదాలు తెలుపుతున్నాను. వివిధ రంగాలకు చేసిన కేటాయింపులమీద కొందరు విమర్శలు చేశారు. మరికొందరు సూచనలు చేశారు. ఇంకా కొందరు సలహాలు ఇచ్చారు. అవన్నీ కూడా తప్పకుండా గమనంలోకి తీసుకుంటామని మనవిచేస్తున్నాను.

ప్రభుత్వ కార్యక్రమాల అమలుతీరును గ్రామ స్థాయిలో ఎప్పటికప్పుడు పరిశీలించే వ్యక్తులు శాసనసభ్యులుగా ఉన్నారు. రాష్ట్ర స్థాయిలో అందుబాటులో ఉన్న వనరులను బట్టి మనం కొన్ని పథకాలు పూర్తి చేయడానికి కృషిచేస్తాం. ప్రభుత్వంలో రాజశేఖరరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నా, మరొకరు ఉన్నా జనరల్ థీమ్ ఏమంటే మనకు వచ్చే ఆదాయాన్ని బాగా ప్రొడక్టివ్ ఏరియాలో ఖర్చుపెట్టి సద్వినియోగం చేయాలని, తిరిగి దానినుంచి మంచి ఫలితాలు రావాలి, ఆ విధంగా రాష్ట్రం సౌభాగ్యం కావాలి. నిన్నటి కంటె నేడు మంచి రోజు కావాలి, నేటి కంటే రేపు మరీ మంచి రోజు కావాలని కార్యక్రమాలు అమలుజరుపుతున్నాం. అభివృద్ధి కార్యక్రమాలకు ఒకవైపు, ఇంకొకవైపు సంక్షేమ రంగానికి నిధులు కేటాయిస్తూ, అభివద్ధికి దోహదపడే కార్యక్రమాలు మన ముఖ్యమంత్రిగారు చేపడుతున్నారని మేం ఎన్నో సార్లు చెప్పాం. మాకు ఈ రాష్ట్ర పరిపాలనలో ప్రజా సంక్షేమం ఒక కన్ను అయితే, దీర్ఘకాలిక ప్రయోజనాలు చేకూర్చుకోవడం రెండో కన్ను. ఈ

రెండు కళ్లలో ఒక కన్ను చూపు బాగుంటే చాలదు. రెండూ సవ్యంగా ఉండాలి. ఆ విధంగా భావించే ధోరణి ఈ ప్రభుత్వానికి ఉందని మనవిచేస్తున్నాను.

2008-09 సంవత్సరానికి సంబంధించి లక్షా నాలుగు వందల ముప్పై ఆరు కోట్ల రూపాయల వ్యయం అవుతుందని ఒక అంచనా వేశాం. బడ్జెట్ అనేది అంచనాలనే విషయం తమరికి తెలుసు. **It is a budget estimate.** అన్ని మార్గాలద్వారా ఆదాయం ఎంత వస్తుందని అంచనా వేస్తూ, ఏ ఏ కార్యక్రమాలకు ఎంత ఖర్చు పెట్టాలో, అంత ఖర్చు జాగ్రత్తగా పెట్టాలి. ప్రొడక్టివిటీ ఉన్న ఏరియాల్లో ఖర్చు పెట్టాలి, ఆస్తులు పెంచుకునే విధంగా ఖర్చు పెట్టాలనేదే మనం చేసుకొనే ఆలోచన. అందువల్ల ఈ ఆలోచనకు తగినట్లుగా వనరులను ఎలా మనం సంపాదించుకుంటామో, ఎలా ఖర్చు పెడతామో స్థూలంగా వివరించేందుకు ప్రయత్నం చేస్తున్నాం. ఒక్క పైసా కూడా కొత్త పన్ను వేయకుండా నాలుగు సంవత్సరాలు బడ్జెట్ ప్రవేశపెట్టాం. అయిదవ సంవత్సరం కూడా పన్నులు వేయకుండా బడ్జెట్ ప్రవేశపెట్టిన ఘనత మాదేనని మనవి చేస్తున్నాను. ఒక్క పన్ను కూడా వేయకుండా, ఉన్న పన్నులను పెంచకుండా అత్యంత సమర్థవంతంగా ఆర్థిక వ్యవహారాలను నిర్వహించగలిగాము. వ్యవస్థలో ఉన్నటువంటి లోపాలను సరిదిద్దుకోవడమే గాక అమలులోకి వచ్చిన ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవడంద్వారా ఆదాయ వనరులను పెంచుకొనేందుకు విశేషమైన కృషి చేస్తున్నాం.

ఏ సంవత్సరం ఎంత అనే వివరాలలోకి తరువాత వస్తాను. ఇప్పుడు ప్రవేశ పెట్టిన బడ్జెట్ మేం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రవేశపెట్టిన 5వ బడ్జెట్. 2004 మే నెల 14వ తేదీన ముఖ్యమంత్రిగారు ప్రమాణస్వీకారం చేశారు. అంతకు ముందు చంద్రబాబునాయుడుగారి ప్రభుత్వంలో వోట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ పాస్ చేసినందువలన 2004-05 సంవత్సరానికి పూర్తి బడ్జెట్ ప్రవేశపెట్టవలసిన అవసరం మాకు ఏర్పడింది. తరువాత 2005-06, 2006-07, 2007-08, ఇప్పుడు 2008-09 బడ్జెట్ ప్రవేశపెట్టాం . ఇదే మాకు చివరి బడ్జెట్ అని ఎవరో అన్నారు. కానీ ఇంకొక బడ్జెట్ తప్పకుండా ప్రవేశపెడతాం. అది వోట్ ఆన్ అకౌంట్ కావచ్చు, అది వేరే విషయం. పన్నెండవ ఆర్థిక సంఘం అయిదు సంవత్సరాల్లో ఆరు వేల కోట్ల రూపాయలకు పైగా ఆదాయం వచ్చేదానికి అవకాశం కల్పించారు. కేంద్ర ప్రభుత్వ నిధులను పంపిణీ చేసే సందర్భాల్లో ఆర్థిక కమీషన్ నివేదికను ఆధారంగా చేసుకోవాలి. అందువలన 12వ ఆర్థిక సంఘం సిఫార్సు చేసినమేరకు దాదాపుగా ఆరు వేల కోట్ల రూపాయలవరకు వెసులుబాటును కల్పించారు.
ఉ. 11.40

అంతేకాకుండా ఈ ఆరు వేల కోట్లు ఇవ్వడానికి కూడా అన్ కండిషనల్‌గా కాకుండా మనం ఎఫ్.ఆర్.బి.ఎమ్. చట్టానికి లోబడి , కేంద్రప్రభుత్వం మనకు పెట్టినటువంటి మార్గదర్శక సూత్రాలను అమలు చేసుకుంటూ ఉంటే ఈ డబ్బు వస్తుంది కానీ, అలా కాకుండా అంతకుముందు ఉన్న రెవెన్యూ డెఫిసిట్‌ను క్రమ క్రమంగా పెంచుతాం , అలాగే ఫిజికల్ డెఫిసిట్‌ని ఇంకా పెంచుతూ పోదాం , ఇవన్నీ కూడా అన్ ప్రొడక్టివ్ ఎక్స్‌పెండిచర్ ఏమీ ఫరవాలేదు , ఎస్సెట్స్ మేమేమీ క్రియేట్ చెయ్యం అంటే ఆరు వేల కోట్లు కాదు, ఆరు పైసలు కూడా రాదు. ఈ ఆరువేల కోట్లు ఇవ్వడానికి అనేకమైనటువంటి కండిషన్లు ఉన్నాయి. ఈ ఆర్థిక క్రమశిక్షణ పాటించడం ద్వారా మనం వీటిని సద్వినియోగం చేసుకోవడానికి అవకాశం ఏర్పడుతుంది. 2003-04 వ సంవత్సరంలో రు.2961 కోట్లు మనకు రెవెన్యూ లోటు వచ్చింది. అయితే మేము దీన్ని ఎలా తగ్గించుకుంటూ వస్తున్నామంటే 2004-05వ సంవత్సరంలో మేము మొదటి బడ్జెట్ ప్రవేశ పెట్టినప్పుడు దాన్ని వెంటనే పెద్ద

మార్పు తీసుకురాలేకపోయాము. అప్పుడు రు.2545 కోట్లకు మనం తగ్గించగలిగాము. 2005-06 వ సంవత్సరంలో చాలా అద్భుతమైనటువంటి ప్రగతి చూపించి ఆర్థిక వ్యవహారాల నిర్వహణలో మన ముఖ్యమంత్రిగారి నాయకత్వంలో కేవలం రు.64 కోట్లు మాత్రమే రెవెన్యూ లోటు తీసుకురాగలిగాము.2006-07 సంవత్సరంలో రెవెన్యూ లోటును కంప్లీట్‌గా పూడ్చివేసి రు.2807కోట్ల రూపాయలు రెవెన్యూ మిగులు సాధించగలిగాము.

(ట్రెజరీ బెంచెస్ నుండి హర్షధ్వానాలు)

నాకు గుర్తున్నంతవరకు 1989 నుండి 1994వసంవత్సరం వరకు ఆర్థిక శాఖ చూచే అవకాశం కలిగింది.1993-94 వసంవత్సరంలో రు.238 కోట్ల రెవెన్యూ మిగులుతో ఒక బడ్జెట్‌ను ప్రెజెంట్ చేశాం . అంతకు ముందు రు.150 కోట్లు, రు.170 కోట్లు, రు. 120 కోట్లు ఇంతో అంతో రెవెన్యూ డెఫిసిట్ ఉండేది. దేశంలో అనేక రాష్ట్రాలు ఈ రెవెన్యూ డెఫిసిట్‌కు గురై ఇబ్బందులు పడినటువంటి మాట అందరకూ తెలుసు. మన రాష్ట్రంలో కూడా 2003-04 వ సంవత్సరంలో రు.2961 కోట్లు లోటు ఉంటే దాన్ని 2006-07కే మిగులుకు తీసుకువచ్చాము. 2007-08 సంవత్సరంలో ప్రపోజ్ చేసినటువంటి బడ్జెట్ ఇప్పుడు సభలో చర్చిస్తున్నటువంటి బడ్జెట్‌లో రెవెన్యూ లోటును అధిగమించి రెవెన్యూ surplusకు తీసుకురాగలిగాము. అధ్యక్షా, ఇప్పటివరకు నడిపిన కథ వల్ల లేదా నిర్వహణా ఫలితంగా కేంద్ర ప్రభుత్వం నుండి రు.1574 కోట్లు వడ్డీ రాయితీ వచ్చింది. అంటే రు.1889 కోట్ల రుణం మాఫీ చేశారు. 2007-08 సంవత్సరానికి కూడా రెవెన్యూ మిగులు కొనసాగడం, ద్రవ్యలోటు అదుపులో ఉండడం వల్ల మరో 700 కోట్ల రూపాయల రుణ మాఫీ 550 కోట్ల రూపాయల వడ్డీ రాయితీ సదుపాయం రాబోయే ఆర్థిక సంవత్సరంలో పొందుతాం .రాష్ట్రం తీసుకున్న అప్పుల గురించి చాలామంది వ్యాఖ్యానాలు చేశారు. సంఖ్యాపరంగా, వార్షికోత్పత్తుల పరంగా చూస్తే మేము తెచ్చిన అప్పు గతంతో పోలిస్తే తక్కువగా ఉంది. అంటే ఇది వరలో ఇంత ఖర్చు లేకపోయినా అప్పు తెచ్చేవాళ్లం, ఖర్చు తక్కువగా ఉండేది కాబట్టి అప్పు తెచ్చిన డబ్బును కూడా రెవెన్యూ ఎక్స్‌పెండిచర్‌కే వాడే వాళ్లం . అందువల్ల మన ఆస్తులు, అప్పుల రేషియో లో చాలా మార్పు వచ్చింది. 2000-01 వసంవత్సరం నుండి 2003-04 వ సంవత్సర కాలంలో ఈ నాలుగేళ్లలో ప్రభుత్వం చేసిన అప్పు రు.29,103 కోట్ల రూపాయలు. 2004-05 నుండి 2007-08వసంవత్సరం జనవరి వరకు చేసిన అప్పు రు.22,748 కోట్ల రూపాయలు. అంటే మేము రు.29,103 కోట్ల నుండి రు.22,748 కోట్లకుఅంటే సుమారు రు. 5వేల కోట్లు తగ్గించగలిగాము. అంతేకాదు బడ్జెట్ నికర అప్పులను 3 శాతం తగ్గించవలసి ఉండగా మనం ఆ లక్ష్యాన్ని రెండు సంవత్సరాలు ముందుగానే చేరుకున్నాం . వాళ్లు 2009 వసంవత్సరం మార్చి 31వరకు గడవు పెట్టినా మనం ముందుగానే సాధించగలిగాము. 2003-04 వ సంవత్సరంలో వార్షికోత్పత్తిలో 4.04 శాతం ఉన్న నికర అప్పును 2005-06 వసంవత్సరంలో 3.57 శాతానికి తగ్గించగలిగాము. అలాగే 2006-07వ సంవత్సరానికి దీనిని ఇంకా బాగా తగ్గించి 2.14 శాతానికి తీసుకు వచ్చాము.2008-09 వసంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ అంచనాలలో 3 శాతానికి లోబడి ఉండాలి కాబట్టి 2.82 శాతానికి అంచనా వేశాం . ఇది ద్రవ్య నిర్వహణ, బడ్జెట్ నియంత్రణ అంటే ఎఫ్. ఆర్.బి. ఎమ్. కండిషన్స్‌కు లోబడి మన కార్యక్రమాలన్నీ కూడా సమర్థవంతంగా నిర్వహిస్తున్నాము. ఈ నాలుగు సంవత్సరాల కాలంలో మేము అప్పుగా తీసుకువచ్చిన డబ్బుని ఆస్తులుగా మలిచాము. 2004-05 నుండి 2007-08 వరకు దాదాపు 27,200 కోట్ల రూపాయలు అప్పుగా తెచ్చాము . ఇదేకాలానికి ప్రభుత్వం మూల ధన వ్యయ రూపంలో 35,893 కోట్ల రూపాయలను ఆస్తులుగా సృష్టించాము. గత ప్రభుత్వం 2000 వసంవత్సరం నుండి నాలుగేళ్ల కాలంలో అప్పుగా తెచ్చింది రు.29,656 కోట్లు. ఆస్తులుగా మలచింది దాంట్లో 50 శాతం మాత్రమే అంటే రు.13,861 కోట్లు మాత్రమే. అధ్యక్షా, ఇదే పెద్ద

వ్యత్యాసం . మేము అప్పు తీసుకువస్తున్నాం . వారు అప్పు తీసుకువస్తున్నారనేది అందరం అంగీకరిస్తున్నాం . మేము ప్రతిపక్షంగా ఉన్నప్పుడు కూడా చెప్పాము, అప్పు తేకుండా అభివృద్ధి చెందడం కష్టం . ఇటీవల స్వాతంత్ర్యం పొందిన దేశాలు కానీ, రాష్ట్రాలు కానీ అభివృద్ధిని సాధించాలంటే మన వనరులు చాలవు, కొంత అప్పు తెచ్చుకోవాలి. ఇలా తెచ్చే అప్పు మన సరదా ఖర్చులకోసం అంటే రెవెన్యూ ఎక్స్‌పెండిచర్ కోసం ఖర్చు పెట్టకూడదు. అప్పుడు బయట ఉండి అంటే ప్రతిపక్షంలో ఉండి చెప్పిన మాటనే ఇప్పుడు మేము ప్రభుత్వంలో అక్షరం పొల్లు పోకుండా మేము ఈ రకమైన స్థిరాస్థులు ఏర్పాటు చేయగలుగుతున్నాం . 2008-09 వసంవత్సరంలో ప్రపోజ్‌డ్ బడ్జెట్ ఎక్స్‌పెండిచర్ రు.1,00,436 కోట్ల రూపాయలు. ఇందులో ప్లాన్ ఎక్స్‌పెండిచర్ రు.48,551 కోట్ల రూపాయలు, అలాగే నాన్ ప్లాన్ ఎక్స్‌పెండిచర్ రు.51,885 కోట్ల రూపాయలు . ప్లాన్ ఎక్స్‌పెండిచర్‌లో సుమారు రు.5,000కోట్ల వరకు centrally sponsored schemes కూడా కలిసి ఉన్నాయి. 2008-09వ సంవత్సరపు బడ్జెట్ అంచనాల ప్రకారం రాష్ట్ర ప్రభుత్వ ఆదాయం రు. 70,927 కోట్ల రూపాయలు. కేంద్ర పన్నులలో రాష్ట్రాల వాటా మరియు గ్రాంట్లు రు.24,187 కోట్లు. రాష్ట్ర పన్నుల ఆదాయం రు.37,866 కోట్లు. ఈ మొత్తంలో అమ్మకం పన్ను ద్వారా రు.24,887 కోట్లు, ఆబ్కారీ ఆదాయం రు.4,991 కోట్లు, మోటారు వాహనం పన్ను రు.2290 కోట్లు, స్టాంప్స్, రిజిస్ట్రేషన్ ద్వారా రు. 4,537 కోట్లు, రాష్ట్ర పన్నేతర ఆదాయం రు.8,873 కోట్ల రూపాయలు.

ఉ. 11.50

అధ్యక్షా, ఈ ఆదాయం నుంచీ కేటాయింపులు గ్రామీణాభివృద్ధి కోసం ప్రధానంగా రు.26,439 కోట్లు మనం బడ్జెట్‌లో ప్రొవిజన్ పెట్టుకున్నాం . గ్రామీణాభివృద్ధి అంటే వ్యవసాయం, నీటిపారుదల, వ్యవసాయ అనుబంధ రంగాలు, గ్రామీణాభివృద్ధి, వ్యవసాయ విద్యుత్ సబ్సిడీ ఇవన్నీ కూడా కలిసి ఉంటాయి. ఇక వివరాలలోకి వెడితే వ్యవసాయానికి రు.1666 కోట్లు ,నీటిపారుదల రంగానికి రు.16,500 కోట్లు, వ్యవసాయ అనుబంధ రంగాలకు రు.1057 కోట్లు, గ్రామీణాభివృద్ధి కోసం రు.4,831 కోట్లు, వ్యవసాయ విద్యుత్ సబ్సిడీకి రు.2,385 కోట్లు కేటాయించాము. వెల్ఫేర్ యాక్టివిటీస్ కోసం రు.5545 కోట్లు కేటాయించడం జరిగింది. ఇందులో సాంఘిక సంక్షేమం కోసం రు.2248 కోట్లు, గిరిజన సంక్షేమం కోసం రు.894 కోట్లు, వెనుకబడిన తరగతుల సంక్షేమానికి రు.895 కోట్లు, అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమానికి రు.180 కోట్లు, మహిళా శిశు సంక్షేమానికి రు.1328 కోట్లు కేటాయించడం జరిగింది. హ్యూమన్ రిసోర్స్ డెవలప్ మెంట్ కోసం అంటే విద్య, ఆరోగ్యం, పోషకాహారం కలిపితే రు. 16,034 కోట్లు కేటాయించాము. ఇందులో విద్య మీద రు.10,685 కోట్లు, వైద్యం మరియు ఆరోగ్యం మీద ఇదివరలో ఎన్నడూ లేనటువంటి మోతాదులో రు.3,369 కోట్లు కేటాయించడం జరిగింది. పోషకాహారానికి రు.1,980 కోట్లు కేటాయించాము. 2003-04 సంవత్సరంలో రు.10,970 కోట్ల రూపాయలుగా ఉన్న ప్రణాళికా వ్యయాన్ని 2008-09 నాటికి రు. 43,203 కోట్ల రూపాయలకు పెంచాము. ఐదు సంవత్సరాలలో ప్రణాళికా వ్యయాన్ని నాలుగింతలుగా పెంచిన ప్రభుత్వాన్ని మన రాష్ట్రంలో గతంలో ఎప్పుడూ చూడలేదు. మన దేశంలో చిన్నా, పెద్దా అనేక రాష్ట్రాలున్నాయి. వాటిలో కొన్ని మన కంటే పెద్ద రాష్ట్రాలను ఉదాహరణగా తీసుకుని గత నాలుగు సంవత్సరాలలో ఆయా రాష్ట్రాలలో ప్రణాళికా వ్యయానికి సంబంధించి ప్లానింగ్ కమీషన్ అప్రూవ్ చేసిన కొన్ని విషయాలు మీకు మనవి చేస్తాను. ఆంధ్రప్రదేశ్‌లో 2004-05లో రు. 12,790 కోట్లు, 2005-06 వ సంవత్సరంలో 15,651 కోట్లు, 2006-07వసంవత్సరంలో 20,000కోట్లు, 2007-08 లో 30,500 కోట్ల రూపాయలు. This is yet to be approved by the Planning Commission . కానీ మనం బడ్జెట్‌లో పెట్టుకున్నాం . ఉత్తరప్రదేశ్‌లో 2004-05 వసంవత్సరంలో 9662 కోట్లు, 2005-06 లో 13,500 కోట్లు, 2006-07లో 19,000 కోట్లు,

2007-08 లో 25,000 కోట్ల రూపాయలు . మహారాష్ట్ర – ఇది ఆర్థికంగా సంపన్నమైన రాష్ట్రంగా దేశమంతా భావించే రాష్ట్రం . 2004-05 వ సంవత్సరంలో రు. 9447 కోట్లు, 2005-06లో 11,000 కోట్లు, 2006-07 లో 14,829 కోట్లు, 2007-08లో 20,200 కోట్ల రూపాయలు. సదరన్ ఇండియాలో కర్నాటక ఫైనాన్షియల్‌గా బాగా సౌండ్ ఉన్న రాష్ట్రమని అంటారు. ఆ రాష్ట్రంలో 2004-05వ సంవత్సరంలో 12,323 కోట్లు, 2005-06 లో 13,556 కోట్లు, 2006-07లో 16,166 కోట్లు, 2007-08లో 17,783 కోట్ల రూపాయలు . గుజరాత్ రాష్ట్రం కూడా ఆర్థిక సౌష్టవం కలిగిన, గొప్ప పారిశ్రామిక ప్రగతి సాధించిన సంపన్న రాష్ట్రంగా భావిస్తాము. ఆ రాష్ట్ర ప్రణాళికా వ్యయం 2004-05లో 8,518 కోట్లు, 2005-06లో 11వేల కోట్లు, 2006-07లో 12,504 కోట్లు 2007-08 లో 16 వేల కోట్లు. మన పక్కనే ఉన్న తమిళనాడు రాష్ట్రంలో 2004-05 లో 8 వేల ఒక కోటి, 2005-06 లో రు. 9,100కోట్లు, 2006-07 లో 12,500 కోట్లు, 2007-08 లో ప్రపోజ్‌డ్ ప్లాన్ లో రు.14,000 కోట్ల రూపాయలు. మధ్య ప్రదేశ్ –మన కంటే రెట్టింపు ఉన్న రాష్ట్రంలో 2004-05 లో రు.6,710 కోట్లు,2005-06 లో 7,471 కోట్లు, 2006-07 లో 9,020 కోట్లు, 2007-08 లో 12,011 కోట్ల రూపాయలు. అధ్యక్షా, నేను ఇంత వివరంగా ఎందుకు మనవి చేస్తున్నానంటే మన రాష్ట్రం లోలాగా మన యాన్యుయల్ ప్లాన్ లాగా మరే ఇతర రాష్ట్రాల ప్లాన్ లేదు. మనం ప్రణాళిక మీద ఏ మోతాదులో పెడతామో దాన్ని మనం అభివృద్ధి రాష్ట్రంగా భావిస్తాము. ప్రణాళికావ్యయం తక్కువగా ఉండి, ప్రణాళికేతర వ్యయం ఎక్కువగా ఉంటే దాన్ని చెడు వాపుగా భావిస్తాము. కొందరికి ఊరికే ఒళ్లు వస్తుంది కానీ బలం ఉండదు.అలాగ ప్రణాళికేతర వ్యయం ఎక్కువగా ఉంటే ఆ రకమైన ఒళ్లు ఉంటుంది. ఏదో ఒక సంవత్సరం ఎక్కువగా ఉంటే ఆ – ఏదో లాటరీలో వచ్చింది అనుకోవచ్చు కానీ అలా కాకుండా దేశంలో కంటిన్యూగా నాలుగు సంవత్సరాలు కూడా దేశంలో అగ్రగామిగా ఉన్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అంటే మీరు నేనూ అందరూ కూడా గర్వపడాలి.

(ట్రెజరీ బెంచెస్ నుండి హర్షధ్వానాలు )

అధ్యక్షా, బడ్జెట్ ఎక్స్‌పెండిచర్ విషయానికి వస్తే, ఇక్కడ కొంతమంది అనుకుంటారు, ప్లాన్ లో రోశయ్య బాగానే చూపిస్తున్నాడు, ఖర్చు పెడితే కదా పిసినారిలాగా ఉంటాడు అని నవ్వుతూ అన్నారు. నిజమే నేను పిసినారిగానే ఉంటాను.

(సభలో నవ్వులు)

నేనేమీ తప్పు పట్టడం లేదు. నేను జన్మతః కొంచెం పిసినారితనం ఉండే కుటుంబంలో పుట్టాను. మా అమ్మా, నాన్నా నేర్పిందేమిటంటే ఇంట్లో ఉన్నంతలో గౌరవ ప్రదంగా బ్రతుకుదాం. ఇంటికి ఎవరైనా వస్తే, కాఫీ ఇచ్చే స్తోమత లేకపోతే మంచినీళ్లిచ్చి పంపుదాం. అంతేకానీ కూర్చో బావగారు, కూర్చో అన్నగారు అని వెనక దొడ్లోకి వెళ్లి ఒకమ్మని పాలడిగి, ఇంకొకమ్మని కాఫీపొడి, మరొకమ్మనడిగి పంచదార ఆఖరుకి కాఫీ కప్పుని వేరొక అమ్మని అడిగే పద్ధతి మనకొద్దు అనే పద్ధతిలో పెరిగినటువంటివాడిని. కనుక ప్రభుత్వంలో కూడా మార్పు రాదు. చాలా మందిని చూస్తాం ఇది మన డబ్బా, ఇది ప్రభుత్వం డబ్బా అనేటువంటి తేడా ఉండదు. చాలా లిబరల్‌గా ఖర్చు పెడతారు. కానీ నేను స్వతహాగా స్వంతానికి కూడా ఖర్చు పెట్టేటువంటి అలవాటు లేని వాడిని. ప్రభుత్వ సొమ్ముని కూడా జాగ్రత్తగా చూడాలి, జాగ్రత్తగా వాడాలి అనే బాధ్యత నిర్వహిస్తూ ఉన్నటువంటి వాడిని . 1999-2000 సంవత్సరంలో రు.25,264 కోట్లు బడ్జెట్‌లో చూపించాము. ఎక్స్‌పెండిచర్‌లో ఆ సంవత్సరం ways & means , advances కలిపి రు. 22,766 కోట్ల రూపాయలు. 2000-01 లో బడ్జెట్ ఎస్టిమేట్ రు.33,476 కోట్లు, ఎక్స్‌పెండిచర్ ఇన్‌క్లూడింగ్ ways & means రు.28,019, 2001-02 లో 35,824 కోట్లు ప్రొవిజన్ కానీ ఖర్చు పెట్టింది రు. 31,074 కోట్లు, 2002-03 లో రు.39,420 కోట్లు బడ్జెట్ ప్రపోజల్స్ కానీ ఖర్చు పెట్టింది రు.34,373 కోట్లు, 2003-04 లో రు. 43,480 కోట్లు, ఖర్చు పెట్టింది 41,500 కోట్లు.

ఈ 5 సంవత్సరాలు టోటల్ చేస్తే బడ్జెట్ లో చూపించింది ఒక లక్షా 77 వేల 464 కోట్ల రూపాయలు. ఖర్చు పెట్టింది ఒక లక్షా 57 వేల 832 కోట్లు. Percentage లెక్క వేస్తే యావరేజ్‌న 89 శాతం. మా పీరియడ్‌లో రాజశేఖర్‌గారు ముఖ్యమంత్రి ఐన తరువాత మా కథ కూడా చెప్పాలి కదా 2004-05లో రు.51,142 కోట్లు బడ్జెట్ ప్రొవిజన్ పెట్టాము దానికి గాను ఖర్చు పెట్టింది రు. 45,747కోట్ల రూపాయలు. మేము ways & means ఒక్క పైసా తీసుకోలేదు.

(సభ లో హర్షధ్వానాలు )

గతంలో తెలుగుదేశం హయాంలో ప్రతి సంవత్సరం బడ్జెట్‌లో ways & means ఉన్నాయి.

మ.12.00

అధ్యక్షా, ఇంతవరకు రిజర్వుబ్యాంక్ తలుపుతట్టి ఒక్క రోజు కూడా డబ్బు వాడినటువంటి పాపాన పోలేదు. ఓవర్ డ్రాఫ్టు అనే ప్రశ్న రాదు. అధ్యక్షా , మీకు బాగా తెలుసు, కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు ఇచ్చినటువంటి సౌకర్యం ఏమంటే మీ వ్యవహారాలు మీరు నడుపుకోలేకపోతే ఇబ్బందికరంగా వుంటే వేస్ అండ్ మీన్సు మామూలుగా గ్రామీణ భాషలో చెప్పుకోవాలంటే చేబదులు, ఏదన్నా చేబదులు రిజర్వుబ్యాంకు నుంచి తెచ్చుకోండి అది కూడా ఇంతని లిమిట్ ఇస్తారు. ఆ లిమిట్ కి లోబడి తెచ్చుకొని ఇంటరెస్టు కడుతూవుండాలి అది దాటితే ప్రతి రూపాయి కూడా ఓవర్ డ్రాఫ్టు అంటారు. ఓవర్ డ్రాఫ్టుకి ఇంటరెస్టు కాకుండా 10 రోజుల లోపల తిరిగి రిపే చేయాలి. 10 రోజుల లోపల రిపే చేయలేకపోతే రాష్ట్ర ప్రభుత్వానికి ఆటోమ్యాటిక్‌గా మనకు వచ్చే గ్రాంటు 11వ రోజు కట్‌చేసి మీ బాకీపోను మీకు ఇంతే వస్తుందని చెబుతారు. అది సౌకర్యం అని వాదించే వాళ్లు కొంతమంది ఉన్నారు. అది వాంఛనీయమైన పరిణామం కాదని నమ్మే వాళ్లలో మేము ఒకరం . వేస్ అండ్ మీన్స్ వాడుకోమని సౌకర్యం పెట్టారు . ఎవరో ఒక మిత్రుడు చెప్పాడు మీకు వాడుకోవడం చేతకాని అసమర్ధులు, మేము బాగా వాడుకున్నాము అని, సమర్దులో, అసమర్దులో, అందరు ఆలోచించాలి. అసలు తెచ్చిన డబ్బుకి అక్కడ క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ ఎలా పెట్టాము? 1999-2000లో నెట్ బారోయింగ్స్ 5,209.02 కోట్ల రూపాయలు, క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ దయచేసి గుర్తు పెట్టుకోండి 1992.22 కోట్ల రూపాయలు అంటే తెచ్చిన దాంట్లో ఖర్చు పెట్టింది 38.28 శాతం, రెవెన్యూ డిఫెసెట్ క్రింద సర్దుకున్నది 1233 కోట్ల రూపాయల 25 పైసలు.

2005-06లో 55,331 కోట్ల రూపాయలు ప్రొవిజన్ పెడితే ఖర్చు పెట్టింది48,628 కోట్లరూపాయలు, 2006-07 లో 63,528కోట్ల రూపాయలు, ఖర్చు పెట్టింది 56,502 కోట్ల రూపాయలు,అక్కడ పైన 5 సంవత్సరాలలో మొత్తం కలిపితే 1,77,464 కోట్ల రూపాయలు ప్రొవిజన్ పెట్టారు ఖర్చు పెట్టింది 1,57,832 కోట్ల రూపాయలు, మాది మూడు సంవత్సరాలు లెక్కవేస్తే 1,70,002 కోట్ల రూపాయలు, ఖర్చు పెట్టింది 1,50,877 కోట్ల రూపాయలు అంతేకాకుండా 2007-08లో బడ్జెటు ఎస్టిమేట్సు 80,997 కోట్ల రూపాయలు, 2008-09 బడ్జెటు ఎస్టిమేట్సు 1,00,437 కోట్ల రూపాయలు .

( తెలుగుదేశం పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

2007-08 ఇంకా మార్చి రాలేదు ఇంకా లెక్కలు రాయలేదు, సంవత్సరానికి ఒకసారి లెక్క వేసుకొనివస్తాను. ఎవరైన గవర్నమెంటులో లెక్కచేసేటప్పుడు మీరు అని నేను అని కాదు ఆఫీసర్సు వుంటారు. ఫైనాన్సు డిపార్టుమెంటులో మాకు మంచి సమర్ధమైన ఆఫీసర్సు వుండబట్టి ప్రాపర్‌గా గైడ్ చేస్తున్నారు. ఎక్కడన్నా

పొరపాటు వుంటే సరిదిద్దుకోమని చెబుతున్నారు. we are taking their guidance and proceeding accordingly కనుక మీకు అనుభవం ఉండే వుంటుంది లేకపోతే ఏ రోజు ఆ రోజు లెక్క వేయరు. కాని ట్రెజరీలో ఎంత వుంది ఎంత పోయింది అనేది సాయంత్రానికి తెలుస్తుంది. అంతే కాదు లేకపోతే మొత్తం ఎక్స్‌పెండిచర్ లెక్కవేసుకోవాలి. అలాగే 2000-01లో బారోయింగ్ తెచ్చుకున్నది 6536 కోట్ల 92 లక్షల రూపాయలు, క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ 2723.53 కోట్ల రూపాయలు పర్సంటేజి 41.66 రెవెన్యూ ఎక్స్‌పెండిచర్ వాడుకున్నది 3595.12 కోట్ల రూపాయిలు ఈ నెట్ బారోయింగ్స్ ఏమంటే తెచ్చుకొన్న క్యాష్‌లోనే కాకుండా ప్రభుత్వానికి ఏ సంస్థ అయినా గ్యారింటిగా వుంటే దానిని కూడా మనం తెచ్చుకున్న లోన్ క్రింద ట్రీట్ చేస్తారు.

సపోజ్ ఈ రాష్ట్ర ప్రభుత్వం 4 వేల కోట్ల రూపాయలు ప్రభుత్వ కార్యక్రమాల అమలు కోసం తెచ్చుకున్నాము. మరొక సంస్థ రోడ్డు డెవలప్‌మెంటు కార్పొరేషన్ ఒక వెయ్యి కోట్ల రూపాయలు గ్యారెంటీ ఇవ్వమంటారు డబ్బు ఇవ్వం మనం కాని we will stand as guarantor గా వుంటే వెయ్యి కోట్ల రూపాయలు మనం తెచ్చుకున్నట్లు లెక్కవేస్తారు. గ్యారెంటి కాకుండా నెట్ బారోయింగ్స్ నేను మనవిచేస్తాను. 2002-03లో 7590.98 కోట్ల రూపాయలు, ఖర్చు పెట్టింది 3,896.07 కోట్ల రూపాయలు, అలాగే ఆ సంవత్సరం 3,053.97 కోట్లరూపాయలు రెవెన్యూ డిఫిసెట్ క్రింద వాడుకున్నారు.2003-04లో 8686.93 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టింది 4,250.87 కోట్ల రూపాయలు 48.93 శాతం ఆ సంవత్సరం కూడా రెవెన్యూ డిఫిసెట్ 2961.64 కోట్ల రూపాయలు, 2004-05 లో 7622.93 కోట్ల రూపాయలు నెట్ బారోయింగ్స్ ఖర్చు పెట్టింది 5414.23 కోట్లరూపాయలు పర్శంటేజి 71.03 శాతం, రెవెన్యూ డిఫిసెట్ 257.84 కోట్ల రూపాయలు, 2005-06లొ 4,014.34 కోట్ల రూపాయలు తెచ్చుకున్నాము, ఖర్చు మాత్రం 7,661.68 కోట్ల రూపాయలు పెట్టాము. పర్శంటేజి లెక్కవేస్తే190.86 శాతం, అలాగే 2006-07లో 5013.88 కోట్ల రూపాయలు తెచ్చాము క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ 9904 కోట్ల రూపాయలు పర్శంటేజ్ వైజ్‌గా 197.53 శాతం .2007-08లో రివైజ్డు ఎస్టిమేట్సు 8466.54 కోట్ల రూపాయలు తెచ్చాము దానిలో క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ అంటే మార్చి నెల రాలేదు, ఇప్పటివరకు ఖర్చుపెట్టింది 12,912.33 కోట్ల రూపాయలు పర్శంటేజి లెక్కవేస్తే 152.51, బహుశ ఈ నెల వచ్చేనెల లెక్కకూడా అయితే లాస్టు ఇయిర్ పర్శంటేజి కంటే తగ్గము అని నేను అంచనా వేసుకుంటున్నాను. 2008-09లో బడ్జెటు ఎస్టిమేటు 9705.14 కోట్ల రూపాయలు క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ మేము ప్రొవిజన్ పెట్టింది 17,851.84 కోట్ల రూపాయలు పర్శంటేజ్ లెక్కవేస్తే 183.94. అందువల్ల డబ్బు తీసుకొని వచ్చినా కూడా తిరిగి వచ్చినటువంటి డబ్బుని క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ కోసం వాడుతున్నాము. ఇది కంపేరిజన్ కోసం గతంలో ఎలా వాడేవారు అనేది తప్ప మరొక దాని కోసం కాదు.

2000-01 నుంచి 2008-09 వరకు వారు పదే పదే మాట్లాడుతున్నారు రాజశేఖరరెడ్డిగారి ప్రభుత్వం వచ్చిన తరువాత బి.సి. సంక్షేమాన్ని విస్మరించింది, మా కంటే తక్కువ డబ్బులు ఇస్తున్నారు. ఎస్.సి.లను మీరు పట్టించుకోవడం లేదు. అసలు ఏ రంగాన్ని పట్టించుకోవడం లేదు. విద్యను, వైద్యాన్ని పట్టించుకోవడం లేదు. ఊరకే మామూలుగా ఇలాంటివి కాగితాలతో నిమిత్తం లేకుండా మాట్లాడుతున్నారు. నేను దయచేసి కంపారిటివ్‌గా ఒక 4 సంవత్సరాలు వాళ్ల పిరియడ్, మా 4 సంవత్సరాల పిరియడ్‌లో ఏ శాఖకు ఎంత కేటాయించామో కూడా చెబుతాను.

బి.సి. వెల్ఫేర్ క్రింద తెలుగుదేశం పాలనాకాలంలో, 2000-01లో184 కోట్లు, 2001-02లో 206 కోట్లు, 2002-03లో 250 కోట్లు, 2003-04లో 348 కోట్లు, మొత్తం కలిపితే 988 కోట్ల రూపాయలు. మేము

వచ్చిన తరువాత మొదటి సంవత్సరం 238 కోట్లు, రెండవ సంవత్సరం 327 కోట్లు, మూడవ సంవత్సరం 414 కోట్లు, నాల్గవ సంవత్సరం 533 కోట్లు, మొత్తం 1512 కోట్ల రూపాయలు, వారి హయాంలో 988 కోట్ల రూపాయలు అయితే మేము పెట్టింది 1512 కోట్లరూపాయలు.

సోషల్‌వెల్‌ఫేర్: వారి మొదటి సంవత్సరం 452 కోట్లు, రెండవ సంవత్సరం 597 కోట్లు, మూడువ సంవత్సరం 546 కోట్లు, నాలుగవ సంపవత్సరం 846 కోట్ల రూపాయలు, మొత్తం నాలుగు సంవత్సరాలలో 2,444 కోట్ల రూపాయలు, మేము మొదటి సంవత్సరం 776 కోట్లు, రెండవ సంవత్సరం 645 కోట్లు, మూడవ సంవత్సరం 1014 కోట్లు, నాలుగవ సంవత్సరం 1716 కోట్ల రూపాయలు మొత్తం కలిపితే 4,151 కోట్ల రూపాయలు.

ట్రైబుల్ వెల్‌ఫేర్ : మొదిటి సంవత్సరం 246 కోట్ల రూపాయలు,

(తెలుగు దేశం పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

దేవేందర్‌గౌడ్‌గారు నా మాట వినండి, పర్శంటేజ్ వైజ్ లెక్క మీరు చెప్పారు. అవునా,

శ్రీ టి. దేవేందర్‌గౌడ్: అవును,

శ్రీ కె.రోశయ్య: యాక్టువల్స్ ఏమి పెట్టామో మేము చెబుతున్నాము. మీరు లెక్క వేసుకుంటే.................

(అంతరాయం)

మ.12.10

నేను ఏమయినా తప్పు ఫిగర్ ఇస్తే , దానిని కరెక్ట్ చేస్తాను. నేను అసలు ఫిగర్స్ ఇస్తున్నాను. వారి కాలంలో పర్సంటేజ్ తక్కువఅని చెప్పవచ్చు. కాన్ని చోట్ల పర్సంటేజ్ ఎక్కువని అంగీకరించవచ్చు. ఎక్కువ పెట్టిన చోట చెప్పడం లేదు. ఇరిగేషన్‌కి సంబంధించి ఇందాక చెప్పాను. వారికి ఇబ్బంది కలిగే విధంగా పర్సంటేజ్ చెప్పను. మైనారిటి వెల్‌ఫేర్ 2000-01 కి రు.18 కోట్లు, 2001-02 లో రు.13 కోట్లు 2002-03లో రు.36 కోట్లు, 2003-04లో రు.62 కోట్లు, 2004-05 లో రు.38 కోట్లు 2005-06లో రు.48 కోట్లు, 2006-07లోరు.68 కోట్లు, 2007-08లో రు.123 కోట్లు, ఉమెన్ డెవలప్‌మెంట్‌కి 4 సంవత్సరాల్లో రు.1,246కోట్లు అయితే, మాది రు.2451కోట్లు. ట్రైబల్ వెల్‌ఫేర్ 4 సంవత్సరాలు రు.6,096 కోట్లు వారి సమయంలో అయితే, మాది రు.10,572 కోట్లు. దేవేందర్‌గౌడ్‌గారు పర్సంటేజ్ చెప్పమంటున్నారు. రాష్ట్ర ఆదాయం పెంచి రాష్ట్రం సౌభాగ్యవంతంగా ఉండి హెచ్చుగా ఖర్చు పెట్టగలిగే యోగ్యత ఉన్న తరువాత లెక్కేస్తున్నారు. వారితో పోల్చడం లేదు. ఆదాయాలు, ఖర్చు చెప్పడం లేదు. 2000-01 నుండి 2008-09 వరకూ ప్లాన్ ఇరిగేషన్ చూసినట్లయితే తెలుగుదేశ ప్రభుత్వ హయాంలో మొదటి సంవత్సరం రు.1,282 కోట్లు, రెండవ సంవత్సరం రు.1,382 కోట్లు, మూడవ సంవత్సరం రు.1,555 కోట్లు, నాల్గవ సంవత్సరం రు.1,765 కోట్లుకాగా మా ప్రభుత్వ హయాంలో 2000-01 నుండి రు.5,984 కోట్లు ఖర్చు పెట్టడం జరిగింది. మేము వచ్చిన తరువాత మొదటి సంవత్సరం రు.3,465 కోట్లు, రెండవ సంవత్సరం

రు.6,690 కోట్లు, మూడ వ సంవత్సరర రు.9,154 కోట్లు, నాలుగవ సంవత్సరం రు.1,314 కోట్లు మొత్తం కలిపితే రు.32,327 కోట్లు. హౌజింగ్‌కి సంబంధించి చెబుతాను.

( శ్రీ టి. దేవేందర్ గౌడ్ మాట్లాడసాగారు )

రెండున్నర గంటలు వారు మాట్లాడారు. ఇంకా మైక్ వారికి కావాలంటే ఎవరూ మాట్లాడకూడదా?న్యాయం కాదు. వారు మాట్లాడేటప్పుడు విన్నాను. ఉన్న పరిస్థితులు సభకు వివరించడానికి ప్రయత్నం చేస్తాను.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ః రోశయ్యగారు చాలా అనుభవజ్ఞులు. మేము అడిగినదానికి ఎప్పుడయినా కంపారిటివ్ స్టేట్‌మెంట్ చేసేటప్పుడు What was the review at that time? What is the review this time as far as 22% revenue expenditure. The expenditure allocation to each department. You are not maintaining the precentage. పర్సంటేజ్ మెయిన్‌టైన్ చేయడం లేదనేది మట్లాడుతున్నాను. What is the percentage.. అది చెప్పకుండా మీరు 100, నేను 120 ఇచ్చాము, మీరు 110, మేము 150 ఇచ్చాము అనడం ఎందుకు? ఈ సమయం ఎందుకు వృధా చేస్తున్నారు. వారికున్న రెవెన్యూ పర్సంటేజ్ చెప్పాలి లేకుంటే వారి కేటాయింపులు ఎక్కడ పోతున్నాయో నేను అలాగే మెయిన్‌టైన్ చేస్తామన్నారు. మా చిన్నప్పుడు క్లాస్‌రూములో ఒక టీచర్ చెప్పేవారు, వీరిని చూడగానే అదే జ్ఞప్తికి వస్తుంది. ఒక పెద్ద మనిషికి నెయ్యి ముంత ఉండేది. నెయ్యి ముంత పక్కన పెట్టుకొని ఆ ముంత ఖర్చు కాకుండా రొట్టె తీసుకొని చుట్టూ వాసన చూసి తినే వారు. తృప్తి చెందేవారు. నేను రోజూ నెయ్యితో తింటాను అని ఊరంతా చెప్పేవారు. ఊళ్లో వారు రోజూ ఈ పెద్ద మనిషి ఎలా తింటున్నారని, 10 రోజుల తరువాత చూడాలనుకున్నారు. అందులో ఉన్న నెయ్యి అలాగే ఉందని అతను అమాయకంగా అనుకునేవాడు. ఆయన వెళ్లగానే, వారి ఇంట్లో వారు నెయ్యి అంతా త్రాగేసి మంచినీరు ఆ ముంతలో పోసేవారు. ఆ విధంగా వాళ్ల వారంతా బడ్జెట్‌ని దోచుకుతింటున్నారు. ఊరికే లెక్కలు పెట్టుకుంటూ ఇన్ని అన్నీ ఉన్నాయని చెబుతున్నారు, చివరికి అక్కడ ఏమి మిగలడం లేదు. ఇందాకటిలాగా ప్రజలకు ముంతలో నీరు కనబడినట్లుగా, ఉన్న నెయ్యి అంతా వెనుక నుండి వారంతా తీసుకున్నట్లు, ఆ ముసలాయనకు అది తెలియక అది నెయ్యి అనుకొని, వాసన చూస్తూ రొట్టెను తినేవారు. ఇది ఎలా నమ్ముతారండీ. జరుగుతున్న విషయాలను మమ్ములను సాటిస్‌ఫై చేయడం కాదు. అది తెలుసుకోకుండా చాలా ఉందంటే ఎలా? జరుగుతున్న విషయాలు అర్థం చేసుకొని మమ్ములను సాటిస్ఫై చేయడం కాదు. లెక్కలు ఇక్కడ అక్కడ పెట్టడం కాదు. మొత్తం నాలుగు సంవత్సరాలు ఎక్కడకు పోతుందో, చివరకు మిగిలినది ఏమిటి? రు.10,000 కోట్ల భూములు అమ్మారు. రు.5,000 కోట్లు ....

శ్రీ కె. రోశయ్యః వారు ముంత సంగతి చెప్పారు. నేను చివరకు ముంత కూడా వదలిపెట్టను. ముంత మీద మూత కూడా వదిలిపెట్టను. వారికి కావలసిన సమాధానము సంపూర్ణంగా చెబుతాను. గిన్నె వాసన చూస్తున్నామా, లేకుంటే మూతి దానిలో పెట్టి చూస్తున్నామా చెబుతాను. తొందర పడవలసిన అవసరం లేదు. నేనూ చెబుతాను. హౌజింగ్‌కి సంబంధించి 2000-01లో రు.26 కోట్లు, 2001-02లో రు.137 కోట్లు, 2002-03లో రు.158 కోట్లు, 2003-04లో రు.422 కోట్లు, మొత్తం రు.743 కోట్లు , మేము 2004-05లో రు.576 కోట్లు, 2005-06లో రు.436 కోట్లు, 2006-07లో రు.527 కోట్లు, 2007-08లో రు.4,794 కోట్లు ,మొత్తం రు.6,328 కోట్లు వారిది మొత్తం 4 సంవత్సరాలు కలిపి రు.743 కోట్లు అయితే, మా కాలంలో రు.6,328 కోట్లు. అగ్రికల్చర్ అలైడ్ సర్వీసెస్‌కి సంబంధించి వారి హయాంలో రు.3,791 కోట్లు, మా నాలుగు

సంవత్సర కాలంలో రు.6,818 కోట్లు , ఎడ్యుకేషన్‌కి సంబంధించి నిర్లక్ష్యం చేస్తున్నామన్నారు. వారి కాలంలో నాలుగు సంవత్సరాలకు రు.16,068 కోట్లు, మా కాలంలో 23,734 కోట్లు, హెల్త్‌కి సంబంధించి వారి హయాంలో రు.5,582 కోట్లు, మా నాలుగు సంవత్సరాల కాలంలో రు.7,713 కోట్లు, ఇందాక దేవేందర్‌గౌడ్‌గారు మాట్లాడుతూ, ఈ ఫిగర్స్ వారి దగ్గర ఉన్నాయన్నారు. ఎవరి దగ్గర లేవు, అందరి దగ్గరా ఉన్నాయి. వారు మాట్లాడినవి అందరి దగ్గర ఉన్నాయి. కాబట్టి వారికి అవసరం లేకున్నా మా వారికయినా, వారుఎక్కడికయినా వెళితే ఈ దేవేందర్‌గౌడ్‌లాంటి చతురులు ఏదేదో చెబుతారు, ఉన్నది లేదని, లేనిది ఉందని చెబుతారు, అప్పుడు మా వారు అయినా ఈ లెక్కలు చెప్పాలి కదా. ఇప్పటికి నేనుచెప్పేది 10 శాతం కూడా కాలేదు. రూరల్ డెవలప్‌మెంట్‌కి సంబంధించి వారి హయాంలో నాలుగు సంవత్సరాల్లో రు.1,356 కోట్లు , మా హయాంలో రు.3,194 కోట్లు, వెల్ఫేర్ పెన్షన్స్ వారి హయాంలో నాలుగు సంవత్సరాల్లో 2000-01లో రు.103 కోట్లు, 2001-02లో రు.84 కోట్లు, ఆరోగ్యం పెరిగి వృద్ధుల సంఖ్య తగ్గింది అంత కేటాయించారు, 2002-03లో రు.159 కోట్లు, 2003-04లో రు.144 కోట్లు, మొత్తం రు.493 కోట్లుకాగా, మా ప్రభుత్వ హయాంలో అయితే, 2004-05లో రు.157 కోట్లు, 2005-06లో రు.244 కోట్లు, 2006-07లో రు.674 కోట్లు, 2007-08లో రు.810 కోట్లు, మొత్తం రు.1,885 కోట్లు . గౌడ్‌గారు సందేహ పడుతున్నారు, మాకు రెవెన్యూ పెరిగింది కాబట్టి ఈ ఖర్చు పెడుతున్నామంటారు. రెవెన్యూ పెరగకపోతే ఖర్చు ఎలా పెడతాము? రెవెన్యూ పెంచగలిగాము, వీరు పూర్తిగా రైవెన్యూ పెంచే విధంగా చర్యలు తీసుకోలేదు. వారి పిరియడ్‌లో రు.84 కోట్లు పెట్టి బ్రహ్మాండంగా ఇచ్చాము. ఇదే సర్దుకోండని అంటున్నారు. చంద్రబాబునాయుడు గారు ఈ సినిమా తప్పకుండా చూసి ఉంటారు. ఎన్.టి. రామారావుగారు ఒక సినిమాలో నటించారు. సూర్యకాంతం గయ్యాళిగా ఉంటుంది. ఒక రోజు ఒక ఊళ్లో పూటకూళ్లమ్మ ఉంటుంది. అలా మా ఊళ్లో ఉంటాయి, ఇక్కడ ఏమి అంటారో తెలియదు. పెద్ద పెద్ద హోటల్స్ లేకుండా ఉండి, ఎవరైనా పొరుగూరు నుండి వస్తే చిన్న పీట వేసి విస్తిరి పెట్టి భోజనం పెట్టడం. రామారావుగారు ఆ పాత్రలో ఉన్నారు. ఆయన ఎక్కడో శ్రమ చేసి ఇక్కడికి వస్తారు. ఆమె విస్తరి పెట్టి రెండు మెతుకులు పెట్టి ఉప్పు వేసి ఇదే పంచభక్ష్య పరమాన్నం అనుకొని తృప్తిగా తినమని , నీ కోసం ప్రత్యేకంగా చేసానని, గరిట ఇక్కడ పెట్టి ఇది కూర ఇదే కూర, పచ్చడి, పప్పు అనుకోమని చెప్పడం, రామారావుగారు తెలివితక్కువ వారు కాదు. ఉన్నది తిని చేయి కడుక్కొని జేబులోంచి 5 పైసలు తీసి ఇదే రు.500 అనుకో, రు.5,000 అనుకో వెళ్లివస్తానని అన్నారు. కాబట్టి రామారావుగారికి జనం అదే చేశారు. మ.12.20

అద్యక్షా, తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రైస్ సబ్సిడీ క్రింద 2000 -2001సంవత్సరంలో రూ.850 కోట్లు ఇచ్చారు. 2001-2002 సంవత్సరంలో రూ.454 కోట్లకు సబ్సిడీ తగ్గింది. 2002-2003 సంవత్సరంలో సబ్సిడీ రూ.242 కోట్లకు తగ్గింది. 2003-2004 సంవత్సరంలో రూ.341 కోట్లకు ఇచ్చారు. వైట్ కార్డులకు మీరు సక్రమంగా సబ్సిడీ ఇచ్చి ఉంటే రూ.850 కోట్ల నుండి రూ.240 కోట్లకు ఎలా వస్తుంది? అంటే కార్డులను తీసేసి ఉండాలి, లేదా ముడు నెలల తర్వాత రమ్మనైనా చెప్పి ఉండాలి.

మా ప్రభుత్వము అధికారంలోకి వచ్చిన తరువాత రైస్ సబ్సిడీకోసం 2004-2005 సంవత్సరంలో రూ.500 కోట్లు, 2005-2006 సంవత్సరంలో రూ.541 కోట్లు, 2006-2007 సంవత్సరంలో రూ. 699 కోట్లు, 2007-2008 సంవత్సరంలో రూ.720 కోట్లు, ఈ సంవత్సరం రూ.2,460 కోట్లు కేటాయించడం

జరిగింది. అంతేకాదు ఏప్రిల్ , 2008 నుంచి కిలో బియ్యం రూ. 2 కి ఇవ్వబోతున్నాము. ఇంతకుముందు కంటే ఈ ఒక్క సంవత్సరంలోనే రూ.2,000 కోట్లకు మించి వ్యయాన్ని భరించబోతున్నాము.

తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు విద్యుత్ సబ్సిడీకి 2000-2001 సంవత్సరంలో రూ.1,666 కోట్లు, 2001-2002 సంవత్సరంలో రూ.1626 కోట్లు, 2002-2003 సంవత్సరంలో రూ.1509, 2003-2004 సంవత్సరంలో రూ.1513 కోట్లు. మొత్తం వెరసి రూ. 6,314 కోట్లు కేటాయించారు. మా ప్రభుత్వము అధికారంలోకి వచ్చిన తరువాత మొదటి సంవత్సరం రూ.1811 కోట్లు, రెండవ సంవత్సరం రూ.1697, మూడవ సంవత్సరం రూ.1367 కోట్లు, నాలుగవ సంవత్సరం రూ.2425 కోట్లు. మొత్తము కలిపి రూ.2700 కోట్లు కేటాయించాం. పవర్ గురించి ఒక మాట మనవి చేయాలి. ఇది చాలా హాట్ టాపిక్. దీని గురించి సభలో అందరూ మాట్లాడుతున్నారు. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రోజు నుండి వ్యవసాయానికి ఉచిత విద్యుత్ ఇస్తున్నాము. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రైతాంగము దగ్గర గోళ్లు ఊడగొట్టి డబ్బు వసూలు చేసి 7 గంటలు విద్యుత్ ఇచ్చి, కొన్ని వందల మందిని జైల్లో పెట్టడం జరిగింది. మేము 7 గంటలు ఉచితంగా విద్యుత్ సరఫరా చేస్తున్నాము. అంతేగాక మా పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత A.P.TRANSCO today is no. 1 efficient management in the Country అని గత మూడు సంవత్సరాలుగా అవార్డు తెచ్చుకోగలుగుతున్నాము. చాలా తక్కువ ధరకి విద్యుత్ సరఫరా చేస్తూ కూడా ఇండస్ట్రీస్‌కి ఇస్తున్న టారిఫ్‌ని 7.9 శాతం తగ్గించాము. టెక్స్‌టైల్ మరియు స్పిన్నింగ్ మిల్స్‌కి కూడా టారిఫ్‌ని తగ్గించాము. గృహావసరాలకు కూడా నాలుగు సంవత్సరాలుగా ఒక్క పైసా కూడా పెంచకుండా ఆంధ్రప్రదేశ్‌లోని ట్రాన్స్‌కోని అత్యంత సమర్థవంతంగా భారతదేశంలోని ఉంది అనే ఖ్యాతిని మన రాష్ట్రానికి తెచ్చుకుంటున్నాము.

మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ విషయానికి వస్తే 2000-2001 సంవత్సరంలో రూ.171 కోట్లు, 2001-2002 సంవత్సరంలో రూ.689 కోట్లు, 2002-2003 సంవత్సరంలో రూ.727 కోట్లు, 2003-2004 సంవత్సరంలో రూ. 1,022 కోట్లు. మొత్తము కలిపితే రూ.2609కోట్లు. 2004-2005 సంవత్సరంలో రూ.1097 కోట్లు, 2005-2006 సంవత్సరంలో రూ.1,318 కోట్లు, 2006-2007 సంవత్సరంలో రూ. 1,709కోట్లు, 2007-2008 సంవత్సరంలో రూ.2,438 కోట్లు. మొ త్తము వెరసి రూ. 6,562 కోట్లు.

పట్టణాలలో కూడా ప్రజల అవసరాలు పెరుగుతున్నాయి. ప్రజల అవసరాలను తీర్చడానికి, ప్రజల మీద పన్నుల భారాన్ని పెంచడానికి సాహసం చేయలేక పోయాము. ప్రభుత్వము 2002 లో ప్రతి ఐదు సంవత్సరాలకు పన్నుల భారాన్ని పెంచడానికి ఒక ఉత్తర్వును జారీ చేస్తే రాజశేఖర రెడ్డిగారు ఆ ఉత్తర్వును మార్చమని కానీ, తగ్గించమని కానీ చెప్పలేదు. ఉత్తర్వు ప్రకారం పన్నుల భారాన్ని పెంచినప్పుడు రాష్ట్రం మొత్తం గగ్గోలు పెట్టింది. ప్రజల ఆందోళనను దృష్టిలో పెట్టుకొని పాత రేటునే మీరు వసూలు చేసుకోండి. అయితే మాకు రిసోర్సెస్ ఎలా అంటే, గవర్నమెంటు ఏ రకంగా వీలైతే ఆ విధంగా మీకు తోడ్పాటు ఇస్తుంది అని ప్రజల భారాన్ని రాష్ట్రప్రభుత్వం భరిస్తూ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ వ్యవహారాలలో కూడా తోడ్పాటు ఇస్తున్నాము.

మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కాకుండా రోడ్లు కూడా చాలా ముఖ్యమైనవి. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు 2000-2001 సంవత్సరంలో రూ. 1362 కోట్లు, 2001-2002 సంవత్సరంలో రూ.1328 కోట్లు, 2002-2003 సంవత్సరంలో రూ.1305 కోట్లు, 2003-2004 సంవత్సరంలో రూ.1012 కోట్లు

కేటాయించారు. మొత్తము వెరసి రూ.5,207 కోట్లు. మేము అధికారంలోకి వచ్చిన తర్వాత 2004-2005 సంవత్సరంలో రూ.874 కోట్లు, 2005-2006 సంవత్సరంలో రూ.1,299 కోట్లు, 2006-2007 సంవత్సరంలో రూ.1,772 కోట్లు, 2007-2008 సంవత్సరంలో రూ.2229 కోట్లు. మొత్తము వెరసి రూ. 6,174 కోట్లను కేటాయించడం జరిగింది.

పంచాయితీరాజ్ కేటాయింపులు తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న నాలుగు సంవత్సరాలలో వరుసగా, రూ.234 కోట్లు, రూ.424 కోట్లు, రూ.188 కోట్లు, రూ.171 కోట్లు మొత్తము వెరసి రూ.1017 కోట్లు అయితే మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వరుసగా రూ.139 కోట్లు , రూ.293 కోట్లు, రూ.515 కోట్లు, రూ.497 కోట్లు. మొత్తము వెరసి రూ. 1,444 కోట్లు కేటాయించడం జరిగింది.

శ్రీ బొత్స సత్యనారాయణః మీరు పెద్ద గజ దొంగలు.

శ్రీ జి.కేశవ్ః అధ్యక్షా, వారు ఊరికే ఎందుకు కామెంట్స్ చేస్తున్నారు.

మిస్టర్ స్పీకర్ః Please sit down.

మ.12.30

MR.SPEAKER: Please go back to your seats. It is an important reply. After reply you can seek clarifications.

(అంతరాయం కొనసాగింపు)

శ్రీ కె. రోశయ్య : నేను మరొక్కసారి వినయపూర్వకంగా విజ్ఞప్తి చేస్తున్నాను. వారు మాట్లాడుతున్నంత సేపు నేను వింటూ కూర్చొన్నాను. ఇప్పుడు నేను సమాధానం చెపుతుంటే వినే ఓపిక లేకపోతే ఎలా? ఇలా అడ్డు తగులుతూ ఉండటం సాంప్రదాయం కాదు. ప్రజలు హర్షించరు. మీకు సమయం వచ్చినపుడు మీరు చెప్పండి.

(అంతరాయం)

MR.SPEAKER: Ministers, Members and everybody, all of you have to be restrained. మినిస్టర్‌గారి రిప్లయ్ అయిన తర్వాత మీరు క్లారిఫికేషన్స్ అడగవచ్చు.

(తెలుగుదేశం పార్టీకి చెందిన సభ్యుల నుండి అంతరాయం)

శ్రీ పి. కేశవ్ (ఉరవకొండ): అధ్యక్షా, ఇప్పుడు ఆ మాట అన్న మినిస్టర్‌ను సస్పెండ్ చేయండి.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, ఇది మర్యాద కాదు. చంద్రబాబునాయుడుగారూ, మీకు విజ్ఞప్తి చేస్తున్నాను. దయచేసి మీ వారికి నచ్చచెప్పి కూర్చొండబెట్టి, కార్యక్రమం సజావుగా నడిపించవలసిందిగా కోరుతున్నాను. మీకు అవకాశం వచ్చినపుడు మీరు చెప్పండి.

(అంతరాయం)

MR.SPEAKER: You will be given an opportunity. Please go back to your seats.

శ్రీ పి. కేశవ్ : ఎందుకు సార్ ఈ పక్షపాతం? మంత్రిగారు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతారా? దయాకర్‌రావుని సస్పెండ్ చేస్తారు. ఇప్పుడు మంత్రిగారిని ఎందుకు చేయరు? మంత్రిగారిని సస్పెండ్ చేయండి.

MR.SPEAKER: After the reply, clarifications. Please sit down. Let there be no interruptions especially from the Ministers. No interruptions please.

(ఈ దశలో తెలుగుదేశం పార్టీకి చెందిన గౌ.సభ్యులు వెల్ దగ్గర నుండి తిరిగి తిరిగి తమ స్థానాల వద్దకు వెళ్లిపోయారు )

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, పంచాయితీరాజ్‌లో నాన్ ప్లాన్ మేయిన్‌టెనెన్స్ కింద వారు ఉన్న మొదటి రెండు సంవత్సరాల్లో అంటే 2000-01 లో రూ. 100 కోట్లు ఇచ్చారు. 2001-02 లో రూ. 100 కోట్లు ఇచ్చారు. 2002-03 లో రూ. 58 కోట్లు ఇచ్చారు. 2003-04 లో రూ. 78 కోట్లు ఇచ్చారు. మొత్తం కలిపితే రూ. 336 కోట్లు. మేము ఇచ్చింది కూడా దాదాపుగా అలాగే ఉంది. సుమారుగా రూ. 397 కోట్లు మాత్రమే ఇచ్చాము. కాని ఇంటర్నల్ రోడ్స్ మరీ ముఖ్యంగా వాటికి ప్లాన్ కింద వర్క్స్ ప్లాన్‌కు వారు ఇచ్చింది మొత్తం కలిపి రూ. 681 కోట్లు, మేము రూ. 1047 కోట్లు. అలాగే ఆర్ అండ్ బి లో వారు నాలుగు సంవత్సరాలు కలిపి రూ. 4190 కోట్లు కేటాయిస్తే, మేము రూ. 4730 కోట్లు ఇచ్చాము. అలాగే మేయిన్‌టెనెన్స్ యొక్క నాన్ ప్లాన్ కింద వారు రూ. 1630 కోట్లు ఇస్తే, మేము ఈ నాలుగేళ్లలో రూ. 2371 కోట్లు ఇచ్చాము.

అధ్యక్షా, ప్లాన్ వర్క్స్ కింద వారు మొత్తం ఇచ్చింది రూ. 2540 కోట్లు ఇచ్చారు, మేము కూడా రూ. 2359 కోట్లు ఇచ్చాము. దాంట్లో పెద్ద వ్యత్యాసాం ఏమీ లేదు.

అధ్యక్షా, మా ప్రభుత్వం మొట్టమొదటి నుండి చెపుతూ వస్తున్నది. ఇరిగేషన్‌కు అధిక ప్రాధాన్యత ఇస్తోంది ఈ ప్రభుత్వం. అసలు ఈ రాష్ట్రం వ్యవసాయ ఆధారిత ఎకానమి కల్గిన రాష్ట్రం. నూటికి డెభై అయిదు శాతం మంది గ్రామీణ ప్రాంతాల్లో ఉండి, డైరక్టుగా వారు వ్యవసాయం చేయకపోయినా, అనుబంధమైన పరిశ్రమల్లో, శ్రమల్లో ఉండి, రైతుకు తోడ్పడే గ్రామీణ ప్రాంతాల్లో మనకు ఇది ప్రధానమైన భాగము. అందువల్ల వ్యవసాయ రంగానికి మొట్ట మొదటి నుండి చెపుతున్న ప్రకారంగా, మేము చెపుతూ వస్తున్న మాటల ప్రకారంగా, ఉచిత విద్యుత్ పథకాన్ని ఎవరెన్ని మాటలు అన్నప్పటికీ, ఇన్ని సంవత్సరాలుగా అవిఘ్నంగా కొనసాగిస్తూ వస్తున్నాము. ముమ్ముందు కూడా ప్రజానీకం రాజశేఖర్‌రెడ్డిగారి నాయకత్వాన్ని, ఈ ప్రభుత్వాన్ని ఆశీర్వదించి ఎన్నేళ్లు అయితే ఉంచుతారో, అన్నేళ్లు కూడా దీన్ని కొనసాగిస్తామని మనవి చేస్తున్నాను. వ్యవసాయం కొరకు రైతులు వాడుకున్న విద్యుత్ బకాయిలు రూ. 1300 కోట్లు ఉన్నాయి. మీరు దయచేసి గుర్తు పెట్టుకోవాలి. 2004 ఎన్నికల సందర్భంలో ఏనాడు కాని, ఏ ఒక్కరు కాని, మా మ్యానిఫెస్టోలో కాని, ఉపన్యాసాల్లో కాని మీ బాకీలన్నీ రద్దు చేస్తామనే మాట చెప్పలేదు. కాని మేము వచ్చిన వెంటనే రూ. 1300 కోట్ల బకాయిల్ని రద్దు చేశాము. సహకార ఋణాల్ని రీ-షెడ్యూల్ చేసి, సహకార రంగంలో అందించే రుణాల వడ్డీని 5 శాతానికి తగ్గించాము. అలాగే వాణిజ్య బ్యాంకులు వ్యవసాయ రంగానికి ఇచ్చే ఋణాలపైన విధించే వడ్డీ రేట్లను కేంద్రంలో నేడు ఉన్నటువంటి యు.పి.ఏ. ప్రభుత్వం 7 శాతానికి తగ్గించి ఇచ్చింది. వచ్చే సంవత్సరం నుండి రైతులకు పావలా వడ్డీకే వ్యవసాయ ఋణాలు ఇవ్వాలని నిర్ణయించాము.....

(అధికార పక్ష సభ్యులు బల్లల్ని చరిచారు)
ఊరికే చెప్పడం కాదు. అందుకోసం బడ్జెట్‌లో రూ. 310 కోట్లు కేటాయించడం జరిగింది.

(అధికారపక్ష సభ్యుల నుండి హర్షాతిరేకం )
అధ్యక్షా, ప్రధానమంత్రిగారి ప్రత్యేక ప్యాకేజ్ కింద మన రాష్ట్రంలో 16 జిల్లాల్లో 2006 సంవత్సరం వరకు ఉన్న రుణాలపైన వడ్డీ మాఫీ చేయడంతోపాటు రుణాల్ని రీ-షెడ్యూల్ చేయడం జరిగింది. ఇది మన రాష్ట్రానికి పెద్ద వరం. 16 జిల్లాలు కవర్ కావడం మన అదృష్టం అని చెపుతున్నాను. ఈ పథకం కింద 45,86,115 మంది ప్రత్యక్షంగా లబ్ధి పొందారు. ఈ పథకం కింద రూ. 1850 కోట్ల వడ్డీ మాఫీ చేయడం జరిగింది. 2003-04 సంవత్సరంలో రూ. 9019 కోట్లు ఉన్న వ్యవసాయ ఋణాలు సగటున 26 శాతం చొప్పున వృద్ధి చెందితే, ప్రస్తుత సంవత్సరానికి రూ. 9019 కోట్ల నుండి ఈవేళ రూ. 22,650 కోట్లకు చేరాయి. గత ప్రభుత్వ హయాంలో సగటు వృద్ధి శాతం 16, మా ప్రభుత్వ హయాంలో సగట వృద్ధి శాతం 26. అలాగే సాగునీటి పారుదల ప్రాజక్టుల నిర్మాణం కోసం బడ్జెట్‌లో భారీగా నిధులు కేటాయించడమే కాకుండా, అన్ని ప్రాజక్టుల్ని దశల వారీగా పూర్తి చేయాలనే ప్రయత్నం చేస్తున్నాము. అయితే వీటి నిర్మాణాల్లో అనేకమైన అడ్డంకులు వస్తూ ఉన్నాయి. కొన్ని సాంకేతికపరమైన అడ్డంకులు కావొచ్చు, లేకపోతే, కోర్టులకు వెళ్లి కొందరు ఈ ప్రాజక్టుల నిర్మాణం ముందుకు సాగకుండా అడ్డు పడే ప్రయత్నాలు కావొచ్చు. అన్నింటిని అధిగమిస్తూ ఈ ప్రాజక్టుల్ని పూర్తి చేసే ఒక గొప్ప కార్యక్రమాన్ని పెట్టుకున్నాము. దానికే మేము జలయజ్ఞం అని పేరు పెట్టుకున్నాము. కొందరికి ఆ మాట అంటేనే రుచించడం లేదు. ఏమైనా, ఈ జలయజ్ఞం ద్వారా ఈ రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేయాలని, ఏ ఒక్క అంగుళం కూడా నీరు అందకుండా, ఎండిపోకుండా, బీడుగా ఉండకూడదు అనే పవిత్ర లక్ష్యంతో మా ప్రభుత్వం పనిచేస్తోంది.

ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత, రమారమి 15 లక్షల ఎకరాలకు కొత్తగా ఆయకట్టుకు నీరు అందించాము. 2009 సంవత్సరం మార్చి నాటికి 16 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరించడంతోపాటు 30 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టుకు నీరు అందించాలనే లక్ష్యంతో మేము ప్రయాణం చేస్తున్నాము. 2003-04 సంవత్సరంలో ఆహారధాన్యాల ఉత్పత్తి 136.97 లక్షల టన్నులుగా ఉంది. మా ప్రభుత్వం చేపట్టిన వివిధ రైతు ప్రోత్సాహక చర్యల వల్ల ఈ సంవత్సరంలో రికార్డు స్థాయిలో 180.51 లక్షల టన్నులకు చేరింది. ఆ రోజుల్లో వచ్చిన కరవు కారణం కావొచ్చు తక్కువ ఉత్పత్తి అవడానికి. ఏదో సామెత చెప్పినట్లుగా, ఆడపిల్ల వచ్చిన వేళ గొడ్డు వచ్చిన వేళ అన్నట్లుగా, ఏదైనా, ప్రజలు రాజశేఖర్‌రెడ్డి నాయకత్వాన్ని ఆశీర్వదించి, ఈ ప్రభుత్వాన్ని అందించిన తరువాత వద్దంటే వర్షాలు పడుతున్నాయి. కావలసిన దాని కంటే అధికంగా పడుతున్నాయి. అనంతపురం జిల్లాను ఒకసారి చూడండి. ప్రపంచంలోనే అతి తక్కువ వర్షపాతం నమోదు అయ్యే జిల్లా అది. అనంతపురం జిల్లా ఎడారిగా మారిపోతోందని శాస్త్రజ్ఞులు అందరూ చెప్పారు. అలాంటిది, తాడిపత్రి నియోజకవర్గంలో కూడా వరదలు వచ్చి గండ్లు పడ్డాయి. ఇదెంతో విచిత్రంగా ఉంది. మేమేదో అది లాగితే వచ్చే వర్షాలు కావు.

నాలుగు సంవత్సరాలుగా ఆహార ధాన్యాల ఉత్పత్తి యావరేజ్‌గా 7.85 శాతం వృద్ధి చెందగా, తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న తొమ్మిది సంవత్సరాలు కలుపుకుంటే సగటున 1.29 శాతం మాత్రమే ఆహార ధాన్యాల్లో వృద్ధి వుంది. తొమ్మిది సంవత్సరాల్లో సగటు వృద్ధి రేటు 1.29 శాతం అయితే, మా

పీరియడ్‌లో ఈ నాలుగేళ్లలో 7.85 శాతం అభివృద్ధి చెందింది. నాలుగు సంవత్సరాలుగా వ్యవసాయ రంగం నుండి మనకు స్థూల జాతీయోత్పత్తికి వచ్చే ఆదాయం 8.3 శాతం వృద్ధి చెందగా, తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న తొమ్మిది సంవత్సరాల కాలంలో సగటు వృద్ధి కేవలం 2.89 శాతం మాత్రమే. వాస్తవానికి వ్యవసాయ రంగం నుండి దేశ స్థాయిలో జి.డి.పి.కి గాని, రాష్ట్ర స్థాయిలో జిఎస్‌డిపికి కాని ఇంత సహాయం అందడానికి కారణం మన అద్భుతమైన కృషి . అలాగే ఋతువులు సక్రమంగా వచ్చినందు వల్ల 8.3 శాతంగా ఉంది. గతంలో ఇది 2.89 శాతం .

అధ్యక్షా, మేము పొలంబడి అని, రైతు చైతన్య యాత్ర అని, ఆదర్శ రైతులు అని, సీడ్ విలేజ్ పథకం అని ఇలాంటి విస్తరణ కార్యక్రమాలు వ్యవసాయోత్పత్తికి పనికి వస్తాయనే ఉద్దేశ్యంతో చాలా కార్యక్రమాలు చేపట్టాము. ఆదర్శ రైతుల్ని కూడా పెట్టి రైతాంగానికి అందుబాటులో ఉంచి సలహాలిచ్చే దానికి, తోడ్పాటు ఇచ్చే దానికి కూడా చేస్తున్నాము.

మ 12 . 40

వ్యవసాయం వ్యవసాయ అనుబంధ రంగాలలో 50 శాతం వృద్ధిని సాధించడానికి కేంద్రప్రభుత్వం యొక్క సహకారంతో రాష్ట్రీయ కృషి వికాస యోజన అనే పథకం అమలు చేయదలచుకున్నాను . అందుకు బడ్జెట్ రు . 439 కోట్లు అవుతుంది . పారిశ్రామిక రంగం తీసుకుంటే భారతీయ రిజర్వుబ్యాంకు నివేదిక ప్రకారంగా 2006 07 లో రు . 25173 కోట్లు, ఆంధ్రప్రదేశ్ దేశంలోనే అత్యధికంగా పెట్టుబడులను ఆకర్షించే రాష్ట్రాలలో రెండవస్థానంలో నిలబడింది . 2001 04 సంవత్సరాల మధ్య పారిశ్రామిక పెట్టుబడులు రు . 4524 కోట్లు కాగా గత మూడున్నర సంవత్సరాలలో మన పెట్టుబడులు రు . 12350 కోట్లుగా పెరిగి, 1,72,616 మందికి అదనపు ఉపాధి అవకాశాలు కల్పించాము . 210 మధ్యతరహా పరిశ్రమలు రాష్ట్రంలో అదనంగా రావడానికి సిద్ధంగా ఉన్నాయి . ఈ సంస్థలు రాబోయే సంవత్సరాలలో తమ కార్యకలాపాలు ప్రారంభించితే రు . 38,671 కోట్ల పెట్టుబడితో 1,35,450 మందికి అవకాశాలు లభిస్తాయి . రాష్ట్రంలో 71 ప్రత్యేక ఆర్థిక మండలాలు ఏర్పాటు కావాలని కోరుకుంది . అక్కడ కేంద్రప్రభుత్వానికి 49 ఆర్థిక మండళ్లను ఇప్పటికే ప్రకటించింది . ఈ ఎస్ఇజడ్ అనేవి ఇదివరలో గుజరాత్‌లో చాలా వచ్చాయి . గుజరాత్ ఆర్థికంగా సంపన్నం కావడానికి ఈ ఎస్ఇజడ్‌లు కారణం అనే మాట కొంచెం అనుభవం ఉన్నవారు చెబితే విన్నాను . సముద్రతీరం విస్తారంగా ఉండి , 960 కిలోమీటర్లు ఉండికూడా మనం ఎస్ఇజడ్‌లు ఏర్పాటుచేసుకోలేకపోయాము . బెట్టర్ లేట్ ద్యాన్ నెవర్ అని ప్రభుత్వం ఇపుడు గట్టి పూనికతో పనిచేస్తుంటే 71 అప్లికేషన్లు పంపితే 49 అప్లికేషన్లు కేద్రప్రభుత్వం అంగీకరించింది . పారిశ్రామికరంగం వృద్ధిరేటు 2004-05 లో 6 . 09 కాగా, 2006-07లలో అతి 10 . 2 శాతంగా పెరిగింది . అలాగే గతప్రభుత్వ హయాములో ఉన్న పారిశ్రామిక సంస్థలను మూసివేయడం తప్ప అదనంగా ఒక్క భారీ పరిశ్రమ కూడా స్థాపించడం జరగలేదు . ఈ వాస్తవాలు కొంచెం కఠోరంగా ఉండవచ్చు . చెప్పక తప్పదు . ఎన్ని మూతపడ్డాయనేది దయచేసి కొంచెం ఓపికతో వినమని చెబుతున్నాను . ఆల్విన్ వాచెస్, బస్‌బాడీ డిల్డింగ్, రిఫ్రిజిరేషన్ మూతపడింది . రిపబ్లికన్ ఫోర్జ్ మూతపడింది . పాగాటూల్స్ మూతపడింది . బిహెచ్‌పివి మూతపడింది . డైరీ ఇండస్ట్రీస్ గవర్నమెంట్ సెక్టారులో కంప్లీట్‌గా పోయింది . రాయలసీమ పేపర్స్ మూతపడింది . ప్రైవేట్‌లో 7 షుగర్ ఫ్యాక్టరీలు ,

స్పిన్‌ఫెడ్ అన్నీ కూడా మూతపడ్డాయి . కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మాకున్న సిద్ధాంతాలు కానీ మాకున్న విశ్వాసం గానీ వారికాలంలో మూతపడిన ...........

( అంతరాయం )

ఇంకా నాలుగేళ్లు ఉంటే అన్నీ ఐపోయేవి . మేము వచ్చిన తరువాత బిహెచ్‌పివి కేంద్రప్రభుత్వంతో మాట్లాడి మళ్లీ తెరిపించాము . రాయలసీమ పేపర్‌మిల్స్ మరల ఓపెన్‌చేసి వెనుకబడిన రాయలసీమ ప్రాంతంలో కొన్నివందల మందికి మరల ఉపాధి కల్పించాము . అలాగే డైరీ సెక్టారులో నేషనల్ డైరీ డెవలప్‌మెంట్ బోర్డు ద్వారా దాదాపు మృగ్యమయిన డైరీని మరల సజీవంగా మెల్ల మెల్లగా తిరిగి దానికి కావలసిన మందులు ఇచ్చి పెంచుతున్నాము . షుగర్ మిల్స్ వారి కాలంలో అమ్మినవి అమ్మగా 7 మూతపడ్డాయి . దాంట్లో మిగిలి ఉన్న 5 షుగర్‌మిల్స్‌ను మేము రివైవ్ చేసి, మళ్లీ ఫంక్షన్ చేయిస్తున్నాము . సిమెంట్ ప్లాంట్స్ రెండు వారి కాలంలో మూతపడితే వాటిని రివైవ్ చేశాము . సిమెంట్ పరిశ్రమ తీసుకుంటే స్వతంత్రం వచ్చిన తరువాత 60 సంవత్సరాల కాలంలో ఎంత అభివద్ధి జరిగిందో, కాంగ్రెస్‌ప్రభుత్వం వచ్చిన ఈ అయిదేండ్లలో అంత ప్రగతిని సాధించింది . 60 ఏండ్లలో జరిగిన అభివృద్ధి, ఈ నాలుగేండ్లలో సాధించగలిగాము . 2004 వరకు ఉన్న ఉత్పత్తి సామర్థ్యం 29 మిలియన్ టన్నులు . ఈ అయిదేండ్ల కాలంలో కొత్త పరిశ్రమలను ఏర్పాటుచేయడంతో పాటు, ఉన్న పరిశ్రమల విస్తరణ తీసుకున్నందున అదనపు ఉత్పత్తి సామర్థ్యం 33 మిలియన్ టన్నులు సాధించుకున్నాము . ఇంతేకాకుండా ఇదివరకు ఉన్నది కాకుండా కొత్తగా అదనంగా ...........

( అంతరాయం )

రేటు సంగతి నేను చెప్పలేదు . మేము అదనంగా ఉత్పత్తిని సాధించి ఉండకపోతే రు . 520 లు అయి వుండేది . పేపర్ ఇండస్ట్రీ తీసుకుంటే మాప్రభుత్వ పీరియడ్‌లో ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న అన్ని పేపర్‌మిల్స్ తమ సామర్థ్యాన్ని రెండింతలు పెంచుకోగలిగాయి . ఆంధ్రప్రదేశ్ పేపర్‌మిల్స్, ఐటిసి భద్రాచలం, సిరిసిల్ల రాష్ట్రంలో ఏర్పాటుకానున్న కొత్తవి వైట్‌ఫీల్డ్ పేపర్‌మిల్ పశ్చిమ గోదావరిలో రాబోతున్నది . అలాగే టెక్స్‌టైల్ అండ్ ఎప్పరల్ ఇండస్ట్రీ . శ్రీలంక చిన్నదేశం . మన రాష్ట్రమంత ఉంటుందో లేదో ? జనాభా అక్కడ 7 కోట్ల మంది ఉన్నారు . మన రాష్ట్రంలో 8 కోట్ల పైన ఉన్నారు . అలాంటి శ్రీలంకలో పత్తి పండదు . మార్కెట్ లేదు . కానీ పత్తి పండే భారతదేశం, పాకిస్తాన్, చైనా గానీ అక్కడి నుండి నూలు తెప్పించుకుని బట్టలు నేసి దానిని మోడరన్‌టైపులో కుట్టి ఎప్పెరల్ తయారుచేసి ప్రపంచ మార్కెట్‌ను క్యాచ్ చేశారు . మేము వెళ్లి చూస్తే మాకు అసలు అర్థం కాలేదు . అక్కడ కొన్ని వేల మంది, 16 వందలమంది ఆడపిల్లలు చదువుతో సంబంధం లేదు . బొమ్మల్లాగా నిల్చుని వారికి కేటాయించిన స్థలాల్లో మిషన్లు పెట్టి చేస్తుంటే నావరకు నాకు ఆశ్చర్యం వేసింది . ఆ దేశంలో చదువు లేకుండా కూడా ఎందుకు ప్రగతి సాధించగలుగుతున్నారు? మనదేశంలో మనం ఈ దిశలో ఎందుకు చేసుకోకూడదు అనే ఆలోచన వచ్చింది . మొన్న ముఖ్యమంత్రిగారు చొరవ తీసుకుని ప్రత్యుత్పత్తి అధికంగా ఉన్న మన రాష్ట్రంలో చేనేత మిల్లులు అధికంగా లేవు . దీని ఆవశ్యకతను దృష్టిలో ఉంచుకున్న మా ప్రభుత్వం టెక్స్‌టైల్ అండ్ అప్పెరల్ ప్రమోషన్ పాలసీ 2005-10 ను రూపొందించింది . దీని ఫలితంగా రెండు క్లస్టర్స్ అంటే స్పిన్నింగ్ , ఫ్యాబ్రిక్, ప్రాసెసింగ్, స్టిచింగ్ , ప్యాకింగ్ అండ్ ఎక్స్‌పోర్ట్ తయారయి, అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షిస్తున్నాయి . విశాఖపట్టణంలో బ్రాండిక్స్ నెల్లూరు జిల్లాలో మాస్ హోల్డింగ్స్ అనే సంస్థ ల

ఇతరత్రా అభివృద్ధి చూస్తే, హైదరాబాద్‌లో గోకుల్‌దాస్ ఎక్స్‌పోర్ట్స్ గోకుల్‌దాస్ ఇమేజెస్ ప్రైవేట్, ఓరియెంట్ క్రాఫ్ట్స్ లిమిటెడ్ షాహి ఎక్స్‌పోర్ట్స్, టెక్స్‌పోర్ట్స్ సిండికేట్ ఇండియా లిమిటెడ్, ఈ ఐదు కంపెనీలు ఉన్నాయి. అలాగే గుంటూరు, ప్రకాశం జిల్లాలు నేను వచ్చిన ప్రాంతం కాబట్టి కొంచెం భుజాలు ఎగరేసుకోవాలనిపిస్తుంది. నేను ఎప్పుడూ వూహించలేదు. ఇటీవల వింటే అక్కడ దాదాపు 70 స్పిన్నింగ్‌మిల్స్ కొత్తగా వచ్చాయి. జవహర్‌లాల్ నెహ్రూగారి సువర్ణహస్తాలతో ప్రారంభించిన స్పిన్నింగ్ మిల్ చీరాలలో 1988 లో మూతపడింది. 89 ఎన్నికల్లో నేను అక్కడనుండి ప్రాతినిధ్యం వహించే అవకాశం కల్పించారు. నేను ఒక ప్రామిస్ చేశాను. గెలిపిస్తే ఈ మిల్‌ను తెరిపించి మరల పనిచేయిస్తానని చెప్పాను. నాకు అవకాశం ఇచ్చారు. వెంటనే 1990 జూలై 5 వ తేదీన రు. 3 కోట్ల 28 లక్షలు పెట్టుబడి పెట్టి రీమోడల్ చేయించి పని ప్రారంభించితే నేను ఉన్న అయిదేండ్లు తలుపు మూయకుండా, దీపం ఆర్పకుండా పనిచేయించితే 12 వందల కుటుంబాలు సుభిక్షంగా వున్నారు. 1994 లో నేను ప్రజల ఆగ్రహానికి గురై తిరస్కరించబడ్డాను. 95 లో కొత్తవారు వచ్చారు. నాకంటే చదువుకున్న ఆయన. ఫ్యాక్టరీ మూతపడింది, మరి ఆయన ఏమనుకున్నారంటే, మళ్లీ రోశయ్యలాంటివాడు వస్తే దీనిని తెరిపిస్తాడు, ఛీ ఛీ అట్లా కాదు అమ్మేయమన్నాడు. మొత్తం అమ్మేశారు. ఆ అమ్మిన ప్రదేశంలో కొత్తగా మళ్లీ 70 స్పిన్నింగ్‌మిల్స్ వస్తున్నాయి. దీనివలన 1 లక్ష 50 వేలమందికి ఉపాధి కలుగబోతున్నది. చేనేత కార్మికులకు ప్రభుత్వం ప్రోత్సాహం అందించడంకోసం .........

( టిడిపి గౌరవసభ్యుడు శ్రీ డి నరేంద్రకుమార్ లేచి అభ్యంతరం తెలుపసాగారు )

కూర్చోవయ్యా, ఇదిగో, నువ్వు గంట నలభై నిముషాల సేపు మాట్లాడావు. నేనేమన్నా ఒక్కమాట అడ్డం వచ్చానా, కనుక .....

శ్రీ డి. నరేంద్రకుమార్ : నేను మాట్లాడినపుడు మీరు సభలో లేరు.

శ్రీ కె. రోశయ్య : నువ్వేం మాట్లాడుతావో తెలుసు కనుక నేను బయటకూర్చుని వింటున్నాను. వెళ్లిపోయాను అనుకోబాకు. వెళ్లిపోతే మళ్లీ నీకు జవాబు చెప్పడం కష్టం.

మ. 12.50

( తెలుగుదేశం సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

నరేందర్, ప్రస్తుతం ప్రజలు నీకు అప్పగించిన బాధ్యత అక్కడ కూర్చుని ప్రశ్నలు వేయమనే చెప్పారు. కాని ఇక్కడకు వచ్చి సమాధానం చెప్పే పరిస్థితి లేదు. భవిష్యత్తులో అటువంటి పరిస్థితి వస్తే అప్పుడు చూడవచ్చు. ఇప్పుడు మాట్లాడే బాధ్యత నీది, సమాధానం చెప్పే బాధ్యత నాది. నేను నా జవాబు చెప్పడానికి ముందరే చెప్పాను, వినే ఓపిక వుండాలి. దయచేసి వినమ్రతతో ప్రార్థిస్తున్నాను, కొంచం ఓపిక పట్టండి. మీకు ఆ ఓపిక కనుక లేకపోతే బి-కాంప్లెక్స్ పిల్‌ను తీసుకుని కూర్చోండి కాని నేను మాట్లాడుతున్నపుడల్లా అడ్డు తగిలి, మీరు మాట్లాడినంత సేపూ నాకు అవకాశమివ్వండంటే, ఇదెక్కడి వాదనయ్యా ? నేను మాట్లాడినంతసేపు నీకు ఇస్తారా ? గతంలో మీ నాన్నగారు మంత్రిగా వున్నారు. కాలం మారితే, నీకు అవకాశం వస్తే, మంత్రిగా వుంటే, అప్పుడు సమాధానం చెప్పవచ్చు, కూర్చో.

( ట్రెజరీ బెంచెస్ నుంచి నవ్వులు )

చేనేత కార్మికులకు ప్రోత్సాహం కల్పించడం కోసం ప్రభుత్వం చేనేత కార్మికులందరికీ పావలా వడ్డీకే రుణాలను ఇవ్వాలనుకుంది. 1-4-2008 నుంచి అది అమలులోకి రాబోతోంది. దీనివల్ల 27 చేనేత క్లస్టర్లను కలుపుతూ చేనేత క్లస్టర్ పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తుంది. ఈ పథకం క్రింద చేనేత మగ్గాలను ఆధునీకరించడం, వర్క్ షెడ్ల నిర్మాణం, చేనేత కార్మికుల శిక్షణా కార్యక్రమాల వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నాము. చంద్రబాబు నాయుడు గారు మొన్న చీరాల వెళ్లారు. అక్కడ అధిక వర్షాల వల్ల దెబ్బ తిన్న ప్రాంతాలలో జరిగిన నష్టాన్ని చూడడానికి వెళ్లారు. అధ్యక్షా, విచిత్రం చూడండి. చీరాల కూడా బాగా అఫెక్టెడ్ ఏరియా. కనీసం ఊర్లోకి వచ్చి హెలికాప్టర్ ఎక్కే ముందు ఏ ఒక్కరినైనా మీ పంటలు ఎట్లా వున్నాయి, మీరు ఎట్లా వున్నారని అడిగిన పాపాన పోలేదు. పైగా మీకు ఒక వలస పక్షి వున్నాడు, మీకు ప్రాతినిధ్యం వహిస్తున్న వ్యక్తి వలస పక్షి అని చెప్పి హెలికాప్టర్ ఎక్కేసారు. అంటే నేను వలస పక్షిని. నేను అనేదేమిటంటే, నన్ను అంటే అన్నావు, నేను పడతాను కాని స్వర్గీయ ఎన్‌టి రామారావు గారిని మాత్రం అనవద్దని. ఎందుకంటే ఆయన హిందూపురం వెళ్లి పోటీ చేసారు, కల్వకుర్తి వెళ్లి పోటీ చేసారు. మరి ఆయన వలస పక్షా ? అసలు నీ సంగతి ఎమిటి ? చంద్రగిరిలో తిరస్కరించబడితే కుప్పం వెళ్లావు, నిన్ను వలస పక్షి అనడం కరెక్టా ? ఇట్లా పక్షులు, మృ గాల భాష వాడడం న్యాయం కాదు, నేను మాట్లాడను కూడా. కాని అది ఆయనకే చెల్లింది.

చేనేత పరిశ్రమకు తోడ్పాటు ఏమిచ్చారని అడుగుతున్నారు. భారత దేశంలో ఏ రాష్ట్రంలోనైనా లేని పథకం మన దగ్గరుంది. 50 ఏళ్లకే వృద్ధులుగా పరిగణించి, వృద్దాప్య పెన్షన్‌ను ఇచ్చిన రాష్ట్రం దేశం మొత్తం మీద ఏదైనా వుందా ? మన రాష్ట్రం వుంది. ఎవరైనా ఆత్మహత్య చేసుకుంటే ఆ రైతు కుటుంబానికి రు.1.5 లక్షల ప్యాకేజ్ మన దగ్గర వుంది. చేనేత వారికి కూడా అదే ప్యాకేజ్ వర్తింపజేస్తున్నాము. ఆ కుటుంబంలో ఎవరికైనా బ్రతుకు మీద విరక్తి కలిగి ప్రాణాలు తీసుకుంటే, వారికి రు.1.5 లక్షలు ఇచ్చాము. వీరి కాలంలో ఆప్కో వుంది. దానికి సంబంధించిన ఢిల్లీలో వున్న షోరూమ్‌ను అమ్మేసారు, కలకత్తాలో వున్న షోరూమ్‌ను అమ్మేసారు, బొంబాయిలో వున్న షోరూమ్‌ను అమ్మేసారు, హైదరాబాదులో వున్న హెడ్ ఆఫీసును ఇంకా అమ్మలేదు. దానికి మరల జీవం కల్పించి ఒకనాటి ఔన్నత్యం కల్పించడానికి శత విధాలా కృషి చేస్తున్నాము. ఆ సబ్జక్ట్‌ను మా మంత్రిణి సబితమ్మ చూస్తోంది.

పెద్ద నైపుణ్యం అవసరం లేకుండా, వయసు మళ్లినవారు, పిల్లలూ కూడా లివరీ క్లాత్ నేయడానికి అవకాశం వుంది. వారి కాలంలో 2.17 లక్షల మీటర్లు మాత్రమే నెలకు ఉత్పత్తి అయ్యేది. మేము బాధ్యత తీసుకున్న తరువాత, మా కాలంలో 2 నుంచి 4, 4 నుంచి 6 లక్షలు చేసాము. ఈవాళ రమారమి 9 లక్షల మీటర్ల లివరీ క్లాత్‌ను తయారు చేస్తున్నాము. మేము చేనేత పరిశ్రమకు ఏమీ చేయలేదంటే ఎట్లా ?

( ట్రెజరీ బెంచెస్ నుంచి చప్పట్లు )

స్టీల్ ఇండస్ట్రీ విషయానికి వస్తే, 3 మిలియన్‌టన్నుల స్టీల్‌ను విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ తయారు చేస్తుంది. దానికి అడిషనల్‌గా ఈ 5 సంవత్సరాలలో మరొక 3 మిలియన్ టన్నుల స్టీల్ ఉత్పత్తిని పెంచాలని ప్రయత్నం చేస్తున్నారు. 4.5 మిలియన్ టన్నులు బ్రాహ్మణి స్టీల్ ప్లాంట్‌లో ఉత్పత్తి కాబోతోంది. అదర్ స్టీల్ ప్లాంట్స్ కమింగ్ అప్ – ఎస్‌జిక్యు స్టీల్స్, ఎస్‌జెకె స్టీల్స్ ఎక్స్‌పాన్షన్, మహామాయ స్టీల్స్, లాంకో ఎక్స్‌పాన్షన్. మా ప్రభుత్వం యొక్క 5 ఏళ్ల హయాంలో మొత్తం ఉక్కు ఉత్పత్తి గతంలో వున్నప్పటి కంటే నాలుగు రెట్లు పెరగడానికి వేగంగా అడుగులు వేస్తోంది.

ఇక రిఫైనరీల విషయానికి వస్తే, ప్రెజెంట్ కెపాసిటీ 7 మిలియన్ టన్నులను హిందూస్థాన్ పెట్రో కెమికల్స్, విశాఖపట్నం ఉత్పత్తి చేస్తూ వుండగా, అడిషనల్‌గా వారు ఈ 5 సంవత్సరాలలో మరొక 7 మిలియన్ టన్నులను ఉత్పత్తి చేస్తున్నారు. 15 మిలియన్ టన్నులను ఒఎన్‌జిసి వారు కాకినాడలో ప్రారంభించబోతున్నారు. దాని కెపాసిటీ 4 రెట్లు పెరగబోతోంది. విశాఖపట్నం, కాకినాడ కారిడార్ ఒక హబ్‌గా తయారై, పెట్రో కెమికల్ ఇండస్ట్రీగా, పెట్రొలియం ప్రొడక్ట్స్ రావడానికి అవకాశం వుంది.

ఇది ఒక్క రోజులోనో, లేకపోతే మాటల్లో చెబితేనో అయ్యేది కాదు. దీనికి కొంత కృషి వుండాలి. ఇటీవల ఒక స్నేహితుడు నన్ను అడిగాడు. బడ్జెట్‌లో రు.16,500 కోట్లు పెట్టామని రాజశేఖర రెడ్డి గారు, మీరు చంకలు ఎగరేసుకుంటున్నారు కాని, పోలవరం ప్రాజక్టు కాని, లేక మరొక ప్రాజక్టును కాని తీసుకుని దాని మీద ఖర్చు పెట్టి సంవత్సరంలో ఎందుకు పూర్తి చేయకూడదని అన్నారు. డబ్బు వున్నంత మాత్రాన ఒక ప్రాజక్టు సంవత్సర కాలంలో ఎట్లా పూర్తవుతుంది ?

మనం ఒక ఇల్లు కట్టుకుంటేనే గోడలు కట్టాలి, కొద్ది రోజులు ఆగి స్లాబ్ వెయ్యాలి, ఆ తరువాత 21 రోజులు ఆగి, ఇప్పుడు అధునాతనమైన కాలం కాబట్టి 15 రోజులు ఆగిన తరువాత తరువాత పనులను చేయాలి. నాగార్జునసాగర్ ప్రాజక్టు పూర్తి కావడానికి ఎంత కాలం పట్టిందో మీ పెద్దలను అడిగి తెలుసుకోమన్నాను. అందువల్ల పెద్ద పెద్ద పరిశ్రమలు ఏర్పాటు కావడానికి కాని, పెద్ద పెద్ద ప్రాజక్టులు రావడానికి కాని కొంత టైమ్ పడుతుంది. కాని జెస్టేషన్ పీరియడ్. దానికి కావలసింది కలుగజేస్తూ అడుగడుగునా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోంది, కేంద్ర ప్రభుత్వం కూడా ఎంతో కలసి వస్తోంది. అందువల్ల ఆర్థికంగా మనం అభివృద్ధి చెందడానికి మార్గం సుగమంగా వుంది.

ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కు సంబంధించినంత వరకూ మన స్టేట్ నౌకాయాన రంగంలో దేశంలోనే రెండవ అతి పెద్ద కార్గో నిర్వహణ సామర్థ్యం కలిగి వున్నది. అతి ముఖ్యమైన గంగవరం పోర్టు నిర్మాణం పూర్తి చేసుకుంటే, వచ్చే మార్చి లేకపోతే ఏప్రిల్ నాటికి మొదలు పెట్టడానికి అవకాశం ఏర్పడుతుంది. మొదటి దశలో గంగవరం పోర్టులో 35 మిలియన్ టన్నుల కార్గో నిర్వహణ సామర్థ్యం కలిగి వుంటుంది. దాని విషయంలో మొత్తం క్రెడిట్ నేనే తీసుకోవడం ధర్మం కాదు, అంత కక్కుర్తి కూడా నాకు లేదు. కాని గంగవరం పోర్టు ఆలోచన ప్రారంభించింది వారి రోజులలోనే. ఆర్థికంగా పుంజుకోకపోయినా, అవరోధాలు వచ్చినా, ఇప్పుడు పుంజుకుని మార్చి ఏప్రిల్ మాసాలలో ప్రొడక్షన్‌కు వచ్చే అవకాశం వుంది.

15 మిలియన్ టన్నుల కార్గో నిర్వహణ సామర్థ్యాన్ని కృష్ణపట్నం రేవు నెల్లూరు జిల్లాలో కలిగి వుంది. వాణిజ్య కార్యకలాపాలు ఈ సంవత్సరం అంటే 2008 జూలైలో మొదలు కావడానికి అవకాశం వుంది. పనులు శర వేగంగా జరుగుతున్నాయి. అదే కాకుండా నిన్న మీరు రైల్వే బడ్జెట్‌లో చూసి వుంటారు. రైల్వేలైనుకు కృష్ణపట్నం పోర్టులో కొంత సదుపాయం కల్పించారు. మచిలీపట్నం పోర్టును అభివృద్ధి పరచడానికి మైటాస్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ అనే సంస్థకు బాధ్యతలు అప్పగించాము. నిజాంపట్నం, భావనపాడు, నర్సాపురం, నా నియోజక వర్గంలో వున్న ఓడరేవులను ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంలో అభివృద్ధి పరచాలనే ప్రతిపాదనలు వున్నాయి.

శంషాబాదు ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు ఈ సంవత్సరం మార్చి 16న ప్రారంభం కానుంది. విశాఖపట్నం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు రావడానికి ఎస్.రాయవరం దగ్గర ప్లేస్‌ను సెలక్ట్ చేయడం జరిగింది. శంషాబాద్ దగ్గర వచ్చే ఎయిర్‌పోర్టుకు సంబంధించి, వీరూ, కేంద్ర ప్రభుత్వం వారూ కలసి ఆలోచించారు కాని అది కార్యరూపం దాల్చి ఆపరేషన్లు మొదలు పెట్టడానికి కొంత టైమ్ పడుతుంది కాబట్టి ఆపరేషన్స్ మొదలు పెట్టడానికి, సంపూర్ణత సాధించడానికి ....

శ్రీ కె.సుబ్బారాయుడు : డొమెస్టిక్ ఎయిర్‌పోర్టుకు ఇంతకు ముందు వున్న ఎన్‌టీఆర్ గారి పేరునే కంటిన్యూ చేయండి.

శ్రీ కె.రోశయ్య : సుబ్బారాయుడు గారు, మీ సలహాను నోట్ చేసుకుంటున్నాము, తగు నిర్ణయం తగు సమయంలో తీసుకోవడం జరుగుతుంది. ఇక ఐ.టి. రంగానికి వద్దాం .

మ.1.00

ఐ.టి విషయంలో గతంలో దేశంలోనే కాదు, ప్రపంచంలోనే హైదరాబాద్ మొదటి స్థానంలో ఉంది . చాలా ప్రకటనలు పత్రికలలో, అంతర్జాతీయ మ్యాగ జైన్స్‌లో వచ్చాయి. నేను స్థూలంగా చెప్పాలంటే, పెరుగుదల రేటు 2006-07లో 48.4 శాతం, నేషనల్ యావరేజ్ 32 శాతం మాత్రమే. అంతేకాకుండా, హైదరాబాద్, పరిసరాలు కాకుండా తిరుపతి, కాకినాడ, వరంగల్, విజయవాడ ద్వితీయ శ్రేణి నగరాలలో ఐ.టిని అభివృద్ధి చేయడానికి ఈ ప్రభుత్వం కృత నిశ్చయంతో పని చేస్తోంది. జవహర్ నాలెడ్జ్ కేంద్రాల ద్వారా 53,157 మంది విద్యార్థులకు పెద్ద కంపెనీలలో ఉద్యోగాలు ఇవ్వడానికి శిక్షణ ఇప్పించాము. బాసర, నూజివీడు, ఇడుపులపాయల్లో ఐఐఐటి., సంస్థలను ఏర్పాటు చేసి గ్రామీణ ప్రాంతాలలో యువతకి సాంకేతిక,ఆధునిక విజ్ఞానాన్ని అందించాలని ఉన్నాము. ఎడ్యుకేషన్ విషయం వచ్చినప్పుడు మాట్లాడతాను. మూడు ఐఐఐటిలను ఒకే సంవత్సరం ప్రారంభించడం పెద్ద సాహసోపేతంతో కూడుకున్న కార్యక్రమం. ఒక్కో ఐఐఐటికి రు.1,200 కోట్లు అవుతుంది. మూడు ఒకేసారి అంటే మెడికల్ అండ్ హెల్త్ గురించి చెప్పేటప్పుడు చెబుతాను. 100 సంవత్సరాల కాలంలో గతంలోకి వెళ్లి చూస్తే, ఆ రోజులలో నైజాం పరిపాలన క్రింద ఉండేది. ఆంధ్ర ప్రాంతం అంతా జాయింట్ మద్రాస్ స్టేట్‌లో ఉన్నా, కొంత కాలం బ్రిటిష్ పాలనలో ఉండింది. తరువాత జాయింట్ మద్రాస్ స్టేట్‌లో ఉంది. ఏమయినా కూడా ఈ రాష్ట్రంలో 11 మెడికల్ కాలేజీలు ప్రభుత్వ రంగంలో ఉన్నాయి. 100 సంవత్సరాల నుండి చూస్తే, 11 మెడికల్ కాలేజీలు మాత్రమే నెలకొన్నాయి. రాజశేఖరరెడ్డిగారు సాహసం చేశారనే చెప్పవచ్చు . అవసరాన్ని గుర్తించి ముందు చూపుతో పెద్ద మనసు చేసుకొని 5 కొత్తగా మెడికల్ కాలేజీలకు ఈ సంవత్సర కాలంలో అనుమతి ఇచ్చారు. 1. ఆదిలాబాద్‌లో ఒక్క ప్రైవేట్ మెడికల్ కాలేజ్ కూడా లేని చోట ఇచ్చారు. 2. శ్రీకాకుళం, 3. ప్రకాశం జిల్లాలో ఒంగోలులో ఇచ్చారు. కడపలో మెడికల్ కాలేజ్ శాంక్షన్ చేయడం, హాస్పిటల్ , రెండూ ఫంక్షన్ చేయడం జరిగింది. చెస్ట్ హాస్పటల్‌లో ఒక మెడికల్ కాలేజ్, ఒక మంచి హాస్పటల్ కావాలని టి. అంజయ్యగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పటి నుండి మాట్లాడేవారు. స్వర్గీయ జనార్ధనరెడ్డిగారు ఈ సభలో రెండు, మూడు సార్లు నేను మెడికల్ అండ్ హెల్త్ మినిస్టర్‌గా ఉన్న ప్పుడు దానికి సంబంధించి హెచ్చరించారు. చేయండి, మీ హయాంలో పెట్టండని అనేవారు. రాజశేఖరరెడ్డిగారు ఆ చెస్ట్ హాస్టటల్ ప్రెమిసెస్‌లో 750 పడకలతో ఒక హాస్పటల్, మెడికల్ కాలేజ్‌ని స్థాపించబోతున్నారు. అభివృద్ధి అనేది ఒక్క అడుగు వేసినా అభివృద్ధి, రెండు అడుగులు వేసినా అభివృద్ధే. ఒకటి, రెండు కాదు. వంద అడుగుల ముందుకు వెళ్లే రీతిలో ఈ రంగంలో అబివృద్ధి చెందుతున్నాము అధ్యక్షా. వెల్‌ఫేర్‌కి సంబంధించినంతవరకూ,

ఎస్.సి, ఎస్.టి, బి.సి, మైనారిటీ విద్యార్థులందరికీ కూడా సంతృప్తిస్థాయిలో స్కాలర్‌షిప్స్ అందించడంప్రభుత్వ విధానం. రాష్ట్రంలో ఎస్.సి.,ఎస్.టి.,బి.సి హాస్పటల్స్ స్థాయిని పెంచాలని నిర్ణయించాము. దీనికి సంబంధించి కూడా శాసనసభలో ముఖ్యమంత్రిగారు చెప్పారు. వారందరిని, అందరిని కోరారు. శాసనసభ్యులందరిని తరతమ బేధాలులేకుండా మన మన నియోజకవర్గాలలో హాస్టల్స్‌ని పరిశీలించి వాటికి ఏమి కావాలో, సదరు ప్రతిపాదనలు ఇస్తే, తప్పకుండా వాటిని అప్‌టుడేట్ చేద్దామన్నారు. బాలికలకు టాయిలెట్స్ లేదు, ఉన్నా రెగులర్ వాటర్ ఫెసిలిటి లేదు, కాంపౌండ్ వాల్ లేదు మొదలైనవి, అవి ఎంత కాలంనుండి లేదన్నది కాదు, మనం చేద్దాము, పరిస్థితిని కరెక్ట్ చేద్దామనే కృతనిశ్చయంతో ఉన్నారు. అలాగే వచ్చే విద్యా సంవత్సరం నుండి మెస్ ఛార్జీలను మూడవ తరగతి నుండి ఏడవ తరగతి వరకూ విద్యార్థులకు 40 శాతం, ఎనిమిదవ తరగతి నుండి పదవ తరగతి వరకూ 30 శాతం పెంచాలని నిర్ణయించాము. హాస్టల్ విద్యార్థులకు రెండు జతల బట్టలు ఇస్తున్నాము. నాలుగు జతల బట్టలు ఇవ్వాలని కూడా నిర్ణయించాము. అంతేకాదు. వారికి బెడ్‌షీట్స్ తప్పకుండా సంవత్సరానికి ఒక జత ఇవ్వాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. వెనకబడిన తరగతులు, అల్పసంఖ్యాక వర్గాల వారికి ట్యూషన్ ఫీజు రీ–ఇంబర్స్‌మెంట్ ఎస్.సి., ఎస్.టి విద్యార్థులతో సమానంగా ఇస్తాము. శాసనసభ నియోజకవర్గాలలో బిసి కళాశాల విద్యార్థులకు ఒక్కో నియోజకవర్గానికి హాస్టల్‌ని నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నాము. గిరిజన ప్రాంతాల్లో గిరిజనులు ఎంతో కాలంగా సాగుచేసుకుంటున్న భూములున్నాయి. అయితే వారికి పట్టాలు లేవు. ఒక్కొక్కరికి నాలుగు హెక్టార్ల వరకూ యాజమాన్యపు హక్కులు కల్పించాలని అనుకున్నాము. నిన్ననే నోముల నర్సింహయ్యగారు భూమి లేని వారికి భూమి పంపిణీ గురించి మాట్లాడారు. ప్రసాదరావుగారు చాలా సుదీర్ఘమైన సమాధానం చెప్పారు. ఆ వివరాల్లోకి పోను. ఏప్రెల్ నుండి రెండురూపాయలకి కిలో బియ్యం ఇస్తామన్నాము. ఇస్తారా, చూద్దాముఅని నవ్విన వారున్నారు. కానీ బడ్జట్‌లో రు.1,980 కోట్లు ఖర్చు చేసి ఉగాది నుండి ఆంధ్ర దేశంలో రెండు రూపాయలకి కిలో బియ్యం ఇస్తున్నాము. కొంత మంది ఇది పాత పథకమని ఎన్.టి.ఆర్ ప్రవేశపెట్టినదని అన్నారు. వారుచరిత్ర మరచిపోతే కష్టం. రామరావుగారి పథకం ప్రచారం ప్రశస్తిలోకి వచ్చింది. అంతకుముందున్న ప్రభుత్వం రు.1.90 పై.లకి ఇచ్చింది, అది ప్రచారంలోకి రాలేదు. ఎందుకంటే, మార్కెట్‌లో రు.2.30, రు.2.40 ఉంటే, రు.1.90కి ఇస్తాము, కార్డ్ తీసుకోండి అంటే, ప్రభుత్వ బియ్యం ఎలా ఉంటుందోఅని తీసుకునే వారు కాదు. రామారావుగారు వచ్చిన తరువాత పక్కా స్కీమ్ పెట్టి రెండు రూపాయలకి కిలో బియ్యం ఇచ్చారు. కానీ రామారావు అందరికీ దూరం అయ్యారు, అలాగే ఆ స్కీమ్ కూడా దూరం అయింది. రు.2 ది రు.3.50 అయింది, రు.5.25 అయింది. మరలా రామారావు స్కీమ్ అనుకుంటే మాకు సంతోషమే. అభ్యంతరం లేదు. ఏమయినా, ఈ రోజున మార్కెట్‌లో కిలో బియ్యం రు.15, రు.16 ఉంటే రెండు రూపాయలకి కిలో బియ్యం ఇవ్వడం వల్ల కిలోకి పేదవారికి ఎంతో కలిసి వస్తుంది. రు.2.50 కిలో ఉన్న రోజుల్లో రు.2 ఉంటే 50 పైసలు మాత్రమే కలిసి వచ్చేది. ఈ రకమైన సాహసంతో కూడుకొన్న నిర్ణయం. ఏ రాష్ట్రంలో కూడా లేదంటే ఏ మాత్రమూ అతిశయోక్తి కాదు. ప్రతి శాసనసభ నియోజకవర్గంలో అనాథ శరణాలయం పెట్టాలని నిర్ణయించాము. బడ్జట్‌లో రు.23 కోట్లు కేటాయించాము. ఈ రోజు, ఏ రోజుకు ఆ రోజు లెక్క పెరుగుతోంది. వృద్ధాప్య ఫించను, ఫిజికలీ హ్యాండీక్యాప్డ్ ఫించను, విడో ఫించను అన్నీ కలిపితే మొత్తం 47,089 మందికి ఈనాడు ఇస్తున్నాము. మూడవ విడత పెన్షన్ ఇందిరమ్మ ప్రోగ్రామ్‌లో మొత్తం పెన్షన్స్ ఇంకా పెరుగుతాయని అంటే దాని కోసం రు. 1,390 కోట్లు కేటాయించాము. బాక్‌వర్డ్ క్లాసెస్ వెల్‌ఫేర్ డిపార్ట్‌మెంట్‌కి సంబంధించి నేను ఒకటి మనవిచేయదలచాను. దీనికి సంబంధించి బడ్జట్ కాంపారిజన్ చూస్తే, 2000–01లోబడ్జట్ అలొకేషన్ రు.218.95 కోట్లు, అయితే పెరిగిన బడ్జట్ అలొకేషన్ చూస్తే 2000–04 వరకూ రు.17.74 కోట్లు. మాకాలంలో మొత్తం పెరిగినది 234.94 శాతం, వారి కాలంలో 17.74 శాతం. దేవేందర్‌గౌడ్ గారు పర్సంటేజ్

చెప్పమన్నారు. ఇందాక చెప్పాను. 2004-05లో రు.267.22 కోట్లు, 2005-06 లో రు.338 కోట్లు, 2006-07లో 390.54 కోట్లు, 2007-08లో రు.533.21 కోట్లు, 2008-09లో రు.895.20 కోట్లు, 2004-05 నుండి 2008-2009 వరకూ చూస్తే రు.2,386.60 కోట్లు. ఇదివరకు ఎక్స్‌పెండిచర్ దీనిలో చెప్పాను. 2009 వరకూ అంటే ఎస్టిమేటెడ్ ప్రొవిజన్ చెప్పాను.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్ః బడ్జట్ ప్రొవిజన్ చెబుతున్నారు. బడ్జట్ యాక్చువల్ ఎక్స్‌పెండిచర్ చెప్పండి.

డా. కె. రోశయ్యః ఆ ఫిగర్స్ ఉన్నాయి, చెప్పాలంటే చెబుతాను. దాచి పెట్టింది కాదు. వారి దగ్గర ఉన్న సమాచారం తగు సమయంలో ఇవ్వమనండి.

**మ. 1.10**

గౌడ్ గారూ, మరలా ఎప్పుడన్నా సమయమొచ్చినప్పుడు ఆ విషయాలు చెబుతాను. ఇప్పుడు నా దగ్గర సమాచారం దాచుకొని చెప్పననటం లేదు. నా దగ్గరున్న సమాచారం మేరకు చెబుతున్నాను. మీ దగ్గరున్న సమాచారాన్ని మీరు తగు సమయంలో ఇవ్వవచ్చు.

అధ్యక్షా, ఇక బ్యాక్‌వర్డ్ క్లాసెస్ వెల్ఫేర్‌కు సంబంధించి వివరిస్తాను. మూడు నుంచి ఏడవ తరగతి విద్యార్థుల డైట్ చార్జెస్ 2003-04లో రు. 270 వుంటే మేం దానిని రు. 338కి పెంచాం. 8 నుంచి 10వ తరగతి విద్యార్థులకు రు. 330 నుంచి రు.412కు పెంచాము. కాస్మెటిక్ చార్జీలు బాయ్‌స్‌కు రు. 20 వుంటే అది చాల్లే అనిపించింది మాకు. అందుకే దానినిపెంచకుండా అలాగే వుంచాము. అయితే అమ్మాయిలకు రు. 25 చేశాము. యూనిఫామ్స్ గతంలో రెండు జతలుంటే మేం నాలుగు జతలకు పెంచాము. బెడ్డింగ్‌మెటీరియల్ రెండు సంవత్సరాలకు ఒక సెట్ చొప్పున ఇస్తున్నాము. స్టిచ్చింగ్ చార్జీలు ఒక జతకు రు. 20ల చొప్పున ఇస్తున్నాము. హాస్టల్ బిల్డింగుల నిర్వహణకు గతంలో రు.22 లక్షల 98 వేలుంటే మేము దానిని రు. 4 కోట్ల 56 లక్షలకు పెంచాము. అలాగే హాస్టళ్ల బడ్జెట్ గతంలో రు. 100 కోట్ల 98 లక్షలుంటే మా పీరియడ్‌లో రు.165 కోట్ల 54 లక్షలు చేశాము. పోస్ట్‌మెట్రిక్ స్కాలర్‌షిప్పుల కోసం గతంలో రు 77 కోట్ల 23 లక్షలుంటే మా పీరియడ్‌లో రు. 206 కోట్ల 98 లక్షలు చేశాము.

(తెలుగు దేశం సభ్యుల నుంచి అంతరాయం)

ఓకే. లెక్కలాపేసెయ్యమంటారా?

ఇక రీయింబర్స్‌మెంట్ ఆఫ్ ట్యూషన్ ఫీజు మరియు స్పెషల్ ఫీజుల క్రింద ఇదివరలో రు. 18 కోట్ల 45 లక్షలు 73,818 మంది విద్యార్థులకివ్వగా ఇప్పుడు మేము 5 లక్షల31వేల577 మంది విద్యార్థులకు రు.61 కోట్లు ఇస్తున్నాము. ఇది ఒక అంకె లేదాఒక లెక్క మాత్రమే. మేము శాచురేషన్ బేసిస్ మీద ప్రతిఒకరికి ఇవ్వాలన్న లక్ష్యంతో ఎంత కావలిస్తే అంత అదనంగా ఇవ్వటానికి చర్యలు తీసుకుంటున్నాము. అలాగే కాలేజీ గరల్స్ హాస్టల్స్ కోసం ఈ బడ్జెట్‌లో రు. 20 కోట్లు కేటాయించాము. ఇదివరలో లేదు. దాదాపు 30 వేల మంది స్టూడెంట్స్‌కు పనికొచ్చేటట్లు 300 హాస్టళ్ల నిర్మాణం చేయాలని నిర్ణయించాము. ఇక విద్యా రంగానికి వస్తే మన రాష్ట్రంలో 2015 నాటికి నూటికి నూరు శాతం అక్షరాస్యత సాధించటానికి ప్రయత్నాలు చేస్తున్నాము. ఇప్పటికే మన దేశంలో నూటికి నూరు శాతం అక్షరాస్యత సాధించే దిశలో కేంద్రం మరియు ఇతర రాష్ట్రాలన్ని కృషి చేస్తుండగా

మన రాష్ట్రంలో మనం కొంత తక్కువగా వున్నాము. ఇటీవల కొంచెం కొంచెం అక్షరాస్యతను పెంచుకుంటూ వస్తున్నాము. అయినా ఆ పెరుగుదల చాలదు. అందుకే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి 2015 నాటికి వంద శాతం అక్షరాస్యత సాధించటానికి ప్రయత్నం చేస్తున్నాము. మధ్యాహ్న భోజన పథకం అమలు ఇదివరలో 8వ తరగతి వరకే వుండేది. ఇప్పుడు దానిని 10వ తరగతి వరకు పెంచాలని నిర్ణయించాము. వంద శాతం వరకు విద్యార్థులఎన్‌రోల్‌మెంటు కోసం ఉన్నత పాఠశాలలకు భవనాలు, అదనపు తరగతి గదుల నిర్మాణాలు టీచర్ల నియామకాలు, ఇతర మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నాము. అలాగే పదవ తరగతి పరీక్షా కేంద్రాలలో అవసరమైన ఫర్నిచర్ ఏర్పాటు చేసేందుకు ఈ బడ్జెట్‌లో రు. 50 కోట్లు కేటాయించాము. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే ఆర్థిక సహకారంతో success scheme for universal access and quality at secondary stage అనే ఒక పథకం వుంది. దానిని అమలు చేయటానికి నిర్ణయించాము. దాని కోసం బడ్జెట్‌లో రు. వెయ్యి కోట్లు కేటాయించాము. రెసిడెన్షియల్ స్కూళ్లకు కావలసిన బేసిక్ ఎమెనిటీస్ ఏర్పాటు చేయటం కోసం రు. 400 కోట్లు కేటాయించాము. ఐదు వేల ఉన్నత పాఠశాలలో కంప్యూటర్లను ఏర్పాటు చేయటం కోసం రు. 60 కోట్లు కేటాయించాము. రాజమండ్రి,కడప, నిజామాబాద్,నల్గొండ జిల్లాలలో నాలుగు కొత్త విశ్వవిద్యాలయాలను ఏర్పాటు చేశాము.ఇంకా శ్రీకాకుళం,కర్నూలు,మహబూబ్‌నగర్ జిల్లాలలో కూడా కొత్తగా యూనివర్సిటీలను ఏర్పాటు చేయబోతున్నాము. అంటే అల్టిమేట్‌గా ప్రతి జిల్లాలో ఒక యూనివర్సిటీ వుండాలనేది ప్రభుత్వ లక్ష్యం. ఆ లక్ష్యాన్ని చేరుకోవటానికి ఇంకా ఒకటి, రెండేళ్లు పట్టవచ్చు.

అధ్యక్షా, దశలవారీగా విజయనగరం, పులివెందుల కొండగుట్టలలో ప్రభుత్వ ఇంజనీరింగ్ కాలేజీలను ఏర్పాటు చేశాము. రాబోయే విద్యా సంవత్సరంలో మెదక్ జిల్లాలోని Indian Institute of Technologyలో తరగతులు ప్రారంభమవుతాయి. 21 అంశాల్లో ఐదు సంవత్సరాల Integrated graduation courseలు ఈ సంవత్సరం నుంచేపడుతున్నాము. విద్యార్థులకు ఉపాధి అవకాశాలు పెంపొందించటానికి మూడు విజయనగరం, విశాఖపట్నం, ఆదిలాబాదు జిల్లాలలోని గిరిజన ప్రాంతాలలో ఐదు కొత్త డిగ్రీ కళాశాలలను ఏర్పాటు చేస్తున్నాము. అదేవిధంగా మొన్ననే ముఖ్యమంత్రి గారు రంగారెడ్డి జిల్లాలో ఒక్క డిగ్రీ కాలేజీ కూడా లేదన్న ఉద్దేశంతో అక్కడొక డిగ్రీ కాలేజీని మంజూరు చేశారు. ఆ జిల్లాలోని ఎక్కడో అనువైన ఒక చోట దానిని ఏర్పాటు చేస్తాము.

అధ్యక్షా, ప్రీవియస్ గవర్నమెంటులో Institute of Excellence, Indian School of Banking, Indian Institute of Information Technology వుండేవి. మేం వచ్చిన తరువాత ఈ మూడున్నర సంవత్సరాల కాలంలో 10 ఇన్‌స్టిట్యూట్లు ఏర్పాటు చేయటమైనది. అవిః 1. IIT - Indian Institute of Technology,2.SIBM -Symbiosis Institute of Business Management, 3.TISS -Tata Institute of Social Sciences, 4.BITS, Pilani- Birla Institute of Technology & Science, 5.NMIMS-Narsimonji Institute of Management Studies, 6.XLRI-Xaviour Labour Relations Institute,7.JIT- Jharia Institute of Technology,8. TIFR- Tata Institute of Fundamental Research,9.ITR-Institute of Translation Research,10.IPH- Institute of Public Health.

అధ్యక్షా, ఇక ఎక్స్‌పెండిచర్ విషయానికి వస్తే కంపేరిజన్ గురించి మనవి చేస్తాను. 2000-01లో రు.3799 కోట్లు, 2001-02లో రు.3909 కోట్లు, 2002-03లో రు.3835 కోట్లు...... పెద్దగా తేడా లేకుండా constantగా వున్నది. 2003-04లో రు.4420 కోట్లు...... మొత్తం కలిపి రు. 16,068 కోట్లు గత ప్రభుత్వంలో ఖర్చు చేసింది. మేము అధికారంలోకి వచ్చాక 2004-05లో రు.4503 కోట్లు, 2005-06లో రు.5199 కోట్లు,2006-07లో రు.5385కోట్లు,2007-08లో రివైజ్డ్ ఎస్టిమేట్స్ ప్రకారం రు.8047 కోట్లు,

2008-09లో రు.10,686 కోట్లు ఈ సంవత్సరంలో బడ్జెట్ ప్రొవిజన్ పెట్టుకోవటం జరిగింది. అలాగే విద్య తరువాత వైద్యం........ తమకు కూడా తెలుసు. ఇటీవల జరిగిన జాతీయాభివృద్ధి మండలి సమావేశంలో ప్రధాన మంత్రి గారు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎవరి పాత్ర వారు తీసుకొనికి విద్య, వైద్యానికి ఇతోధిక కేటాయింపులు చేయాలని, కేంద్రం తన బాధ్యతగా తన వంతు సహాయాన్ని అందిస్తుందని ప్రత్యేకంగా స్ట్రెస్ చేయటం జరిగింది. దానిని మనసులో పెట్టుకొని వైద్య సేవలను అందించటం కోసం అనేక బృహత్తరమైన కార్యక్రమాలు దేశంలోని ఏ రాష్ట్రంలోనూ జరగని రీతిలో మన రాష్ట్రంలో చేపట్టడం జరిగింది. గ్రామీణ అత్యవసర రవాణా సేవలను, ఉచిత వైద్య సేవలను రాష్ట్రమంతటికీ విస్తరించి గ్రామీణులకు సులభంగా అందేలా చేస్తున్నాము. ప్రస్తుతం 502 అంబులెన్స్‌లు రోజుకు సగటున 2800 మందికి అత్యవసర వైద్య సేవలందిస్తున్నాయి. అలాగే సత్యం ఫౌండేషన్ వారి సహకారంతో ఆరోగ్య సమస్యలకు సలహాలు అంటే టెలిమెడిసిన్ అంటారో ఏమోఫోన్ నెంబర్ 104కు చార్జ్ లేకుండా ఫోన్‌చేయవచ్చు. అలా ఫోన్ చేయటం ద్వారా ప్రాథమిక జబ్బులు అంటే డయేరియా, ఫీవర్, హెడేక్ లాంటి జబ్బుల గురించి చెబితే దానికి అవసరమైన మందులను ఆన్‌లైన్ ద్వారానే ప్రిస్క్రైబ్ చేస్తారు. ఆ విధంగా సూచించటానికి 24 గంటలూ ఒక డాక్టరో లేక స్టాఫ్ నర్సో వుంటారు. వారు ప్రిస్క్రైబ్ చేసిన మందులు వారు వాడమన్నన్ని రోజులు వాడిన తరువాత కూడా తగ్గకపోతే మళ్లీ వాళ్లు చెప్పిన రొజున ఫోన్ చేసి ఆ విషయాన్ని చెబితే మళ్లీ వాళ్లు ఆ మందుల విషయంలో మార్పులు చేస్తారు. అలాగే ప్రసూతి, శిశువుల పెరుగుదల, ప్రాణాంతక వ్యాధులకు సంబంధించి గ్రామీణ ప్రాంతాలలో అవగాహన కల్పించటానికి సరైన వైద్య సేవలు అందించటం కోసం ఆరోగ్య మిషన్ పథకాల క్రింద సంచార వైద్య కేంద్రాల ద్వారా fixed day health సర్వీసులనందించటానికి నిర్ణయం తీసుకున్నాము.

మ.1.20

అధ్యక్షా, నిరుపేదలలో చాలా కాలంగా అనేక రకాల వ్యాధులతో ఇబ్బంది పడుతున్న వాళ్లున్నారు. అటువంటి వ్యాధులను రూపుమాపడానికి ' రాజీవ్ ఆర్యో శ్రీ ' అనే పథకాన్ని అక్టోబర్ నాటికి రాష్ట్రమంతటా విస్తరిసున్నాం . ఇప్పుడు అమలవుతున్న జిల్లాలు మీకు తెలుసు . ఏ వైట్ కార్డు హోల్డర్ అయినా సరే, ఒక్క పైసా కూడా తను బీమా కు ఖర్చు చేయకుండా , ఛార్జీలు లేకుండా రూ. 2 లక్షల వరకు చికిత్సను పొందవచ్చు . కార్డు హోల్డర్‌గానీ, ఆ కుటుంబంలో ఎవరైనా సరే ఏదో ఒక తీవ్రమైన వ్యాధితో అంటే ఛాతీ గానీ, కిడ్నీలు గానీ , క్యాన్సర్ లాంటి 270 రకాల రుగ్మతలకు చికిత్స పొందే అవకాశం వుంటుంది. కార్పోరేటు ఆసుపత్రుల్లో ఆ కార్డే పాస్. దానికి సంబంధించి ప్రభుత్వం ఈ సంవత్సరం బడ్జెటులో రూ. 450 కోట్లు కేటాయించడం జరి గింది. అలాగే హైదరాబాదులోని నిమ్స్ సూపర్ స్పెషాలిటీ మరియు Truama బ్లాక్స్‌ను నిర్మించడం జరుగు తుంది. బీబీ నగర్ దగ్గర గల రంగాపూర్‌లో నిమ్స్ విశ్వవిద్యాలయ క్యాంపస్‌ను అభివృద్ధి చేస్తున్నాం . దానికి 150 ఎకరాల భూమిని కూడా ఇవ్వడం జరిగింది. ఇంతకు ముందే చెప్పాను, ఒంగోలు, హైదరాబాదు, శ్రీకా కుళం జిల్లాలలో కొత్తగా మెడికల్ కళాశాలలు వస్తున్నాయని. ఆదిలాబాదు, శ్రీకాకుళం జిల్లాలలో మెడికల్ కాలేజీలు మాత్రమే కాదు, నర్సింగ్ కాలేజీలు కూడా ఏర్పాటు చేస్తున్నాం . కర్నూలు, గుంటూరు, వరంగల్ లో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్‌ను అభివృద్ధి పరుస్తున్నాం .

అధ్యక్షా, హెల్త్ మీద ఎక్స్‌పెండిచర్‌ను చూస్తే - 2000-01 లో రూ.1361 కోట్లు, 2001 -02 లో రూ.1433 కోట్లు, 2002-03 లో రూ.1336 కోట్లు, 2003-04 లో రూ. 1452 కోట్లు, మొత్తం రూ. 5582 కోట్లు ఖర్చు చేశారు. అయితే మేము అధికారంలోకి వచ్చిన తర్వాత 2004-05 లో రూ. 1493 కోట్లు, 2005-06 లో రూ. 1625 కోట్లు, 2006-07 లో రూ. 1870 కోట్లు, 2007-08 లో రివైజ్డ్ ఎస్టిమేట్స్

ప్రకారం రూ. 2726 కోట్లు ఖర్చు చేయడం జరిగింది. 2008-09 లో రూ. 3369 కోట్లు ఖర్చు పెట్టబో తున్నాం .

సమగ్రమైన రూరల్ డెవలప్‌మెంటు కోసం చాలా పెద్ద ఎత్తున కార్యక్రమాలు తీసుకుంటున్నాం . బహుశా చాలా సమయం అయి వుంటుంది, ఈ డేటా అంతా మాదగ్గర వుంది, ఎందుకు మమ్ములను విసిగి స్తారు అనే భావన గౌరవ సభ్యుల్లో వుంటే, దాన్ని ప్రక్కన పెట్టి పెద్దలు మాట్లాడిన వాటికి, అన్నింటికి కాకపో యినా కొన్నింటికైనా సమాధానం చెప్పడానికి ప్రయత్నిస్తాను, క్లుప్తంగా చెబుతాను.

పట్టణాల అభివృద్ధి కోసం చర్యలు తీసుకుంటున్నాం . నీటిసరఫరా, పారిశుద్ధ్యం, మురికి వాడల సమగ్రాభివృద్ధి, గృహ సౌకర్యంతోబాటు, ఘన వ్యర్థ పదార్థాల నిర్వహణ, ఇతర మౌలిక సదుపాయాల అభివృద్ధి కొరకు అన్ని పట్టణాలలో ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటున్నాం . జవహర్‌లాల్ నెహ్రూ నేషనల్ అర్బన్ రెన్యూ వల్ మిషన్ క్రింద రూ. 8340 కోట్ల తో 208 ప్రాజెక్టులు మంజూరు అయ్యాయి. గత మూడు సంవత్సరా లలో 41 నీటిసరఫరా స్కీములు రూ. 368 కోట్ల ఖర్చుతో పూర్తి అయ్యాయి. రోజువారీ తలసరి నీటిసరఫరా 63 లీటర్ల నుంచి 85 లీటర్లకు పెంచడం జరిగింది. రానున్న రెండు సంవత్సరాలలో రూ. 2175 కోట్ల అంచనా వ్యయంతో 85 నీటిసరఫరా స్కీములను కొత్తగా చేపట్టబోతున్నాం .

హైదరాబాదు నగరంలో ట్రాఫిక్ సమస్యను పరిష్కరించే నిమిత్తం రూ. 8482 కోట్ల అంచనా వ్యయంతో హైదరాబాదు మెట్రో రైలు ప్రాజెక్టు చేపట్టబోతున్నాం . జంట నగరాలకు కృష్ణా నది నుంచి నీటిసర ఫరా కోసం రెండో ఫేజును రూ. 1082 కోట్ల అంచనా వ్యయంతో పూర్తి చేయబోతున్నాం . పట్టణ ప్రాంతా లలో రోడ్ల మరమ్మత్తుల కోసం రూ. 200 కోట్లు కేటాయించడం జరిగింది. హౌసింగ్ గురించి నేను చెప్పనక్క ర్లేదు. ఈ రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. అయితే దీంట్లో సౌకర్యాలు బాగా లేవని, నిన్న గఫూర్‌గారు మాట్లాడుతూ క్యాలిటీ అక్కడక్కడ బాగా లేదని అన్నారు. బహుశా వారు జనరలైజ్ చేసి చెప్పారని అనుకోను. ఇంత పెద్ద ఎత్తున massive programme తీసుకున్నపుడు ఎక్క డైనా లోపాలుంటే వుంటాయి. వాటిని అధికారుల దృష్టి కి గానీ, మా దృష్టికి గానీ తీసుకొస్తే తగు నివారణా చర్యలు తీసుకుంటాం . డబ్బు ఇచ్చి ఆ డబ్బు వృధా అవుతుంటే తెలిసీ కూడా కళ్లు మూసుకుని కూర్చోనవ సరం లేదు. తప్పకుండా బాగు చేయడానికి నివారణా చర్యలు తీసుకుంటామని మనవి చేస్తున్నాను.

ఇక రిక్రూట్‌మెంట విషయానికి వస్తే - ఇప్పటి వరకు రిక్రూట్‌మెంట్ ఎలా జరిగింది, రిక్రూట్‌మెంట్ through APPSC. 1999 నుంచి 2004 వరకు గ్రూప్ -1 సర్వీసెస్‌లో 360 మంది, మేము వచ్చిన తర్వాత 2004 జూన్ తర్వాత 408 మంది, గ్రూపు- II సర్వీసెస్‌లో గత నాలుగేళ్లలో 1781 మంది, ఈ నాలుగు ఏళ్లలో 2931 మంది, స్పెషల్ రిక్రూట్‌మెంట్ 1478 మరియు 6999 మంది మొత్తం కలిపితే మా పీరియడ్‌లో 10338 మంది, వారి పీరియడ్‌లో 3619 మందిని రిక్రూట్ చేయడం జరిగింది. Recruitment other than APPSC - State Level Police Recruitment Board ద్వారా వారి పీరియడ్‌లో 2352 మంది, మేము ఇప్పటి వరకు 24259 మందిని రిక్రూట్ చేయడం జరిగింది, ఇంకొక 11 వేల పోస్టు లకు మంజూరు ఇచ్చాం . త్వరలో రిక్రూట్ చేయవలసిన అవసరం వుంది. డిపార్టుమెంట్లకు సంబంధించి డిపిసి లో వారి పీరియడులో 5290 మంది, మా పీరియడులో 14365 మంది , అలాగే డిస్ట్రిక్ట్ సెలెక్షన్ కమిటీ ద్వారా అక్కడ 25, మా పీరియడులో 403మంది, మెరశి 7667 వారి పీరియడ్‌లో, మాపీరియడ్‌లో 39027

మంది, అన్నీ కలిపితే గ్రాండ్ టోటల్ 11286 మంది 1999-2004 వరకుంటే ఈ నాలుగేళ్ల కాలంలో 49365 మందికి అవకాశం కల్పించాం .

అధ్యక్షా, ఇటీవల 'రాజీవ్ ఉద్యోగ శ్రీ ' అనే పథకం పెట్టాం . చదువు మానేసిన వారికి, పదో తరగతి ఫెయిల్ అయిన వారో, స్కూలుకు పోకుండా వున్న వారితో సహా వారికి అభిరుచి వున్న రంగంలో షార్ట్‌టైము ట్రెయినింగు ఇచ్చి ప్లేసుమెంటు కల్పిస్తున్నాం . కొన్ని మల్టీ నేషనల్ కంపెనీలు గానీ, పెద్ద పెద్ద కంపెనీలకు గానీ వారికి క్వాలిఫైడ్ అయిన పీపుల్ వారి ట్రేడులో కావలసిన మనుష్యులు లేరు. మరొక చోట ఉద్యోగం లేకుండా అలమటిస్తున్న వాళ్లున్నారు. ఈ రెండింటి మధ్య లింకుగా ఉండాలని రాజీవ్ ఉద్యోగ శ్రీ పేరుతో 3.02 లక్షల మందికి ఉపాధి అవకాశాలు కల్పించాం . ఏ కంపెనీ అయినా కొత్త టెక్నాలజీతో వస్తే, ఆ టెక్నాలజీ ఇదివరలో మన దేశంలో లేకపోతే , వాళ్లే ట్రెయినింగ్ ఇస్తారు, 100, 150 మందిని వారికి అప్పగిస్తాం, వారికి కావలసిన ట్రెయినింగ్ ఇచ్చి, ట్రెయిన్డ్ పీపుల్‌ను తీసుకుని నేరుగా ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతోంది. ఉపాధి అవకాశాలు కల్పించడానికి ఎన్ని రకాలుగా అవకాశాలుంటే అన్ని రకాలుగా ప్రయత్నం చేస్తున్నామని వినయపూర్వకంగా మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, బహుశా వారికి ఇది కర్ణాటక సంగీతంలా ఉంటుంది. వారి ప్రసంగంలో కొన్ని ప్రధానమైన బాణాలు గానీ, ఆరోపణలు గానీ కొన్ని చేశారు. ఎల్లంపల్లి(శ్రీపాదసాగర్ ప్రాజెక్టు) ప్రాజెక్టుపై దేవేందర్‌గౌడు గారు చాలా లోతుగా, చాలా వివరణతో, ఒక రకంగా భయం వేసేలా మాట్లాడారు. ఆ ప్రాజెక్టుకు సంబంధించి లోకాయుక్త దగ్గర రిపోర్టు ఉంది, ఎందుకు ఆ రిపోర్టును సభలో పెట్టించరు, మీకు నిజాయితీ ఉంటే పెట్టించండని వారు అడిగారు. పెట్టిద్దాం . దానికి కొట్టుకోనక్కర్లేదు, తిట్టుకోనక్కర్లేదు, కూర్చుని మాట్లాడుకుని సజెస్ట్ చేయండి. ఏ మార్గంలో లోకాయుక్త దగ్గర నుంచి రిపోర్టు ను గవర్నమెంటు తెచ్చుకో వాలో చెప్పండి. ఒక ప్రక్క హైకోర్టు స్టే ఇచ్చి వుంటే మనం ఏమి చేయాలి, హైకోర్టులో స్టే ను వెకేట్ చేయించ డానికి ప్రయత్నం చేద్దామా ఏమి చేయాలో పాజిటివ్‌గా ఆలోచించి తెప్పిద్దాం . నాకు అభ్యంతరం లేదు. ప్రజల ముందు ఉంచుదాం . అలాగే గత ప్రభుత్వ హయాంలో సోమశేఖర కమిషన్ వేశారు. ఎక్స్‌టెన్షన్ కూడా ఇచ్చారు. వారి నివేదిక పూర్తయి ప్రభుత్వానికి అందజేయబోతున్న తరుణంలో , కోర్టుకు వ్యవహారాన్ని తీసుకెళ్లి అడ్డుపుల్ల వేసి దాన్ని వెలుగు చూడకుండా చేశారు.

మ. 1.30

సభ్యులు జనార్ధన రెడ్డి గారు డిల్లీ వెళ్లారు. ఆయన ఒక ఆర్డర్ తీసుకొస్తే దానిని కూడా ఇంప్లిమెంట్ కానివ్వలేదు. నేను ఈ రెండిటికీ ముడి పెడదామని పెద్దలు దేవేందర్ గౌడ్ గారితో అంటున్నాను. ఎల్లంపల్లిది ఎట్లా తెచ్చుకోవాలనేది, వారి సలహాతో నేను చేస్తాను. సోమశేఖర కమీషన్ నివేదికకు నేను తోడ్పాటు ఇస్తాను, దానిని బయటకు తెప్పిద్దాము. రెండింటినీ బయటకు తీద్దాము. అప్పుడు, ఎవరు మంచి వాళ్లో ఎవరు చెడ్డవాళ్లో తెలుస్తుంది. అంతేకాదు, ఐ.యం.ఎఫ్.ఎల్ మీద విజిలెన్స్ కమీషన్ నుండి ఒక రిపోర్ట్ వచ్చింది. దాని మీద ఒకరు పబ్లిక్ ఇంట్రస్ట్ లిటిగేషన్ వేశారు. పబ్లిక్ ఇంట్రస్ట్ లిటిగేషన్‌తో ఏ.సి.బి చేత ఎంక్వయిరీ చేయించమని అన్నారు. ఆ ఎంక్వయిరీ జరగకుండా ఎవరు కోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకున్నారు, వారు కాదా?

అధ్యక్షా, ఎన్.టి రామారావు గారు ముఖ్యమంత్రి గా ఉన్న రోజులలో ద్రోణంరాజు సత్యనారాయణ గారు రెండు రిట్‌పిటీషన్లు వేశారు. ఇప్పుడు ద్రోణంరాజు సత్యనారాయణ గారు లేరు, ఎన్.టి. రామారావు గారు

కూడా మన మధ్యలో లేరు. సత్యనారాయణ గారు సహజమైన మరణం పొందారు, ఎన్.టి. రామారావు గారు మానసిక వ్యథతో మనకు దూరం కావడం జరిగింది. ఆ రెండు రిట్ పిటీషన్లు కూడా ........

(తెలుగుదేశం పార్టీకి చెందిన శ్రీ డి. నరేంద్రకుమార్ చే అంతరాయం)

నువ్వు తరువాత మాట్లాడవయ్యా! నేను కాదనడం లేదు.

(తెలుగుదేశం పార్టీకి చెందిన శ్రీ డి. నరేంద్రకుమార్ చే అంతరాయం)

నరేంద్రకుమార్! నువ్వు ఏదైనా మాట్లాడితే అది నలుగురూ మెచ్చుకునేటట్లు ఉండాలి.

శ్రీ డి. నరేంద్రకుమార్: మీ వయసుకు తగ్గట్లు మీరు మాట్లాడండి.

శ్రీ కె. రోశయ్య: దయచేసి కూర్చోండి. నా వయసుకు తగినట్లు నేను చాలా మర్యాదగా వ్యవహరిస్తున్నాను. మీలాగ ప్రతిరోజు సీట్లలో నుండి లేచి పోడియం వద్దకు వచ్చి స్పీకర్ గారికి హుకుం జారీ చెయ్యడం, సభా కార్యక్రమాలకు అడ్డు రావడం లాంటివి నా జీవితంలో నేర్చుకోను, ఇంకొక జన్మ ఎత్తినా నేర్చుకోను. అందరూ చూస్తున్నారు. నాకు నువ్వు పాఠాలు చెప్పేవాడివా? కూర్చో వయ్యా! దేవేందర్ గౌడ్ గారు! మీరు చెప్పండి. మీరు ఆరోపణలు చేస్తుంటే మేము నోరుమూసుకొని కూర్చున్నాము. ఇప్పుడు మేము జవాబు చెప్పక్కర్లేదా? వాస్తవాలు చెప్పే అధికారం మాకు ఉంది.

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే అంతరాయం)

నరేంద్రకుమార్! కూర్చో. నీకు అవకాశం వచ్చినప్పుడు నువ్వు మాట్లాడు. అధ్యక్షా, I want the House to be in order.

అధ్యక్షా, అనవసరంగా రెచ్చగొడుతున్నారు. ఎన్.టి. ఆర్ గారు వైస్రాయ్ హోటల్‌కి వస్తే ఆయన పై చెప్పులు విసిరిన మాట మరచిపోయారా?

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి తీవ్ర అంతరాయం)

అధ్యక్షా, నేను ఇందాకే చెప్పాను.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి తీవ్ర అంతరాయం)

MR. SPEAKER: Please sit down. మీరు క్లారిఫికేషన్స్ అప్పుడు మాట్లాడండి.

శ్రీ కె. రోశయ్య: వాళ్లు అర్థం చేసుకోలేరని నాకు తెలుసు. ప్రభుత్వం ఏమి చేస్తుందో చెబుతున్నాను. మాటకు మాట చెబితే వినే సహనం లేకపోతే ఎట్లా? దేవేందర్ గౌడ్ గారు! ...............

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి తీవ్ర అంతరాయం)

MR. SPEAKER: Narendra Kumar garu, please sit down. That is enough మీరు క్లారిఫికేషన్స్ అప్పుడు అడగండి. మీకు ఛాన్స్ వస్తుంది.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి తీవ్ర అంతరాయం)

At every point you cannot....... మినిస్టర్ గారిని పూర్తి చెయ్యనివ్వండి. క్లారిఫికేషన్స్ అప్పుడు మీరు అడగండి. That is enough. Please sit down. This is not good. I am advising you. Please sit down. Will you please take your seat? క్లారిఫికేషన్స్ అప్పుడు అడగండి. This is the deliberate way of disrupting the House. Now, please sit down. క్లారిఫికేషన్స్‌కి మీకు అవకాశం ఉంటుంది. కూర్చోండి. ఫైనాన్స్ మినిస్టర్‌ని కంప్లీట్ చెయ్యనివ్వండి.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, వయసు పెరిగిందని నేను గొప్పవాడిని అనుకోవడం లేదు. వారి దగ్గర నుండి నేర్చుకోవలసి వస్తే నేను తప్పకుండా నేర్చుకుంటాను. అందరూ నేర్చుకోవలసింది ఒకటే. ఒకరు మాట్లాడుతున్నప్పుడు, రెండవ వారు అడ్డుతగలకూడదు.

మీరు మాట్లాడుతున్నప్పుడు, ఆరోపణలు చేస్తున్నప్పుడు ఎవరైనా అడ్డం వచ్చారా? ఇది ధర్మమా? తరువాత మీరు అవకాశం తీసుకొని మీ ఇష్టం వచ్చినట్లు మాట్లాడండి. ఎవరో స్వర్గీయుల గురించి మాట్లాడాను. మీకు ఇష్టం లేకపోతే "రోశయ్య" చచ్చిపోయాడు అని మాట్లాడండి. ఎవరు వద్దంటారు?

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే తిరిగి అంతరాయం)

మీ సభ్యత, సంస్కారం నాకు తెలుసు కాబట్టే చెబుతున్నాను. కూర్చోమని చెబుతున్నాను.

అధ్యక్షా, రెండు రిట్ పిటీషన్లు వేశారు. ఒక రిట్ పిటీషన్‌కి సంబంధించి ఫుల్ బెంచ్ తీర్పు ఏమి ఇచ్చిందంటే, ఇది మేము జోక్యం చేసుకునేది కాదు, ఆనాడు ముఖ్యమంత్రి గా ఉన్న రామారావు గారిని , ఈ ఆరో పణలను ఎలా పరిష్కరించుకుంటారో మీకే వదిలేస్తున్నామని అన్నారు. అది పెద్ద ఇంపార్టెంట్ విషయం కాదు. దాంట్లో కామెంట్స్ చదవడానికి కూడా ప్రయత్నం చెయ్యను. రెండవ రిట్ పిటీషన్‌లో, 192 అలిగేషన్స్ పెడితే, ఫుల్ బెంచ్ వారు చూచి, 7 ఇన్‌స్టెన్స్‌స్‌లో ప్రైమాఫెసీ కేసు ఉంది, మిగిలిన వాటిలో లోతుగా వెళ్లి చూడడానికి అవకాశం లేదని చెప్పారు. దాంట్లో ఒక కామెంట్ ఏమిటంటే, వీటిలో ప్రైమఫెసీ ఉందని అన్నారు. ప్రతివాదులుగా ఉన్నటువంటి వారు పొలిటికల్ వెండెట్టతో వేశారంటే, కోర్టు దాని పై కూడా వ్యాఖ్యానం చేసింది. పొలిటీషియన్ అయినప్పటికీ, కాంగ్రెస్ వాది అయినప్పటికీ, మనిషి ఎవరని కాదు, అతను చేసిన అలిగేషన్‌లో సరుకు ఉందా లేదా అని చూస్తామని వేశారు. హైకోర్టు తీర్పు ఇచ్చిన తరువాత స్టే ఇవ్వమని అడిగారు. కాని ఇవ్వలే దు. సుప్రీంకోర్టుకు వెళ్లారు. సుప్రీంకోర్టులో కూడా స్టే ఇవ్వలేదు. కాని, అడ్మిట్ చేసుకున్నారు. వారు పరమపదించారు, వారి గురించి వేరేగా వ్యాఖ్యానించడం మంచిది కాదు. నేనేమంటున్నానంటే, సుప్రీంకోర్టులో స్టే రాలేదని తీవ్రమైన ఆరోపణలు వస్తే, ఆనాడు ప్రభుత్వం ఎలా వ్యవహరించింది? చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడు చాలా ఆరోపణలు వచ్చాయి. బయటి ఆరోపణలు వదిలేశారు వాళ్లు.

అధ్యక్షా, మన ఎల్లంపల్లి కేసులో CAG ఒక పేరాగ్రాఫ్‌లో కామెంట్ చేశారు. అది చాలా విపరీతమైన కామెంట్‌గా తీసుకొని...

నిన్న మొన్న కాదు, నేను ఇంతకు ముందే చెప్పాను. A review of February, 2007 shows that the estimates disclosed,

(తెలుగుదేశం పార్టీకి చెందిన శ్రీ టి. దేవేందర్ గౌడ్ చే అంతరాయం)

మీరు చెప్పిందేనండి! that even the revised estimate had been inflated by Rs.349.85 crore అధ్యక్షా, ఇది వినాలి, extending unintended benefit to the contractor as detailed below.

Had the revised estimate been properly prepared, the contractor would not have been qualified as the tender premium would have exceeded 5%. అధ్యక్షా, unintended benefit కాంట్రాక్టర్‌కి వచ్చింది అనేది ప్రధానంగా గుర్తుపెట్టుకోవాలి. అదే C&AG Reportలో March 31st, 2000.. దాంట్లో ఏమి చెప్పారంటే, in the revised cost estimate, an economically unviable project was shown as a viable project by overestimating the revenue and underestimating the cost of generation. The rates of the civil works were revised contrary to the terms of agreement resulting in undue benefits సార్ తమరు కూడా వినాలి. resulting in అక్కడేమో అనింటెండెడ్, ఇక్కడేమో అన్‌డ్యూ బెనిఫిట్ to the contractor. Unsuitable civil construction machinery was procured resulting in idle investment in spite of the advice by the funding agency. The electrical equipment was procured 4-6 years in advance resulting in loss of interest on idle investment. Substantial payments were made towards interest, demurrage due to failure to clear the imported equipment.

మ.1.40

అధ్యక్షా, శ్రీశైలం ఎడమ గట్టు కాల్వలో ఎలక్ట్రికల్ స్కీం ఉంది. The Board prepared the Project Report for installation of 9x110 MW reversible pump turbine motor generator units in April 1985 at an estimated cost of Rs.370.80 crore. కేంద్ర జలవనరుల సంఘం ఏమి చెప్పిందంటే ఈ ప్రాజెక్టు నిర్మాణ ఖర్చు 378.80 కోట్ల రూపాయలు కాదు 418 కోట్ల రూపాయలవుతుందని చెప్పారు. కేంద్ర జలవనరుల సంఘం, సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ బేసిస్ గా నాలుగు వందల పద్దెనిమిది కోట్ల రూపాయలు అవుతుందని చెప్పారు. In December, 1998, M/s. Electric Power Development Corporation International, EPDCI, Japan, the Consultant suggested installation of six units of 150 MW each of reversible type pump turbine motor generating units instead of 9 units of 119 MW each originally envisaged. This necessitated the changes in lay out of main generating equipment and revision in project cost to Rs.418 crore in 1986. ప్రాజెక్టు వ్యయం నాలుగు వందల పద్నాలుగు కోట్ల రూపాయలు కాదు రు.1166.66 కోట్లు అని చెప్పింది. The Project cost increased from Rs.418 crore in 1986 to ultimately Rs.2324.55 crore in the year 1996-97; the year the first unit of the project was for commissioning in July. As per the audit report, the first unit is proposed to be commissioned in November. ఇవన్నీ చదవక్కరలేదు. దీనిలో 1397.26 లక్షల ఒరిజినల్ ఎస్టిమేట్ కంటే పెంచి.............

(శ్రీ కె.సుబ్బారాయుడు నుంచి అంతరాయం)

శ్రీ కె.సుబ్బరాయుడుః ఎవరి టైంలో అగ్రిమెంట్ చేశారు? దాని వలన ఏమైనా ఫ్రాడ్ జరిగిందా?

శ్రీ కె.రోశయ్యః సుబ్బరాయుడుగారూ కొంచెం దయచేసి కూర్చోండి. దానివలన ఏమైనా ఫ్రాడ్ జరిగిందా అంటున్నారా?

(మీ ప్రభుంత్వ హయాంలోనే అగ్రిమెంట్ జరిగింది అని శ్రీ కె.సుబ్బరాయుడు అన్నారు)

మరలా ఏదైనా అంటే బాధపడతారు. ఇలా అంతరాయం కలిగించడం పద్ధతి కాదు. ఫ్రాడ్ జరిగింది. In the revised cost estimate, an economically unviable project was shown as a viable project by overestimating the revenue and underestimating the cost of generation. The rates for civil works were revised contrary to the terms of agreement resulting in undue benefit to the contractor. సీఏజీ చెప్పిన మాట చెబుతున్నాను. resulting in undue benefit to the contractor.

(శ్రీ కె.సుబ్బారాయుడు నుంచి అంతరాయం)

అన్‌డ్యూ అంటే అర్థం ఏమిటో కూడా చెబుతాను.

(తెలుగుదేశం సభ్యులు తమ సీట్లనుంచి లేచి నిలబడ్డారు)

more than you think is reasonable or necessary, excessive, they are taking undue advantage of the situation. This is in Oxford Dictionary. అందువలన నేను మనవి చేసేదేమంటే మీరు దయచేసి కొంచెం మర్యాదగా కూర్చోండి.

(శ్రీ కె.సుబ్బారాయుడు నుంచి అంతరాయం)

సుబ్బరాయుడుగారూ, ఇట్లా మీరు అరవడం మొదలుపెడితే నేను కూడా మాట్లాడవలసి వస్తుంది. అప్పుడు మీకు చాలా కష్టమవుతుంది కావున మీరు దయచేసి కూర్చోండి.

(అంతరాయం)

మీరు ఒక మాట అంటే నేనొక మాట చెప్పవలసి వస్తుంది. నా దగ్గర అర డజను ఉదాహరణలు ఉన్నాయి. ఒక్క దానిని కంపారిటివ్‌గా చెప్పాను. మొత్తం కలిపితే ప్రాజెక్టు వ్యయం 3440.12 కోట్ల రూపాయలకు పెరిగింది. 418 కోట్ల రూపాయలు ఎక్కడ, 3440 కోట్ల రూపాయలు ఎక్కడ? కాగ్ రిపోర్టులో చాలా స్పెసిఫిక్‌గా అన్‌డ్యూ అని అన్నారు. అన్‌డ్యూ అంటే ఏమిటో చదివి వినిపించాను. వారు ప్రభుత్వంలో ఉన్నంతవరకు ఈ కేసు పరిశీలన వచ్చేసరికి అనగా పీఏసీ ముందు గానీ, అధికారులు రీకన్సిలియేషన్ చేసే దానికి ప్రయత్నం చేస్తారు. వారు దిగిపోయిన తరువాత కూడా వారి సక్సెసర్‌గా వచ్చిన రాజశేఖరరెడ్డిగారి హయాంలో ముందుకు వచ్చింది. మీరు ఒకవేళ ఒప్పుచేశారో, తప్పు చేశారో మీకు తెలుసు. ఈ ప్రభుత్వం కూడా దానిని డిఫెండ్ చేయవలసి వస్తుంది. ప్రభుత్వ ఫంక్షనింగ్ అలా ఉంటుంది.

(1989 నుంచి కాంగ్రెస్ ప్రభుత్వమే రాష్ట్రంలో అధికారంలో ఉంది.)

కేశవ్, బాగా చదువుకున్న వాడిని, ఇలా మాట్లాడితే ఎట్లా? మీరు రన్నింగ్ కామెంట్రీ చేయడం పనికి రాదు. దయచేసి ప్రతి ఒక్కరికి..........

MR.SPEAKER: Let me set the record straight. Constant interruptions are not good. వారి నుంచి పూర్తి రిప్లై వచ్చిన తరువాత you will be given opportunity. This is not fair. ఆర్థిక మంత్రిగారు వివరంగా మాట్లాడిన తరువాత మీరు మాట్లాడవచ్చు.

(శ్రీ టి.దేవేందర్‌గౌడ్ మైక్ ఇవ్వాలని కోరారు)

వివరంగా రిప్లై వచ్చిన తరువాత on specific instances, he is trying to respond. మీరు చెప్పిన విషయాలపైన మాట్లాడుతున్నారు.

(శ్రీ ఎం .ఏ.గపూర్‌నుంచి అంతరాయం)

గపూర్‌గారూ, మీరు కూడా ఇలా మాట్లాడితే ఎలా? వారు రెస్పాండ్ అవుతున్నారు. Let him complete.

శ్రీ ఎన్.కిరణ్‌కుమార్ రెడ్డి (వాయల్పాడు): అధ్యక్షా, పీయూసీలో నేను కూడా సభ్యునిగా ఉన్నాను. అది పూర్తిగా వారి హయాంలోనే జరిగింది. దీనిలో స్పష్టంగా మేం 418 కోట్ల రూపాయలకు మంజూరు చేస్తే మీరు 3440 కోట్లకు ఎందుకు చేశారు? అది మీరే చేసింది. అది కూడా 1398 కోట్ల రూపాయలు లాస్ ఆఫ్ ఇంటరెస్ట్ ముందు కొన్నదానికి loss of generation charges, insurance problem.1398 కోట్ల రూపాయలు ఈ ఒక్కదానిలోనే వచ్చిందని కాగ్ చెప్పడం జరిగింది. కాంట్రాక్టరుకు అన్‌డ్యూ బెనిఫిట్ చేశారని స్పష్టంగా చెప్పింది. నేను పీయూసీ కమిటీలో సభ్యుడిని. మీరు అధికారంలో ఉన్నప్పుడు చేసిన పొరపాట్లను కూడా డిఫెండ్ చేయవలసి వచ్చి చేశాం. ఈ ప్రభుత్వం ఇప్పుడు కొనాల్సి వస్తే ఇంకా ఎక్కువ ఖర్చు వస్తుందని చెప్తే సరేనని డ్రాప్ చేయడం కూడా జరిగింది. మీ ప్రభుత్వం కాగ్ రిపోర్టుకు ఇంత ప్రాధాన్యత ఇచ్చింది. ఆ రిపోర్టును పీఏసీ గానీ, పీయూసీ గానీ చేయాల్సిన బాధ్యత కమిటీ సభ్యులపైన ఉంటుంది. అటువంటి పొరపాట్లు జరిగితే అధికార్లను నిలదీయాల్సిన బాధ్యత ఉంటుంది. C&AG is not a Bible. C&AG is not the Gita. It is only an observation. అబ్జర్వేషన్ మాత్రమే. సరిగా ఉందా, లేదా, ఆ అధికార్లు పొరపాటు చేశారా అనేది కమిటీ సమీక్షించవలసి ఉంటుంది.

(శ్రీ పి.కేశవ్‌నుంచి అంతరాయం)

శ్రీ కె.రోశయ్య: మిమ్మల్ని పొమ్మని నేను కంపెల్ చేయను. నాకు ఆ హక్కు లేదు. నిశ్శబ్దంగా కూర్చోవలసిందిగా కోరుతున్నాను. కూర్చోను అంటే అది మీ ఇష్టం. మేం కూర్చోము, అడ్డగిస్తాం, మాట్లాడకుండా చేస్తామంటే సబబు కాదు, ధర్మం కాదు.

(శ్రీ కె.సుబ్బరాయుడునుంచి అంతరాయం)

సుబ్బరాయుడు గారూ, ప్రతి రోజు మీ సీటులోనుంచి లేచి కారిడార్‌లోకి వచ్చి కేకలు వేయడం పద్ధతి కాదు. మీరు చాలా ఎత్తుకు ఎదగాలి, చాలా కాలం పరిపాలన చేయాలి.

మ. 1.50

అధ్యక్షా, ఇప్పుడు కాగ్ రిపోర్టు కంట్రోలు మీద నేను కంక్లూషన్‌లో ఏం చెప్పాను? మీ కాలంలో జరిగినట్లుగానే కంట్రోలరు అండ్ ఆడిటర్ జనరల్ ఆయన అబ్జర్వేషన్‌లలో వున్నాయని ఇదివరకే చెప్పాను. ఎల్లంపల్లి కానివ్వండి, ఇంకొకదానిమీద కానివ్వండి అది ఫైనాలిటీ కాదు. ఒకసారి జనార్ధనరెడ్డి గారు నన్ను ఎక్స్‌ప్లెయిన్ చేయమంటే, గుర్తుందో లేదో గౌడ్ గారూ... నేను ఎక్స్‌ప్లెయిన్ చేసాను, ఏమని చేసాను? ఇది ఒక అబ్జర్వేషన్ మాత్రమే దానిపైన పబ్లిక్ అకౌంట్స్ కమిటీ వుంటుంది, ఈ ఐటమ్స్ అన్నీ కూడా cullout చేసి డిపార్టుమెంటల్ ఆఫీసర్లను ఒకవైపున, ఏ.జీ.ని మరొకవైపున కూర్చోబెట్టుకొని చర్చలు చేస్తారు, పబ్లిక్ అకౌంట్స్ కమిటీలో ఒక్క సభ్యుడు కాదు, 15, 16 మంది వుంటారు. వీరందరూ విన్న తరువాత, ఆఫీసర్లు ఇచ్చే సమాధానాలు సంతృప్తికరంగా వుంటే ఆ ఐటమ్ డ్రాప్ చేస్తారు, లేకపోతే అసంతృప్తికరంగా వుండి వాళ్ల సమాధానాలు సరిగ్గా లేదంటే they will make a report to the State Legislative Assembly, అసెంబ్లీ తీర్మానం చేస్తుంది, ఛైర్మన్ ప్రతిపక్షాలకు సంబంధించిన వారు ఉండటం సాంప్రదాయంగా వస్తూ వుంది. అలాగే నేనేం చెప్పాను? ఇదివరలో జరిగినటువంటి రు. 418 కోట్లు, రు. 3,440 కోట్లు అయినా, ఆడిట్ అబ్జెక్షన్ అట్లా వున్నా, విచారణకు వచ్చే సరికి మేము గవర్నమెంట్‌లో వుండి, మేము డిఫెండ్ చేస్తున్నామని చెప్పానా,

వ్యతిరేకిస్తున్నామని చెప్పానా? అలాగే గవర్నమెంట్‌లో ఎవరు వున్నప్పటికీ కూడా, అంతకుముందు ఎవరికాలంలో జరిగినా కూడా ఆ గవర్నమెంట్ డిఫెండ్ చేయడానికి, సార్ట్ వుట్ చేయడానికి ప్రయత్నిస్తుంది. ఆ ప్రయత్నంలో ఎవరినైనా ఆఫీసర్లను తప్పుగా వ్యవహరించారని గాని, ఏ అవినీతికో పాల్పడ్డారని గాని, నోటీసులోకి వస్తే తప్పకుండా చర్యలు తీసుకుంటారు. అధ్యక్షా, నేను మనవి చేసేదేమంటే ఎల్లంపల్లిలో వచ్చినటువంటి ఒక ఐటమ్ చూపించి, కంట్రోలరు అండ్ ఆడిటర్ జనరల్ ఈ మాట అన్నాడని ఇక్కడా, లోపలా, బయట చాలా తీవ్రంగా మాట్లాడుతూ వుంటే అది కాదండి, దానికి ఒకటి కాదు, ఎన్నో వున్నాయి అలాగ మీమీద మళ్లా ఒకటికి ఒకటి అంటే, ఒకటికి ఒకటి ఎందుకు చెబుతున్నానంటే ఒకటి మీరంటే దానికి పోలిగ్గా చెప్పాను గాని, లేకపోతే అవి కూడా ప్రస్తావన చేసే వాడిని కాదు. తరువాత అధ్యక్షా, మరొక ప్రధానమైన మాటేమంటే గౌడ్‌గారు ఇందాక ఒక మంచి పిట్టకథో, లేకపోతే సామెతో చెప్పారు.. ఏదీ...పిడతలు పెట్టుకోని అని.....

(ముంత అంటూ తెలుగుదేశం పార్టీకి చెందిన గౌరవసభ్యులు గుర్తు చేసారు)

సరే, ముంత అన్నా పిడత అన్నా ఒక్కటే కదా, సరే ఒక్కొక్క ప్రాంతంలో ఒక్కొక్క రకంగా అంటారు. అధ్యక్షా, నేను వారికి కూడా ఒక చిన్న మాట చెబుతాను. ఈ మధ్య కాలంలో తెలుగుదేశం పార్టీకి చెందిన నాయకులు, ఉపనాయకులు ప్రయాణానికి తరచూ వెళుతున్నారు, వెళ్లి పెద్దపెద్ద సభలూ నిర్వహిస్తున్నారు. వరంగల్‌లో బిసి గర్జన అనే పేరుతో కొన్ని లక్షల మందిని సమీకరించారు. బాగా సక్సెస్‌ఫుల్‌గానే జరిగింది. కానీ దాంట్లో సారాంశమేమంటే, వచ్చినటువంటి వారందరూ వారి అభ్యున్నతికి సంబంధించి, లేకపోతే నాయకత్వం మీకు అప్పగిస్తానని చెబుతాడేమోననే ఆశతో వచ్చారు. వారు చెప్పిన ఉపన్యాసమేమిటి? మీరేదో సుభిక్షంగా వుండండి, మీకు భయంగా వుంటే నా చుట్టూ పక్కలు వేసుకొని పడుకోండి, నేను మళ్లా ముఖ్యమంత్రిగా వస్తాను, వచ్చిన తరువాత మీ సంగతి చూస్తాను.

శ్రీ పి. కేశవ్ : ఇది బడ్జెట్ రిప్లైనా సార్?

డా. కె. రోశయ్య : ఏమండీ, ముంత సంగతి బడ్జెట్ రిప్లై అండి? బడ్జెట్‌లో ఉపన్యాసమా? కేశవ్ గారూ... అతితెలివివాదాన్ని ప్రద ర్శించబాకు, అతి తెలివితేటలు ప్రదర్శించబాకు. నువ్వు కూర్చో. వారు మాట్లాడారు... (తెలుగుదేశం పార్టీ గౌరవసభ్యులు శ్రీ టి. దేవేందర్ గౌడ్ గారిని ఉద్దేశించి మాట్లాడుతూ) వారు మాట్లాడుతుంటే ఎందుకు అభ్యంతరం చెప్పలేదు?

(ఈ దశలో తెలుగుదేశం పార్టీ గౌరవ సభ్యులు శ్రీ పి. కేశవ్ గారు నమస్కారం చేయసాగారు)

డా. కె. రోశయ్య : మీకు మూడు నమస్కారాలు పెడతాను. ఇదేం పద్ధతి అయ్యా? ఇంత చదవుకున్నటువంటివాడివి, ముంత లేకపోతే ఏదో అని దేవేందర్ గౌడ్ గారు చెప్పినపుడు, అది వద్దులే అని చెప్పవచ్చు కదా. ఎందుకు చెప్పలేదు? అప్పుడేమో చప్పట్లు కొడతావా? వారు మాట్లాడుతుంటే చప్పట్లు కొడతావా, మేము మాట్లాడుతుంటే లోపల నుంచి కక్కొస్తుందా? కూర్చో.... మంచి పద్ధతి కాదు.

(తెలుగుదేశం పార్టీకి చెందిన గౌరవ సభ్యులు సభకు అంతరాయం కలిగించసాగారు )

అధ్యక్షా, దయచేసి హౌస్‌ను ఆర్డర్‌లోకి తీసుకురండి .....

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : సార్, దాని తరువాత మీరు ఇంకొక సామెత చెప్పారు.

(అంతరాయం)

శ్రీ పి. కేశవ్ ః సార్, పూటకూళ్ల సామెత మీరు చెప్పారు, అది బడ్జెట్ రిప్లైనా?

డా. కె. రోశయ్య ః అధ్యక్షా, మా పార్టీలో అభిప్రాయ భేదాలు వుంటే, అంటే కాంగ్రెసు పార్టీలో ఎక్కడా రహస్యం వుండదు. ప్రజాస్వామ్యం ఎక్కువ. ఎట్లావుంటుందంటే... ఒక రాజు గారి దగ్గర ఒక పనిచేసే వాడు వున్నాడు.

(బడ్జెట్ రిప్లైలో సామెతలు ఏమిటి సార్ అంటూ తెలుగుదేశం పార్టీకి సంబంధించిన గౌరవ సభ్యులు అనసాగారు)

డా. కె. రోశయ్య ః కాదు, మీరు మాట్లాడుతూ వుంటే 2.40 నిమిషాలు మేము చెవిలో దూదిపెట్టుకోకుండా, నోట్లో వేలు వేసుకుని వినాలి. తిరిగి నేను మాట్లాడితే భరించలేరా? దేవేందర్ గౌడ్ గారు పెద్దమనిషి కాబట్టి నేను మాట్లాడుతుంటే ఆయన ఆనందిస్తున్నాడు, అంతేగాని మీలాగ ఉలిక్కిపడటం లేదాయన. అధ్యక్షా, కాంగ్రెసు పార్టీలో కూడా అభిప్రాయ భేదాలు వుంటాయి, మాకు రహస్యాలు వుండవు. ఎట్లా వుంటుందంటే మా రహస్యం... ఒక రాజు గారి దగ్గర ఏదో కొలువు జరుగుతూ వుంది. ఈ కొలువులో జరిగే అంతర్గత విషయాలు బయటకు చెప్పకూడదని ఒక నిర్ణయం వుంది. అలాగే మా పార్టీలో కూడా వుంటుంది. క్యాబినెట్‌లో నిర్ణయాలు బయటకు చెప్పకూడదని.... కానీ వెర్బాటమ్ వచ్చేస్తుంది, లెజిస్లేచర్ పార్టీలో మాట్లాడుకుంటాం, అసలు అప్పుడప్పుడు నాకు ప్రెస్‌వాళ్లను పిలిస్తే బాగుంటుంది అనిపిస్తుంది. ఎందుకంటే బయట కూర్చుని రాసుకునేకంటే లోపలికి వస్తే బాగుంటుందని. అలాగే రాజు గారి కొలువులో ఒకాయన వున్నాడు, ఈ రహస్యాలు ఎవరికీ చెప్పొద్దన్నాడు. కానీ, అతనికి ఏదన్నా వింటే మరొకరికి చెప్పకుండా వుంటే పొట్ట ఉబ్బుతుంది.

(సభలో నవ్వులు )

రాజుగారు ఎవరికీ చెప్పొద్దన్నాడు, చెబితే ఉరి వేస్తానన్నాడు, రాజు చండశాసనుడు. ఏం చెయ్యాలి? పొట్ట ఉబ్బుతోంది. తట్టుకోలేక ఊరు బయటకు వెళ్లి వెదురుబొంగులు వచ్చేటటువంటి ఒక పుట్ట వుంటే, దాని దగ్గరకు వెళ్లి ఆ మాట ఆ పుట్టలోకి చెప్పేసి ఆపుటికి సంతృప్తి చెంది, 'అమ్మ' పొట్ట తగ్గిందని చెప్పి ఇంటికి వచ్చి పడుకున్నాడు. అధ్యక్షా, ఆ వెదురుబొంగు రాజుగారి రహస్యం విన్నది. తరువాత అవి కట్ చేసి పిల్లన గ్రోవి అమ్ముతున్నారు. పిల్లనగ్రోవిలో అదే వస్తోంది, రాజుగారు ఇట్టన్నాడు, ఎవరికీ చెప్పద్దన్నాడు అని అదే వస్తూ వుంది. రాజు గారు విచారణ చేసారు, ఇదేంటి పిల్లనగ్రోవిలో కూడా ఇదే వస్తోంది, ఇది ఎట్లా వచ్చిందనంటే, దానికి ఆ పొట్ట ఉబ్బిన వాడు చెప్పాడు అని అన్నారు. మాది అట్లా వుంటుంది. మేము దాచుకుంటానికి కుదరదు. మీకేమంటే (తెలుగుదేశం పార్టీకి) కొంత కట్టుబాటుంది. కానీ, ఈ మధ్య కొంచెం అట్లాఅట్లా సడలుతున్నా కూడా, మళ్లా ఏదో ఇంత ఆయిల్ లోడ్ చేసుకుంటున్నారు ఏదో వుంది. మీకుండే సమస్యలు మీకుంటాయి. మీ అంతర్గతమైన విషయాల జోలికి రావడం అసభ్యం, నేను రాను. మీకుండేటువంటివి మీకు వుంటాయి, మాకుండేటువంటివి మాకుంటాయి, బయటా వుంటాయి, లోపలా వుంటాయి. అధ్యక్షా, నేనేమంటానంటే ఈ మధ్యకాలంలో ఎవరు మాట్లాడినా, నీకేం కావాలి అంటే, చాలా కాలంగా సంతానం లేదండీ అంటే సంతానప్రాప్తిరస్తు, నాకు ఇల్లు లేదండి అంటే మూడంతస్తుల ఇల్లు మంజూరు అట్లా వుంది. అధ్యక్షా, రాజశేఖర్ రెడ్డి గారు ఫ్రీ పవర్ ఇవ్వమంటే ఎన్ని శాపనార్థాలు పెట్టారు. ఇది సాధ్యం కాదన్నారు కదా. ఇప్పుడేమంటున్నారు, 9 గంటలు not in two installments, at a stretch, day time, quality power, uninterrupted power మేము ఇస్తాము. అంటే ఏమిటి...

(పగటిపూట సార్ అంటూ సిపిఐఎం పార్టీ ఫ్లోర్ లీడర్ శ్రీ నోముల నర్సింహయ్య గారు గుర్తు చేసారు)

నర్సింహయ్య గారు కరెక్ట్‌గా గుర్తు చేసారు. కనుక అధ్యక్షా, ఇంకా చాలా చెబుతున్నారు. ఇవన్నీ చూస్తే నాకు ఏమనిపిస్తుందంటే వెనుకటికి నేను చిన్న పిల్లవాడిగా వున్నప్పుడు మా వూళ్లో ... నేను మహానగరంలో పుట్టిన వాడిని కాదు, చిన్న పల్లెటూరు నుంచి వచ్చిన వాడిని. మా వూర్లోకి అప్పల నాయుడు అనే ఒకతను వచ్చాడు. అప్పుడు మేము నాలుగవ తరగతో, ఐదవ తరగతో చదువుకుంటున్నాము. మంచి వస్తాదతను. కండలు బాగా వున్నాయి. అతను వచ్చి, మామూలుగా వూళ్లో అక్కడక్కడ సెంటర్లు వుంటాయి అంటే నాలుగు రోడ్ల కూడళ్లు. అక్కడకు వచ్చి, మీ వూరి పక్కన వున్నటువంటి కొండను నేను మోస్తాను అని అంటుంటే, మొదటి రోజు వీడేమిటి పిచ్చోడు, కొండనేమిటి వీడు మొయ్యడమేమిటి అని అనుకున్నారు. రెండో రోజూ అట్లాగే మాట్లాడటం మొదలుపెట్టాడు. మూడవ రోజూ అట్లాగే మాట్లాడుతున్నాడు. అప్పటికింకా వూరిలో పెద్దరికం, పెద్దమనుషులను పిలవడం వుంది అధ్యక్షా. మా వూర్లో పెద్దాయన నలుగురినీ పిలిచి ఏమిటిరా ఈ అప్పల నాయుడు కొండను మోస్తానంటున్నాడు, ఏమిటిరా సంగతి అంటే, మాకూ ఆశ్చర్యంగా వుందండి అని అందరన్నారు. మరి ఏం చేద్దామంటారు అని, ఆతనిని పిలిపించి ఏమయ్యా కొండను ఎట్లా మోస్తావు? ఎప్పుడు మోస్తావు అన్నాడు? అధ్యక్షా, బాగా ఏడెనిమిది నెలలు వ్యవధి పెట్టుకొని, నేను జనవరి 14 వ తారీకు అంటే సంక్రాంతి, ఇప్పుడేమో ఫిబ్రవరి నెలలో వున్నాం కదా, ఇంకా 11 నెలలు వుంటుంది. జనవరి నెలలో సంక్రాంతి రోజున సరిగ్గా 11 గంటల 11 నిమిషాలకు, ఒక్క సెకండ్ ముందైనా కుదరదు, ఒక్క సెకండ్ దాటినా కుదరదు, ఖచ్చితంగా 11 గంటల 11 నిమిషాలకు నేను మోస్తాను అన్నాడు. మరి అప్పుడు దాకా....

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : సార్, మా బాబూ మోహన్ వుంటే ఈ కథ కరెక్ట్‌గా చెప్పేవాడు. ఎందుకంటే యాక్టింగ్ చేసాడు కదా.

డా. కె. రోశయ్య : మరి మీరు రానివ్వలేదు, ఏం చేద్దాం. గౌడ్ గారూ... మీరు వెంట తెచ్చుకోవాలి కదా మరేం చేద్దాం?

శ్రీ పి. కేశవ్ : సార్, చెప్పిన కథే సార్, కొండను ఎత్తుకుని భుజం మీద పెట్టుకోవడం..... ఇంతకుముందు చెప్పేసారు.

డా. కె. రోశయ్య : సరే, చెబితే కూడా నాకు తెలియక నేను తెలుసుకొని చెబుతున్నాను, మీరు దయచేసి వినే ఓపిక తెచ్చుకోండని కోరుతున్నాను. అధ్యక్షా, 11 మాసాలు ఖాళీ వుంది, వారు అడిగారు.... మరి ఏమిటి అప్పుడు ఆ రోజు వస్తావా? అని, అందుకు అతను అట్లా అని నేను హామీ ఇచ్చేవాడిని కాదు, మీరు నా శక్తిని పరీక్షించాలంటే నేను ఇక్కడ వుండాలి, వుండాలంటే మీరు నాకు రెండు వేళలా భోజనం పెట్టాలి, మంచి మాంసం పెట్టాలి, నాకు కావలసిన సౌకర్యాలు ఇవ్వాలి, నేను ఇక్కడే వుంటాను, వూరి బయటకు వెళ్లిపోతే మళ్లా వస్తానో, రానో ఏ వూరెళతానో ఎవరు చెబుతారు అన్నాడు. కానీ వూళ్లో వున్నవాళ్లందరికీ ఆసక్తి వుండి, పెద్దవాళ్లందరూ ఏమనుకున్నారంటే ఒక్కొక్క వీధి వాళ్లు ఒక్కొక్క నెల రోజులు పోషిద్దాం అని అనుకున్నారు.

మ. 2.00

అక్కడ కోగంటి వారి వీధి ఉంది. ఆ వీధిలో వాళ్లంతా కాస్త పచ్చగా ఉండే వాళ్లు. మొదట్లో కూరలు పెడితే, తరువాత కోడిగుడ్లు, కోళ్లు పెట్టేవారు. ఇలా ఒకరితో ఒకరు పోటీ పడి వాడి కండలను పెంచుతూ ఉండే

వాళ్లు. అతనికి కూడా కండలు బాగా పెరిగాయి. రోజూ బస్కీలు తీస్తూ ఉండేవాడు. సాయంత్రం బడైపోగానే మా పనేమిటి అప్పలనాయుడు ఎక్కడ ఉన్నాడు అని వెతకడం. మా ఆసక్తి ఏమిటంటే ఒకవేళ వాడు ఉమ్మేస్తే నేల గుంట పడిపోతుందేమో. వాడు అడుగేస్తే ఏమవుతుందో అని చిన్నపిల్లలుగా మా ఆసక్తి మాకు ఉండేది. సరే ఎటు తిరిగి జనవరి 14, సంక్రాంతి రానే వచ్చింది. చుట్టుప్రక్కల గ్రామాలనుండి కొన్ని వేల మంది వచ్చారు. అందరికీ ఆత్రుత పెరిగిపోయింది. అందరు కొండ దగ్గరకు చేరారు. సరే టైం ఎట్లా ఫిక్స్ చెయ్యడం? ఆ ఊళ్లో పెద్ద కరణంగారికి ఎత్తైన బండ మీద కూర్చో బెట్టి, ఆయనకొక గడియారం ఇచ్చి కరణంగారూ కరక్ట్‌గా 11 గంటలకి ఒక్క సెకను తేడా లేకుండా బెల్ కొట్టాలి. మీరు కొడితే అతను కొండ మోసేస్తాడు అన్నారు. సరే పహిల్‌వాన్ అరగంట ముందే వచ్చి కొండ దగ్గర కూర్చొన్నాడు. కరణంగారు బెల్ కొట్టారు. కూర్చొన్న వాడు లేవడం లేదు. ఊళ్లో వాళ్లు అడిగారు, ఏం అప్పలనాయుడు ఇంకా లేవలేదు అని. అంటే అతను అరే, కొండ నా భుజాన పెడితే కదా నేను మోసేది, నేను కొండ మోస్తానన్నాను గానీ, కొండ ఎత్తుతానన్నానా? మీరు బుద్ధి తక్కువవాళ్లై 11 నెలలు నాకు తిండి పెట్టారు అన్నాడు. అధ్యక్షా, ఈ మధ్య ఇస్తున్న హామీలు చూస్తే అప్పలనాయుడు కథ గుర్తొస్తున్నది.

(సభలో నవ్వులు)

అమలు చేసేందుకు అవకాశం ఉంటే 10 సంవత్సరాలు నిరంతరంగా పరిపాలించినప్పుడు ఎందుకు చెయ్యలేదు. అప్పుడు ఆలోచన రాలేదు. ఇప్పుడు ఆలోచన పెరుగుతోంది. అంటే ఖాళీగా కూర్చున్నప్పటి నుంచా? ఇంతకు ముందు ఈ వంద ఆలోచనలలో ఒక్కటి కూడా రాలేదా? రాజశేఖరరెడ్డి గారు ఆరోజులలో ఫ్రీ పవర్ అన్నారు. మీకు ఆ ఆలోచన రాకపోయినా ఆ రోజులలో మరొకరు చెప్పినా మంచి కార్యక్రమం అనుకున్నది చెయ్యవచ్చు కదా. తరువాత మరొకమాట చెప్పి సెలవు తీసుకుంటాను అధ్యక్షా, గౌడ్ గారు ప్రత్యేకంగా ఈ ల్యాండ్స్ అమ్మకాల గురించి ఒక మాట చెప్పారు. భూములన్నీ అమ్ముతున్నారు, వేలాది కోట్ల రూపాయలు వెనకేసుకుంటున్నారు అన్నారు. నిజమే, గత సం వత్సరం ఇదే శాసనసభలో ప్రవేశపెట్టిన 2007-08వ బడ్జెట్‌లో రు.8,700 కోట్ల రూపాయలు భూముల అమ్మకం ద్వారా ఆదాయం సమకూర్చుకుంటామని రహస్యం లేకుండా మీ అందరి ఆమోదంతో బడ్జెట్ పాస్ చేయించుకున్నాం . ఎక్కడైతే అన్యాక్రాంతం కావడానికి వీలుందో, ఎక్కడైతే మనకు 10 రూపాయలు రావడానికి వీలుందో వాటిని గుర్తించి మేము అమ్ముతున్నాం. ఇప్పటికే ఎక్కువ పన్నుల భారంతో నలిగిపోతున్న ఆంధ్రప్రదేశ్ ప్రజానీకాన్ని ఇంకా పన్నులు వేసి నలక్కొట్టేకంటే ఒక 10 ఎకరాలు అమ్మితే 180, 200 కోట్లు వస్తే ఆ మేరకు ప్రజల మీద భారం వెయ్యకుండా సరిపోతుంది అనే ఉద్దేశ్యమే తప్ప వేరేదేమీ లేదు. మాటకి మాట సమాధానం చెపుతున్నాననుకోకపోతే మీరొక విషయం గుర్తుతెచ్చుకోండి మీరు పరిపాలన చేసేటువంటి సమయంలో IMG Bharat అనే సంస్థకి 900 ఎకరాల భూమిని ఇచ్చారు. 400 ఎకరాలు గచ్చిబౌలిలో, 500 ఎకరాలు మామిళ్లపల్లి అనే గ్రామంలో ఇచ్చారు. ఎందుకంటే స్పోర్ట్స్ ఇన్ఫ్రాస్ట్రక్చరు గురించి. అంతకు ముందు మన రాష్ట్రంలో స్పోర్ట్స్ వాళ్లు లేరు. ఆ రాష్ట్రం నుండీ, ఈ రాష్ట్రం నుండీ కొనుక్కోవలసి వచ్చింది. కాబట్టి మనమే స్పోర్ట్స్‌మెన్‌లను తయారుచేసుకోవాలని చెప్పి చాలా ఉదారస్వభావంతో హైదరాబాదులో ఉన్నటువంటి 7 స్టేడియంలను వారికిచ్చేసి నువ్వు మెయింటెన్ చెయ్యాలి అని సంవత్సరానికి రు. 2 కోట్ల 35 లక్షలు ఇస్తామని అన్నారు. దాంట్లో ఆదాయం వస్తే నువ్వు అట్టేపెట్టుకో అన్నారు. అంతేకాకుండా ఎకరం రు. 50 వేలు చొప్పన 400 ఎకరాల భూమినిస్తే ఆ 400 ఎకరాల భూమి ఇవాళ 18 కోట్లో, 20 కోట్లో చొప్పన లెక్కవేస్తే ఎంతవుతుంది? అది కూడా ఎప్పుడు పొద్దునపూట నిర్ణయం, మధ్యాహ్నానికి హాండెడోవర్, సాయంత్రానికి రిజిస్ట్రేషన్ కూడా జరిగిపోయింది. అయితే మామిళ్లపల్లిలో 500 ఎకరాలు రిజిస్ట్రేషన్ కాలేదు, అది ఎకరం రు.25 వేలు. 400

ఎకరాలు రిజిస్ట్రేషన్ అయిపోయింది. అయితే మేము ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మేము అక్రమం, అన్యాయం అనడమే కాక, మాకు అధికారం ఇస్తే ఈ ల్యాండును మేము తిరిగి వెనక్కి తీసుకుంటామన్నాము. కానీ అధ్యక్షా, వచ్చినతరువాత పరిశీలన చేస్తే లీగల్‌గా అంత తేలిగ్గా లేదు. ఆ అగ్రిమెంటు ఇచ్చినప్పుడు మహానుభావులు వివాదమేదన్నా వస్తే ఆ వివాదం ఇండియా కోర్టులో కాదట, లండన్ కోర్టులో పరిష్కారం చేసుకోవాలని MoU లో ఉంది. ఇప్పుడు ఈ వివాదం పరిష్కరించాలంటే నేను మిమ్మల్నందరినీ తీసుకుని లండన్ వెళ్లాలి. అప్పనంగా నలుగురు స్పోర్ట్సుమెన్‌లు కావాలని 900 ఎకరాలు ధారాదత్తం చేశారు.

శ్రీ పి. కేశవ్ : మరీ అంత వెటకారంగా మాట్లాడితే ఎలా సార్? మీరు బార్లు, మసాజ్ సెంటర్లు పెడితే బాగుందా?

శ్రీ కె. రోశయ్య : వెటకారం కాదు. వారు ఆరోపణ చేస్తే నేను ఆరోపణలకి జవాబు చెబుతున్నాను. వెటకారమూ లేదు, గోంగూర లేదు. వారంటే నాకు గౌరవం ఉంది.

(తెలుగుదేశం పార్టీ నుండి అంతరాయం)

శ్రీ పి. కేశవ్ : మీరంటే కూడా మాకు గౌరవం ఉంది సార్ .

శ్రీ కె. రోశయ్య: ఇదిగో కేశవ్, చీకటి పడ్డాక బార్లు, మసాజ్ సెంటర్లు ఎవరికి అవసరమవుతాయో వారికి తెలుస్తుంది, నీకు, నాకు మధ్య ఎందుకు తగాదా? నేను మొదటి నుండి బార్లు, మసాజ్ సెంటర్లకి వెళ్లలేదు. మీబోటి వాళ్లు చె బుతున్నా వినే ఓపిక కూడా ఇప్పుడు నాకు లేదు. దేవేందర్‌గౌడ్ గారు ఇలా భూమిని అన్యాక్రాంతం చేస్తున్నారు, అమ్ముతున్నారు అన్నారు. కానీ నేనేమిచెబుతున్నానంటే, ప్రజలపై అధిక పన్నులు వేయకుండా బడ్జెట్ లో పెట్టి మీ అందరి ఆమోదం తీసుకుని చేస్తున్న పని. At the same time వారు నిన్న అన్నారుఏ నిర్ణయమైనా కాబినెట్‌లో పెట్టి తీసుకున్న నిర్ణయం కలెక్టివ్ గా ఉంటుంది అని. ఒప్పుకుంటున్నాను, . ప్రభుత్వంలో తీసుకున్న నిర్ణయం ఏదైనా దానితో ప్రత్యక్షంగా గానీ, పరోక్షంగా గానీ అందరికీ సంబంధం ఉంటుంది. కాబట్టి మీరు ఇలాంటి మాటలు మాట్లాడినప్పుడు నేను సమాధానం చెప్పాలి కదా. లేకపోతే ప్రజలలో ఏ భావన ఉంటుంది? ఇవన్నీ కూడా యదార్థమే కాబోలు, అందుకే నోరు మూసుకుని కూర్చున్నారు. అందుకని తప్పు పాత గ్రంథమంతా తవ్వాలని కాదు. ఏదో మచ్చుకి ఒకటి చెప్పాను. కేశవ్, ఖాళీ గా ఉన్నప్పుడు నువ్వూ, నేనూ కూర్చుదాం, పాత పుస్తకాలన్నీ ఇస్తాను ఆ కాలంలో ఎన్ని కామెంట్‌లు వచ్చాయో వాటిని ఎట్లా కవరప్ చేశారో, మేము వచ్చాక ఈ నాలుగు సంవత్సరాలలో కామెంట్‌లు ఏంజరిగాయో ఒకసారి compare చేసుకో.

మ. 2.10

మేము అధికారంలోకి వచ్చిన తరువాత ఈ నాలుగు సంవత్సరాలలో కామెంట్‌లు ఏం జరిగాయో ఒకసారి నువ్వు కంపేర్ చేసుకో. నేనేమి ఎక్స్‌ప్లెయిన్ చేయనక్కర్లేదు. You are an educated man. కనుక ఒకసారి చూడు.

శ్రీ పి. కేశవ్ : మళ్లీ మేము అటువైపు వచ్చినపుడు చూసుకుంటాం సార్. (కాంగ్రెసు ట్రెజరీ బెంచెస్ వైపు చూపిస్తూ)

డా. కె. రోశయ్య : ఆ.. మీకంత శ్రమ ఉండదు. కేశవ్... నీకు ఆ శ్రమ రాదు. నువ్వు ఇక్కడకొచ్చి ఇట్లా నిల్చుని, ఇప్పుడు రెండున్నర గంటలు నేను నిల్చుని అవస్థ పడ్డాను. నీకు అక్కర్లా, సుఖంగా అక్కడే వుండు, ఆరోగ్యంగా వుండు....

(సభలో కాంగ్రెసు సభ్యుల హర్షధ్వానాలు)

శ్రీ పి. కేశవ్ : సార్, మీరు పెద్దలు అలా ఆశీర్వదించకూడదు. మీ పెద్దరికంలో బాగా ఆశీర్వదించాలి. ఏదైనా సుబ్బరాయుడుకి ఒక విధంగా చెప్పి, ఆరోగ్యంగా వుండాలి అని నన్నొక రకంగా దీవిస్తున్నారు.

డా. కె. రోశయ్య : ఆ వరండాలోకి రండి మీరిద్దరూ.. మీరిద్దరినీ ఏకకాలంలో నూరేళ్లుండాలి, సుబ్బరాయుడు ఆరోగ్యవంతంగా వుండాలి, బాగా చురుగ్గా వుండాలి. కాని.....

(ఈ సందర్భంలో సుబ్బరాయుడు చురుగ్గానే వున్నారు అని తెలుగుదేశం పార్టీ గౌరవ సభ్యులు శ్రీ పి. కేశవ్ అన్నారు )

విను, చురుగ్గా వుండాలి, చురుకుదనం వుండాలి కానీ అటుగుండా వచ్చి గోల చెయ్యవద్దని ఎప్పుడూ చెబుతుంటాను. నీవు కూడా మంచివాడివి, చదువుకున్నటువంటి వాడివి, పరిజ్ఞానం కలిగిన వాడివి, ఇంకా పెరగాలయ్యా, ఇంతటితోనే ఇట్లా...

శ్రీ పి. కేశవ్ : సార్, ఆ నెక్స్ట్ ఆశీర్వాదం పెట్టేయండి.

డా. కె. రోశయ్య : తప్పకుండా... అవకాశం వచ్చినపుడు, ప్రజలు నీకు ఆ అవకాశం ఇస్తే, నేను చాలా సంతోషంగా మిమ్మల్ని కూడా ఆశీర్వదించి, మీరు చెప్పే మంచి పనులు విని, చేసే మంచి కార్యక్రమాలు చూసి నేనేమి ఏడ్చేవాడిని కాదు. అందువల్ల స్పోర్టివ్‌గా వుండాలి, వారు ఒక మాట మాట్లాడినప్పుడు నేను ఒక మాట చెప్పాను. అధ్యక్షా, ఇలా చెప్పాలంటే ఎన్నో వున్నాయి, ఒక్క ఐఎంజి భారత్ కాదు, నా దగ్గర ....

శ్రీ నోముల నర్సింహయ్య : అంగన్‌వాడీ గురించి చెప్పమనండి సార్, ఆ మాటే లేదు. అంగన్‌వాడీ వర్కర్ల గురించి పెద్ద ఎత్తున ఆందోళనతో వున్నాము. రు. 135 కోట్లు సార్. కనీసం అది చెప్పేట్టు లేరు సార్.

మిస్టర్ స్పీకర్ : చెబుతారు లెండి, కూర్చోండి.

డా. కె. రోశయ్య : అధ్యక్షా, నేను ఆఖరి మాటతో ముగిస్తాను. దేవేందర్ గౌడ్ గారు పురాణాలను ప్రస్తావన చేసి కురుపాండవ యుద్ధాన్ని గురించి చెప్పారు. మమ్మల్ని అందరినీ కౌరవ మూకగా కట్టారు. బహుశా, కౌరవులు మొత్తం పోతారు కదా. మరి పాండవులేమయ్యారో నాకు తెలియదు. వారు మాత్రం పాండవులు కాదు, ఎందుకంటే వారి సంఖ్య కూడా ఎక్కువగా వుంది కాబట్టి. వారు ప్రేక్షకులుగా వున్నారు

ద్వారకాపురి వాసుల్లాగా... అధ్యక్షా, కౌరవులు యుద్ధంలో ఓడిపోయిన తరువాత కౌరవుల తల్లి గాంధారి ఒక శాపం పెడుతుంది. కృష్ణా...ఇదంతా నువ్వు ఆడించిన నాటకం, నువ్వే వెనకుండి ఇదంతా నడిపించావు, కనుక నీ వంశం క్షీణమైపోతుంది అని శపించింది. మహాసాధ్వి కాబట్టి శాపం పెట్టింది. ఇప్పుడు మన వాళ్లు రోజూ వచ్చి తిడుతుంటారు కానీ, అవేవి శాపాలు కాదు.

(సభలో నవ్వులు )

ఆ మహాసాధ్వి పెట్టిన శాపంతో అధ్యక్షా, ఏం జరిగిందంటే .....

శ్రీ పి. కేశవ్ ః సార్ అంతకుముందే మునిశాపం వుంది సార్.

డా. కె. రోశయ్య ః ఓ... కేశవ్ అవన్నీ చాలా తీసుకువచ్చా ఇవిగో. (ఈ సందర్భంలో చేతిలో వున్న పురాణాలకు సంబంధించిన ఒక పుస్తకాన్ని గౌరవ సభ్యులు శ్రీ పి. కేశవ్ గారికి చూపించారు)

(సభలో నవ్వులు)

శ్రీ పి. కేశవ్ ః అది ప్రయాగ రామకృష్ణ గారు వ్రాశారు సార్...

డా. కె. రోశయ్య ః ప్రయాగ రామకృష్ణ ఇటీవలి వాడు. నేను పూర్వకాలంలో వ్రాసినటువంటి వాటిని పునఃపరిశీలన చేసి తీసుకువచ్చాను.

శ్రీ పి. కేశవ్ ః సార్ అంతకన్నా ముందు మునిశాపం వుంది.

డా. కె. రోశయ్య ః వున్నాయి, చాలా వున్నాయి. అధ్యక్షా, శ్రీకృష్ణుడికి శాపం పెట్టడమనేది చివరిది. దానికి ముందు ద్వారకాపురి వాసులందరూ కూడా ఒకరోజు సముద్రపు ఒడ్డుకు వెళ్లి వాళ్లలో వాళ్లు బాగా తాగి కొట్టుకుంటూ వుంటారు. అయితే, శ్రీకృష్ణుడికి సాంబు అనే కొడుకు వుండేవాడు. అతను కొంచెం ఆకతాయితనంగా, ఆడపిల్ల వేషం వేసుకొని వీధుల్లో తిరుగుతూ వుండేవాడు. నారదుని దగ్గరకు ఈ సాంబు వెళ్లి మగపిల్ల వాడు ఆడపిల్ల వేషం వేసుకుని వెళ్లి నాకు ఎవరు పుడతారు అన్నాడు, నీకు ముసలం పుడుతుందని అన్నాడు నారదుడు.

(సభలో నవ్వులు)

అలాగే ఆయన శాపం ప్రకారంగా ముసలం పుట్టింది.. ఆ ముసలాన్ని ఏం చెయ్యాలి అని వసుదేవుడు ఆలోచించి, ఈ ముసలం వుంటే ప్రమాదమని చెప్పి, ఆ ముసలాన్ని పొడిపొడి చేయించి సముద్రంలో చల్లించాడు. అది సముద్రంలో కలిసిపోతుంది. కానీ ఆ ముసలం పొడి సముద్రంలో కలిసిపోలేదు. అది పైన తేలి అలలు అలలుగా వచ్చి సముద్రంలో వున్నటువంటి దర్భలకు అంటుకుంటుంది. మామూలుగా దర్భ అసలు ఎందుకూ పనికి రాదు. కానీ అదే ఆయుధంగా తయారయ్యింది. ఆ పొడి అంటుకున్నందువల్ల దానికి అపారమైన శక్తి వచ్చింది. అది తీసుకుని వాళ్లలో వాళ్లే సాత్యకి , కృతవర్మ అనే వాళ్లు పెద్ద మనుషులు. వాళ్లు ఒకళ్లనొకళ్లు తిట్టుకుంటారు. సాత్యకికి కోపం వచ్చి .......

శ్రీ పి. కేశవ్ ః సార్ అంతా తెలిసిపోయింది, సింపుల్‌గా యాదవుల్లో ముసలం పుట్టించండి సార్.

డా. కె. రోశయ్య ః కాదు, నీకు కావాల్సింది నా చేత చెప్పించాలనుకుంటున్నావు, నీకు ధైర్యం వుంటే నువ్వు చెప్పు. అధ్యక్షా, సాత్యకికి కోపం వచ్చి కృతవర్మ తలనరికేస్తాడు. రెండు వర్గాలైపోతాయి. అక్కడ

వున్నటువంటి పొడితో బలమైనటువంటివిగా తయారైన దర్భలు తీసుకొని వాటితో కొట్టుకుని చస్తే, ద్వారకాపురి లేకుండా పోయింది. కానీ ఒకటి గుర్తు పెట్టుకోండి. కౌరవులు, పాండవులు వున్నారో, పోయారో ఇప్పుడు ఆనవాళ్లు లేవు. పురాణాల్లో వున్నాయి. కానీ, ఇప్పటికీ కూడా శాస్త్రజ్ఞులు, నాసా శాస్త్రజ్ఞులు ద్వారకాపురి సముద్రంలో కలిసింది, వున్నది అనే మాట చెబుతున్నారు. కాబట్టి ద్వారకాపురిలో వున్న వారందరూ సముద్రంలో కలిసిపోయారు. అట్లాగే త్వరలో మీరు... మమ్మల్ని శాపం పెట్టారు, మీరంతా ద్వారకాపురివాసులు ..ఆలోచించుకోండి.

(అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు )

శ్రీ పి. కేశవ్ ః సార్, తరువాత కథ చెప్పండి. ద్వారక మునిగిపోకముందు శ్రీకృష్ణుడు హస్తినాపురానికి పంపిస్తాడు, ఢిల్లీ మాకొస్తుందని చెప్పండి....మేం పాండవులం ఢిల్లీ మాకొస్తుందని చెప్పండి.

డా. కె.రోశయ్య ః కేశవ్....వారు (తెలుగుదేశం పార్టీ గౌరవసభ్యులు శ్రీ టి. దేవేందర్ గౌడ్ గారిని వుద్దేశించి) పురాణాల్లో ఒక స్థాయిలో ఆపారు. నేను మరికొంత సాగించాను. నెక్స్ట్ ఏమన్నా వుంటే నువ్వు చెప్పు, ఎవడొద్దంటాడు? కంటిన్యుయేషన్ నీకుంటే చెప్పు, నేను కాదనటం లేదయ్యా. వారు అంతవరకు తీసుకువచ్చి ఆపారు. వారు చెప్పిన మాట.....

శ్రీ పి. కేశవ్ ః ముందుగా ఇదంతా గమనించి మధురవాసులందరినీ వారం రోజుల ముందు ఖాళీ చేయించి హస్తినకు పంపిస్తారు. పెద్ద మనుషులు మీరు నిజం చెప్పడం లేదు.

డా. కె. రోశయ్య ః కేశవ్... కొంతమందిని పంపించాడు, అందరినీ పంపించలేదు. కొట్టుకు చచ్చారు అని పురాణాల్లో వుంటే, శాస్త్రాల్లో వుంటే మనుషులే లేరంటే ఎట్లా? మనుషులే లేకపోతే దర్భ తీసుకుని కొట్టుకున్నవాళ్లెవరయ్యా? అధ్యక్షా, ఏమైనా నాకు చాలా సమయం ఇచ్చారు. సభ్యులందరూ కూడా ఓపిగ్గా విన్నారు. దీంట్లో వ్యక్తిగతంగా కొన్ని మాటలు రెయిజ్ చేసారు. వాటన్నింటినీ కూడా మా డిపార్టుమెంట్ వాళ్లు నోట్ చేసుకున్నారు. నేను ఒక్కొక్కరికి వ్రాతపూర్వకంగా మీరు చెప్పినటువంటి మాటల్లో సమాధానం చెప్పవలసినటువంటివాటికి వ్రాసి పంపిస్తాను.

అధ్యక్షా, అంగన్‌వాడీ వర్కర్ల గురించి నర్సింహయ్య గారు ఇందాక రెయిజ్ చేసారు, ఇప్పుడు కూడా అడుగుతున్నారు. ఆ సమస్యకు సంబంధించి నేను బడ్జెట్ ఉపన్యాసానికి రిప్లై చెప్పేదానికి వచ్చినపుడు, on the floor straight away ఈ సమస్య ఇట్లా పరిష్కారం చేస్తాను అని చెప్పడానికి సాధ్యం కాదు. దానికి సంబంధించి వారు ముఖ్యమంత్రిగారి దగ్గరకు వచ్చి కలిసారు, నేను వార్తల్లో విన్నటువంటి మాట అది. వారు పరిశీలన చేస్తున్నారు. కనుక ముఖ్యమంత్రిగారి సమక్షంలో జరిగినటువంటి చర్చల్లో వారికి ఏ ఆలోచనైతే వచ్చిందో, ఆ ఆలోచన ప్రకారంగా వారిని ఇబ్బందుల పాలు చేయకుండా.. అయినా, వారికి తృప్తి అంటే ఎక్కడ తృప్తి? ఒక రకమైనటువంటి సానుభూతితో వారికి చేయదలుచుకున్నటువంటిది వారికి చేస్తారు....

(వామపక్ష సభ్యుల నుంచి అంతరాయం)

అందుకనే వారి ఇస్యూ పరిశీలనలో వుంది, వారు అప్రాప్రియేట్ డెసిషన్ తీసుకుంటారనే మాట మనవి చేస్తూ, మరొక్కసారి కూడా తమకి ఇంత ఓపిగ్గా కూర్చున్నందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

(తెలుగు దేశం పార్టీ గౌరవ సభ్యులు మరియు సిపిఐ(ఎం) ఫ్లోర్ లీడర్ శ్రీ నోముల నర్సింహయ్య గారి నుంచి సభకు అంతరాయం)

MR. SPEAKER : Now, we will just move the demands straight now we will move the demands.....I will just ask the Minister to move the demands ..... one minute... yes, Devender Goud garu....very brief... వారు అయిన తరువాత మీరండి. ఒక్కనిమిషం కూర్చోండి. నర్సింహయ్య గారూ... దేవేందర్ గౌడ్ గారు అయిన తరువాత మీరు మాట్లాడండి.

(ఈ సందర్భంలో తెలుగుదేశం పార్టీ గౌరవ సభ్యులు శ్రీ టి. దేవేందర్ గౌడ్ గారు మైకు ముందుగా శ్రీ నోముల నర్సింహయ్య గారికి ఇవ్వమని కోరారు)

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, రు. 135 కోట్లు అదనంగా ఇస్తే మహిళలకు సరిపోతుందని చెప్పి అన్నాను. ఒక్కమాట కూడా చెప్పలేదు. అది అంతా మా అధికారులు చెబుతారు అన్నారు. రాత్రి నుంచి అల్లాడుతున్నటువంటి విషయం. ఇప్పుడు ఆంధ్రా ఆడపడుచుల ఆత్మగౌరవం మొత్తం మన ఇందిరా పార్క్ ప్రక్కన వుండి కూడా మనం నిస్సిగ్గుగా వుంటే ఎక్కడ అవుతుంది సార్ ఇది. పక్క రాష్ట్రాల్లాగా మీరు పెంచుతారో, లేదో అని చెప్పినాము. మాకు ఇది కుదరనే కుదరదు అని చెప్పి, వాళ్లను భయంకరంగా ఇబ్బందులకు గురి చేసే పద్ధతులలో ఆలోచనే లేకుండా, అరెస్టులు చేసి దెబ్బలు కొడితే ఎక్కడ సార్ ఇది. అందుకని ఏదన్నా ఒకమాట చెప్పమనండి హౌస్ నడుస్తుంది.

మ.2.20

శ్రీ టి.దేవేందర్‌గౌడ్: అధ్యక్షా, ఫైనాన్సు మినిష్టర్‌గారు మా అందరియొక్క బడ్జెట్‌పైన ఉపన్యాసాలు విన్న తరువాత మా అభిప్రాయలు తెలియచేసిన తరువాత మేము వూహించాము మేము అడిగిన అనేక ప్రశ్నలకు సమధానాలు చెబుతారని చెప్పి, కాని దురదృష్టం వారు మొత్తం మీద గత బడ్జెటులో ఏ ఉపన్యాసం ఇచ్చారో మళ్లీ ఇప్పుడు రిపిటీషన్ చేసినారు. మధ్య మధ్య కొన్ని అసంబద్ధమైన విషయాలు ఇందులో తీసుకొచ్చారు తప్ప, మేము చాలా సలహాలు ఇచ్చినాము. రెవెన్యూ ఏ విధంగా పెంచుకోవచ్చు ఏ విధంగా మెరుగైన ఆర్థిక పరిస్థితి తీసుకురావచ్చు, మీ బడ్జెట్ లక్ష కోట్ల రూపాయలు దాటి పోయాయి.

(అంతరాయం)

మిష్టర్ స్పీకర్: నర్సింహయ్యగారు ఇప్పుడు మీరు అడిగారు, దేవేందర్‌గౌడ్‌గారు అడుగుతారు. Whatever has to be clarified, let them clarify. ఒకేసారి వాళ్లు సమాధానం చెబుతారు. Please go back to your seats. Anything should be specific.

శ్రీ టి.దేవేందర్‌గౌడ్: అధ్యక్షా, ఎల్లంపల్లిలోపల జరిగిన టువంటి అవినీతిపైన మేము స్పష్టంగా అడిగాము. వారిని అడిగితే గతంలో జరిగినాయి అని చెబుతున్నారు. అధికారంలో మీరు ఉన్నారు, ఏమి చర్యలు తీసుకుంటారో తీసుకోండి. ఎల్లంపల్లి మీద లోకాయుక్త రిపోర్టు హౌస్‌లో పెట్టమని అడిగినాము. మీరు రిపోర్టు పెడతారా పెట్టరా? చాలా స్పష్టంగా అడిగాము. దానిపైన ఏమి చెప్పడంలేదు . దానిని దాటవేస్తున్నారు. అదే పద్ధతిలో ఆనాడు అనేక విధాలైనటువంటి హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన మీరు సంక్షేమం పూర్తిగా భ్రష్టుపట్టించి ఈ నాడు లక్ష కోట్ల రూపాయల బడ్జెటులో విపరీతంగా పన్నులు పెంచివేసినారు. ఎక్స్‌సైజ్, రెవెన్యూ విపరీతంగా పెంచినారు. స్టాంపు డ్యూటీ పెంచినారు, ప్రజల ఆస్థులు అన్నీ అమ్మివేస్తూ వచ్చినటువంటి నిధులను మీ దళారులకు పంచిపెడుతున్నారు. మీ ముఖ్యమంత్రిగారికి సపరేట్ బడ్జెట్ ఏమైనా పెట్టినారా ?

MR.SPEAKER: One minute. That is enough.

(సిపిఐ ( ఎం) పార్టీ సభ్యులు స్పీకర్ పోడియం వద్ద కూర్చొన్నారు.)

(అంగన్‌వాడీ కార్యకర్తల మీద లాఠీ చార్జీ నశించాలని సిపిఐ (ఎం) పార్టీ సభ్యులు నినాదాలు చేశారు)

## 2008-09 సం.పు ఆదాయ, వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థన

| | | | |
|---|---|---|---|
| అభ్యర్థన నెం. **XVIII** | **(18)** | – | గృహనిర్మాణము |
| అభ్యర్థన నెం. **XXI** | **(21)** | – | సాంఘిక సంక్షేమశాఖ |
| అభ్యర్థన నెం. **XXII** | **(22)** | – | గిరిజన సంక్షేమశాఖ |
| అభ్యర్థన నెం. **XXIII** | **(23)** | – | వెనకబడిన తరగతుల సంక్షేమం |
| అభ్యర్థన నెం. **XXIV** | **(25)** | – | మహిళా, శిశు, వికలాంగ సంక్షేమ |

(ప్రతిపాదించబడినవి)

1. SRI BOTCHA SATYANARAYANA : Sir, I beg to move :

"that the Government be granted a sum not exceeding Rs.5851,02,66,000 under Demand No.XVIII (18) - Housing."

2. SRI PILLI SUBASH CHANDRA BOSU : Sir, I beg to move :

"that the Government be granted a sum not exceeding Rs.2251,03,47,000 under Demand No.XXI (21) - Social Welfare."

3. శ్రీ డి.ఎస్.రెడ్యానాయక్: అధ్యక్షా, 2008-09 సంవత్సరానికి 894,15,88,000 రూపాయలకు పద్దు నెం .22 క్రింద మించకుండా గిరిజన సంక్షేమ శాఖ పద్దు ప్రభుత్వానికి మంజూరు ప్రతిపాదనను ప్రవేశపెడుతున్నాను.

4. శ్రీ ఎం .ముఖేష్ : అధ్యక్షా, 2008-09 సంవత్సరానికి 896,06,53,000 రూపాయలకు పద్దు నెం .23 క్రింద మించకుండా వెనుకబడిన తరగతుల సంక్షేమం శాఖ పద్దు ప్రభుత్వానికి మంజూరు ప్రతిపాదనను ప్రవేశపెడుతున్నాను.

5. SRI MOHAMMED ALI SHABBIR: Sir, I beg to move :

"that the Government be granted a sum not exceeding Rs. 181,02,85,000 under Demand No.XXIV (24) - Minority Welfare.

6. శ్రీమతి పి.సబిత: అధ్యక్షా, మహిళాభివృద్ధి, శిశు, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రిగారి తరుపున, 2008-09 సంవత్సరానికి 1328,39,42,000 రూపాయలకు పద్దు నెం.25 క్రింద మించకుండా మహిళాబి వృద్ధి, శిశు, వికలాంగుల సంక్షేమం శాఖ పద్దు ప్రభుత్వానికి మంజూరు ప్రతిపాదనను ప్రవేశపెడుతున్నాను.

MR.SPEAKER : The demands are moved. Cut motion Nos. 1 to 205 are deemed to have been moved.

(Interruption with C.P.I and C.P.I (M) Members )

I will try to give clarification. But, this is not the way.

The House is adjourned to meet again on tomorrow, the 29th February, 2008.

( Then, the House adjourned at 2.25 P.M. to meet again at 8.30 A.M. on 29-02-08, Friday)